ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమగోదావరి
16
శనివారం 6 జనవరి 2018



నేడు, రేపు 'ఆంధ్రజ్యోతి'

ముత్యాల ముగ్గుల పోటీలు



ఏలూరు సిటీ/భీమవరం, జనవరి 4 : 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' నిర్వహిస్తున్న టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీలు.. టేస్ట్ పార్ట్‌నర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్ట్‌నర్ డిగ్‌సెల్, హెల్త్ పార్ట్‌నర్ అమృత బిందు ఆధ్వర్యంలో ఈ నెల 6, 7 తేదీల్లో భీమవరం, ఏలూరులో నిర్వహిస్తారు. శనివారం భీమవరం కేజేఆర్‌ఎల్ కళాశాలలోను, ఆదివారం ఏలూరు అశోక్‌నగర్‌లోని కేపీడీటీ హైస్కూలులో పోటీలు నిర్వహిస్తారు. నేడు భీమవరంలో జరిగే పోటీల్లో గెలిచిన వారికి ప్రథమ బహుమతి కింద రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2వేలతో పాటు నాల్గవ బహుమతి రూ.1000, 5వ బహుమతి కింద రూ.500లు అందించనున్నారు.



మీకు అండగా మేమున్నాం.. మాకు అండగా నిలవండి : యాళ్ళవానిగరువులో జన్మభూమి - మా ఊరు ప్రతిజ్ఞ చేస్తున్న పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి లోకేష్ చిత్రంలో ఇన్‌చార్జి మంత్రి పత్తిపాటి పుల్లారావు, మంత్రులు పితాని, జవహర్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే నిమ్మల, ఎమ్మెల్సీ రామ్మోహన్, కలెక్టర్ భాస్కర్ తదితరులు

మన ఊరొచ్చారు!

ఉత్సాహంగా సాగిన మంత్రి లోకేష్ పర్యటన

మీ జన్మభూమిని.. నా జన్మభూమి అనుకుంటున్నా.. మీ సమస్యలన్నీ పరిష్కరిస్తా.. ప్రతీ ఇంటికి కుళాయి కనెక్షన్ ఇస్తా... మీరు కష్టపడండి.. మీకు పదవులు ఇస్తా.. అవార్డులు ఇస్తా.. ఎమ్మెల్యేలకు ఎలాగైతే పాయింట్లు ఇస్తున్నామో ఇక నుంచి ప్రతీ పంచాయతీకి పాయింట్లు ఇస్తాం.. అన్ని పంచాయతీలను ప్లాటినం రేటింగ్ స్థాయికి తీసుకెళ్లాలన్నదే నా లక్ష్యం.. ఆ దిశగానే నా అడుగులు పడుతున్నాయి. మీ అడుగులు నా వైపు వేయండి అంటూ పాలకొల్లు రూరల్ మండలం యాళ్ళవానిగరువులో శుక్రవారం జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామ సభ వేదికగా మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. అనంతరం నరసాపురం, మొగల్తూరు మండలాల్లో పర్యటించారు. వివరాలు : 9,15 పేజీల్లో



యాళ్ళవానిగరువులో ట్రాక్టర్ నడుపుతున్న మంత్రి లోకేష్



రైల్వే జీఎంకు ఆర్వోబీ ప్లాన్ గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే శేషారావు, ఎంపీ మురళీమోహన్

రైల్వే అనుమతులిస్తా : జీఎం

నిడదవోలు ఆర్‌వోబీ 50 ఏళ్ళ సమస్య.. దీనికి ఇటీవలే ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ఇక తరువాత తతంగం మీదే.. మీరు అనుమతులిస్తే కథ ముందుకు నడుస్తుంది. ఈ ఏడాది మార్చి 31వ తేదీన శంకుస్థాపన చేద్దామని చూస్తున్నాం.. అంటూ రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్‌కు ఎంపీ మాగంటి మురళీమోహన్, ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు విన్నవించారు.. దీనిపై స్పందించిన ఆయన రైల్వే శాఖ నుంచి సాంకేతిక అనుమతులు త్వరగా వచ్చేలా చూస్తానని స్పష్టం చేశారు. జిల్లాలోని నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు స్టేషన్లను శుక్రవారం ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ■6లో

పాతాళంలో.. జలం



- అడుగంటుతున్న భూగర్భజలాలు
- జిల్లాలో సరాసరిన భూగర్భజల మట్టం 17.86మీటర్లు
- కొయ్యలగూడెంలో అత్యధిక లోతులో నీరు
- ఆచంటలో మెరుగైన రీతిలో భూగర్భ జలాలు

ఏలూరుసిటీ, జనవరి 5: జిల్లాలో భూగర్భ జలాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నీటి సంరక్షణే ధ్యేయంగా జిల్లా యంత్రాంగం డ్వామాశాఖ ద్వారా పంటసంజీవిని కుంటలు పెద్ద ఎత్తున నిర్మాణం చేపట్టింది. అయినా భూగర్భ జలమట్టాలు నానాటికి దిగజారిపోతున్నాయి. ఈ ఏడాది అనుకున్నదాని కంటే అధికంగానే వర్షాలు కురిశాయి. అయినా జిల్లాలో భూగర్భజలమట్టాలు అడుగంటుతూనే ఉన్నాయి. ముఖ్యంగా మెట్ట ప్రాంతంలో భూగర్భ జలాల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. గతంలో కొంత పరిస్థితి మెరుగ్గానే ఉన్నా ఇంకా భూగర్భ జలాలు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనికోసం ఉపాధి హామీ నిధుల ద్వారా నీటి సంరక్షణకు అనేక చర్యలు చేపడుతూనే ఉన్నారు. అందుకే కొంత వరకు జిల్లాలో భూగర్భజలాలు అభివృద్ధి చెందాయని అధికారులు చెబుతున్నారు. అయితే పశ్చిమగోదావరి .జిల్లాలో భూగర్భజలాలు అభివద్ధి చెందాల్సిన అవసరం ఉందని 13 మీటర్లువరకు చేరితే ■ మిగతా 15వ పేజీలో..



భీమవరంలో బోల్తా పడిన మినీ వ్యాన్

చిమ్మచీకటిలో ప్రమాదం..

అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో రొయ్యల ఫ్యాక్టరీలో పనిముగించుకుని బయటకు వచ్చారు.. ఫ్యాక్టరీ ఏర్పాటు చేసిన బస్‌లో క్వార్టర్స్‌కు బయలుదేరారు... చిమ్మచీకటి.. ఒక పక్కన మంచు.. దారి కనబడడంలేదు. ఎంత త్వరగా రూమ్‌కి వెళ్లి నిద్రపోదామా అని బస్‌లో యువతులు చూస్తున్నారు.. అంతే ఒక్కసారిగా ప్రమాదం.. బస్ అదుపుతప్పి నీళ్ళులేని బోదెలో బోల్తా పడింది.. చీకటిలో ఏం జరిగిందో తెలియదు.. ఎలా బయటకు రావాలో తెలియదు.. ఒకరిపై ఒకరు పడిపోయారు. చివరకు తేరుకుని మెల్లగా బయటపడ్డారు. ఈ ఘటనలో ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు యువతులు మృతిచెందగా.. మరో 15 మంది తీవ్రగాయాలపాలయ్యారు. ■7లో

భావ గోదావరి

సంస్కృతీ..సంప్రదాయం



పందెమూ.. పండుగ..



పండుగ తీరు మారింది

కోడిపందాలకే పెద్దపీట

గ్రామాల్లోనూ ఇదే తీరు

కనుమరుగవుతున్న సంప్రదాయం..

జూద క్రీడలకు కేరాఫ్‌గా ఆ మూడు రోజులు..

తెలుగువారికి అతిపెద్ద పండుగ సంక్రాంతి. ధనుర్మాసం వచ్చిందంటే తెలుగులోగిళ్ళలో సంక్రాంతి ముగ్గులు, ఇళ్ళకు కొత్తరంగులు, బంధువుల సందడి, గంగిరెద్దుల కోలాహలం, హరిదాసుల వాసు సంకీర్తనలు ఇలా చెప్పుకుంటే ప్రతీ లోగిలిలో పండుగే పండుగ.. ఒకటే సందడి.. సంక్రాంతి మూడురోజులు సరదాగా సాగే కోడిపందాలు...గొబ్బెమ్మలు, భోగిపళ్ళు ఇవన్నీ సంప్రదాయంలో భాగం. కానీ మారిన పరిస్థితుల దృష్ట్యా కొంతరూపు మార్చుకుని పండుగ కొత్త పుంతలు తొక్కుతోంది. పండుగ రోజుల్లో పూర్వం కోడిపందాలు సంప్రదాయ రీతిలో సాగేవి. కత్తుల కట్టకుండా డింకీ పందాలు నిర్వహించేవారు. జూదం అనే ప్రస్తావనే ఉండేది కాదు. కానీ ఇప్పుడు పండుగ అంటే ఆ మూడు రోజులూ జూదక్రీడలకు కేరాఫ్‌గా మారింది.. పండుగ ముసుగులో చట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న వ్యవహారాన్ని పోలీస్ యంత్రాంగం వ్యతిరేకిస్తోంది. కోడిపందాలు సంక్రాంతి సంప్రదాయంలో భాగమేనని కొందరు వాదిస్తున్నారు.. పండుగా.. పందాలా..అసలు పండుగంటే ఏమిటి.. ప్రత్యేక కథనం... - భీమవరం

నాడు..పల్లెలన్నీ బంధువులతో కళకళ

సంక్రాంతి వస్తుందంటే ఎక్కడ ఉన్న బంధువులు ఊర్లకు పరుగు తీస్తారు. పల్లెలన్నీ పండుగ ఊడు రోజులు బంధువులతో కళకళలాడేవి. కష్టనష్టాలు మాట్లాడుకుని బంధుత్వాన్ని, ఆత్మీయతను మరింత పెంచుకునేవారు. ఇపుడు అలాంటి వాతావరణం కాస్తంత కూడా కనిపించడం లేదు. పండుగ రోజుల్లో టీవీల్లో కొత్త సినిమాలు, రకరకాల కార్యక్రమాల పేరిట ఇంట్లో ఉన్నవాళ్ళంతా టీవీలకు అతుక్కుపోతున్నారు. యువత సోషల్ మీడియాలో మునిగి తేలుతున్నారు. మిగిలిన జనమంతా కోడి పందాల బరులు చుట్టు తిరుగుతున్నారు.

పిండివంటల స్థానంలో నాన్‌వెజ్

పండుగకు బంధువులు వస్తున్నారంటే పిండి వంటలు జంతికలు, కజ్జికాయలు, పూతరేకులు, సున్నుండలు, అరెసలు వంటి సంప్రదాయ వంటలు వండి వార్చేవారు.వాటి స్థానాన్ని ఇపుడు నాన్‌వెజ్ ఐటమ్స్ ఆక్రమించుకున్నాయి. పందాల్లో ఓడిపోయిన పుంజు మాంసం (కోజా) తినడం ఫ్యాషన్‌గా మారిపోయింది. పండుగంటేనే ఎన్‌వీ వంటకాలుగా మారిపోయాయి.



తీరుమారిన సంప్రదాయం

పురాతన కాలం నుంచి వస్తున్న సంప్రదాయం ఇపుడు కొత్త పుంతలు తొక్కింది. రెండు దశాబ్దాలుగా సంక్రాంతి సందడికి ఉభయ గోదావరి జిల్లాలు కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయాయి. మీడియా హంగామాతో సంక్రాంతి ఎలా జరుగుతుందో చూడాలన్న ఉత్సకత దేశవ్యాప్తంగా పెరిగిపోయింది. అందుకే ఆరునెలల ముందే భీమవరం పరిసర ప్రాంతాల్లో ల్యాడ్జిలు, గెస్ట్‌హౌస్‌లు బుక్ అయిపోతాయి. ఈ ప్రాంతంలో నిర్వహించే కోడిపందాలు చూసేందుకు జనం ఎగబడుతున్నారు. అప్పట్లో సరదా కోసం పందాలు నిరవహిస్తే ఇప్పుడు కోట్లాది రూపాయలు చేతులు మారే క్రీడగా మారింది. ఇదే ముసుగులో గుండాటలు, జూదం, మద్యం, సంప్రదాయేతర నృత్యాలు కొనసాగుతున్నాయి. ప్రజాప్రతినిధులు కూడా కోడిపందాలు పండుగ సంప్రదాయంలో భాగమని వాదిస్తున్నారు. ఇక్కడే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీన్ని నేటి తరం సంప్రదాయంగా భావిస్తోంది. కాబట్టి అనుమతి ఇవ్వాలని రాజకీయ నాయకులు ఒత్తిడి తీసుకువస్తున్నారు. అయితే ప్రతి ఏటా సంక్రాంతి సమయంలో తలెత్తే వాదన ఇది.





గొబ్బెమ్మ ఆటలేవీ..గోవు పిడకలేవీ..

ఒకపుడు చిన్నారులకు భోగిపళ్ళు పోసేవారు. గొబ్బెమ్మలు పెట్టి ఆటపాటలతో సందడి చేసేవారు. పెద్దలంతా నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించేవారు. ఇప్పుడు అక్కడక్కడా ఇలాంటి కార్యక్రమాలు జరిగినా భోగిపండ్ల స్థానంలో వేరేపళ్ళు చొరబడ్డాయి. కాలుష్యాన్ని నివారించడానికి నాటు ఆవుపేడతో తయారు చేసిన భోగిపిడకలు భోగిమంటల్లో వేయడం వల్ల కాలుష్యం నివారిణిగా ఉపయోగపడేది. సంక్రాంతి సమయంలో చలి ఎక్కువగా ఉండడం వల్ల భోగిమంటల్లో నీళ్ళు కాచుకోవడం సంప్రదాయంగా ఉండేది. పండుగకు రెండు మూడు వారాల ముందు నుంచి పిడకలు చేయడం, గోపేడను తయారు చేయడం వంటివి జరిగేవి...ఇవేమీ మచ్చుకైనా కనిపించడం లేదు. భోగిపిడకలు ఆన్‌లైన్‌లో అమ్మకాలు జరిగే స్థాయికి వెళ్ళిపోయాయి. సంక్రాంతి సందర్భంగా సంప్రదాయ నృత్యాలు, సంక్రాంతి నృత్యాలు సరదాగా సాగేవి.వాటి స్థానంలో వెస్ట్రన్ కల్చర్ వచ్చేసింది.సినిమా అర్టిస్టల నృత్యాలు, అర్ధనగ్న ప్రదర్శనలు, అర్ధరాత్రి వరకు మారుమోగుతున్నాయి.

సంక్రాంతి ప్రాంతీయ సంస్కృతి

వేలూరి వెంకట్రామయ్యశర్మ, పురోహితుడు, భీమవరం



సంక్రాంతి పండుగ అనేది ప్రాంతీయ సంస్కృతి ఒక పంట పండే రోజుల్లో అన్ని జాతులను పూజించటం ఆచారంగా ఉండేది. అప్పటినుంచి ఇటువంటి ఆచారాన్ని ఆచరిస్తున్నాం. సంక్రాంతి మూడు రోజులుకు ఎంతో విశిష్టత ఉందనే చెప్పాలి. కోడి పందాలు అనేది కూడా సాంప్రదాయం మాత్రమే కోడిపుంజల పౌరషాన్ని తెలియేచేసేందుకే పందాలు వేసేవారు. ఇప్పుడు పందాలు జూదంగా మారిపోయింది. అంతే కాకుండా ఇతర చట్టవ్యతిరేక కార్యకలపాలు నిర్వహించటం వల్ల మన సంస్కృతికి అర్థంలేకుండాపోయిందనే చెప్పాలి.

మన సంస్కృతిని కాపాడుకోవాలి

వబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు ,విశ్వహిందూ పరిషత్ నాయకుడు, భీమవరం



సంక్రాంతి పండుగ అంటే తెలుగింటి సంప్రదాయం. దానిని మనమంతా ఆచరించాలి. పండుగల గురించి నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉంది. సంక్రాంతి పండుగ మూడు రోజలుపాటు ఎటువంటి అసాంఘీక కార్యక్రమాలు జరగకుండా అదుపుచేస్తూనే కోడిపందాలకు అనుమతి ఇస్తేనే మంచిదనేది నా వ్యక్తిగత అభిప్రాయం. రాజుల కాలం నుంచి ఇటువంటి ఆచారం వస్తూనే ఉంది. మన ప్రాంత సంస్కృతిలో కోడిపందాలు వంటివి ఒక భాగంగా ఉన్నాయనే చెప్పవచ్చు.

ఆధ్యాత్మికం



అమ్మవారికి గాజులతో అలంకారం

ఘనంగా గాజుల ఉత్సవం

భీమవరం టౌన్, జనవరి 5 : జువ్వలపాలెం రోడ్డులోని పద్మావతి వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని అమ్మవారికి గాజుల ఉత్సవాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు వాడపల్లి ఆదినారాయణాచార్యులు పూజలు నిర్వహించారు. మహిళలు తన్మయత్వంతో తిలకించారు. సత్రం వంశపారంపర్య ధర్మకర్త మంతెన రామ్‌కుమార్ రాజు, ఈవో ఆర్.గంగాశ్రీదేవి పాల్గొన్నారు.



తొళక్కం వాహనంపై ఊరేగిన చినవెంకన్న

ద్వారకాతిరుమల, జనవరి 5 : శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ప్రతీ రోజూ శ్రీస్వామి, అమ్మవార్లు తొళక్కం వాహనంపై గ్రామ పురవీధుల్లో తిరుగాడుతున్నారు. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలతో శ్రీ స్వామి, అమ్మవార్లు తొళక్కం వాహనంపై గ్రామ పురవీధులలో తిరుగాడారు. స్వామి, అమ్మవార్లను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని తరించారు.

చిన వెంకన్నకు సినీనటుడు రాజేంద్రప్రసాద్ పూజలు

ద్వారకాతిరుమల : ద్వారకా తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి ని ప్రముఖ నటుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ కుటుంబ సమేతంగా శుక్రవారం రాత్రి దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అధికారులు మర్యాద పూర్వకంగా ఆయనకు స్వాగతం పలికారు. ప్రదక్షణిలు అనంతరం శ్రీస్వామి, అమ్మవార్లను దర్శించకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు.

సంక్షిప్తంగా

భార్యను హింసించిన భర్తకు జైలు

తణుకు, జనవరి 5: భార్యను చిత్రహింసలకు గురి చేస్తూ చంపుతానని బెదిరించిన భర్తకు మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. పట్టణానికి చెందిన సంగిశెట్టి జ్యోతికి మండపేట మండలం కేశవరం గ్రామానికి చెందిన సంగిశెట్టి శ్రీనివాసరావు భార్యాభర్తలు. అయితే తన భర్త ప్రతీ రోజూ కొడుతూ చంపుతానని బెదిరిస్తున్నాడని 2012 మే 2న పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన అప్పటి ఎస్‌ఐ కె. శ్రీనివాస్ కుమార్ శ్రీనివాసరావును అరెస్టు చేశారు. వాదోపవాదాల అనంతరం శుక్రవారం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శివశంకర్ నిందితుడు శ్రీనివాస రావుకు మూడు నెలలు జైలు, రూ.వెయ్యి జరిమానా విధించారు. ప్రాసిక్యూషన్ తరపున జీఎన్‌వీ నాగమణి వాదించగా తణుకు సీఐ కేఏ స్వామి, పట్టణ ఎస్‌ఐ డి.ఆదినారాయణ సహకరించారు.

పోలీసులపై దాడి చేసిన ఒకరికి జరిమానా

తణుకు, జనవరి 5 : విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి చేసిన ఒక వ్యక్తికి రూ. 5 వేలు జరిమానా విధిస్తూ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.శివశంకర్ శుక్రవారం తీర్పునిచ్చారు. ఫిబ్రవరి 16, 2014వ తేదీన రాత్రి 8.30 గంటలకు మార్టేరు నుంచి పెనుమంట్ర వెళుతున్న దారిలో ఆలమూరు సెంటర్‌లోని బ్రాందీషాపు వద్ద జనం గుమిగూడి ఉన్నారు. దీంతో ఇద్దరు కానిస్టేబుళ్ళు ఏం జరుగుతుందా అంటూ అక్కడకు వెళ్లి జనాన్ని చెదరగొట్టారు. అయితే షాపు నిర్వాహకుడు కర్రి రామారెడ్డి మా వ్యాపారాన్ని చెడగొడతారా అంటూ ఇద్దరు పోలీసులపై దాడికి పాల్పడడంతో గాయాలయ్యాయి. అప్పటి ఎస్‌ఐ కె.వీరబాబు కేసు నమోదు చేశారు. ఏపీపీ గంగామణి కేసును వాదించారు. ప్రస్తుత ఎస్‌ఐ జీజే ప్రసాద్ సహకరించినట్టు కోర్టు కానిస్టేబుల్ డి. వెంకటేశ్వరరావు తెలిపారు.



గణపవరం జన్మభూమిలో మాట్లాడుతున్న కలెక్టర్‌కాటంనేని భాస్కర్

మారుమూల గ్రామాల్లో తాగునీటి సరఫరాకు నిధులు

కలెక్టర్ భాస్కర్

గణపవరం, జనవరి 5: జిల్లాలో మారుమూల గ్రామాల ప్రజలకు తాగునీరు అందించే లక్ష్యంతో రూ. 350 కోట్లు మంజూర య్యాయని కలెక్టర్ కాటంనేని భాస్కర్ తెలిపారు. శుక్రవారం గణపవరంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఒకే రేషన్‌కార్డులో ఇద్దరు అర్హులుంటే వారందరికీ పింఛన్ అందిస్తామన్నారు. జిల్లాలో ఇళ్ళస్థలాలకు రూ. 450 కోట్లు ఖర్చు అవుతోందని జి+1లో నిర్మించి లబ్ధిదారులకు అందిస్తామన్నారు. రెండేళ్ళుగా 50 వేల మందికి స్థలాలు ఇచ్చామని మరో లక్ష మంది దరఖాస్తు చేసుకున్నట్టు కలెక్టర్ తెలిపారు. మండలానికి 100 గృహాలు మంజూరు చేస్తున్నామని, బేస్‌మెంట్ వరకు పూర్తిచేసుకుంటే మరో 100 గృహాలు మంజూరు చేస్తామన్నారు. రహదారి నిర్మాణాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల్లో మట్టి రోడ్లు లేకుండా సీసీ రహదారులకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.

నిధులు దుర్వినియోగం చేస్తే జైలుకే

జిల్లాలో నూటికి నూరు శాతం మరుగుదొడ్లు నిర్మించి బహిరంగ మలవిసర్జన జరగకుండా ఉండేందుకు పెద్దఎత్తున చర్యలు తీసుకుంటున్నామన్నారు. అయితే మరుగుదొడ్లకు సంబంధించిన నిధులు దుర్వినియోగం చేస్తే ఎంతటి వారినైనా జైలుకి పంపిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లపై చెత్త వేయకుండా ఆదర్శవంతంగా తీర్చి కోరారు.

ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ గణపవరం పట్టణానికి భూగర్భ మంచినీటి పారుదలకు రూ.5 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఫిబ్రవరి నెలకు పనులు ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గంలో 250 కిలోమీటర్ల పొడవునా సీసీ రోడ్లు నిర్మించామన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు నాయుడు రామచంద్రరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు నంద్యాల మదన్‌మోహన్‌ల చ్చిరాజు, నీటి సంఘం జిల్లా సభ్యులు, మండల టీడీపీ అధ్యక్షులు దండు వెంకట్రామరాజు (రాము), పట్టణ టీడీపీ అధ్యక్షులు ఎల్‌కె శ్రీనివాసరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు సరిపల్లె శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడిగా దొమ్మేటి



తణుకు, జనవరి 5 : రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి బోర్డు సభ్యుడిగా తణుకు నియోజకవర్గానికి చెందిన బీసీ నాయకుడు డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు శుక్రవారం నియామక ఉత్తర్వులు విడుదలయ్యాయి. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి క్రమశిక్షణ గల కార్యకర్తగా ఎన్నో పదవులను చేప ట్టారు. తణుకు పట్టణ అధ్యక్షుడిగా, కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేశారు. తణుకు మునిసిపల్ వైస్‌చైర్మన్‌గా, చైర్మన్‌గానూ సేవలందించారు.గౌడ శెట్టిబలిజ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 17 మంది సభ్యులతో బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేయగా అందులో దొమ్మేటి ఒకరు. పార్టీకి అందించిన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం కాలుష్య నియంత్రణ మండలి బోర్డు సభ్యుడిగా నియమించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, మాజీ ఎమ్మెల్యే వైటీ రాజా, మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు, వైస్ చైర్మన్ మంత్రిరావు వెంకటరత్నం, పట్టణ అధ్యక్షుడు కలగర వెంకట కృష్ణ, ఏఎంసీ చైర్మన్ తోట సూర్యనారాయణ, కౌన్సిలర్ బసవా రామకృష్ణ తదితరులు అభినందించారు.

బాలికపై అత్యాచారం

ఏలూరు క్రైం, జనవరి 5: తొమ్మిదేళ్ల బాలికపై బాలుడు అత్యాచారానికి పాల్పాడ్డాడు. ఏలూరు రూరల్ మండలం బీడీ కాలానీలోని ఒక ప్రాంతానికి చెందిన తొమ్మిదేళ్ల బాలిక నాలుగో తరగతి చదువుతోంది. శుక్రవారం సాయంత్రం ఆ బాలిక చెరువు గట్టు ప్రాంతానికి వెళ్లగా అదే కాలనీకి చెందిన 14 ఏళ్ల బాలుడు మాయ మాటలు చెప్పి సమీపంలో నిర్మాణంలో ఒక ఇంటిలోనికి తీసుకువెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపుతానని బాలికను బెదిరించాడు. శుక్రవారం రాత్రి విషయాన్ని తన తల్లికి చెప్పడంతో రాత్రి 10:30 గంటలకు ఏలూరు రూరల్ పోలీసులక్కు ఫిర్యాదు చేశారు. రూరల్ ఎస్‌ఐ కె.నాగేంద్ర ప్రసాద్ కేసు నమోదు చేశారు. బాధితురాలికి వైద్య పరీక్షల నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అత్యాచారానికి పాల్పడిన బాలుడికోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పర్యవేక్షక ఇంజనీరు (ర.భ) ఏలూరు సర్కిల్, ఏలూరు
ఇ-ప్రొక్యూర్‌మెంటట్ టెండరు ప్రకటన

షార్ట్ నిట్ నెం.21/టి.ఓ./2017-18, తేది. 05-01-2018

క్రమ సంఖ్య	షార్ట్ నిట్ నెం. 21/టి.ఓ./ 2017-18	పనిపేరు	అంచనా కాంట్రాక్టు విలువ రూ. లక్షలలో
1	1	పశ్చిమగోదావరి జిల్లాలో కోలమూరు - కొండెపాడు రోడ్డు కి.మీ 4.000 నుండి 10,000 వరకు అత్యవసర మరమ్మతులు చేయుట. (2వ పిలుపు)	15.00

1. పైన తెలిపిన పనుల నిమిత్తము ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారంపై ఆన్ లైన్ టెండర్లు ఆహ్వానించబడున్నవి. టెండరు దారులు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా "http://tender.apeprocurement.gov.in" నుండి షెడ్యూళ్ళను తేది. 06-01-2018 సాయంత్రం గం.4.00ల నుడి డౌన్ లోడ్ చేసుకొనవచ్చును. 2. టెండర్లు స్వీకరణకు చివరి తేది మరియు సమయము ది.09-01-2018 గం. 4.00ల వరకు. 3. తదుపరి వివరాలను ఇ మార్కెట్ ప్లేస్ అనగా "http://tender.apeprocurement.gov.in" నందు చూడవచ్చును.

సం/- యం.వి.నిర్మల
పర్యవేక్షక ఇంజనీరు (ర.భ)
ఏలూరు సర్కిల్, ఏలూరు

ANDHRA JYOTHI AJ CLASSIFIEDS ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS క్లాసిఫైడ్స్ (ప్రతిరోజు)

సినిమాఛాన్స్

★ మా బ్యానర్‌లో నిర్మిస్తున్న వెబ్‌సిరీస్ మరియు కథాబలంతో ఉన్న సినిమాకి నూతన నటీనటుల ఎంపిక జరుగుచున్నది ఆసక్తి గల సం॥ఔట్ డోర్-7730864238
AJI-15934

WANTED

★ ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలలో మరియు బ్యాంకు అనుబంధ సంస్థలలో పని చేయుటకు అకౌంటెంట్స్, ఆఫీస్‌వర్కర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ అర్జంటుగా కావలెను. రూం + భోజనం ఫ్రీ. వెహికల్ అలవెన్స్ కలదు. సం॥ సెల్: 9640134854, 9640135089.
AJY_438672

GOLD FINANCE

☞ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : **91606 90477**
AJB-442478

బంగారం కొనబడును

బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును (స్పాట్ పేమెంట్, నోచార్జెస్), Cont: 8790624566.
AJC-446857

కావలెను

10వ తరగతి చదివిన సొంత మోటారు సైకిల్ కలిగిన 30 సం॥లోపు యువకులు కాకినాడలో పనిచేయుటకు కావలెను. ఫోన్: 0884-2333001
AJD:419889

వ్యాపార అవకాశము

☞ SS LIFE SCIENCES వనామి రొయ్యల మేతలు, ప్రోబయోటిక్స్ ఉత్పత్తులకు గ్రామాల వారీగా అధీకృత పంపిణీ దారులు కావలెను. వెంటనే సంప్రదించండి. సెల్ : **70131 96984,90105 88555**
AJB-442019

GOLD FINANCE

☞ బంగారం బ్యాంకులలో & ఇతర ప్రైవేట్ సంస్థలలో వస్తువులను విడిపించి వారి కన్నా అధిక ఋణం ఇవ్వబడును & కొనబడును. సెల్ : **99487 05090, 91605 55654**
AJB-442485

WANTED

డా॥ శ్రీలత గారి ఆధ్వర్యంలో.. 18 సం॥ రాల నుండి 28 సం॥రాల లోపు వయస్సు కలిగిన స్త్రీ మహిళ (అండదాత) గా కావలెను. HYDలో ఎకామిడేషన్ ఇచ్చి, పారితోషికం ఇవ్వబడును. సెల్: డా॥శ్రీలత-7680003900
AJD:443558

BUSINESS OFFER

★ రూ.500 పెట్టుబడితో నెలకు అధికంగా లాభాలను ఆర్జించే అద్భుతమైన అవకాశం కొరకు సంప్రదించండి ☎**9100889946 / 9100889947**
AJH-15888

ఉద్యోగావకాశాలు

✒ **AP లో నిరుద్యోగులకు శుభవార్త!** Government సంస్థ నందు Contract పద్ధతిలో జాబ్స్ కలవు. Qul: 10th, Inter, Degree. Age: 18-35. Ph: 91000 92533
AJG-448305

గోల్డ్ ఫైనాన్స్

■ **గోల్డ్ నెటిక్- బంగారం కొనబడును, బ్యాంకులలో** తాకట్టు సంస్థలలో ఉన్న బంగారం విడిపించి కొత్త బంగారం ధరకే కొనబడును. మరియు గిఫ్ట్ కూపన్ ద్వారా బహుమతులు పొందండి. **96427 96420, 96427 96421**
AJO-433414

WANTED

ప్రభుత్వంచే గుర్తించబడిన AP G.S.T. గల SHRA సంస్థ నందు AM. BM లుగా పనిచేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ P/F అయిన 28 సం॥లోపు యువకులకు ఉచిత శిక్షణ, శిక్షణ లో 6500 to 8000, శిక్షణ అనంతరం 25,000+బైక్ సదుపాయం రూం ఫ్రీ. Cont : 9000449325
Ajc-439683

GOLD FINANCE

☞ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : **95739 44799**
AJB-442473

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

ఏలూరు సిటీ స్పెషల్

విద్యార్థినులకు అవగాహన సదస్సు

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 5 : బాలికల్లో రుతుక్రమ సంబంధిత సమస్యలు, ఆరోగ్య అంశాలపై శుక్రవారం సెయింట్ థెరిస్సా జూనియర్ కళాశాల విద్యార్థినులకు కళాశాల జువాలజీ లెక్చరర్, జన్మభూమి కో-ఆర్డినేటర్ ఎం.రమాసత్యవతి అవగాహన సదస్సు నిర్వహించారు. సహజ వనరులు, పచ్చదనం, వాటర్ బడ్జెట్‌లపై కెమిస్ట్రి లెక్చరర్ జీజే ఫ్రాన్సిస్ తెలిపారు. మరుగుదొడ్లు, పారిశుధ్యం ర్యాలీ నిర్వహించారు. కంప్యూటర్ విభాగం లెక్చరర్ జి.వెంకటలక్ష్మి స్వచ్ఛాంధ్ర ప్రాముఖ్యతను, ప్రణాళికను విద్యార్థినులకు వివరించారు.



రయ్.. రయ్..

- మార్కెట్‌లో రకరకాల డిజైన్లలో బైక్‌లు
- యువతను ఆకర్షిస్తోన్న మోటారు సైకిళ్లు







పలు రకాల మోటారు బైక్‌లు

ఏలూరు క్రైం, జనవరి 5 : ఒకప్పుడు బైక్ వాడాలంటే అతను ఏదో ఒక హోదా కలిగి ఉండాలి. అప్పట్లో యజ్‌డీ, జావా, రాజ్‌దుత్, రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్‌లు మాత్రమే మార్కెట్‌లో ఉండేవి. ఆ తరువాత మార్కెట్‌లోకి బజాజ్ చెతక్, స్కూటర్లు వచ్చాయి. గత 15 ఏళ్ల నుంచి బైక్‌లలో రకరకాల డిజైన్లతో యువతను ఆకర్షించడానికి మార్కెట్‌లోకి వస్తున్నాయి. ఎప్పటికప్పుడు కొత్తదనంతో వస్తున్నాయి. యువతులకు, మహిళలకు ప్రత్యేక డిజైన్లతో స్కూటర్లు కూడా ఇంచుమించు అన్ని కంపెనీలు మార్కెట్‌లోకి వచ్చాయి. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు కూడా ఏదో ఒక బైక్ నిత్యావసర వస్తువులా మారిపోయింది. ప్రతీ ఒక్కరూ యాంత్రిక జీవితంగా మారిపోయారు. దీంతో ఒకరు మరొకరికి సాయం చేసే సమయాన్ని కేటాయించ లేకపోవడంతో ఒకే కుటుంబంలో ఎంతమంది ఉంటే వారి అవసరాల కొద్ది అన్ని బైక్‌లను కొనేస్తున్నారు. యువత అభిరుచులను పరిగణనలోకి తీసుకుని ఇంచుమించు అన్ని రకాల కంపెనీల బైక్‌లను అత్యాధునిక పరిజ్ఞానంతో తయారు చేసి ఆకర్షణీయంగా మార్కెట్‌లోకి ప్రవేశపెడుతున్నారు.



మార్కెట్‌లో హీరో కంపెనీ ఫస్ట్

మార్కెట్‌లో అగ్రస్థానంగా హీరో మోటో కార్ప్ కంపెనీ నిలిచింది. ఈ కంపెనీ తయారు చేస్తున్న బైక్‌లలో ముఖ్యంగా గ్లామర్, స్ప్లెండర్, ప్లజర్ (స్కూటర్) ఎక్కువగా ఇష్టపడి కొనుగోలు చేస్తున్నారు. హోండా కంపెనీలో యునీకార్న్, యాక్టివా స్కూటర్‌ను ఎక్కువగా ఇష్టపడి కొనుగోలు చేస్తున్నారు. రాయల్ ఇన్‌ఫీల్డ్ కంపెనీ బుల్లెట్‌లోకి వచ్చి క్లాసిక్-350 బుల్లెట్‌నే ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. వీటికి తోడుగా మిగిలిన కంపెనీల్లో బైక్‌లు కూడా అందరూ ఇష్టపడుతున్నారు.





క్రీడాకారిణులను పరిచయం చేసుకుంటున్న ఏఎస్‌పీ రత్న



ఖోఖో ఆడుతున్న విద్యార్థినులు

సంక్రాంతిని సంతోషంగా జరుపుకోవాలి

జిల్లా అదనపు ఎస్పీ రత్న

కస్తూరిబా బాలికోన్నత పాఠశాలలో ఆటల పోటీలు ప్రారంభం

ఏలూరు సెంట్రల్, జనవరి 5 : సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ వి.రత్న అన్నారు. ఏలూరు వన్‌టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కస్తూరిబా బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆమె మాట్లాడుతూ సంప్రదాయం పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేదిలేదన్నారు. వన్‌టౌన్ సీఐ అడపా నాగమురళి, టూటౌన్ సీఐ జి.మధుబాబు, పాఠశాల హెచ్‌ఎం జి.సునీత, పీఈటీలు మాధవీలత, ప్రసన్న, పీఎస్ మాస్టార్ కృష్ణప్రసాద్, వన్‌టౌన్ ఎస్‌ఐలు ఎన్.ఆర్. కిషోర్‌బాబు, వి.రామ కోటేశ్వరరావు, టూటౌన్ ఎస్‌ఐ పి.జగదీశ్వరరా వు, సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలకు నీళ్లు పోస్తున్న దృశ్యం



రైల్వే పిల్లల పార్కును ప్రారంభిస్తున్న జీఎం వినోద్‌కుమార్ యాదవ్

పెద స్టేషన్‌లో రైల్వే జీఎం విజిట్

ఏలూరు పెద రైల్వే స్టేషన్‌లో శుక్రవారం రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్ పరిశీలించిన దృశ్యాలు





స్టేషన్‌ను పరిశీలిస్తున్న రైల్వే జీఎం, అనంతరం కార్మికులతో మాట్లాడుతున్న దృశ్యం

సీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో క్విజ్ ప్రోగ్రామ్

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 5 : సీఆర్‌రెడ్డి అటానమస్ కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో బీఎస్సీ ఫైనలియర్ విద్యార్థులకు క్విజ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. పవర్‌పాయింట్ ద్వారా క్విజ్ ప్రోగ్రామ్ నిర్వహించడం, సబ్జెక్టును ఆధారంగా చేసుకుని ప్రశ్నలను రూపొందించడం ద్వారా విద్యార్థుల్లో ఆసక్తిని పెంచవచ్చునని ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ అన్నారు. అధ్యాపకులు పి.ఆంజనేయులు, డాక్టర్ పాల్‌దివాకర్, తదితరులు పాల్గొన్నారు. న్యూటన్ విభాగం విద్యార్థుల బృందం క్విజ్ ప్రోగ్రామ్ విజేతగా నిలిచింది.



రైల్వే స్టేషన్‌లో తనిఖీ నిర్వహిస్తున్న రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్

మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్

ఏలూరు సెంట్రల్, జనవరి 5 : ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి రైల్వేశాఖ చర్యలు చేపట్టిందని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ వినోద్ కుమార్ యాదవ్ చెప్పారు. ఏలూరు పెద్ద రైల్వేస్టేషన్‌లో అన్ని విభాగాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. రైల్వే ఆసుపత్రిలో పార్కులో మొక్కలను నాటారు. రైల్వే క్వార్టర్స్‌లో పిల్లల పార్కును ప్రారంభించారు.

ఏలూరు పెద్ద రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం రెండు లిఫ్టలను ఏర్పాటుచేస్తామని చెప్పారు. ప్రయాణికుల రద్దీ మరింత ఎక్కువైతే ఏడాదిలోనే ఎక్స్‌లేటర్ మంజూరు చేయడానికి పరిశీలిస్తామన్నారు. ఈస్ట్ బుకింగ్ వైపు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ద్వారకాతిరుమలకు వేలాది మంది భక్తులు వస్తున్నారని, భీమడోలు రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు స్టాప్‌ను ఏర్పాటు చేయాలని కోరగా పరిశీలిస్తామన్నారు. డివిజినల్ రైల్వే మేనేజర్ ఆర్.ధనుంజయులు, పలువురు అధికారులు, ఏలూరు స్టేషన్ మేనేజర్ ఎ.వి.సత్యనారాయణ, ఆర్‌పీఎఫ్ సీఐ హీరాసింగ్, రైల్వే ఉద్యోగుల యూనియన్ నాయకులు అప్పారావు, మీర్ హుస్సేన్, జి.మోహన్‌రావు, పలువురు పాల్గొన్నారు.

ట్రాక్ పక్కనే ప్రహరీ నిర్మించాలి

ఏలూరు టూటౌన్, జనవరి 5: పెద్దరైల్వేస్టేషన్ వద్ద ఇండియన్ క్రిస్టియన్ మిషన్ (ఐసీఎం) సంఘ ప్రధాన కార్యాలయానికి పక్కనే రైల్వేట్రాక్ మధ్య ప్రహరీ కట్టించాలని బిషప్ జాన్ ఎస్‌డి రాజు రైల్వే జిఎం వినోద్‌కమార్‌యాదవ్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం పెద్దరైల్వేస్టేషన్‌కు వచ్చిన జీఎంకు వినతిపత్రం సమర్పించారు.



జలవనరులశాఖ ఉద్యోగులకు కరపత్రాలను పంపిణీ చేస్తున్న పెన్షన్ సాధన సమితి

సీపీఎస్ రద్దు కోరుతూ ఉద్యమం

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 5 : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న జిల్లా వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అభ్యర్థిస్తూ పెన్షన్ సాధనసమితి జిల్లా నాయకులు శుక్రవారం ఏలూరులోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి ప్రచారం చేశారు. సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాతపెన్షన్ పద్ధతిని పునరుద్దరించేవరకు పోరాటం ఆగదని ప్రకటించారు. ఈ నెల 9న అన్ని పాతతాలూకా కేంద్రాల వద్ద జరిగే ధర్నాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులకు కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పెన్షన్ సాధన సమితి కన్వీనర్ ఆర్‌ఎస్.హరనాథ్, కార్యదర్శి చోడగిరి శ్రీనివాసరావు, ఏలూరు తాలూకా అధ్యక్షుడు ఐవీఎస్‌ఎన్.రాజు, వెంకటేశ్వరరావు, సతీష్, దుర్గేష్, జయరాజు పాల్గొన్నారు.



కేన్సర్ బాధితులకు పండ్లు పంపిణీచేస్తున్న ఫార్మా-డి విద్యార్థినులు

కేన్సర్ బాధితులకు పండ్లు పంపిణీ

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 5 : ఫార్మశీ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం సీఆర్‌రెడ్డి ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల ఫార్మా-డి విద్యార్థులు వంగాయగూడెంలోని గుడ్‌సమరిటన్ కేన్సర్ ఆసుపత్రికి వెళ్ళి అక్కడి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కేన్సర్ బాధితులు పాటించాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలు గురించి వివరించారు. వైద్యుల సూచనల మేరకు క్రమపద్ధతిలో ఔషధాలను వినియోగించాలని కోరారు. వైద్యుల సూచనలకు భిన్నంగా ఔషధాల వినియోగం జరిగితే వాటిల్లే దుష్ఫలితాలు గురించి అవగాహన కలిగించారు. కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.కుమారస్వామి మాట్లాడుతూ ప్రతీనెల మొదటి శుక్రవారం ఇక్కడి ఆసుపత్రిలోని కేన్సర్ రోగులకు సాయం అందిస్తామని ప్రకటించారు. ప్రిన్సిపాల్ ఐ.సుధీర్‌బాబు జనరిక్ మందుల గురించి సాధారణ ప్రజలందరికీ తెలిసేలా చైతన్య సదస్సులను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నామన్నారు.

విద్యా సంస్థల్లో విస్తృతంగా

జన్మభూమి ర్యాలీలు

ప్రదర్శనలు, అవగాహన సదస్సులు

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 5 : జన్మభూమి-మాఊరులో భాగంగా శుక్రవారం నిర్వహించిన విద్యాప్రగతి కార్యక్రమంలో పలు విద్యాసంస్థల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సత్రంపాడులో ఏలూరు డివైఇవో డి.ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. జడ్పీ హైస్కూలు హెచ్‌ఎం మురళీకృష్ణ నేతృత్వంలో విద్యార్థులు జన్మభూమి, పర్యావరణం, కాలుష్యం, జలసంరక్షణ, బాల కార్మిక వ్యవస్థ, జలసంరక్షణల గురించి, బహిరంగ మలవిసర్జన నిర్మూలన గురించి, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన గురించి ప్లకార్డులతో సత్రంపాడు వీధుల్లో ప్రదర్శనలు నిర్వహించారు. గ్రామసర్పంచ్ నిర్మలాకుమారి, వార్డు సభ్యులు సుబ్బారావు, పాల్గొన్నారు.

ఆదిత్య విద్యార్థులు

ఆదిత్యజూనియర్ కళాశాల విద్యార్థులు బహిరంగమల, మూత్రవిసర్జనను వ్యతిరేకిస్తూ ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సుధీర్‌కుమార్ మాట్లాడుతూ సహజవనరులను సంరక్షించుకోవాలని సూచించారు. పచ్చదనం పరిశుభ్రత ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ బి.దుర్గారావు, ఏవో రాజా, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ : ఇల్లు దగ్ధం

ఏలూరుక్రైం, జనవరి 5 : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం కావడంతో నాలుగు కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. శాంతినగర్ 9వ రోడ్డులో ఉంటున్న తల్లిబోయిన నాగరాజు, శ్రీనుకు కలిసి నాలుగు పోర్షన్ల ఇల్లు ఉంది. వారంతా శుక్రవారం ఉదయం పనులకు వెళ్ళగా వారి పిల్లలు స్కూలుకు వెళ్ళారు. షార్ట్ సర్క్యూట్ కావడంతో నాలుగు పోర్షన్ల ఇల్లు దగ్ధమైంది. ప్రమాద సమాచారం అందుకున్న ఫైర్ ఆఫీసర్ వి.రామకృష్ణ హుటాహుటిన తన సిబ్బందితో అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే నాలుగు పోర్షన్ల ఇల్లు దగ్ధమైంది. మంటలు పక్కనే ఉన్న ఇళ్ళకు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు. ఇళ్లలోని బంగారు ఆభరణాలు, నగదు కూడా దగ్ధమయ్యాయని బాధితులు తెలిపారు. సుమారు పది లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్టుగా ప్రాథమిక అంచనా.



ప్రమాదంలో దగ్ధమైన ఇల్లు

మార్కెట్ ధరలు



రైతు బజారులో శుక్రవారం నాటి కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమోటా	12-00
వంగ	12-00
బెండ	24-00
మిర్చి	24-00
కాకర	24-00
బీర	34-00
క్యాబేజి	16-00
క్యారెట్	44-00
దొండ	24-00
బంగాళదుంపలు	14-00
ఉల్లిపాయలు	42-00
గోరుచిక్కుడు	20-00
దోస	14-00
ఆనప	10-00
పొట్లకాయ	10-00
అరటి	5-00
చిక్కుడు	24-00
చామదుంపలు	34-00
మునగ	5-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	30-00
బీట్‌రూట్	28-00
కీరదోస	28-00
ఫ్రెంచ్ బీన్స్	52-00
రైస్	32-00
కందిపప్పు	64-00
మినపప్పు	62-00
పెసరపప్పు	75-00
చింతపండు	155-00
ఆయిల్	67-00

పెనాల్టీలు రద్దు చేయాలి

ఏలూరు టూటౌన్, జనవరి 5 : రోజువారీ ఫిట్‌నెస్ పెనాల్టీలను రద్దు చేయాలని ఆటోవర్కర్స్ యూనియన్ నగర ఇన్‌ఛార్జి ప్రేమ్‌దాస్ డిమాండ్ చేశారు. ఆటోస్టాండ్ వద్ద ఆటోకార్మికుల సమావేశం శుక్రవారం కె.ప్రేమ్‌దాస్ అధ్యక్షతన జరిగింది. జీవో నెంబరు 894 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాశీకృష్ణ మాట్లాడుతూ స్వయం ఉపాధి పథకం ద్వారా ఆటోలు ఇవ్వాలన్నారు. ఆటో డ్రైవర్లు కూడా ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. షేక్ ఇలియాజ్, కె.పరదేశిబాబు, ఆర్.శ్రీను, కె.రాజశేఖర్, ఎస్‌కె బాషా, వై.ప్రతాప్, వై.వెంకటేష్ పాల్గొన్నారు.

సినిమాలు

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	హలో
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	మళ్లీ రావా
అంబికా స్క్రీన్ 1	రాజా ది గ్రేట్
అంబికా స్క్రీన్ 2	మజుందార్
అంబికా స్క్రీన్ 3	సప్తగిరి
మినీ సత్యనారాయణ	ఒక్కక్షణం
సత్యనారాయణ	ఎంసిఎ
సాయి బాలాజీ	----
బాలాజీ	2 కంట్రీస్
క్రాంతి	ఒక్కక్షణం

సమాచారం..



ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)	
టీటీడీసదనం	9
రాణి చిన్నయమ్మారావు సదనం	19
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	3
ఆండాళ్ సదనం	2
పద్మావతి సదనం	1
ధర్మ అప్పరాయ సదనం	100
కాటేజీలు	14

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	27	16
భీమవరం	28	16
తణుకు	28	17
తాడేపల్లిగూడెం	28	17
నరసాపురం	28	17
పాలకొల్లు	28	17
నిడదవోలు	28	17
కొవ్వూరు	28	17
జంగారెడ్డిగూడెం	28	17

బంగారం, వెండి ధరలు (నరసాపురం)	
24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 30,400
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 28,600
వెండి (కేజీ)	: 39,800

ఆకివీడు చేపల మార్కెట్ ధరలు (కేజీ)	
శీలావతి	105.00
పండుగప్ప	350.00
గడ్డిచేప	95.00
రూప్‌చంద్	88.00
బంగారుతీగ	95.00
వాలుగ	140.00
కొరమెన్	330.00
పంగసు	61.00

చికెన్ ధరలు	
ఫారం ధర	84.00
లైవ్ రిటైల్	106.00
విత్ స్కిన్	154.00
స్కిన్ లెస్	175.00

గుడ్డు ధర ఒక్కొంటికి రూ. 3.93

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 72
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 63
వేపుడు శనగపప్పు	రూ. 75
పెసర పప్పు	రూ. 67

'ఆర్వోకి సాంకేతిక అనుమతులు మంజూరు చేయండి'



రైల్వే జీఎంకు వినతిపత్రం ఇస్తున్న ఎంపీ మాగంటి మురళీమోహన్, ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావులు

నిడదవోలు, జనవరి 5 : ఈ ఏడాది మార్చి 31 నాటికి ఆర్వోబీ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించే దిశగా సాంకేతిక అనుమతులను మంజూరు చేయాలని రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీమోహన్ రైల్వే జీఎం వినోద్‌కుమార్‌ను కోరారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ పట్టణంలో ఆర్వోబీ నిర్మాణం చేసే ప్రదేశాన్ని శుక్రవారం పరిశీలించారు. రాజమహేంద్రవరం నుంచి విజయవాడ వైపు ప్రత్యేక రైలుతో వెళుతూ నిడదవోలు ఆగారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీమోహన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు యాభై ఏళ్ల ఆర్వోబీ కల నెరవేరే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, అందుకే రైల్వే ఉన్నతాధికారులు వచ్చారని అన్నారు. ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ మార్చి తరువాత కాలువలకు నీటి విడుదలను నిలిపివేస్తామని, ఈలోపు సాంకేతిక, ఆర్థిక అనుమతులను వేగవంతంగా మంజూరు చేస్తే ఆర్వోబీ నిర్మాణ పనులు వేగవంతంగా ప్రారంభించేందుకు అవకాశం ఉంటుందని జీఎం వినోద్‌కుమార్‌తో అన్నారు. జీఎం వినోద్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అనుమతులు మంజూరు చేసి ఉన్నందున రైల్వేశాఖ నుంచి త్వరితగతిన సాంకేతిక, ఆర్థిక అనుమతులు వచ్చేలా కృషి చేసి త్వరితగతిన పనులు ప్రారంభమయ్యేలా చర్యలు చేపడతామని అన్నారు. మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణ మూర్తి, తెలుగుదేశం పార్టీ పట్ట అధ్యక్షుడు గూడపాటి వెంకట్రావు, పట్టణంలోని వ్యాపార వర్గాలు, పట్టణ వైద్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'వైఎన్'లో ఏపీ చరిత్ర సంఘ సమావేశాలు

» పలు రాష్ట్రాల నుంచి పరిశోధకులు రాక



బ్రోచర్‌ను విడుదల చేస్తున్న వైఎన్ కళాశాల పాలకవర్గం

నరసాపురం, జనవరి 5 : పట్టణంలోని వైఎన్ కళాశాలలో శని, ఆదివారాల్లో ఆంధ్రప్రదేశ్ చరిత్ర సంఘం 42వ సమావేశాలను నిర్వహిస్తున్నట్టు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ చెప్పారు. శుక్రవారం వైఎన్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంబంధిత బ్రోచర్లను పాలకవర్గం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమావేశాలకు దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన సుమారు 100 మంది చరిత్ర పరిశోధకులు హాజరవుతారన్నారు. ప్రాచీన చరిత్ర, ఆర్కియాలజీ, మధ్యయుగ ఆంధ్రప్రదేశ్ చరిత్ర, ఏపీ చరిత్ర, రచన స్థానిక చరిత్రలపై విడివిడిగా సెషన్స్ నిర్వహిస్తామన్నారు. సంఘంలో సుమారు 840 మందికి పైగా శాశ్వత సభ్యత్వం కలిగిన వారు ఉన్నారన్నారు. సమావేశాలకు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచే కాకుండా ఒడిస్సా, తమిళనాడు, పాండిచ్చేరి, జమ్ముకశ్మీర్, ఢిల్లీల నుంచి చరిత్ర పరిశోధకుల ప్రతినిదులు హాజరవుతారన్నారు. ముఖ్య అతిథులుగా ఐసీహెచ్‌ఆర్ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ వై.సుదర్శన్‌రావు, డాక్టర్ వి.సుదర్శనరావు, సంజాయ్ సభోద్, కేఆర్ ఇక్బాల్ ఆహ్మద్, మహాలక్ష్మి రామకృష్ణన్, డాక్టర్ గాదం గోపాలస్వామి విచ్చేస్తారన్నారు. ఎమ్మెల్యే మాధవనాయుడు సమావేశాలను ప్రారంభిస్తారన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కుమార్, పలువురు ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

8 నుంచి వ్యాధినిరోధక టీకాల పంపిణీకి స్పెషల్ డ్రైవ్

ఏలూరు హెల్త్, జనవరి 5 : ఇంతవరకు వ్యాధి నిరోధక టీకాలు తీసుకోని పిల్లల కోసం మరోదఫా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయించింది. ఇంటెన్సివ్ ఇమ్యునైజేషన్ డ్రైవ్ పేరిట ఈ నెల 8, 11, 12 తేదీల్లోను, ఫిబ్రవరి 15, 16, 19 తేదీల్లోను మార్చి 26, 27. 29 తేదీల్లోను వ్యాధినిరోధక టీకాల మందు పంపిణీని చేపట్టనున్నారు. జిల్లాలోని 91 ప్రాధమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలో ఉన్న అన్ని పల్లెలు, ఆవాస ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వ్యాధి నిరోధక టీకాలను పంపిణీ చేస్తారు. పోలియో, బిసిజి, పెంటావాలెంట్, ఇంజెక్టబుల్ పోలియోవ్యాక్సిన్, ఎంఆర్ వ్యాక్సిన్‌లను పంపిణీ చేయాలని కార్యాచరణ రూపొందించారు. మూడు నెలల్లో మూడుదోసుల వంతున టీకాలు ఇస్తారు. డ్రాపవుట్ పిల్లలు, వలస కుటుంబాలు, సంచారజాతులు నివశించే హైరిస్క్ ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్‌ను విస్తృతంగా చేపడతారు. ముఖ్యంగా మురికివాడల్లో సూక్ష్మస్థాయిలో వ్యాక్సినేషన్ చేయడానికి నిర్ణయించినట్లు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ డి.మోహనకృష్ణ తెలిపారు. స్పెషల్‌డ్రైవ్‌లో సేవలు అందించేందుకు ప్రత్యేకంగా దినసరి వేతనం చెల్లింపుపై నియమించిన హైరింగ్ ఏఎన్ఎంలు సేవలను వినియోగించుకుంటారు. జిల్లాలో హైరింగ్ ఏఎన్ఎంలు లేని చోట రోజువారీ జీతం చెల్లింపుపై నియమితులు కావడానికి తమను సంప్రదించాలని డాక్టర్ మోహనకృష్ణ సూచించారు.



విమానం రాకపోకల సమాచారం

గన్నవరం నుంచి బయల్దేరే సర్వీసులు

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866 - 2846729

- **హైదరాబాద్ :** ఉదయం 9.35, సాయంత్రం 5.20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం :** ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు :** ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతి రోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ :** ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై :** ఉదయం 7:55 సాయంత్రం 5:20 (ప్రతి రోజు)
- **తిరుపతి :** ఉతయం 7:55 (బుధవారం మినహా)

మధురపూడి నుంచి..

- **జెట్ ఎయిర్‌వేస్ సర్వీస్**

మొదటిది: మధురపూడి నుంచి హైదరాబాద్‌కు ఉదయం 11.20గంటలకు బయల్దేరుతుంది. **రెండోది:** మధురపూడి నుంచి హైదరాబాద్‌కు మధ్యాహ్నం 2.40 గంటలకు బయల్దేరుతుంది. - **విచారణ కౌంటర్‌నెం:** 0883-2487009

- **స్పైస్‌జెట్ సర్వీస్**

మొదటిది: మధురపూడి నుంచి హైదరాబాద్‌కు 11.35గంటలకు బయల్దేరుతుంది. **రెండోది:** మధురపూడి నుంచి 3 గంటలకు చెన్నై బయల్దేరుతుంది.

విచారణ కౌంటర్‌నెం: 0883-2004002

-కోరుకొండ

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6,8,9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆరోగ్యం మెరుగువుతుంది. ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పై అధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు, వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పొదుపు పథకాలు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): సమీక్షలకు అనుకూలం. గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. శుభవార్త అందుకుంటారు. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జన సంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): అదనపు ఆదాయం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సంతతి విషయాల్లో శుభప్రదం. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు. దూరంలోఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృంద కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీ రంగాల వారు కీలక పదవులు అందుకుంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): కొత్త స్నేహాలు చిగురిస్తాయి బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది. ప్రమోషన్లకు అనుకూలం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): బృంద కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పొట్టకూటి కోసం వచ్చి అనంతలోకాలకు

» యనమదుర్రు రోడ్డులో మినీ బస్సు బోల్తా » ఇద్దరు యువతులు మృతి... 15మందికి గాయాలు.

» మృతులు ఒడిశా రాష్ట్రానికి చెందినవారు » డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని కేసు నమోదు

భీమవరంక్రైం, జనవరి 5 : పక్క రాష్ట్రం నుంచి పొట్ట కూటి కోసం పట్టణానికి వచ్చారు.. రొయ్యల ఫ్యాక్టరీలో కార్మికులుగా చేరారు. అయితే విధి వక్రించింది. బస్సు బోల్తా పడటంతో ఇద్దరు యువతులు మృతి చెందగా మరికొంతమంది గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరంతా ఒడిశా, బరంపురం, విశాఖపట్నం, విజయనగరం ప్రాంతాలకు చెందినవారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భీమవరం పట్టణ సమీపంలోని యనమదుర్రు రోడ్డు లాకుల వద్ద శుక్రవారం తెల్లవారుజామున 1గంట ప్రాంతంలో బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువతులు మరణించారు.. 15 మంది తీవ్రంగా గాయపడగా.. మరో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. గాయపడినవారు భీమవరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఫ్యాక్టరీ నుంచి ఇంటికి వెళుతుండగా...

భీమవరం పట్టణ శివారు యనమదుర్రు రోడ్డులో ఉన్న ఒక ప్రైవేట్ రొయ్యల ప్రొసెసింగ్ కంపెనీలో పనిచేసేందుకు ఒడిశా రాష్ట్రంలోని బరంపురం, పలు ప్రాంతాల నుంచి అలాగే రాష్ట్రంలోని విశాఖ, విజయనగరం, అనకాపల్లి ప్రాంతాల నుంచి సుమారు 500 మంది వరకు వచ్చారు. వారంతా ఆ కంపెనీలో పనిచేస్తూ ఉండటంతో కంపెనీ యజమాని స్థానిక బ్యాంక్‌కాలనీ శివారులో ఉన్న ఒక ప్రాంతంలో వారుండేందుకు క్వార్టర్స్ ఏర్పాటు చేశారు. కంపెనీకి వెళ్ళడానికి, రావడానికి కూడా ప్రైవేట్ వాహనాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలోనే గురువారం రాత్రి 1గంట దాటాక సుమారు కొంతమంది కార్మిక యువతులను మినీబస్సులో ఎక్కించుకుని వసతి గృహానికి



ప్రమాదస్థలంలో మృతదేహాలు

డ్రైవర్ జయరాజు తీసుకు వస్తున్నాడు. అయితే లాకులు దాటిన అనంతరం కేజీఆర్ఎల్ కళాశాల సమీపంలో బస్సు ఒక్కసారిగా అదుపు తప్పడంతో పక్కనే ఉన్న నీళ్ళు లేని బోదెలోకి తిరగబడింది. దీంతో బస్సులో ఉన్న యువతులు ఒక్కసారిగా కేకలు వేశారు. అయితే చిమ్మచీకటి, దట్టమైన పొగమంచు కావడంతో ఎవరూ సంచరించకపోవడంతో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి. కొంతసేపటికి ఆ రోడ్డు పై వెళ్ళేవారు చూసి వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి 108కు సమాచారం అందించి క్షతగాత్రులను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదంలో అక్కడికక్కడే లిజా(22), సుందరి (23) అనే యువతులు మృతి చెందారు. గాయపడిన ఇద్దరు యువతుల పరిస్థితి విషమంగా ఉంది. కొంతమందికి తీవ్రగాయాలయ్యాయి. ప్రస్తుతం అత్యవసర చికిత్స విభాగంలో గురుబరినాయక్, సీమానాయక్ అనే మహిళలు చికిత్స పొందుతున్నారు. అలాగే బెర్సీవా, విశాఖ జిల్లాకు



లిజా మృతదేహం



సుందరి మృతదేహం



చికిత్స పొందుతున్న బెర్సీవా



ఇరుక్కుపోయిన మృతదేహం



చికిత్స పొందుతున్న పిక్కిరాము



పోలీస్‌స్టేషన్‌లో డ్రైవర్ జయరాజు

చెందిన పిక్కిరాము, శిల్ప అనే యువతులు ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. మిగిలిన వారికి ప్రథమచికిత్స చేసి పంపించారు. మృతదేహాలను భీమవరం ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుల బంధువులకు సమాచారం అందించడంతో వారు శుక్రవారం రాత్రికి భీమవరం చేరుకున్నారు. డ్రైవర్ జయరాజు నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లుగా నిర్ధారణ చేసుకున్న పోలీసులు ఆ కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటేశ్వరరావు చెప్పారు.

క్షతగాత్రులను పరామర్శించిన డీఎస్పీ

సమాచారం అందుకున్న నరసాపురం డీఎస్పీ ప్రభాకర బాబు శుక్రవారం ఉదయం భీమవరం పట్టణంలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. అత్యవసర చికిత్స విభాగంలో చికిత్స పొందుతున్న గురుబరినాయక్, సీమానాయక్‌ల పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం పై డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నామని, డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం చోటు చేసుకుందని చెప్పారు.

ఏడుగురికి 14 నెలల జైలు శిక్ష

టి.నరసాపురం, జనవరి 5 : చేతబడి చేసి వ్యక్తి మృతికి కారణమయ్యాడనే నెపంతో భార్య భర్తలను కొట్టి గాయపర్చిన ఏడుగురు వ్యక్తులకు చింతలపూడి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ రామేష్‌నాయక్ 14 నెలల జైలు శిక్ష విధించారని టి.నరసాపుంర ఎస్.ఐ వి.రాంబాబు శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని 2013లో మర్రిగూడెం గ్రామానికి చెందిన పద్దం లక్ష్మణుడు చేతబడి చేయడం వలన కూరం వెంకటేశ్వరరావు చనిపోయాడనే అనుమానంతో అదే గ్రామా నికి చెందిన కుర్సం నరసింహారావు, సోయం వెంకటేష్, కుర్సం శ్రీను, కుర్సం రాము, కుర్సం నాగేంద్రబాబు, కూరం రవి, కట్టం కాటయ్యలు కర్రలతో లక్ష్మణుడు అతని భార్యను కొట్టి గాయపరిచారు. 2013లో పద్దం లక్ష్మణుడు ఫిర్యాదు చేయడంతో అప్పటి ఎస్.ఐ డి.రాంబాబు కేసు నమోదు చేశారు. శుక్రవారం విచారణ చేసిన మేజిస్ట్రేట్ దాడి చేసిన వారికి 14 నెలల జైలు శిక్షతో పాటు ఒక్కో వ్యక్తి రూ.2500 జరిమాన విధించినట్టు ఎస్.ఐ తెలిపారు. శిక్ష పడిన ఏడుగురిని ఏలూరు సబ్‌జైల్‌కు తరలించారు.

పొలం తగాదాపై కేసు నమోదు

ద్వారకాతిరుమల, జనవరి 5 : పొలం తగాదాలో ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఐ.వీర్రాజు తెలిపారు. మండలంలోని తిరుమలంపాలెం గ్రామానికి చెందిన బంటుమిల్లి సుబ్బారావుకు అదే గ్రామానికి చెందిన రొక్కం దుర్గయ్య, నండూరి సత్తియ్యలకు పొలం తగాదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సుబ్బారావు పొలంలో ఉన్న నిమ్మచెట్లను నరికివేయడంపై సుబ్బారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

జి. కొత్తపల్లి గ్రామంలో...

జి.కొత్తపల్లి గ్రామంలో ఓ వ్యక్తిని కొట్టి గాయపరిచిన సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఐ.వీర్రాజు తెలిపారు. గ్రామానికి చెందిన పెండ్లం చీమలయ్యకు అదే గ్రామానికి చెందిన తొంటా వెంకటేశ్వరరావు, నరసింహరావు, సుబ్బలక్ష్మిలకు కూలి డబ్బుల విషయంలో వివాదం చెలరేగి కొట్టి గాయపరిచారు. బాధితుడు చీమలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

పీజీ విద్యార్థులకు 8 నుంచి మిడ్ పరీక్షలు

దివాన్‌చెరువు, జనవరి 5: ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం, అనుబంధ కళాశాలల్లో పోస్టు గ్రాడ్యుయేషన్ చదువుతున్న విద్యార్థులకు ఈనెల 8వ తేదీ నుంచి మిడ్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఎంఏ, ఎంఎస్సీ, ఎంకామ్ చదువుతున్న విద్యార్థులకు నాలుగు రోజుల పాటు ఈ పరీక్షలు జరుగుతాయి. విద్యార్థులు వారు అభ్యసించే కోర్సును బట్టి రెండు నుంచి నాలుగు రోజులు పాటు పరీక్షలకు హాజరవుతారు. 25 మార్కులకు నిర్వహించే ఈ పరీక్షలకు సంబంధించి ప్రశ్నాపత్రాలను అయా కళాశాలల్లో అధ్యాపకులే రూపొందించుకుని పరీక్ష నిర్వహిస్తారు.

డిగ్రీలో ఉద్యోగ ఉపాధి కల్పనా కోర్సులు అమలు చేస్తున్న నన్నయ

గోదావరి జిల్లాల విద్యార్థినీ విద్యార్థులు కొరకు డిగ్రీ విద్యలో ఉద్యోగ, ఉపాధి కల్పనా ఆధారిత కోర్సులను ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం అమలు చేస్తోంది. ఈ ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు అవుతున్న పరిశ్రమలను



ఆచార్య ఎస్ టేకి

దృష్టిలో ఉంచుకుని డిగ్రీ పూర్తి చేసిన వెంటనే విద్యార్థులు ఉద్యోగాలను పొందేందుకు, లేనిపక్షంలో తక్కువ పెట్టుబడితో స్వయం ఉపాధి కల్పించుకేనేందుకు వీలుగా ఈ కోర్సులు



అమలు చేస్తున్నారు. నన్నయ విశ్వ విద్యాలయంలో ఎంబీఏలో 30 సీట్లతో టూరిజం, హాస్పిటాలిటీ కోర్సు అమలు చేస్తున్నారు. ఇక నన్నయ విశ్వ విద్యాలయానికి అనుబంధంగా ఉన్న కొన్ని కళాశాలలో బీఎస్సీలో ఎక్చుటోరియల్ సైన్స్, ఫోరెన్సిక్ సైన్సు, కోర్సులు విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు. కంప్యూటర్స్ పరిజ్ఞానంతో బీకామ్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉన్న ఉద్యోగ అవకాశాల దృష్ట్యా ఈ కోర్సును అమలు చేస్తున్నారు.

నూతన కోర్సులను అందుబాటులోకి తేవాలి

ఆచార్య ఎస్ టేకి, డీన్, అకడమిక్ అఫైర్స్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నిరుద్యోగ యువత నైపుణ్యాలను పెంపొందించుకుని వారి ఆసక్తి మేరకు ఉద్యోగాలను, స్వల్ప పెట్టుబడులతో స్వయం ఉపాధి కల్పించుకునేందుకు వీలుగా కొన్ని కొనత్త కోర్సులు అమలు చేసున్నాం,. కొత్తగా డిగ్రీ కళాశాలలో ప్రారంభించదలచిన వారు ఈ నూతన కోర్సులను విద్యార్థులకు అందుబాటులోకి తేవాలి. దీనివల్ల విద్యార్థులతో పాటు కళాశాల యాజమాన్యాలకు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది

సంక్షిప్తంగా...



లోవరాజు మృతదేహం

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

గోపాలపురం, జనవరి 5 : విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని గుడ్డిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తూర్పుగోదావరి జిల్లా తొండంగి గ్రామానికి చెందిన నడిపల్లి లోవరాజు (34) ఒక ప్రైవేట్ కేబుల్ నెట్‌వర్క్‌లో పనిచేస్తున్నాడు. రోజు వారీ పనుల్లో భాగంగా గుడ్డిగూడెం శివారు మంగయ్య చెరువు వద్ద కేబుల్ పాత వైర్లు మార్చి కొత్తలైన్ అమర్చే పనుల్లో 11 కేవీ వైర్లకు తగలడంతో లోవరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం పోస్టు మార్టం నిమిత్తం గోపాలపురం ఆసుపత్రికి పంపించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ యు.లక్ష్మీనారాయణ తెలిపారు.

కుటుంబ సభ్యుల ఆరోపణ..

ఆసుపత్రి వద్ద కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా యాజమాన్యం కార్మికుడిని పనిచేయించడం తగదని, విద్యుత్ లైన్ ఉన్న ప్రాంతంలో సప్లయి నిలుదల చేయించకుండా పని చేయించడం ఏమిటని ప్రశ్నించారు. యాజమాన్యం నష్టపరిహారం చెల్లించకపోతే శనివారం పోస్టుమార్టం అనంతరం తణుకులో కంపెనీ ఎదుట మృతదేహంతో ధర్నా నిర్వహిస్తామన్నారు.

సింహాద్రి ఎక్స్‌ప్రెస్ ఢీకొని గుర్తు తెలియని వృద్ధుడి మృతి

తాడేపల్లిగూడెం క్రైం, జనవరి 5: గుంటూరు నుంచి వైజాగ్ వెళ్తున్న సింహాద్రి ఎక్స్‌ప్రెస్ ఢీకొని గుర్తు తెలియని ఒక వృద్ధుడు మృతి చెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. తాడేపల్లిగూడెంలోని శివాలయం వద్ద శుక్రవారం పట్టాలు దాటుతున్న వృద్ధుడిని సింహాద్రి ఎక్స్‌ప్రెస్ ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతన్ని స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి సుమారు 65 సంవత్సరాలు ఉంటాయని, తెల్ల బనీయన్, తెల్ల లుంగీ ధరించి ఉన్నట్టు తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు రైల్వే పోలీసులకు తెలపాలన్నారు.

జూదరుల అరెస్టు

ఉంగుటూరు, జనవరి 5: ఉంగుటూరు మండలం కైకరంలో శుక్రవారం పేకాట స్థావరంపై చేబ్రోలు పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.1100లు స్వాధీనం చేసుకున్నట్లు చేబ్రోలు ఎస్ఐ నాగవెంకట్రాజు తెలిపారు.


కుక్కునూరు ప్రమాదంలో మృతిచెందిన యువకులు(ఫైల్)

ప్రాణాలు.. పోతున్నాయ్!

ఆంధ్రజ్యోతి పరిశీలన

మలుపులు తిరిగి ఉన్న గోపాలపురం రోడ్డు



ఏజెన్సీలో పెరుగుతున్న ప్రమాదాలు
90 శాతం గ్రామాలకు బస్ సర్వీస్ నిల్
ప్రైవేటు వాహనాలే దిక్కు
రహదారులు అధ్వానం
ప్రాణాలు కోల్పోతున్న గిరిజనం
పట్టించుకోని నాయకగణం

పాపం.. గిరిజనం పట్టించుకునేవారే లేరు.. ప్రాణాలు పోతున్నా.. కన్నెత్తి చూసిన వారూ లేరు.. ఎన్నికల సమయంలో హామీలిచ్చే నాయకులూ కనిపించరు.. మేమున్నామంటూ ధైర్యం చెప్పే అధికారులు కానరారు.. ఎందుకంటే అది మరో ప్రపంచం.. ఒక్క ఎన్నికల్లో తప్ప ఆ తరువాత కన్నెత్తి చూడని ప్రపంచం.. అందుకే ఆ ఊళ్లు వెళ్లాలంటే కనీసం బస్ సౌకర్యం ఉండదు... రవాణా సదుపాయాలు ఉండవు.. రహదారులు బాగుంటాయా అంటే.. అదీ లేదు.. ఊరు దాటాలంటే ప్రైవేటు వాహనాలే దిక్కు.. దీంతో గిరిజనం ప్రమాదాల బారిన పడుతున్నారు. పట్టించుకునేవారు లేక ప్రాణాలు కోల్పోతున్నారు. బతుకు జీవుడా అంటూ కాలం వెళ్లదీస్తున్నారు.. పశ్చిమ ఏజెన్సీలోని గిరిజనం ప్రమాదాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

ఆర్టీసీ ప్రయాణం.. సురక్షితం.. సుఖవంతం... గిరిజనులకు సురక్షితం లేదు.. ఆ సుఖవంతమైన ప్రయాణంలేదు.. ఎందుకంటే ఏజెన్సీలోని 90 శాతం గ్రామాలకు ఆర్టీసీ బస్ లేదు.. ప్రైవేటు వాహనాలనే ఆశ్రయిస్తున్నారు.. ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.. ట్రాక్టర్లు.. ఆటోలపై ప్రయాణిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల ఏజెన్సీలోని 6 మండలాల్లో ప్రమాదాల సంఖ్య పెరిగింది. దీనిపై నాయకులు దృష్టి సారించాల్సి ఉంది.. గిరిజనుల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సి ఉంది.

అధ్వానంగా రహదారులు

జీలుగుమిల్లి, జనవరి 5 : మండలంలో పలు రహదారులు అధ్వానంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గతేడాది 2017 జనవరి నుంచి ఇప్పటి వరకు సుమారు కేవలం రోడ్డు ప్రమాదాల్లో తెలంగాణా ఆంధ్రా సరిహద్దు జీలుగుమిల్లి మండంలో 21 కేసులు నమోద య్యాయి. వీరిలో 8 మంది ఆయా ప్రమాదాల్లో మృతి చెందారు. 15 మంది గాయపడగా, ముగ్గురు అంగవైకల్యం పొందాల్సి వచ్చింది. రాష్ట్ర సరిహద్దు జీలుగుమిల్లి నుంచి దేవరపల్లి వరకు జాతీయ రహదారిగా అనుమతులు పొందినా రోడ్డు మరమ్మతు పనులు ఇంత వరకు చేపట్టలేదు. దీంతో రహదారిపై ప్రయాణించాలంటేనే ద్విచక్రవాహనదారులు బెంబెలెత్తిపోతున్నారు. గిరిజన గ్రామాల్లో నేటికి కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎక్కువ శాతం ప్రయాణాలకు ట్రాక్టర్లు.. ఆటోలనే ఆశ్రయి స్తున్నారు. మండలంలో అంకన్నగూడెం నుంచి గతంలో జంగారెడ్డిగూడెం బస్సు సర్వీసు ఉండేది. కొంతకాలంగా దీన్ని నిలుపుదల చేశారు. దీంతో గిరిజన గ్రామాల నుంచి మండల కేంద్రానికి వైద్య సేవలు ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుంది. మరో వైపు అధిక సంఖ్యలో జనాన్ని ఆటోల్లో ఎక్కించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. మండలంలో జిల్లేళ్ళగూడెం, రాచన్నగూడెం, కామయ్యపాలెం, బర్రింకలపాడు, చీమలవారిగూడెం, తబిసవారిగూడెం, పండువారిగూడెం, స్వర్ణవారిగూడెం, ములగలంపల్లి, పాకలగూడెం, రౌతుగూడెం, నారాయణపురం, పి.అంకంపాలెం గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాల్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. డెంజర్ జోన్‌లను గుర్తించి ప్రభుత్వ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాల్సి ఉంది. రోడ్డు మలుపులు, తరచు ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. అయితే అధికారులు కన్నెత్తి చూడడంలేదు.

> **ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి**
>
> గిరిజన గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడకుండా పలు గ్రామాల్లో ఆర్టీసీ బస్సులు తిరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. గతంలో పలు గిరిజన గ్రామాలకు బస్సులు నడిచేవి. నేడు ఆ పరిస్థితిలేదు.
>
> **- బి.వీరలక్ష్మీ, సర్పంచి, కామయ్యపాలెం**

8 నెలలు...30కు పైగా ప్రమాదాలు

● ఆరుగురు మృతి
● చంపుతున్న.. పరిహారం!

కుక్కునూరు, జనవరి 5 : పోలవరం పరిహారం అందిన నేపథ్యంలో గత ఆరు నెలలుగా మండలంలో ప్రమా దాలు ఎక్కువగా జరుగుతున్నాయి.పరిహారం అందుకున్న యువత కొత్త ద్విచక్రవాహనాలను కొనుగోలు చేసుకుని మద్యం మత్తులో వేగంగా వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. గత 8 నెలలుగా ప్రమాదాల తీవ్రత పెరిగింది. మే నెల నుంచి గత నెల వరకు పరిశీలిస్తే మండలంలో 30కుపై గా రహ దారి ప్రమాదాలు చోటుచేసుకుంటే అందులో ఆరుగురు మృత్యువాత పడ్డారు.

ఆటోలు.. ట్రాక్టర్లే ప్రయాణ సాధనాలు

జంగారెడ్డిగూడెం, జనవరి 5 : ఊరు దాటాలంటే బస్ సర్వీసు ఉండదు.. పోనీ నడిచి వెళదామంటే రహదారి బాగుండదు.. ఆటోలు.. ట్రాక్టర్లే ప్రయాణ సాధనాలు. దీంతో నిత్యం ఎన్నో ప్రమాదాలు...అశ్రద్ధ ఒకరిదైతే ప్రాణాలను కోల్పోయేది మరొకరు.. ఏజెన్సీ ప్రాంతంలోని బుట్టాయ గూడెం, జీలుగుమిల్లి, కొయ్యలగూడెం, పోలవరం, కుక్కు నూరు, వేలేరుపాడుతో పాటు జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, గోపాలపురం తదితర మండలాల్లోని మారుమూల గ్రామాలకు ఆర్టీసీ బస్ సౌకర్యంలేదు. సర్వీస్ తక్కువగా ఉండడంతో ఆర్టీసీ అధికారులు బస్‌లను నిలుపుదల చేశారు.కొన్ని గ్రామాలకు మాత్రం రోజు ఒక్క సారే బస్ సర్వీసు ఉంటుంది.దీంతో గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు పట్టణాలకు వెళ్ళాలంటే ఆటోలు, ట్రాక్టర్లను ఆశ్రయిస్తున్నారు.అయితే డ్రైవర్లు కనీస నిబం ధనలు పాటించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు.


మెత్తప్పకోటలో ఆటో ప్రమాదం

బయటకు రావాలంటే గగనమే!

పోలవరం, జనవరి 5 : పోలవరం ఏజెన్సీ నుంచి బయటకు రావాలంటే గగనమే. ఎందుకంటే బస్ సర్వీస్ ఉండదు.. గిరిజనులకు సొంత వాహన సదుపాయమూ ఉండదు. దీంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ప్రమాదాలకు గురవుతున్నారు. పోలవరం మండలంలో 15 పంచాయతీల్లో 64 గ్రామాలు ఉండగా కొరుటూరు, శివగిరి, సిరివాక, గెడ్డపల్లి, గిన్నేపల్లి, చిలకలూరు, దారవాడ, తంగేడికొండ, చింతపల్లి, ఉడతపల్లి, మెత్తప్పకోట గ్రామా లకు నేటికీ ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదు. దీంతో ఊరు విడిచి సంతకు రావాలంటే ట్రాక్టర్లను ఆశ్రయించాల్సిందే. ఇటీవల మెత్తప్పకోట గ్రామానికి గిరిజనులు ట్రాక్టర్‌పై వెళు తూ గాట్ రోడ్డుపై ట్రాక్టర్ తిరగబడి ఒక వ్యక్తి ప్రాణాలను కోల్పోయాడు. ఇటువంటి సంఘటనలు సర్వసాధారణంగా మారిపోయాయి.తరచూ ప్రమాదాల బారిన పడి కొంత మంది మృతిచెందగా అధిక మంది క్షతగాత్రులుగా మారు తున్నారు. బతుకు జీవుడా అంటూ కాలం వెళ్లదీస్తున్నారు.

బైక్‌లతో.. బేజారు..

వేలేరుపాడు, జనవరి 5 : పోలవరం పరిహారం అందిన నేపథ్యంలో మండలంలో బైక్‌ల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ట్రాఫిక్ నిబంధనల పట్ల కనీస అవగాహన లేని యువత వచ్చీ రాని డ్రైవింగ్‌లతో బైక్‌లపై విన్యాసాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. గడచిన రెండు నెలల్లో మండలంలో సుమారు 30కు పైగా బైక్ ప్రమాదాలు జరిగి గాయాలపాలైనప్పటికీ ఇవి పోలీసుల దృష్టికి రాకుండానే సెటిల్ అయిపోతున్నాయి.బైక్‌ల వేగంపై పోలీసుల దృష్టి సారించాల్సి ఉంది. ఇప్పటి వరకూ 2017 జనవరి నుంచి ఇప్పటి వరకూ 4 కేసులు నమోద య్యాయి.ఈ కేసుల్లో పలువురు గాయాలపాలయ్యారు.

మలుపులు..ప్రమాదాలకు పిలుపులు

గోపాలపురం, జనవరి 5 : ప్రమాదకరమైన రోడ్లు.. ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు.. ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చే వరకు కనిపించే అవకాశం లేకపోవడంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గోపాలపురం నుంచి దొండపూడికి వెళ్ళే రహదారిలో 8 ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయి. ఎస్ ఆకారపు మలుపుల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతే కాకుండా మండలంలోని చాలా గ్రామాలకు బస్ సౌకర్యం లేకపోవడంతో ప్రమాదాలు చోటు చేసు కుంటున్నాయి. ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్ర యించి ప్రమాదాల బారిన పడుతున్నారు. గోపాలపురం మండలంలో జనవరి 2017 నుంచి ఇప్పటి వరకూ 7 ప్రమాదాలు జరగ్గా ముగ్గురు తీవ్రగాయాలపాలయ్యారు.

బస్‌లేదు.. ప్రాణాలకు రక్షణ లేదు!

బుట్టాయగూడెం, జనవరి 5 : ఎక్కడెక్కడో మారుమూల గ్రామాలు.. కనీస రవాణా సదుపాయం ఉండదు.. ఊరు దాటి రావాలన్నా ఉదయం నుంచి సాయంత్రం వరకూ వేచి ఉండాల్సిందే. ఎందుకంటే ఆటో నిండితేనే కానీ ఆటో డ్రైవర్ కదలడు.. ఏదో ట్రాక్టర్ వెళుతుంటే అదే దిక్కు. దీంతో గిరిజనం ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్లు అధ్వానంగా ఉండడంతో ప్రమాదాల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. బుట్టాయగూడెం మండలంలో చాలా గ్రామాలకు బస్ సౌకర్యం లేదుపీఆర్ గూడెం , కంద్రిక గూడెం, వీరన్నపాలెం, నాగుల గూడెం, పందిరిమామిడిగూడెం, కన్నాపురం తదితర ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగిన పలువురు మరణించారు. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ప్రాణాలపైకి తెచ్చుకుం టున్నారు. బుట్టాయగూడెం మండలంలో జనవరి 2017 నుంచి ఇప్పటి వరకూ సుమారు 150 ప్రమాదాలు జరగ్గా ఐదుగురు చనిపోగా.. 24 మంది గాయపడ్డారు. ఇలా ఏజెన్సీలో ప్రమాదాల తీవ్రత ఇటీవల బాగా పెరిగింది.


చల్లగా ఉండయ్యా : లోకేష్‌కు దీవెన

ఇదీ మన బ్రాండ్ : పాలకొల్లులో సైకిల్‌పై పర్యటిస్తున్న మంత్రి లోకేష్, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

మన ఊరొచ్చారు!


ఆకట్టుకున్న చిన్నారి నృత్య ప్రదర్శన


తాతయ్య సాక్షిగా : ఎన్‌టీఆర్ విగ్రహం పక్క నుంచి అభివాదం


నా అంత అవ్వాలిరా.. చిన్నారితో లోకేష్

జిల్లాలో ఇంటింటికి కుళాయి
రాజకీయాలకతీతంగా పనిచేయండి
పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్

పంచాయతీలకు.. రేటింగ్

పాలకొల్లు, జనవరి 5 : జిల్లాలో తాగునీటి సమస్యను తీర్చడానికి జూన్ 2018 నాటికి ఇంటింటికి కుళాయి ఇవ్వనున్నట్టు రాష్ట్ర పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు రూరల్ పంచాయతీ యాళ్ళవానిగరువులో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. రాజకీయాలక తీతంగా అందరూ కలిసి పనిచేసినప్పుడే అభివృద్ధి జరుగుతుందన్నారు. జిల్లాలో 4,138 అంగన్‌వాడీ భవనాలు నిర్మించామని తెలి పారు. పాఠశాలల్లో బెంచీల ఏర్పాటుకు రూ. 3400 కోట్లు ఖర్చుచేశామన్నారు. బాలికలకు ఉచితంగా సైకిళ్ళు పంపిణీ చేయడానికి ఏడాదికి రూ. 20 కోట్లు వెచ్చిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య మెరుగుపరచడానికి 8692 ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేశామన్నారు. పంచాయతీలకు టెన్ స్టార్ రేటింగ్ ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధమైందని తెలిపారు. అందులో మరుగుదొడ్లు, పాఠశాలకు స్టార్ 1గా, ప్రతీ ఇంటికి విద్యుత్, ప్రతీ ఇంటికి కుళాయి, ప్రతీ గ్రామానికి డంపింగ్ యార్డు, లింక్ రోడ్లు, సైబర్ కనెక్షన్, ప్రతీ కుటుంబానికి కనీసం రూ.10 వేలు ఆదాయం (నెలకు), విద్య, ఆరోగ్యం ఇలా 10 విభాగాల్లో స్టార్ రేటింగ్ ఉంటుందని సిల్వరు, గోల్డ్, ప్లాటినం రేటింగ్ ఉంటుందని, 2019 నాటికి జిల్లాలోని అన్ని పంచాయితీలు ప్లాటినం రేటింగ్ స్థాయికి చేరుకోవాలని లోకేష్ ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న డాక్టర్ నిమ్మల రామానాయుడును వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. సర్పంచ్ స్థాయి నుంచి ఎమ్మెల్యే వరకు అందరూ ఒకే పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకి మీరు వేసే ఓటే ఒక కానుకని అన్నారు. ఎక్సయిజ్ శాఖ మంత్రి కెఎస్ జవహర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను సొంతబిడ్డల్లా చూస్తున్న చంద్రబాబు మరలా అధికారంలోకి వస్తే నవ్యాంధ్ర స్వర్ణాంధ్రగా మారుతుందన్నారు. కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడం సీఎం చంద్రబాబుకే సాధ్యమన్నారు. ఐటీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగం అభివృద్ధిలో మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శమ న్నారు. జిల్లాలో ఆర్‌అండ్‌బీ రహదారులు అధ్వానంగా ఉన్నాయని తెలిపారు.రహదారులను మెరుగు పరచాల్సి ఉందన్నారు. కలెక్టర్ కాటంనేని భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో మరో వెయ్యి కిలోమీటర్లు మేర సీసీ రోడ్లు వేస్తే నూరుశాతం రోడ్ల నిర్మాణం పూర్తవుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 160 గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు నిర్మించామని తెలిపారు. జిల్లాలోని 909 పంచాయతీల్లో గ్రామ మహిళా సంఘాలకు సొంత భవనాలు నిర్మించే ప్రక్రియ మార్చి నాటికి పూర్తవుతుందన్నారు. 700 అంగన్‌వాడీ భవనాలు మార్చికి పూర్తవుతాయని తెలిపారు. డెల్టాలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ. 300 కోట్లతో ప్రతిపా దనలు తయారుచేశామని జూన్, జూలై నాటికి పనులు పూర్తవుతాయన్నారు. జిల్లాలో 6 లక్షల మంది యువతకు వివిధ రంగాల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. జిల్లాలోని ప్రతీ కుటుంబానికి రూ. 10 వేలు ఆధాయం వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు.


వెల్‌కమ్ సార్ : లోకేష్‌కు ఎమ్మెల్యే సుజాత పుష్పగుచ్ఛం


నరసాపురంలో మలశుద్ధి ప్లాంట్ ప్రారంభం


ర్యాలీ


కలెక్టర్ భాస్కర్‌తో చర్చిస్తున్న మంత్రి లోకేష్


అన్నా ఒక్క ఫొటో ప్లీజ్...


ఇదీ సార్ సంగతి.. జడ్పీ ఛైర్మన్ బాపిరాజు


బహిరంగ సభకు హాజరైన జనం

What is myopia?

N. Sunilkumar
Senior Faculty



Sr. Inter PHYSICS

RAY OPTICS

VERY SHORT ANSWER QUESTIONS

1. **Define focal length and radius of curvature of a concave lens.**

Ans: Focal length of a concave lens is the distance between optical centre and principal focus of the lens.
Radius of curvature of a concave lens is the radius of the sphere from which the lens is cut.

2. **What are the laws of reflection through curved mirrors?**

Ans: **Laws of reflection:**
1. The angle of reflection is equal to the angle of incidence.
2. The incident ray, reflected ray and the normal to the reflecting surface at the point of incidence lie in the same plane.

3. **Define 'power' of a convex lens. What is its unit?**

Ans: The power of a convex lens is defined as the tangent of the angle by which a lens converges a beam of light falling at unit distance from the optical centre. It is reciprocal of focal length $P=\frac{1}{f}$

SI unit of power of lens is dioptre (D).

4. **What is dispersion? Which composite colour gets relatively more dispersed?**

Ans: The phenomenon of splitting of white light into its constituent colours is known as dispersion.
Violet colour is relatively more dispersed.

5. **What is myopia? How can it be corrected?**

Ans: When the light from a distant object get converged at a point infront of retina then the distant object is not clearly visible. This defect is called myopia or short-sightedness.
Myopia is corrected by using spectacles having divergent lens (concave lens)
(or)
If the image of a distant object is focussed before the retina then it can not be seen clearly. This defect of eye is called myopia.

6. **What is hypermetropia? How can it be corrected?**


Ans: When the image of near object is formed behind the retina then near objects are not clearly visible. This defect of eye is called hypermetropia. Hypermetropia can be corrected by using spectacles having convergent lens.

SHORT ANSWER QUESTIONS

7. **Define critical angle. Explain total internal reflection using a neat diagram.**

Ans: The angle of incidence corresponding to an angle of refraction of 90^0 is called critical angle. i.e for a given pair of media.

When light travelling from denser medium towards rarer medium is incident on the interface of two media at an angle greater than critical angle it is totally reflected back into denser medium. This phenomenon is called total internal reflection.



Explanation:

When light ray enters from denser medium to a rarer medium it bends away from normal as shown by the ray AO_1B.

The incident ray AO_1 is partially reflected (O_1C) and partially refracted (O_1B). Here angle of refraction 'r' is greater than angle of incidence (i).


As the angle of incidence increases the angle of refraction also increases and finally bacomes $\frac{\pi}{2}$ as shown for ray AO_3. Here refracted ray AO_3D grazes the interface.

Now, if the angle of incidence is further increased as shown for ray AO_4 the refraction is not possible and the incident ray is totally reflected back into denser medium which is called total internal reflection.


8. **With a neat labelled diagram explain the formation of image in a simple microscope.**

Ans: A simple microscope is a converging lens of small focal length.

In a simple microscope object is to be kept at a distance less than or equal to focal length of lens and eye is very close to lens. This forms an erect, magnified and virtual image between object and infinity.



When the object is at distance equal to focal length of the lens, the rays from the object after passing through the lens are parallel to each other. Hence image is formed at infinity as shown in figure (a)



When the object is at a distance less than focal length f of the lens, the rays after passing through the lens diverge away. When these diverging rays are produced back they meet between object and infinity i.e. image is formed between object and infinity (generally at near point) as shown in figure (b).


LONG ANSWER QUESTIONS

9. **(a) Define snell's law. Using a neat labelled diagram derive an expression for the refractive index of the material of an equilateral prism.**
(b) A ray of light, after passing through a medium, meets the surface separating the medium from air at an angle of 45^0 and is just not refracted. What is the refractive index of the medium?

Ans: **Snell's law:** The ratio of sine of angle of incidence (i) to the sine of angle of refraction (r) is a constant. This is called Snell's law.

$\frac{\sin i}{\sin r}=$ constant or $\frac{\sin i}{\sin r}=\mu_{21}$

Here, n_{21} is refractive index of second medium with respect to first medium which is a constant for a given pair of media and for a given wave length of light.



Expression for refractive index of material of prism:

Consider a triangle prism ABC

Let the angle of incidence and angle of refraction of first face AB are i and r_1

The angle of incidence at second face AC be r_2 and angle of refraction or angle of emergence be e.

Here, The angle between emergent ray RS and direction of incident ray PQ is called angle of deviation δ.

From quadrilateral AQNR

$\lfloor A+\lfloor QNR=180^0$ ...(i) ($\because$ angles at vetices Q and R are right angles)

From triangle QNR, $r_1+r_2+\lfloor QNR=180^0$ ...(ii)

from Eq. (i) and (ii), $r_1+r_2=A$ ...(iii)

As total deviation δ is external angle in triangle QMR

$\delta=(i-r_1)+(e-r_2)$

$\delta=i+e-A$ ...(iv)

From Eq.(iv) it is clear that angle of deviation depends upon angle of incidence.

From the graph between angle of incidence (i) and angle of deviation (δ) as shown in figure except for $i=e$ the ray will have same deviation for two values of i and e

At minimum deviation D_m the refracted ray inside the prism is parallel to base BC.

When $\delta=D_m$ we have $i=e$ and $r_1=r_2$

$\therefore$ from Eq. (iii) $2r=A$ or $r=\frac{A}{2}$

from Eq. (iv) $D_m=2i-A$ or $i=\frac{A+D_m}{2}$

The refractive index of prism material with respect to surroundings is

$$\mu_{21}=\frac{\mu_2}{\mu_1}=\frac{\sin i}{\sin r}=\frac{\sin\left(\frac{A+D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$

$$\therefore \mu_{21}=\frac{\sin\left(\frac{A+D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$

(b) Angle of incidence $i=45^0$

angle of refraction $r=90^0$

refractive index $n=?$


As the ray of light is travelling from denser towards rarer (air) medium

$$\mu=\frac{\sin r}{\sin i}=\frac{\sin 90^0}{\sin 45^0}=\frac{1}{\left(\frac{1}{\sqrt{2}}\right)}=\sqrt{2}=1.414$$

10. **(a) Using a neat labelled diagram derive the mirror equation. Define linear magnification.**
(b) An object is placd at 5cm from a convex lens of focal length 15cm. What is the position and nature of the image?

Ans. Mirror equation is the relation between object distance (u) image distance (v) and focal length (f)

$\frac{1}{v}+\frac{1}{u}=\frac{1}{f}$



Derivation: Consider a concave mirror MPN of focal length f

Let an object AB is kept on the principal axis at a distance 'u' from the pole 'P' of the mirror. Consider three rays from A as shown in figure.

The ray AM parallel to principal axis after reflection passes through focus F.

The ray ACN passing through centre of curvature retraces its path after reflection.

The ray AP incident at pole 'P' is reflected back following the laws of reflection.

Now the point A' where all these rays meet is in the image of point 'A'. In the same way the image of point B is at B'.

Here for the object AB image $A'B'$ is formed at a distance v from the pole.

For paraxial rays MP is almost a straight line perpendicular to CP.

From similar triangles $A'B'F$ and MPF

$\frac{B'A'}{PM}=\frac{B'F}{FP}$ or $\frac{B'A'}{BA}=\frac{B'F}{FP}$ ($\because PM=AB$) ...(i)

Also as $\lfloor APB=\lfloor A'PB'$ the triangles $A'B'P$ and ABP are also similar.

$\therefore \frac{B'A'}{BA}=\frac{B'P}{BP}$ ....(ii)

From Eq.(i) and (ii)

$\frac{B'F}{FP}=\frac{B'P}{BP}$ ....(iii)

But $B'F=B'P-FP$

$\therefore$ Eq. (iii) becomes, $\frac{B'P-FP}{FP}=\frac{B'P}{BP}$

Now taking the cartesian sign convention

$B'P=-v, FP=-f$ and $BP=-u$

$\frac{-v-(-f)}{-f}=\frac{-v}{-u}$ or $\frac{v}{f}-1=\frac{v}{u}$

$\frac{v}{f}=1+\frac{v}{u}$ $\therefore \frac{1}{f}=\frac{1}{v}+\frac{1}{u}$

This relation is mirror equation.

Linear magnification: Linear magnification is defined as the ratio of height of the image to height of the object.

$m=\frac{h'}{h}=-\frac{v}{u}$

(b) Object distance $u=-5cm$

focal length $f=15cm$

image distance $v=?$

from lens formula, $\frac{1}{v}-\frac{1}{u}=\frac{1}{f}$

$\frac{1}{v}+\frac{1}{5}=\frac{1}{15}$

$\frac{1}{v}=\frac{1}{15}-\frac{1}{5}=\frac{1-3}{15}=\frac{-2}{15}$ $\therefore v=-7.5cm$

Image is virtual.

సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?

ప్రాచీన భారతదేశ చరిత్ర

1. ఆర్యులు భారతదేశంలో స్థిరపడిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.2000 బి) క్రీ.పూ.1750
సి) క్రీ.పూ.1500 డి) క్రీ.పూ.1000

2. ఆర్యులు భారతదేశంలో నివసించిన తొలి ప్రాంతానికి గల పేరు?
ఎ) గంగా యమున అంతర్వేది బి) ఎగువ సింధు
సి) హిమాలయాలు డి) సప్తసింధు

3. ఆర్యులు స్థానికంగా నివాసం ఏర్పర్చుకొన్న సింధు ప్రజలను ఏ పేరుతో వ్యవహరించేవారు?
ఎ) ద్రవిడులు బి) దస్యులు
సి) పాణీలు డి) దేశీయులు

4. ఆర్యులు ఆగమనం, వారి స్వస్థలాలకు సంబంధించి, రచయితల అభిప్రాయంలో సరైనది?
ఎ) ఆర్యులు జన్మస్థలం యురేషియా - మాక్స్‌ముల్లర్
బి) ఆర్యుల తొలి నివాసం పర్షియా - రోడ్స్
సి) ఆర్యులు టిబెట్ ప్రాంతవాసులు - దయానంద సరస్వతి డి) పైవన్నీ

5. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వలసవచ్చారని పేర్కొంటూ 'ద ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ ఆర్యన్స్' గ్రంథాన్ని రచించింది?
ఎ) లాసెన్ బి) బాలగంగాధర్ తిలక్
సి) రాజారామ్మోహన్‌రాయ్ డి) ఎవరూ కాదు

6. ఆర్యుల గురించి, వారి ఇష్ట దైవాల గురించి తెలిపే భోగజ్‌కోయి శాసనాన్ని ఎక్కడ కనుగొన్నారు?
ఎ) టర్కీ బి) ఇరాన్ సి) ఇండోనేషియా డి) చైనా

7. ఆర్య సంస్కృతికి ప్రతీకమైన వేదాలను 'అపౌరుషేయాలు' అనడానికి కారణం?
ఎ) ప్రపంచంలో తొలి మత గ్రంథాలు కావడం
బి) వీటిని మానవులు సృష్టించలేదు
సి) ప్రాచీన కాలానికి చెంది ఉండటం డి) పైవన్నీ

8. కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గాలను గురించిన చర్చలు ఉన్న వేద భాగం?
ఎ) అరణ్యకాలు బి) బ్రాహ్మణాలు
సి) ఉపనిషత్తులు డి) ఏవీకావు

9. భారత ఆధ్యాత్మిక చింతనకు మూలాధారాలు?
ఎ) ఉపనిషత్తులు బి) అరణ్యకాలు
సి) ఉపవేదాలు డి) బ్రాహ్మణాలు

10. ప్రపంచంలో అతి ప్రాచీన గ్రంథం?
ఎ) రుగ్వేదం బి) జెండ్ అవెస్తా
సి) ఓల్డ్ టెస్ట్‌మెంట్ డి) పంచ్‌జంగ్

11. రుగ్వేదానికి సంబంధించి కింది వాటిలో వాస్తవాన్ని గుర్తించండి?
ఎ) రుగ్వేదంలో మండలాలు 10
బి) రుగ్వేదంలో శ్లోకాలు 1028
సి) రుగ్వేదంలో 1028 సార్లు ప్రయోగించిన పదం 'ఓం'
డి) పైవన్నీ

12. పురుష సూక్తంలో చాతుర్వర్ణ వ్యవస్థను ప్రస్తావించిన వేదం?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

13. రుగ్వేదంలో ప్రస్తావించిన జంతువు, ముఖ్యనదిని పేర్కొనండి?
ఎ) ఆవు - గంగానది బి) ఏనుగు - సింధునది
సి) పులి - గంగానది డి) సింహం - సరస్వతి

14. ఆంధ్రుల ప్రస్తావన ఉన్న ఐతరేయ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

15. సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?
ఎ) సంగీతం బి) మధురం సి) గీతం డి) శ్రావ్యం

16. బ్రాహ్మణాల్లో పెద్దదైన శతపథ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం
సి) సామవేదం డి) అధర్వణవేదం

17. 'సత్యమేవ జయతే' అనే వాక్యం ఉన్న మండోక ఉపనిషత్తు ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

18. కింది వాటిలో అధర్వణవేదానికి సంబంధించి వాస్తవం ఏది?
ఎ) ఆయుర్వేద వైద్యానికి నిలయం
బి) మంత్రాలు, వశీకరణ శక్తులకు నిలయం
సి) గణిత శాస్త్రానికి నిలయం డి) పైవన్నీ

19. కింది వాటిలో వేదాంగాలు, వాటి అంశాల సరిజత క్రమం.

1. కల్ప	ఎ. సక్రమ ఉచ్చారణ
2. శిక్ష	బి. సూత్రాలు
3. నిరుక్త	సి. స్వర ఉచ్చారణ
4. చందస్సు	డి. భాషోత్పత్తి
5. జ్యోతిష్యం	ఇ. భవిష్యత్ తరం

ఎ) ఎ, బి, సి, డి, ఇ బి) ఇ, డి, సి, బి, ఎ
సి) బి, ఎ, డి, సి, ఇ డి) ఎ, డి, సి, ఇ, బి

20. కింది వాటిలో ప్రాచీన కాలం నాటి నదులను నూతన పేర్లతో జతపరచండి.
ఎ) అస్కిణి - చీనాబ్ బి) సురౌపి - సరస్వతి
సి) సుతుద్రి - సట్లెజ్ డి) పైవన్నీ

21. ఆర్యుల రాజ్యాలకు గల పేరు?
ఎ) నగర రాజ్యాలు బి) తెగల రాజ్యాలు
సి) ఉన్నత రాజ్యాలు డి) వలస రాజ్యాలు

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ హిస్టరీ

22. ఆర్య తెగల మధ్య జరిగిన చారిత్రక యుద్ధం?
ఎ) దశరాజగణ యుద్ధం బి) తెగ రాజుల యుద్ధం
సి) కురుక్షేత్ర యుద్ధం డి) ఏదీకాదు

23. దశరాజగణ యుద్ధంలో విజయం సాధించిన భరత తెగ పాలకుడు?
ఎ) సుధాముడు బి) శత్రుజ్ఞుడు సి) తక్షుడు
డి) భరతుడు

24. ఆర్యుల పరిపాలనలో వివిధ స్థాయిలను తెలిపే పాలన క్రమం.
ఎ) గ్రామ - విష్ - కుల - జన
బి) కుల - గ్రామ - విస్ - జన
సి) జన - కుల - విష్ - గ్రామ
డి) విస్ - గ్రామ - కుల - జన

25. ఆర్యుల కాలంలో సభ, సమితుల కర్తవ్యం?
ఎ) పన్నుల వసూళ్లు బి) సలహా సంస్థలు
సి) శాసన సంస్థలు
డి) గ్రామ పాలన సంస్థలు

26. రుగ్వేదం కాలంలో అత్యంత ప్రాముఖ్యం పొందిన ప్రభుత్వ ఉద్యోగి?
ఎ) సేనాని బి) యువరాజు
సి) పురోహితుడు డి) గ్రామణి

27. ఆర్యుల కాలంలో ప్రజాస్వామ్య విధానానికి నిదర్శనంగా నిలిచే లక్షణం?
ఎ) గ్రామ పాలన బి) రాజును ఎన్నుకోవడం
సి) స్త్రీలకు ఉన్నత అవకాశాలు ఇవ్వడం
డి) కుల వ్యవస్థ లేకపోవడం

28. తెగలోని ప్రజలందరికీ సభ్యత్వం కలిగి, రాజన్‌ను ఎన్నుకొనే సంస్థ?
ఎ) సభ బి) సమితి
సి) విధాత డి) గణ

29. రుగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి?
ఎ) వడ్రంగం బి) వ్యవసాయం
సి) పశుపోషణ డి) వాణిజ్యం

30. పశువుల మందల కోసం ఆర్య తెగల మధ్య జరిగే యుద్ధాలు?
ఎ) పాణీలు బి) గోవిష్టులు సి) గవిష్టి డి) గణాలు

31. ఆర్యులకాలంలో పరిపాలన అధికారులు, విధులకు సంబంధించి సరైనది?
ఎ) గూఢచారి - స్పాస బి) రక్షక భటుడు - జీవగృభ
సి) పచ్చిక మైదానాల పర్యవేక్షకుడు - వ్రజపతి
డి) పైవన్నీ

32. ఆర్యుల కాలంలో సోమ, సుర అనేవి?
ఎ) గ్రామసభలు బి) రెవెన్యూ డివిజన్లు
సి) మత్తు పానీయాలు డి) న్యాయస్థానాలు

33. రుగ్వేద ప్రజలు తమ రక్షణ కోసం రాజుకు చెల్లించే పన్ను?
ఎ) బలి బి) భాగ సి) సుల్క డి) పైవన్నీ

34. రుగ్వేద కాల యుద్ధాల్లో తరచూ వాడే పదం 'పురు చరిష్ను' అంటే?
ఎ) పదాతి దళాలు బి) రథాల వరుసలు
సి) అశ్విక దళాలు డి) కదిలే కోటలు

35. ఆర్యుల కాలంలో విశ్వపర, లోపాముద్ర, గార్గి, ఘోష్ అనేవారు?
ఎ) వేద పండితులు బి) మహిళా విద్వాంసులు
సి) మహిళా పాలకులు డి) రాజు బంధువులు

36. ఆర్యులు ఎక్కువగా ధరించే వస్త్రాలు?
ఎ) పట్టు వస్త్రాలు బి) నూలు వస్త్రాలు
సి) ఉన్ని వస్త్రాలు డి) పైవన్నీ

37. ఆర్యుల ఆభరణంగా, ప్రామాణిక ద్రవ్యంగా చెలామణీ అయినది?
ఎ) నిష్కం బి) శతమానం సి) కర్షాపణం డి) సువర్ణం

38. ఆర్యులు గుర్రాలను ఎక్కువగా ఏ కార్యక్రమాలకు ఉపయోగించారు?
ఎ) వ్యవసాయం బి) యుద్ధాలు
సి) రథ పందేలు డి) రవాణా

39. ఆర్యులకు సంబంధించి వస, అభివసు, నివి అనేవి దేనికి సంబంధించినవి?
ఎ) వస్త్రాలు బి) ఆహార పదార్థాలు
సి) పన్నులు డి) నాణేలు

40. ఆర్యుల ప్రధాన ఆరాధ్య దైవం?
ఎ) ఇంద్రుడు బి) బ్రహ్మ
సి) మహేశ్వరుడు డి) శ్రీరాముడు

41. రుగ్వేద ఆర్యులు ఇంద్రుడిని ఏ పేరుతో పూజించేవారు?
ఎ) విజయుడు బి) పురంధరుడు
సి) వజ్రాయుధుడు డి) సురరాజు

42. సర్వాంతర్యామిగా, నీతి పాలకుడిగా ఆర్యులు ఏ దేవుడ్ని ఆరాధించారు?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు
సి) అశ్విని దేవతలు డి) అగ్ని

43. ఆర్యులు మధ్యవర్తి, పథకృతి అనే పేర్లతో ఆరాధించే దైవం?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు సి) అగ్ని డి) సోముడు

44. నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు అనుసరించిన మతాన్ని 'హెనోథియిజం' అంటారు. దాని అర్థం?
ఎ) ప్రకృతి ఆరాధన బి) దేవుడు సర్వాంతర్యామి
సి) అన్ని మతాలు ఒక్కటే
సి) దేవుడు ఒక్కడే, రూపాలు వేరు

45. రాజకీయ అంశాల్లో రుగ్వేద, మలివేద కాలాల మధ్య తేడాల్లో సరైనది.
ఎ) రాజన్ విరాట్, సామ్రాట్ బిరుదులు ధరించారు
బి) సభ, సమితులు ప్రాధాన్యం కోల్పోయాయి
సి) మహిళల స్వేచ్ఛ అడుగంటింది డి) పైవన్నీ

46. పురోహితుడికి వధువును కానుకగా ఇవ్వడాన్ని ఏ వివాహంగా పరిగణిస్తారు?
ఎ) ఆర్ష వివాహం
బి) దైవ వివాహం
సి) బ్రహ్మ వివాహం
డి) ప్రజాపత్య వివాహం



ఎస్.రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

47. వరకట్నం, కన్యాశుల్కం లేకుండా జరిగే వివాహాలను ఆర్యుల కాలంలో ఏమని పిలిచారు?
ఎ) ఆర్ష వివాహం
బి) అసుర వివాహం
సి) ప్రజాపత్య వివాహం
డి) బ్రహ్మ వివాహం

48. భారతదేశంలో క్రీ.పూ. 1000లో ఇనుమును కనుగొన్న ప్రాంతం?
ఎ) గాంధార బి) తక్షశిల సి) వారణాసి డి) గిరివ్రజం

49. మలివేద కాలంలో విధులు నిర్వహించే ఉద్యోగుల్లో సరైనది.
ఎ) సంగ్రాహిత - కోశాధికారి
బి) బాగదుఘ - పన్నుల వసూళ్లు
సి) అక్షవహ - జూదగృహ పర్యవేక్షణ డి) పైవన్నీ

50. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే గ్రంథాలు వాటి సంఖ్యను తెలిపే సరైన క్రమం?
ఎ) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
బి) వేదాలు 4, ఉపవేదాలు 5, ఉపనిషత్తులు 100, పురాణాలు 3
సి) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 100, పురాణాలు 21
డి) వేదాలు 4, ఉపవేదాలు 6, ఉపనిషత్తులు 108, పురాణాలు 18

51. పంచమవేదం, జయసంహితగా పేరుపొందిన భారత ఇతిహాస గ్రంథం?
ఎ) రామాయణం బి) మహాభారతం
సి) భాగవతం డి) ఏదీకాదు

52. కురుక్షేత్రంలో కౌరవ పాండవుల మధ్య చారిత్రక యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.800 బి) క్రీ.పూ.750
సి) క్రీ.పూ.700 డి) క్రీ.పూ.620

సమాధానాలు

1) సి	12) ఎ	23) ఎ	34) డి	45) డి
2) డి	13) డి	24) బి	35) బి	46) బి
3) బి	14) ఎ	25) సి	36) సి	47) సి
4) డి	15) డి	26) సి	37) ఎ	48) ఎ
5) బి	16) బి	27) బి	38) ఎ	49) డి
6) బి	17) డి	28) బి	39) ఎ	50) ఎ
7) బి	18) డి	29) సి	40) ఎ	51) బి
8) సి	19) సి	30) సి	41) బి	52) బి
9) ఎ	20) డి	31) డి	42) బి	
10) ఎ	21) బి	32) సి	43) సి	
11) డి	22) ఎ	33) ఎ	44) డి	

అడ్మిషన్స్



ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.

వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16

చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16

వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

మ్యాట్ - ఫిబ్రవరి 2018

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మేనేజ్‌మెంట్ సంస్థలోని ఎంబిఏ, పిజిడిఎం కోర్సుల్లో ప్రవేశానికి ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఎఐఎంఏ) దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా అర్హులే.

ఎంపిక: మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ:
2018 ఫిబ్రవరి 4 (పేపర్ బేస్డ్ టెస్ట్), 2018 ఫిబ్రవరి 10 (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 26

వెబ్‌సైట్: http://apps.aima.in/matfeb18/

ఏలూరు
నియోజకవర్గం

ఏలూరు రూరల్ - కల్చరల్ - స్పోర్ట్స్ - కలెక్టరేట్ - సెంట్రల్

ఆలయాల ఆస్తులు రక్షించుకోవాల్సిన బాధ్యత కమిటీలదే

ఏలూరు రూరల్, జనవరి 5 : దేవాలయాలు, మసీదులు, చర్చిలు ఆస్తులను రక్షించుకోవాల్సిన బాధ్యత కమిటీ సభ్యులతోపాటు భక్తులపై కూడా ఉందని నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యుడు పెదబాబు అన్నారు. పెరుగుచెట్టు సెంటర్‌లో నందమియా మసీదుకు చెందిన స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. తన సొంత నిధులతో రెండు అంతస్తుల్లో నాలుగు షాపులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. షాపులను సక్రమంగా నిర్వహిస్తూ వచ్చే ఆదాయాన్ని మసీదు అభివృద్ధికి ఉపయోగించాలన్నారు.

సంక్షిప్తంగా

బొమ్మల కొలువు ఏర్పాటు చేయండి

ఏలూరు రూరల్, జనవరి 5 : సంక్రాంతి సందర్భంగా బ్రాహ్మణ సామాజిక వర్గాల కుటుంబాల వారందరూ బొమ్మల కొలువులు ఏర్పాటు చేయాలని నగర బ్రాహ్మణ ఐక్య కార్యాచరణ సమితి మహిళా విభాగం అధ్యక్ష, కార్యదర్శులు కె.తాయారు, కొడాలి హిమబిందు కోరారు. భవిష్యత్ తరాల వారికి సంప్రదాయ ఫలాలను అందించినవారం అవుతామన్నారు. 14, 15, 16 తేదీల్లో బొమ్మల కొలువులు ఏర్పాటు చేయాలన్నారు.

హిందూ ధర్మంపై కుట్ర

ఏలూరు రూరల్, జనవరి 5 : హిందూ ధర్మాన్ని అప్రతిష్టపాలు చేయడానికి కొన్ని స్వార్థపర శక్తులు కుట్ర చేస్తున్నాయని బ్రాహ్మణ ఐక్య కార్యాచరణ సమితి నగర అధ్యక్షుడు సత్యవాడ దుర్గాప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.వి. రమణ అన్నారు. హిందువుల్లో అనైక్యత చర్చి ఆలయాల్లో దైవంతో చెలగాటం ఆడుతున్నారని, ఇది సరికాదన్నారు. దేవస్థానం పాలకవర్గాల నియామకంలో రాజకీయాలతో అనర్హులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యదర్శి తోలేటి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి సిహెచ్. మదనమోహన్ పాల్గొన్నారు.

బాధితులకు సాయం

ఏలూరు రూరల్, జనవరి 5 : అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి వైసీపీ నేతలు సాయం అందించారు. 24వ డివిజన్ ఫిరంగులదిబ్బలో పల్లెబోయిన శ్రీనివాస్, నాగరాజు ఉంటున్న ఇళ్లు శుక్రవారం అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. వైసీపీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, నాయకులు బాధితులను పరామర్శించారు. రూ.ఐదు వేల సాయం అందించారు. సిరిపల్లి ప్రసాద్, నెరుసు చిరంజీవి, కడవకొల్లు సాంబ, బోడా కిరణ్ పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో మీరు చూస్తున్న సమస్యలను మా దృష్టికి తీసుకు రండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం.

ఏలూరు సిటీ : 9985401668
ఏలూరు క్రైం : 9848238482
ఏలూరు అర్బన్ : 9848220735
ఏలూరు రూరల్ : 9441556656
ఏలూరు టూటౌన్ : 9247855290

పత్రిక కోసం..

ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : 99854 11557

ప్రకటనల కోసం..

స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : 99854 22203

పేదలకు అండగా ఉంటా

» జన్మభూమి సభల్లో ఎమ్మెల్యే బడేటి బుజ్జి


సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే


ప్రసంగిస్తున్న ప్రత్యేకాధికారి ఉదయలక్ష్మి

ఏలూరురూరల్, జనవరి 5 : నియోజకవర్గంలో ప్రతీ కుటుంబానికి అండగా ఉంటానని, ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుస్తానని ఎమ్మెల్యే బడేటి బుజ్జి స్పష్టం చేశారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని 37, 41, 42, 44, 46, 47 డివిజన్లలో శుక్రవారం నిర్వహించారు. 44వ డివిజన్‌లో కార్పొరేటర్ పొరిపిరెడ్డి లిల్లీకుమారి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించివాటిని తీర్చడానికి జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ నగరంలో అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామన్నారు. గర్భిణులకు సీమంతం నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు.

సంక్షేమ ఫలాలు అందిస్తాం

అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే జన్మభూమి సభ ప్రధాన ఉద్దేశమని జన్మభూమి ప్రత్యేక అధికారి, బీసీ సంక్షేమశాఖ చీఫ్ సెక్రటరీ బి.ఉదయలక్ష్మి అన్నారు. 37వ డివిజన్‌లో జన్మభూమి సభలో ఆమె పాల్గొన్నారు. అభివృద్ధికి, జీవిత ఉన్నతికి విద్యే మార్గమమన్నారు. ప్రతీ ఒక్కరికి మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. ఎమ్మెల్సీ రాము సూర్యారావు, డిప్యూటీ మేయర్ నాయుడు పోతురాజు, ఏఎంసీ చైర్మన్ పూజారి నిరంజన్, గుడివాడ రామచంద్రకిషోర్, విప్ గూడవల్లి వాసు, కొల్లేపల్లి రాజు, దాకారపు రాజేశ్వరరావు, ఆర్ఎస్ఆర్ నాగేశ్వరరావు, బి.బాలాజీ, పీటీ.నాగేశ్వరరావు, కార్పొరేటర్ భీమవరపు హేమసుందరి, ప్రత్యేకాధికారి కరుణకుమారి, కార్పొరేటర్లు బుట్టి రత్నం, దాకారపు రాజేశ్వరరావు, నగరపాలక సంస్థ కమిషనర్ మోహన్‌రావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

సమస్యలులేని గ్రామంగా వెంకటాపురం పంచాయతీని తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే బడేటి బుజ్జి పేర్కొన్నారు. వెంకటాపురం పంచాయతీ హనుమాన్‌నగర్ ప్రాంతంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. హనుమాన్‌నగర్‌లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరందించే ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు గురైంది. మరమ్మతులకు తన సొంత నిధుల నుంచి లక్ష రూపాయలు మంజూరు చేస్తున్నట్టు సభలో ప్రకటించారు. కార్యక్రమంలో చెరుకూరి దీప్తి ఉష, వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, ఏఎంసి చైర్మన్ పూజారి నిరంజన్, వైస్ చైర్మన్ లింగిశెట్టి శశికుమార్, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీటీసీల చాంబర్ అధ్యక్షుడు పైడి వెంకట్రావు, ఎంపీటీసీలు మాకాల రమేష్, దావుద్, అంబటి రజనీకుమార్, మెరుగుమాల శ్రీను, ఎ.అశోక్‌బాబు, కడియాల విజయలక్ష్మిచౌదరి, రెడ్డి నాగరాజు, వార్డు సభ్యులు చిన్ని అర్జున్, చలపతిరావు, వెలిశెట్టి శేఖర్, దుర్గ, కుమారి, లక్ష్మీకుమారి, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

రామవతారంలో స్వామి వారు



రామావతారంలో స్వామివారు
విశేష అలంకారంలో గోదాదేవి

ఏలూరు కల్చరల్, జనవరి 5 : నగరంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వైష్ణవ ఆలయాల్లో స్వామి, అమ్మవార్ల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి తెల్లవారుజాము నుంచి విశేష పూజలు, ప్రత్యేక అర్చనలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం వేకువజామున భక్తులు స్వామి, అమ్మవార్లను, గోదాదేవిని దర్శించుకున్నారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా అగ్రహారంలోని జనార్ధన స్వామి ఆలయంలో స్వామివారిని బలరామ అవతారంలో అలంకరించారు. పవరుపేటలోని వాసు దేవాలయంలో స్వామివారిని రామవతారంలో అలంకరించారు. గోదాదేవికి విశేష పూజలు చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. శనివారపుపేట, చెన్నకేశవ స్వామి ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు చేశారు. ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణ, ప్రత్యేక పూజలు చేశారు. ధనుర్మాసం సందర్భంగా ప్రతీరోజూ వేకువజాము నుంచే ప్రత్యేక కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు విష్ణు సహస్రనామాలు, లలితా సహస్ర నామాలు, గోవింద నామం పారాయణం చేశారు.

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి


సీమంతం నిర్వహిస్తున్న మేయర్

ఏలూరు రూరల్, జనవరి 5 : రాష్ట్రంలో మహిళాభివృద్ధి, మహిళా శిశు సంరక్షణకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని మేయర్ షేక్ నూర్జహాన్ అన్నారు. చేపలతూము సెంటర్‌లో మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాల్లో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బి.ఉదయలక్ష్మితో కలిసి మేయర్ పాల్గొన్నారు. మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ గర్భిణులకు ఐసీడీఎస్ ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. అన్న అమృత హస్తం కింద ఒక పూట పూర్తి భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. ఉదయలక్ష్మి మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అమృత హస్తం, బాలామృతం, సబల, గోరుముద్దలు, మధ్యాహ్నభోజనం తదితర పథకాలను మాతా శిశు సంరక్షణకు అమలు చేస్తుందన్నారు. పలువురు గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్పొరేటర్ భీమవరపు హేమసుందరి, డిప్యూటీ మేయర్ నాయుడు పోతురాజు పాల్గొన్నారు.


బాధ్యతలు స్వీకరించిన సర్వేశ్వరరావు

ఎంఈవోగా సర్వేశ్వరరావు

ఏలూరు రూరల్, జనవరి 5 : మండల ఇన్‌చార్జి విద్యాశాఖాధికారిగా ఎ.సర్వేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన సత్రంపాడు ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన సర్వేశ్వరరావును యూటీఎఫ్ మండల శాఖ నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడానికి సమష్టిగా కృషి చేయాలని సర్వేశ్వరరావు కోరారు. ఇ.శేఖర్‌బాబు, నంబూరి రాంబాబు, జీవీ.సూరపరాజు, వై.పైడియ్య, బి.మోహన్‌రావు, షేక్ జాన్‌వలి, పూర్ణశ్రీ, జి.కృష్ణ, పి.సురేష్, టి.ప్రసాద్, సుందరరాజు, ప్రభాకర్, నవీన్‌కుమార్ అభినందనలు తెలిపారు.

మందకృష్ణను తక్షణం విడుదల చేయాలి

» ఎమ్మార్పీఎస్ కార్యకర్తల డిమాండ్


బీజేపీ నాయకులకు వినతిపత్రం సమర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఏలూరు టూటౌన్, జనవరి 5 : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణను మాదిగను తెలంగాణ ప్రభుత్వం బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కార్యకర్తలు చేపట్టిన నిరసన, ఉపవాస దీక్షలు 5వ రోజుకు చేరుకున్నాయి. కండ్రిక గూడెం సెంటర్ వద్ద శుక్రవారం ఉపవాస దీక్షలను నిర్వహించారు. అనంతరం బీజేపీ నగర అధ్యక్షుడు నాగం శివకు బీజేపీ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. జిల్లా ఇన్‌చార్జి ఎ.విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికలకుముందు బీజేపీ అధికారంలోకి వస్తే వందరోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడిచినప్పటికీ ఇంతవరకు ఎస్సీ వర్గీకరణ ఊసే ఎత్తడం లేదన్నారు. వర్గీకరణ చేయకుండా మాదిగ, ఉపకులాలకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. పైగా వర్గీకరణ చేయాలంటూ ఉద్యమం చేపట్టిన మందకృష్ణ మాదిగను అరెస్టుచేసి, భయపెట్టి ఉద్యమాన్ని నీరుగార్చాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల రమేష్ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయపార్టీలు మాదిగలను మోసం చేశాయని ఆరోపించారు. 2019 ఎన్నికల్లో అన్ని పార్టీలను బహిష్కరించి మిలిటెంట్ పోరాటాలకు సిద్ధమవుతామన్నారు. రాజకీయపార్టీలకు వర్గీకరణపై చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టి ఇచ్చినమాట నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో జి.రాజేష్, తోటకూర కిషోర్, ఆర్.ముత్తయ్య, కె.బుజ్జి, బి.రంగ, వై.ప్రతాప్, మరియదాసు, ఎన్.ఆదాం, వై.వెంకటేష్, కె.అబ్రహం పాల్గొన్నారు.

మెగా జాబ్‌మేళా సద్వినియోగం చేసుకోవాలి : కారెం శివాజీ

ద్వారకాతిరుమల, జనవరి 5 : ఎస్సీ, ఎస్టీ కమిషన్ వికాస్ ఆధ్వర్యంలో అమలాపురంలో శనివారం జరిగే ఎస్సీ, ఎస్టీ మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ కోరారు. కోడిగూడెంలో శుక్రవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 36 కార్పోరేట్ కంపెనీలు, నాలుగువేల ఉద్యోగాలు కల్పించే దిశగా మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. 10వ తరగతి నుంచి పీజీ వరకు చదువుకున్న మహిళలు, పురుషులు హాజరుకావచ్చునని, ధ్రువీకరణపత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మౌఖిక పరీక్షలకు హాజరుకావాలని తెలిపారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, టెలికం, ఎలక్ట్రానిక్, తదితర మెగాకంపెనీలు హాజరువుతాయని, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరిజిల్లాలవారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాజమహేంద్రవరంలో నన్నయ యూనివర్శిటీలో జరిగిన మెగా జాబ్‌మేళాలో 1150 మంది హాజరుకాగా, 590 మంది ఉత్తీర్ణులయ్యారని, వారందరికీ ఉద్యోగనియామక పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు.



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ

దుర్మార్గుల ఆట కట్టిస్తాం

స్వాతంత్ర్యం వచ్చి ఆరు దశాబ్దాలు కావస్తున్నా ఇప్పటికీ అంటరానితనం, కులవివక్షత చూపుతున్న దుర్మార్గులపై కఠిన చర్యలు తీసుకుంటామని శివాజీ హెచ్చరించారు. ఇప్పటికీ కులదూషణ, సాంఘిక బహిష్కరణ, సామూహిక దాడులు, మానభంగాలు జరగడం విచారకరమన్నారు. కులవివక్షతను రూపుమాపడానికి ఎస్సీ, ఎస్టీలతోపాటు ఇతర కులాలు కూడా కలిసి పోరాడితేనే కులవివక్షత రూపుమాపుతుందని అన్నారు. రాష్ట్రంలో దళితులకు ఇచ్చిన భూములను కొంతమంది ఆక్రమించారన్నారు. త్వరలోనే జిల్లా సమీక్షలు ఏర్పాటు చేసి దళితులకు భూములను వెనక్కు ఇప్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసేందుకు కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అలుగు ఆనందశేఖర్, కర్రి భీమేశ్వరరావు, కస్సే బాలకృష్ణ, వి.శ్రీను, పాకల శ్రీనివాస్, వేణు, గురజాల మంగారావు, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యావికాసంపై పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్మన్ బాపిరాజు

నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

» జడ్పీ చైర్మన్ బాపిరాజు

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 5: జిల్లాలో 10వ తరగతి ఉత్తీర్ణత పెంచి 100 శాతం వచ్చేటట్లుగా చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు డిఇవో సి.వి.రేణుకను ఆదేశించారు. శుక్రవారం జిల్లాప్రజాపరిషత్ చైర్మన్ ఛాంబరులో నిర్వహించిన కార్యక్రమంలో 10వ తరగతి స్టడీమెటీరియల్ బుక్స్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా విద్యాదానం గొప్ప దానమని ఆయన కొనియాడారు. ప్రతీ సంవత్సరం జిల్లాలో ఉన్న 3 వేల పైచిలుకు తెలుగు, ఇంగ్లీషు మీడియం స్కూళ్ళ పేదవిద్యార్థులందరికీ కూడా కూడా ఈ పుస్తకాన్ని నిష్ణాతులైన అధ్యాపకులు, నిపుణులతో సంప్రదించి వారితో ఈ పుస్తకాన్ని జిల్లా కామన్ ఎగ్జాబినేషన్ బోర్డు, పశ్చిమగోదావరి జిల్లా వారి ద్వారా ముద్రించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఇవో జిల్లాపరిషత్ డి.సత్యనారాయణ, డిఇవో రేణుక, నిడమర్రు జడ్పీటిసి దివాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి క్రీడ పోటీల్లో ఖోఖో ఆడుతున్న మహిళలు

ఉత్సాహంగా జన్మభూమి క్రీడా పోటీలు

ఏలూరు స్పోర్ట్స్, జనవరి 5 : జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా క్రీడీ పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్‌ఎ.అజీజ్ తెలిపారు. ఏలూరు పరిసర ప్రాంతాలతోపాటు జిల్లా వ్యాప్తంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, కేరమ్స్, అథ్లెటిక్స్, కోతికొమ్మచ్చి, గోలీ ఆట, తొక్కుడు బిళ్ళ, స్కిప్పింగ్, త్రోబాల్ వంటి సంప్రదాయ క్రీడలు నిర్వహించామన్నారు. శుక్రవారం వరకు గ్రామాల్లో పోటీలు నిర్వహించామన్నారు. ఏలూరులో కూడా ఉత్సాహపూరిత వాతావరణంలో పోటీలు నిర్వహించామన్నారు. పోటీలకు విశేష స్పందన లభించిందన్నారు. ఈనెల 6 నుంచి మండల స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నామని, ఈ పోటీల్లో కూడా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అన్ని మండల కేంద్రాల్లో ఈ నెల 7వ తేదీ ఉదయం 6 గంటలకు 5కెరన్‌కు నియమించబడిన జన్మభూమి మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తహసీల్దార్లు, స్థానిక వ్యాయామ ఫిజికల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు సహాయంతో విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.



సీనియర్స్ క్రికెట్‌లో జిల్లా విజేతగా నిలిచిన సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల జట్టు



జూనియర్స్ క్రికెట్‌లో జిల్లా విజేతగా నిలిచిన సీఆర్ఆర్ పాలిటెక్నిక్ జట్టు

క్రికెట్ విజేత సీఆర్ రెడ్డి

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 5 : భీమవరం కేజీఆర్ఎల్ కళాశాల మైదానంలో జరిగిన ఇసిసి-2017 క్రికెట్ పోటీల ఫైనల్స్‌లో సీనియర్స్, జూనియర్స్ విభాగాల లోను ఏలూరు సీఆర్ఆర్ విద్యాసంస్థల జట్లు ఘన విజయాలను నమోదు చేశాయి. సీనియర్స్ విభాగంలో సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల జట్టు భీమవరం విష్ణు ఇంజనీరింగ్ కళాశాల జట్టుపై 19 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో ఈ నెల 7న చీరాల సెయింట్ ఆన్స్ కళాశాలలో నిర్వహించనున్న సెంట్రల్ ఆంధ్రాజోన్ ఇసిసి-2017 జోనల్‌స్థాయి క్రికెట్ పోటీలో జిల్లా తరపున పాల్గొనేందుకు సిఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల జట్టు ఎంపికైంది. ఇక జూనియర్స్ విభాగంలో సీఆర్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు భీమవరం బి.సీతా పాలిటెక్నిక్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. మొదట బ్యాంటింగ్ చేసిన సీతాపాలిటెక్నిక్ జట్టు 9.4 ఓవర్లు ఆడి 52 పరుగులతో ఆలౌట్ అయ్యింది. తర్వాత బ్యాటింగ్ చేసిన సీఆర్ఆర్ పాలిటెక్నిక్ జట్టు 6.3 ఓవర్లలోనే 56 పరుగులు చేసి విజయాన్ని నమోదు చేసింది. విజేత జట్లు రెండింటికి రూ.10 వేలు చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులు, కప్‌లు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను పోటీల నిర్వాహకులు అందజేశారని సీఆర్ఆర్ విద్యాసంస్థల అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మారెడ్డి రాంబాబు, ఎన్‌వీకే దుర్గారావు తెలిపారు. జోనల్, రాష్ట్రస్థాయి పోటీల్లోను ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు.

శుక్రవారం సీఆర్ఆర్ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో విజేతల జట్ల సమక్షంలో కేక్‌ను కట్ చేసి అభినందనలు తెలిపారు.

కొద్దిరోజుల్లోనే సీఆర్ఆర్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి స్నేహపూర్వక ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సాంబశివరావు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కెఎన్ వరప్రసాద్, కోచ్‌లు సంజీవరావు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

నేడు హైకోర్టు జడ్జి రాక

ఏలూరు సెంట్రల్, జనవరి 5 : హైకోర్టు జడ్జి బి.శివశంకరరావు శనివారం గౌతమి ఎక్స్‌ప్రెస్‌లో తాడేపల్లిగూడెం చేరుకుంటారు. అక్కడి నుంచి దువ్వ గ్రామంలో నాగేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శిస్తారు. అనంతరం రాజమహేంద్రవరం వెళతారు.

నేడు మాచర్లలో మాదిగల సంకల్ప సభ

ఏలూరు టూటౌన్, జనవరి 5 : ఏపి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగల సంకల్ప సదస్సు శనివారం గుంటూరు జిల్లా మాచర్లలో జరుగుతుందని, జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు జిజ్జువరపు ప్రసాద్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఫిలాస్‌పేట సంఘ కార్యాలయంలో శుక్రవారం కార్యకర్తల సమావేశం జరిగింది. ప్రసాద్ మాట్లాడుతూ వర్గీకరణ తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టి అఖిలపక్షాన్ని ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. వృత్తికళాకారులకు, చెప్పులు కుట్టుకునేవారికి రూ.3 వేల పింఛన్ ఇవ్వాలన్నారు. మహిళలకు పరిశ్రమల ఏర్పాటుకు తగిన ఆర్థిక సహాయం చేయాలన్నారు. నిరుద్యోగులకు రూ. 5 వేల నిరుద్యోగభృతి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలిమేర హరికృష్ణ, మరకాల మస్తాన్‌రావు, పెద్దాడ వెంకటరమణ, లోవరాజు, బి.నారాయణ పాల్గొన్నారు.

స్కీమ్ వర్కర్లకు 18 వేల వేతనం ఇవ్వాలి

ఏలూరు టూటౌన్, జనవరి 5 : నెలకు స్కీమ్ వర్కర్లకు 18 వేల రూపాయల వేతనాలు ఇచ్చి కార్మికులుగా గుర్తించాలని సీఐటీయూ నాయకురాలు ఎ.శ్యామలరాణి డిమాండ్ చేశారు. సిఐటియు కార్యాలయంలో స్కీమ్ వర్కర్ల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐ.వేమేశ్వరి మాట్లాడుతూ 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్సు సిఫార్సుల ప్రకారం కేంద్ర, రాష్ట్రప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలన్నారు. కనీసం వేతనం నెలకు 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2018-19 ప్రభుత్వ పథకాలకు బడ్జెట్‌లో నిధులు పెంచాలన్నారు. ప్రభుత్వ పథకాల ప్రైవేటీకరణను ఆపాలన్నారు. సమస్యల పరిష్కారం కొరకు జనవరి 23న దేశవ్యాప్త సమ్మె చేపడుతున్నామన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి డీఎన్‌వీఈ ప్రసాద్ మాట్లాడుతూ స్కీమ్ వర్కర్ల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. వెట్టిచాకిరి చేయించుకుంటూ సరైన పారితోషికం ఇవ్వడం లేదన్నారు. పెట్టుబడిదారులకు లక్షల రూపాయల రాయితీలు ఇస్తున్నారని ఆరోపించారు. కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తూ కార్మికుల గొంతులు నొక్కుతున్నారన్నారు. దేశవ్యాప్త సమ్మెలో స్కీమ్ వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో పి.భారతి, కె.విజయలక్ష్మి, కె.పోశమ్మ, సిహెచ్ బేబి, ఎస్‌కె సుభాషిణి, కామేశ్వరి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

- బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.
- కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.

ఈ షోకు 'లైట్‌అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.

- కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

✧ లైట్‌అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.
✧ 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.
✧ నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.
✧ 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

- బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.
- ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.
- ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.

నోరు తిరుగుతోందా?




How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?

పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?



పజిల్ పూరించండి



పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెర్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడుతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.

జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▶..............
2. భవంవై ▶..............
3. శ్చితానిర్థం ▶..............
4. ధుబంత్రులుమి ▶..............
5. కరాపోలుక ▶..............

ఆణిముత్యం

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.



జంబ్లింగ్ వర్డ్స్



1. LICPOE ________
2. IRF ________
3. RICME ________
4. MMCOISIONRE ________
5. SPINEORCT ________

జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

1. మహాత్మాగాంధీ	ఎ. శక్తిస్థల్
2. జవహర్‌లాల్‌నెహ్రూ	బి. విజయ్‌ఘాట్
3. లాల్‌బహదూర్ శాస్త్రి	సి. రాజ్‌ఘాట్
4. ఇందిరాగాంధీ	డి. శాంతివనం
5. బాబూ జగ్జీవన్‌రామ్	ఇ. చైత్రభూమి
6. బి.ఆర్. అంబేద్కర్	ఎఫ్. సమతాస్థల్

పదాలు కనుక్కోండి

shoe, duck, doll, globe, block, green

x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d


దారి కనుక్కోండి



చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

ఒకటికి మూడు

1. కుక్క
2. DOG
3. कुत्ता



నీడలు గుర్తించండి



జవాబులు

పజిల్ పూరించండి : 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), **జతపరచండి:** 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, **పొడుపు కథ :** మేఘం, **జంతర్‌మంతర్ :** 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు



శ్రీషిర్డిసాయి విద్యార్థులు అభినందిస్తున్న చైర్మన్ శ్రీధర్

మేథ్స్ ఒలింపియాడ్‌లో శ్రీషిర్డిసాయి విద్యార్థుల ప్రతిభ

కడియం, జనవరి 5: ఆలిండియా మేథ్స్ ఒలింపియాడ్ ప్రతిభా పరీక్షలో షిర్డిసాయి విద్యానికేతన్, డెప్పి ఏసియాటిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. పదో తరగతి విద్యార్థులు ఎన్.ప్రణీత్‌రెడ్డి (రాష్ట్ర మొదటి ర్యాంకు), జి.హర్ష (ద్వితీయ ర్యాంకు), పి.భగవాన్‌గోవింద్ (మూడో ర్యాంకు) పొందగా, ఎనిమిదో తరగతి విద్యార్థి ఎస్.సంజనారామ్ (రాష్ట్ర మొదటి ర్యాంకు), ఏడో తరగతి చదువుతున్న కె.ప్రజ్ఞ (రాష్ట్ర రెండోర్యాంకు) సాధించినట్లు షిర్డిసాయి విద్యానికేతన్, డెప్పి ఏసియాటిక్ స్కూల్ చైర్మన్ తంబాబత్తుల శ్రీధర్ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో విద్యార్థులను సంస్థ వ్యవస్థాపకులు పాలేశ్వరరావు, చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ టి.శ్రీవిద్య అభినందించారు.

పాతాళంలో.. జలం

(1వ పేజీ తరువాయి)

సాగునీటితో పాటు తాగునీటి ఇబ్బందులు తీరతాయని స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పదేపదే పేర్కొన్నారు.

జిల్లాలో సరాసరి భూగర్భజల మట్టం 17.86 మీటర్లు:

జిల్లాలో సరాసరి భూగర్భజలమట్టం 17.86మీటర్లు వరకు ఉందని తేలింది. 2017 డిసెంబరు నెలలో వచ్చిన భూగర్భ జలమట్టం నివేదికను పరిశీలించగా జిల్లాలో పలు ప్రాంతాల్లో బూగర్భజలమట్టం అడుగంటినట్లు తెలుస్తోంది. జిల్లాలో 2017 జనవరిలో సరాసరి జిల్లా భూగర్భజలమట్టం 18.25 మీటర్లు ఉంది. అది కొంత మెరుగైంది. మేనెలలో జిల్లా సరాసరి భూగర్భజలమట్టం 20.10 మీటర్లు వరకు ఉంది. జిల్లాలో ప్రస్తుతం భూగర్భ జలమట్టాలు పరిశీలిస్తే జిల్లాలో కొయ్యలగూడెంలో అత్యధికంగా 75.78మీటర్లు లోతులో భూగర్భజలాలు ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాలో ఆచంటలో మాత్రం 1.21 మీటర్లలోతులోనే భూగర్భజలాలు ఉన్నాయి. మిగిలిన ప్రాంతాల్లో పరిశీలిస్తే చాగల్లు మండలం చిక్కాలలో 60.67మీటర్లు, ద్వారకాతిరుమల మండలం జికొత్తపల్లిలో 61.08మీటర్లు, దెందులూరు మండలం చల్లచింతలపూడిలో 56.95మీటర్లు, నల్లజర్లమండలం దూబచర్లలో 56.84 మీటర్లు, తాడేపల్లిగూడెం మండలం వెంకటరామన్నగూడెంలో 49.51 మీటర్లు. ఏలూరులో 35.85 మీటర్లు, కామవరపుకోటలో 37.35 మీటర్లు, దేవరపల్లి మండలం యర్నగూడెంలో 22.78 మీటర్లు, పెదవేగి మండలం ముండూరులో 21.99 మీటర్లు, పెదపాడు మండలం అప్పన్నవీడులో 20.34 మీటర్లు లోతున భూగర్భజలమట్టాలు ఉన్నాయని, భూగర్భ జలనవరులశాఖ నివేదికలు చెబుతున్నాయి.

71 ఫిజోమీటర్లు ద్వారా భూగర్భజలమట్టాల సేకరణ :

జిల్లాలో భూగర్భజల మట్టాలను నిర్ధారించడానికి 71 ప్రాంతాల్లో ఫిజోమీటర్లను ఏర్పాటు చేశారు. ఏడాదిలో నాలుగుసార్లు ఈ భూగర్భజల మట్టాలను సేకరిస్తారు. ప్రతీఏటా జనవరి, మే, నవంబరు, డిసెంబరు నెలల్లో ఈ భూగర్భజలమట్టాలను పరిశీలించి జిల్లాలో భూగర్భజల పరిస్థితిని విశ్లేషిస్తారు.

జల సంరక్షణకు చర్యలు

రాష్ట్రప్రభుత్వం అడుగంటిపోయిన భూగర్భజలాలను సంరక్షించడానికి అనేక చర్యలు చేపట్టింది. ఇందులో ప్రధానంగా నీటిని సంరక్షించడానికి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చెరువుల్లో పూడికతీత తీసి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం వంటి కార్యక్రమాన్ని చేపట్టింది. అదేవిధంగా జిల్లాలో పెద్దఎత్తున పంటసంజీవనికుంటలు ఏర్పాటు చేసి పంటపొలాల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి చర్యలు చేపట్టింది. భూగర్భజలాల అభివృద్ధికోసం వర్షపునీటిని ఒడిచిపట్టుకునేవిధంగా చెరువులను అభివృద్ధి చేస్తున్నారు. దీంతోపాటు జిల్లాలోని జలవనరులను అన్నింటిలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేవిధంగా చర్యలు చేపట్టింది. ఉపాధిహామీ పథకం ద్వారా నిధులు మంజూరుచేసి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో రైతులు పంటసంజీవని కుంటలు తవ్వుకునేలా ఏర్పాట్లు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ళవద్ద కూడా ఇంకుడుకుంటలు ఏర్పాటు చేసుకుంటే నీటి వృధాను పూర్తిస్థాయిలో అరికట్టడంతోపాటు భూగర్భజల మట్టాలను అభివృద్ధి చేసుకోవాలనే ఆలోచనతో పెద్దఎత్తున కార్యక్రమాలను చేపట్టింది.

లోకేష్‌కు ఘన స్వాగతం

- నరసాపురం మెయిన్‌రోడ్‌లో భారీ ర్యాలీ
- మల వ్యర్థ శుద్ధి ప్లాంట్‌ను ప్రారంభించిన మంత్రి లోకేష్
- కరచాలం చేసేందుకు పార్టీ శ్రేణులు పోటీ





మలశుద్ధి ప్లాంట్‌ను పరిశీలిస్తున్న మంత్రి లోకేష్, లోకేష్‌ను గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

నరసాపురం, జనవరి 5 : మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా నరసాపురానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్‌కు పట్టణంలోని లాకుల వద్ద ఘన స్వాగతం లభించింది. పార్టీ శ్రేణులు, ప్రజలు ఆయనకు పూలదండలు, హారతలు, గజమాలలతో స్వాగతం పలికారు. షెడ్యూల్ ప్రకారం 3 గంటలకు మంత్రి లోకేష్ పట్టణానికి రావాల్సి ఉంది. అయితే ఆయన పర్యటన 4 గంటలు అలస్యమైంది. రాత్రి 7 గంటలకు పాలకొల్లు జన్మభూమి కార్యక్రమాన్ని ముగించుకుని పట్టణానికి విచ్చేశారు. ఉదయం నుంచి మంత్రి పర్యటనలో పాల్గొనేందుకు తీర గ్రామాల నుంచి టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున లాకుల వద్దకు తరలివచ్చారు. సాయంత్రం 4 గంటల నుంచి ఇదిగో... అదిగో... వచ్చేస్తున్నారంటూ ప్రచారం మినహా మంత్రి లోకేష్ రాకపోవడంతో పార్టీ శ్రేణులు నిరాశకు గురయ్యారు. దీంతో చాలా మంది ఇంటి ముఖం పట్టారు. ఉన్న కొద్ది మంది పార్టీ శ్రేణులు ఆయనతో కలచాలం చేసేందుకు పోటీపడ్డారు. తీన్‌మార్, బాణసంచా కాల్చుతూ స్మత్రివనం వరకు ర్యాలీగా తీసుకొచ్చారు. సెంటర్‌లోని అంబేద్కర్‌కు పూలమాల వేసి నివాళులర్పించారు.

మలవ్యర్థ శుద్ధి ప్లాంట్ ప్రారంభం

రాష్ట్రంలో తొలి మల వ్యర్థ శుద్ధి ప్లాంట్‌ను రాష్ట్ర పంచాయతీ, గ్రామీణ నీటి సరఫరా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ శుక్రవారం రాత్రి ప్రారంభించారు. పట్టణంలోని స్మృతి వనం వద్ద బిల్‌గేట్స్ ఆర్థిక సహకారంతో రూ. 1.50 కోట్లతో అత్యాధునిక టెక్నాలజీతో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఈ ప్లాంట్‌ను నిర్మించింది. ప్రయోగాత్మకంగా నిర్మించిన ఈ ప్లాంట్‌పై మంత్రి ఆరా తీశారు. వాటి సాంకేతిక పరిజ్ఞానం, పనితీరు ప్రయోజనాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనకు రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి కరికల వలదన్ వివరించారు. అనంతరం మంత్రి ప్లాంట్‌లోని పలు విభాగాలను పరిశీలించారు. అక్కడ నుంచి సమీపంలో ఉన్న పార్కులోకి వెళ్లారు. పురపాలకం తరుపున ఎమ్మెల్యే మాధవనాయుడు, చైర్‌పర్సన్ రత్నమాల, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, పలువురు కౌన్సిలర్లు గజమాలతో సన్మానించారు. అనంతరం మంత్రి ప్రసంగించేందుకు ప్రయత్నించారు. అయితే పార్టీ శ్రేణులు మంత్రితో కరచాలనం, పూలదండలు వేసేందుకు పోటీపడ్డారు. దీంతో వేదిక వద్ద తొక్కిసలాట జరిగింది. అప్రమత్తమైన సెక్యూరిటీ అందరిని తోసేశారు. మంత్రిని కాన్వాయ్ వద్దకు తీసుకొచ్చారు. కార్యక్రమంలో మంత్రులు పత్తిపాటి పుల్లారావు, పితాని సత్యనారాయణ, కొల్లు రవీంద్ర, కలెక్టర్ భాస్కర్, జడ్పీచైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, ఎమ్మెల్యేలు ఆరిమిల్లి రాధాకృష్ణ, పీతల సుజాత, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కాపు కార్పొరేషన్ చైర్మన్ రామాంజనేయులు, సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొక్కిరిగడ్డ జయరాజు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ మురళీధర్‌రెడ్డి, కమిషనర్ ఎస్‌వీ రమణ పాల్గొన్నారు.



దీక్ష చేసే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెసు నాయకులు

'ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి'

పోలవరం, జనవరి 5 : రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలన్నీ కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెసు పార్టీ రాష్ట్ర నాయకుడు గిడుగు రుద్రరాజు అన్నారు. శుక్రవారం సాయంత్రం పోలవరం వచ్చిన ఆయన ప్రాజెక్ట్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సామూహిక దీక్ష నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన తూర్పుగోదావరి జిల్లా దవళేశ్వరంలో పాదయాత్ర ప్రారంభం అవుతుందని, అక్కడ నుంచి 10వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు 47 కిలోమీటర్‌లు కొనసాగుతుందన్నారు. మొదటి రోజు పాండిచ్చేరి ముఖ్యమంత్రి నారాయణస్వామి హాజరవుతారని, 7వ తేదీ 12 కిలోమీటర్‌లు పాదయాత్ర సాగుతుందన్నారు. 8వ తేదీన కొవ్వూరు నుంచి తాళ్ళపూడి మండలం బల్లిపాడు వరకు 17 కిలోమీటర్‌లు పాదయాత్ర సాగుతుందని, కాపవరంలో భారీ సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. 9వ తేదీన బల్లిపాడు నుంచి పట్టిసీమ వరకు 14 కిలో మీటర్‌లు యాత్ర సాగుతుందన్నారు. 10వ తేదీన పట్టిసీమ నుంచి పోలవరం వరకు 4 కిలోమీటర్‌లు యాత్ర చేసి పోలవరంలో సామూహిక దీక్ష ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చివరి రోజు కాంగ్రెస్ పార్లమెంటరీ నాయకుడు మల్లిఖార్జున కార్గే ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర మాజీ మంత్రులు, ఏఐసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డిలు పాల్గొంటారన్నారు. ఆయన వెంట తూర్పు, పశ్చిమ జిల్లాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పంతం నానాజీ, వకీఉల్లాబేగ్, కొణతల ప్రసాద్, సూర్యారావు తదితరులు ఉన్నారు.

గణపవరంలో గ్రామసభను అడ్డుకున్న నిర్వాసితులు

కుక్కునూరు, జనవరి 5 : గణపవరం జన్మభూమి గ్రామసభలో పునరావాస పరిహారం (ఆర్అండ్ఆర్)పై నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేసి అడ్డుకున్నారు. గణపవరం, గొమ్ముగూడెం, కివ్వాక గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి గ్రామ సభలు జరిగాయి. స్థానికంగా ఉంటున్నా తమ పేర్లను ఆర్అండ్ఆర్ జాబితాలో తొలగించారంటూ గణపవరానికి చెందిన 40 మంది నిర్వాసితులు అధికారుల ముందు ఆరోపించారు. దీనికి ప్రధాన కారణం గ్రామసేవకుడే కారణమన్నారు. గ్రామసభకు పిలిపించి అతన్ని విచారించాలని డిమాండ్ చేశారు. గ్రామసభకు గ్రామసేవకుడు రాకపోవడంతో మండల ప్రత్యేక అధికారి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అతనిపై చర్య తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మాకు న్యాయం జరిగే వరకు గ్రామసభ జరపవద్దంటూ నిర్వాసితులు అధికారులను నిలదీశారు. దీంతో ఎటువంటి అన్యాయం జరగదని ఈ విషయాన్ని భూసేకరణాధికారి దృష్టికి తీసుకువెళ్తామని తెల్పడంతో నిర్వాసితులు శాంతించారు. అనంతరం మధ్యాహ్నం నుంచి గణపవరంలో గ్రామసభ జరిగింది. బయట ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అటు తెలంగాణ, ఇటు ఆంధ్రలోను ఫీజు రీయంబర్స్‌మెంట్ కాలేదని పలువురు ఆరోపించారు. బ్యాంకుల్లో రుణాలు మాఫీ కాక వచ్చిన పరిహారాన్ని బ్యాంక్ అధికారులు తమ డబ్బును జమ చేసుకున్నారంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధాప్య, వితంతు రేషన్ కార్డులను మంజూరు చేయాలంటూ దరఖాస్తులు వచ్చాయి. తొలగించిన 16 గ్రామాలను జాబితాలో చేర్చాలని, పోలవరం నిర్వాసితులందరికీ న్యాయం చేయాలంటూ సీపీఐ మండల కార్యదర్శి ఎం.వెంకటాచారి, కె.బాబురావులు అధికారులను డిమాండ్ చేశారు. మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో దుర్గాప్రసాద్, తహసీల్దార్ రామాంజనేయులు, సర్పంచ్ తుర్సం సత్యనారాయణ పాల్గొన్నారు.

బలుసులమ్మ ఆలయంలో అన్నసమారాధన

తాడేపల్లిగూడెంఅర్బన్,జనవరి 5 : తాడేపల్లిగూడెం పట్టణ ఇల వేల్పు బలుసులమ్మ ఆలయం వద్ద శుక్రవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ నిర్వాహకుడు శ్రీరంగం అంజి ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ అర్చకులు ప్రదీప్, గోపి అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి సత్సంఘ్ సభ్యులచే అన్నసమారాధన సాగింది. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి మహిళలు పూజలు చేశారు.

చంపుతానని బెదిరిస్తున్నారు

- బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు

ఏలూరుక్రైం, జనవరి 5 : మాయమాటలు చెప్పి పెళ్ళి చేసుకుని మోసగించడమే కాకుండా ఆపై చంపుతానని బెదిరిస్తున్నాడంటూ బాధితురాలు ఏలూరు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. హైదరాబాదు వనస్థలి పురంకు చెందిన కంకా చార్లెస్ సంపత్‌కిరణ్ (47) పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు విద్యానగర్‌కు చెందిన భక్తుల సులతకుమారిని పెళ్ళి చేసుకున్నాడు. అయితే అతనికి అప్పటికే వివాహం అయ్యిందని, మోసగించి పెళ్ళి చేసుకున్నాడంటూ బాధితురాలు ఏలూరు త్రీటౌన్ పోలీసులకు గత ఏడాది డిసెంబర్ 2వ తేదీన ఫిర్యాదు చేయగా త్రీటౌన్ పోలీసులు కంకా చార్లెస్ సంపత్‌కిరణ్‌ను అదేనెల 16వ తేదీన అరెస్టు చేశారు. ఏలూరు జిల్లా జైలులోరిమాండ్ ఖైదీగా ఉన్న అతను డిసెంబర్ 22వ తేదీన బెయిల్‌పై విడుదలయ్యాడు. జిల్లా జైలు రోడ్డులో సులతకుమారి వెళ్తుండగా అప్పుడే బెయిల్‌పై బయటకు వచ్చిన సంపత్‌కిరణ్, అతని కోసం వచ్చిన అతని స్నేహితుడు రంజన్‌లు కలిసి ఆమెపై దాడి చేసి చంపుతానని బెదిరించి వేధింపులకు పాల్పడ్డారు. బాధితురాలు ఈ సంఘటనపై శుక్రవారం ఏలూరు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీఐ అడపా నాగమురళీ ఆధ్వర్యంలో ఎస్ఐ ఎన్.ఆర్.కిషోర్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంపత్‌కిరణ్ ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్‌నని చెప్పుకుంటూ పలువురిని మోసగిస్తున్నట్టుగా పోలీసులుగుర్తించారు. ఇదిలా ఉండగా త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులకు సంబంధించి సంపత్‌కిరణ్ శుక్రవారం ఏలూరులోని కోర్టుకు హాజరయ్యాడు. వన్‌టౌన్ పోలీసులు అతనిని శనివారం అరెస్టు చేయనున్నారు.



మాలిని కూచిపూడి
నృత్య రూపకం

ఏలూరు కల్చరల్, జనవరి 5: స్త్రీని అగౌరవ పరిస్తే ఎంతటివారికైనా పతనం తప్పదంటూ ప్రదర్శించిన మాలిని విరాట్ పర్వం కూచిపూడి నృత్య రూపకం కూచిపూడి నృత్యరూపకం అలరించింది. వైఎంహెచ్ఎ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కెనడాకు చెందిన ఎన్ఆర్ఐ, ప్రఖ్యాత కూచిపూడి కళాకారులు వేదాంతం వెంకట చలపతి, గోమతి బోరాడ సంయుక్త ఆధ్వర్యంలో 'మాలిని' విరాట్ పర్వం కూచిపూడి నృత్యరూపకం విశేషంగా ఆకట్టుకుంది. ద్రౌపదిగా గోమతి బోరాడ, భీమగా డేగా సాంబశివరావు, కీచకుడిగా వేదాంతం వెంకట చలపతి, విరాటగా సౌమ్య, మద్దేష్ణగా మాలవిక వెంకట సుబ్బయ్య, బృహన్నలగాహిమోలిబూరాడ, ధర్మరాజుగా విస్మయ, ఉత్తరగా సుహాసిని, భటుడుగా పూజ తమ అభినయాలతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. రాగ తాళ యుక్తంగా నర్తిస్తూ హావభావాలతో భక్త జనులను రంజింప చేశారు. జి.వి.ప్రభాకర్ సంగీత సహకారం అందించగా వేదాంతం వెంకట చలపతి నృత్యదర్శకత్వం వహించగా టి.పి.ఆత్మ రచన చేశారు. పాండవులు విరాటుని కొలువులో ప్రచ్ఛన్న వేషాలతో మారు పేర్లతో కాలంగడుపుతున్న సమయంలో మాలిని పేరుతో ఉన్న ద్రౌపదిని కీచకుడు మోహిస్తాడు. ఆమెను తన మందిరానికి పంపనిచో రాజ్యాన్ని నేలకూలుస్తానని సోదరి, రాణి అయిన సుదేష్ను ఆజ్ఞాపిస్తాడు. ద్రౌపది కీచకుని ఆగడాలను భీమునికి వివరిస్తుంది. భీముడు కీచకుడిని రాత్రి సమయానికి రమ్మని పిలుపు అందుకుని వెళ్తాడు. అక్కడ అంతమొందిస్తాడు. స్త్రీలను అగౌర్వపరిస్తే ఎంతటివారికైనా పతనం తప్పదనే వృత్తాన్ని నృత్య అభినయంతో చక్కగా తెలియచేశారు. ఈ సందర్భంగా వారిని వైఎంహెచ్ఎ ట్రస్టు బోర్డు సభ్యులు ఘనంగా సత్కరించారు.



నృత్యరూప దృశ్యాలు



వెన్నతో స్వామికి అలంకరణ

నవనీత వెంకన్న

ఏలూరు కల్చరల్, జనవరి 5 : రామచంద్రరావుపేట వేంకటేశ్వర స్వామి ఆలయంలో త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. వెన్నతో స్వామివారిని అలంకరించారు.

సమస్యలపై తహసీల్దార్‌కు వినతి

చింతలపూడి, జనవరి 5 : జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి వచ్చిన బృందానికి సీపీఐ నాయకులు పలు సమస్యలపై శుక్రవారం వినతులను అందజేశారు. ఎత్తిపోతల పథకంలో రైతులకు పట్టిసీమ తరహాలో 30 లక్షల నష్టపరిహారం అందజేయాలని, చింతలపూడిలో 100 పడకల ఆసుపత్రి, బస్సు డిపోను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. మేడిశెట్టివారిపాలెం, ఏలూరు రోడ్డును నాలుగులైన్ల రోడ్డుగా నిర్మించాలని, అర్హులైన వారికి ఇళ్ళ స్థలాలు, సీసీరోడ్ల నిర్మాణం, తదితర తొమ్మిది అంశాలపై వినతిపత్రం అందజేశారు.

సమస్యల సత్వర పరిష్కారానికే జన్మభూమి

» ఎమ్మెల్యే పీతల సుజాత

చింతలపూడి, జనవరి 5 : ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సుజాత అన్నారు. చింతలపూడి మండలం రేచర్ల గ్రామంలో నిర్వహించిన శుక్రవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదల సంక్షేమం కోసం, అన్ని వర్గాల అభివృద్ధి కోసం, రాజధాని అభివృద్ధి కోసం, రైతులకు సాగునీటి కష్టాలు తీర్చడానికి ఎంతో కష్టపడుతున్నారని అన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకంలో రైతులకు న్యాయం జరిగేలా చేస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రగడవరం గ్రామానికి చెందిన గరిగంటి నాగమహాలక్ష్మి, మిరియాల నాగమణి కుటుంబాలకు చంద్రన్నబీమా కింద ఒక్కొక్కరికి లక్ష 95 వేల రూపాయల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుత్తా వెంటేశ్వరరావు, ఎంపీపీ రాముక్క, తాళ్ళూరి చంద్రశేఖరరెడ్డి, మోరంపూడి శ్రీనివాసరావు, గ్రామనాయకులు పి.సుబ్బారావు, ఉలాస వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి కాంతారావు, తహసీల్దార్ మైకేల్‌రాజు, పాల్గొన్నారు.



రేచర్లలో చంద్రన్న బీమా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సుజాత

సమస్యల సత్వర పరిష్కారం

లింగపాలెం. జనవరి 5 : మండలాల్లో ఉన్న సమస్యలు సత్వరమే పరిష్కరించి, సర్వతో ముఖాభివృద్ధి సాధించేందుకు ఐదో విడత జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే పీతల సుజాత అన్నారు. శుక్రవారం లింగపాలెం మండలం యడవల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజాత మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. లింగపాలెం మండల వ్యాప్తంగా 4970 పింఛన్లు ఇస్తున్నామని, నెలకు రూ.54 లక్షలతో వివిధ పింఛన్లు అందజేస్తున్నామన్నారు. యడవల్లి గ్రామంలో 11 మందికి రేషన్‌కార్డులు, 43 మందికి ఇళ్ల మంజూరే చేశామని, గ్రామంలో 1762 మంది చంద్రన్న బీమా క్లైమ్స్ చేసుకోగా 8 మందికి రూ. 2 లక్షల 40 వేలు, చంద్రన్న బీమా స్కాలర్ షిప్స్ కింద 56 మంది విద్యార్థులకు రూ. 67 వేల 200 అందజేశామన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, డ్వామా పీడీ గణేష్‌కుమార్, జడ్పీటీసీ గుత్తా సాయి సత్యవరప్రసాద(పెదబాబు), ఎంపీపీ మోరంపూడి మల్లికార్జునరావు, సర్పంచ్ పల్లగాని సుబ్బారావు, పాల్గొన్నారు.

సీతారామవరంలో

కామవరపుకోట, జనవరి 5 : కండ్రిక సీతారామవరంలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమిలో పలు సమస్యలపై పిర్యాదులు అందాయి. ప్రధానంగా పంచాయతీ పరిధిలోని సాగునీటి చెరువులైన జగన్నాయకుల చెరువు, కండ్రిక చెరువుల తూములు పాడయ్యాయని, వర్షపునీరు నిల్వ ఉండడం లేదని, నానా ఇబ్బందులు పడుతున్నామని రైతులు పిర్యాదు చేశారు. స్పందించిన ఇరిగేషన్ అధికారులు వెంటనే ఆయా చెరువులను పరిశీలించి ప్రభుత్వానికి తెలియచేసి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. బొల్లినేనివారిగూడెంకు చెందిన బలుసు మోహన్‌రాజు తాడిచెట్టు పడి 90 శాతం వికలాంగత్వంతో బాధపడుతున్నాడు. అతనికి పింఛన్ అందజేయాలని సర్పంచ్ బోనాల సీతారత్నం, వీరవెంకయ్యలు అధికారుల దృష్టికి తెచ్చారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సభ్యులు

మానవత సేవలు ప్రశంసనీయం

కామవరపుకోట, జనవరి 5 : మానవత సంస్థ అందజేస్తున్న సేవలు ప్రశంసనీయమని టి.నరసాపురం తహసీల్దార్ నాగరాజు అన్నారు. శుక్రవారం నిర్వహించిన మానవత సంస్థ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. త్వరలో టి.నరసాపురం, చింతలపూడి మండలాల్లో మానవత సంస్థ శాఖల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వీరమళ్ళ మధు, సాయిన కనక రాజు, మిడతా రమేష్ పాల్గొన్నారు.

విద్యపై చర్చాగోష్ఠి

చింతలపూడి, జనవరి 5 : జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆర్అండ్‌బీ ఆవరణలో విద్యాశాఖపై చర్చాగోష్ఠి నిర్వహించారు. ప్రభుత్వం విద్యారంగానికి వెచ్చిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రధానంగా పాఠశాలలకు రక్షణ కోసం ప్రహరీలు నిర్మించాలని, డిజిటల్ తరగతులు ఏర్పాటు చేయాలని ఎంఎల్‌వో శామ్యూల్ పేర్కొన్నారు. అంగన్‌వాడీ పాఠశాలల్లో విద్యార్థును ఎంపీపీ పాఠశాలలకు పంపే విధంగా అనుసంధానం చేయాలని సూచించారు. సమావేశంలో ఉపాధ్యాయ నాయకులు జీఎల్ కృష్ణమూర్తి, పంచాయతీ ఉద్యోగులు కె.కుసుమ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకలు పంపిణీ

లింగపాలెం. జనవరి-5 : లింగపాలెం మండలం మఠంగూడెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని చింతలపూడి నియోజక వర్గ జన్మభూమి కమిటీ ప్రత్యేకాధికారి జే. మూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని పరిష్కరించాలని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈని వివరణ కోరగా గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి సుమారు 70 లక్షలతో ఉన్నతాధికారులకు నివేదికను అందజేశామని, త్వరలో నిధులు మంజూరు కాగానే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి. సోమశేఖర్ పలు శాఖాధికారులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

చింతలపూడి గాయత్రి గ్యాస్ ఏజెన్సీ పరిధిలో శనివారం గ్యాస్ సరఫరాచేసే ప్రాంతాలు. మల్లాయిగూడెం, పోతునూరు, శివపురం, కందుకూరు, చిన్నంపేట, దిద్దుపూడి, మల్లేశ్వరం, ఎండపల్లి, రాఘవాపురం, లింగగూడెం, కాంతంపాలెం, గణిజర్ల, వెంకటాపురం, వెంకట్రాద్రిగూడెం, నామవరం, లక్ష్మీనరసింహపురం, కామవరపుకోట, కొత్తూరు ఉన్నాయి.

• గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ నెంబర్లు
08823 - 222340,223655,223440
ఆన్‌లైన్ బుకింగ్ కోసం : 9440156789



ఘంటా మురళికి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు, అభిమానులు

ఘనంగా మురళీ జన్మదినోత్సవం

కామవరపుకోట, జనవరి 5 : వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ జన్మదినాన్ని శుక్రవారం పాతూరులోని ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. వైసీపీ చింతలపూడి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో మురళీ కేక్ కట్ చేశారు. ఎం.బి. జె.ఆర్.ప్రసాదరావు, ఘంటా హనుమంతరావు, ఎర్రకాల్వ ఎత్తిపోతల పథకం చైర్మన్ కంఠమనేని సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు ఘంటా సత్యంబాబు, అంజిమూర్తి, మండల వైసీపీ కన్వీనర్ తూతా లక్ష్మణరావు, బేతిన వెంకట్రావు, ఆర్.ఆదివిష్ణు, బొద్దు వెంకటేశ్వరరావు, దయ్యాల నవీన్‌బాబు, ముసునూరి వెంకటేశ్వరరావు మురళీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ దమ్ము సుహాసిని మురళీని కలిసి అభినందనలు తెలిపారు.



మద్దాల ఏలియ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సుజాత

మద్దాల ఏలియకు కన్నీటి వీడ్కోలు

చింతలపూడి, జనవరి 5 : మాజీ ఎమ్మెల్యే మద్దాల రాజేష్‌కుమార్ తండ్రి మద్దాల ఏలియ గురువారం రాత్రి అనారోగ్యంతో కన్నుమూశారు. శుక్రవారం పలువురు ప్రముఖులు ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు. ఆయనకు ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే మద్దాల సునీత ఆయన కోడలు. ఆయన భౌతికకాయానికి స్థానిక ఎమ్మెల్యే పీతల సుజాత, వైసీపీ నాయకురాలు దమ్ము సుహాసిని, టీడీపీ నాయకులు జె.ముత్తారెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.రాజేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ బొద్దు వెంకటేశ్వరరావు, మిలినియం సాఫ్ట్‌వేర్ అధినేత శ్రీధర్‌రెడ్డి, చిలుకూరి జానారెడ్డి, జగ్గవరపు శ్రీహరిరెడ్డి, వివిధ పార్టీల నాయకులు, అధికారులు నివాళులర్పించి మద్దాల రాజేష్‌ను పరామర్శించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తరలివచ్చి నివాళులర్పించారు. మద్దాల ఏలియ చదువుకునే రోజుల్లో కబడ్డీ ప్లేయర్‌గా రాణించి గుర్తింపు పొందారు. నాటకాల్లోనే పలు పాత్రలు వేశారు. పంచాయతీరాజ్ ఉద్యోగిగా పనిచేశారు. డీసీసీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

ఆసుపత్రిలో డాక్టర్ల కొరత తీర్చండి

చింతలపూడి, జనవరి 5 : చింతలపూడి ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ల కొరత ఉందని, పోస్టులు భర్తీ చేసి ప్రజలకు ఆరోగ్యసేవలు అందే విధంగా చేయాలని, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ శివనాగేశ్వరరావు అన్నారు. ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు, సమస్యలపై చర్చించారు. ప్రస్తుతం బుధవారం, శుక్రవారం వారాల్లో దంతవైద్యుడు, మత్తు వైద్యుడు డిప్యూటేషన్‌పై పనిచేస్తున్నారని, ఆసుపత్రిలో పిల్లలకు వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారని డాక్టర్‌ను నియమించాలని మేరకు తీర్మానం చేశారు. ఆసుపత్రిలో మందుల బడ్జెట్ తగ్గించారని, అయితే ఆసుపత్రికి వచ్చే రోగులకు మందులు అందించడానికి అవసరమైతే ఆసుపత్రి డవలప్‌మెంట్ సొసైటీ నుంచి నిధులు వెచ్చించి మందులు కొనుగోలు చేయాలని తీర్మానించారు. సమావేశంలో డాక్టర్ కల్యాణ్ బాబు, సభ్యులు ముత్యాలరావు, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, నాగేశ్వరరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయులకు సన్మానం

చింతలపూడి, జనవరి 5 : సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిల్లో అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయిలో అవార్డు అందుకున్న జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయిని తేరనమ్మను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. రేచర్ల గ్రామంలో జన్మభూమి-మాఊరు సభలో జిల్లాస్థాయిలో సావిత్రిబాయిపూలే అవార్డును అందుకున్న హెచ్ఎం రెడ్డి వెంకటలక్ష్మి కుమారికి తహసీల్దార్ ఆధ్వర్యంలో గ్రామస్థులు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఆమెకు స్థానికులు అభినందనలు తెలిపారు. తహసీల్దార్ మైకేల్ రాజు, ఉపాధ్యాయ సంఘం నాయకులు బి. ఉమామహేశ్వరరావు, అధ్యాపకులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఐవోటీ పరిజ్ఞానంతో విప్లవాత్మక మార్పులు తథ్యం

వట్లూరు (పెదపాడు) : ఐవోటీ పరిజ్ఞానం పరిశ్రమలు, విద్యాసంస్థల్లో అనేక విప్లవాత్మక మార్పులకు దారితీస్తుందని సర్‌సీఆర్‌రెడ్డి విద్యాసంస్థల ఛైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు అన్నారు. పెదపాడు మండలం వట్లూరులోని సర్‌సీఆర్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) ఇన్ స్మార్ట్ సిటీస్ అనే అంశంపై ఉపన్యాస కార్యక్రమం శుక్రవారం జరిగింది. అతిథి ఉపన్యాసం ఇచ్చిన పలువురు మాట్లాడుతూ అంతర్జాలం ద్వారా ఐవోటీకి సంబంధించిన పలు అంశాలను తెలుసుకోవచ్చునన్నారు.

సంక్షిప్తంగా


ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన సురేష్‌ను అభినందిస్తున్న దృశ్యం

పెదపాడు ఎంఈవోగా సురేష్ బాధ్యతల స్వీకరణ

పెదపాడు, జనవరి 5 : పెదపాడు మండల విద్యాశాఖాధికారిగా పెద్ది సురేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కలపర్రు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న సురేష్ పెదపాడు ఎంఈవోగా ఇప్పటి వరకు విధులు నిర్వహించిన దేవినేని వెంకటరమణ నుంచి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రణాళికలను ఎప్పటికప్పుడూ సక్రమంగా అమలు చేస్తూ పెదపాడు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణతతో మంచి ఫలితాలను సాధించేలా కృషి చేస్తానన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

పెదవేగి, జనవరి 5: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం 2018 క్యాలెండర్‌ను పెదవేగి మండలం విజయరాయిలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కమిటీ సభ్యుడు అన్వర్ అప్పలస్వామి మాట్లాడుతూ గత ఏడాది ఎన్ఆర్ఈజీఎస్ కూలీలకు సకాలంలో వేతనం అందలేదన్నారు. బకాయి బిల్లులను ఈ ఏడాదైనా సకాలంలో సక్రమంగా అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జి.వెంకటేశ్వరరావు, ఏ. రమణ, దానమ్మ, అన్నంనాయుడు, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.


వృద్ధుడికి వైద్యసేవలందిస్తున్న చిత్రం

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి తీవ్రగాయాలు

పెదవేగి, జనవరి 5 : పెదవేగి మండలం ముండూరులో ఓ వృద్ధుడిని ద్విచక్రవాహనం ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడ్డ అతడిని జన్మభూమి - మా ఊరు గ్రామసభలో వైద్యశిబిరం దగ్గరకు తీసుకొచ్చారు. వైద్యశిబిరం వైద్యాధికారిణి డాక్టర్ ఏ.పూజ పర్యవేక్షణలో ప్రథమ చికిత్స చేశారు. ఆపై మెరుగైన వైద్యానికి 108 వాహనంలో ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

జోరుగా వరినాట్లు

దెందులూరు, జనవరి 5 : దెందులూరు మండలంలో పలు గ్రామాల్లో వరినాట్లు ఊపందుకున్నాయి. సరైన వర్షాలు లేకపోయినప్పటికీ పోలవరం కాలువ ద్వారా పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి దెందులూరు మండలంలో 80 చెరువులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రణాళిక బద్ధంగా వ్యవహరించి నీరు నింపుకునేలా చేశారు. ఈ నేపథ్యంలో రబీకి సాగునీరుకు కొరత లేకుండా చేయడంతో మండలంలో దాళ్వాసాగుకు రైతులు సిద్ధమయ్యారు. దీనిలో భాగంగా పోతునూరు, కొవ్వలి, సత్యనారాయణపురం, పాలగూడెం, దెందులూరు, మేదినరావుపాలెం, శ్రీరామవరం, తదితర గ్రామాల్లో బోర్ల కింద, చెరువుల కింద నాట్లు వేసే ప్రక్రియ వేగంగా జరుగుతోంది. మండల పరిధిలో సుమారు 2,500 ఎకరాల్లో ఇప్పటికే ఊడ్పులు పూర్తయ్యాయి. మిగిలిన చేలలో కూడా నాట్లు వేసేందుకు రైతులు చురుగ్గా సన్నాహాలు చేసుకుంటున్నారు.


పోతునూరులో వరినాట్లు వేస్తున్న కూలీలు

సంక్షేమ పథకాల్లో అర్హులందరికీ న్యాయం చేస్తాం

» ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

పెదవేగి, జనవరి 5 : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తూ ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ప్రభాకర్ తెలిపారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా పెదవేగి మండలం కె.కన్నాపురం, తాళ్ళగోకవరం, వేగివాడ, చక్రాయగూడెం, ముండూరు, కొప్పులవారిగూడెం, రామశింగవరం, కూచింపూడి, న్యాయంపల్లి గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు జరిగాయి. ఈ సభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ పేదప్రజల ప్రభుత్వమన్నారు. పేదల ఆర్థిక ఉన్నతి లక్ష్యంగా టీడీపీ పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులను అందిస్తున్నామన్నారు. అలాగే అర్హత ఉండి, దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికీ పింఛన్లు మంజూరు చేశామని వివరించారు.


చిన్నారికి అన్నప్రాసన చేస్తున్న ఎమ్మెల్యే

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూరుశాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుందన్నారు. డ్వాక్రా రుణమాఫీతో ఎంతోమంది మహిళలకు ఆసరాగా నిలిచామని ఎమ్మెల్యే చెప్పారు. నిరుద్యోగ యువత ఉపాధిని దృష్టిలో పెట్టుకుని స్వయం ఉపాధి సోపానం పథకం ద్వారా ఉపాధి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకుని, అభివృద్ధి దిశగా ముందడుగు వేయాలని ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుక సరుకులను పంపిణీ చేశారు. కొప్పులవారిగూడెంలో ఇద్దరు లబ్ధిదారులకు ఆటోలు, ఒకరికి ట్రాక్టరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెదవేగి ఎంపీపీ దేవరపల్లి బక్కయ్య, ఏఎంసీ ఛైర్మన్ మాగంటి సురేంద్రనాథ్‌చౌదరి, సొసైటీ అధ్యక్షుడు అన్నవేని రవికుమార్, ఉండవల్లి వెంకటరావు, చల్లగొళ్ళ వెంకటేశ్వరరావు, బొప్పన సుధాకర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీనాయకులు, అధికారులు పాల్గొన్నారు.


సత్యవోలు హైస్కూల్‌లో ప్రదర్శనను తిల కిస్తున్న విద్యార్థులు

సత్యవోలు హైస్కూల్లో టి.ఎల్.ఎం.మేళా

సత్యవోలు (పెదపాడు), జనవరి 5 : పెదపాడు మండలం సత్యవోలు జిల్లాపరిషత్ హైస్కూల్‌లో ఉపాధ్యాయుల అభ్యాసన ప్రదర్శన (టి.ఎల్.ఎం.మేళా)ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బేత అర్జునరావు ప్రారంభించారు. ఉపాధ్యాయులు బోధనలో ఉపయోగించే పలు పరికరాలు, బోధనను మరింత మెరుగుపరిచే విధంగా పలు ప్రదర్శనలను ఈ మేళాలో ప్రదర్శించారు. ఉపాధ్యాయులతో పాటుగా విద్యార్థులు కూడా మేళాను తిలకించి ఆసక్తిగా పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పలు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలను నిర్వహించారు.

పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థుల ర్యాలీ

దెందులూరు, జనవరి 5 : విద్యావికాసంపై దెందులూరు మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా ఎంఈవో సింహాద్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. దెందులూరులోని విజయనగేష్ కళాశాల కరస్పాండెంట్ సుగ్గిశెట్టి నూకరాజు, ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో విద్యావికాసంపై ర్యాలీని నిర్వహించారు. కొవ్వలిలో ఎంపీపీ పప్పల సుశీల, జడ్పీటీసీ ముమ్మడి సక్కుకుమారిల



దెందులూరులో విద్యావికాసంపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో కలిసి బహిరంగ మలవిసర్జన కలిగే అనర్థాలు వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. శింగవరం, గోపన్నపాలెంలో మండల టీడీపీ అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లుబాబు) ఆధ్వర్యంలో వికాసంపై ప్రదర్శనలు నిర్వహించారు. చెంబు చచ్చింది - ఆత్మగౌరవం బతికిందంటూ నినాదాలు చేస్తూ, మరుగుదొడ్లు వాడదాం, గౌరవంగా ఉందామంటూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ ర్యాలీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పలు అంశాలపై పోటీలను నిర్వహించారు.

విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళితే విజయం సాధ్యం

వట్లూరు (పెదపాడు) : విద్యార్థులు నిరంతర సాధనతో కూడిన విద్యను అభ్యసించి ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని సర్ సీఆర్‌రెడ్డి విద్యాసంస్థల ఛైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు తెలిపారు. కళాశాలలో మూడు రోజులుగా జరుగుతున్న వెబ్ డిజైనింగ్ విత్ బూస్ట్రాప్ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఛైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు మాట్లాడుతూ కళాశాలల్లో నిర్వహించే వర్క్‌షాపుల ద్వారా తగిన పరిజ్ఞానాన్ని పొందాలన్నారు. ప్రిన్సిపాల్ జి. సాంబశివరావు మాట్లాడుతూ కళాశాలల నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు కొత్త టెక్నాలజీలపై పట్టు కలిగి ఉండాలని, దీనివల్ల ఉద్యోగాన్వేషణ సులభతరమవుతుందన్నారు. ఐటీ విభాగం హెచ్‌వోడీ డాక్టరు ఎస్.కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులకు సిలబస్‌తో పాటుగా సమాంతరంగా వివిధ టెక్నాలజీలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పి.రామయ్య చౌదరి, కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

మానవత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

పెదపాడు, జనవరి 5 : హిందూ సంప్రదాయంలో సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేయడం జరుగుతుందని, విద్యార్థి దశ నుంచే వాటిపై పూర్తిస్థాయిలో అవగాహనను పెంపొందించుకోవాలని మానవత సంస్థ పెదపాడు మండల అధ్యక్షుడు కుకునూరి సీతారాంప్రసాద్ అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో పెదపాడు జడ్పీ హైస్కూల్లో సంక్రాంతి ముగ్గుల పోటీలు, వ్యాసరచన, వివిధ ఆటల పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ


విజేతలకు బహుమతులు అందజేస్తున్న మానవత సంస్థ సభ్యులు

పోటీల్లో విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ ఉట్టిపడేలా పలురకాల ముగ్గులను రంగు రంగులతో అందంగా అలంకరించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మానవత సంస్థ బహుమతులను అందజేసింది. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ సభ్యులు లంక మహాలక్ష్మయ్య, లక్ష్మీతులసీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం నియోజకవర్గం

గోపాలపురం - దేవరపల్లి - ద్వారకా తిరుమల - నల్లజర్ల

విద్యార్థులు కష్టపడి చదవాలి

గోపాలపురం, జనవరి 5 : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జంగారెడ్డిగూడెం ఆర్డీవో కె.మోహన్‌కుమార్ సూచించారు. శుక్రవారం జన్మభూమి మాఊరు కార్యక్రమం వేళ్ళచింతల గూడెం, భీమోలు, గంగోలు గ్రామాల్లో సర్పంచ్‌లు పిల్లి మునలయ్య, బెజవాడ నాగమణి, బేతనపూడి ర్యూస్లి అధ్యక్షతన జరిగింది. వేళ్ల చింతలగూడెంలో ముఖ్యఅతిథిగా ఆర్డీవో విచ్చేసి పలు శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు.



సంక్షిప్తంగా

కోడి పందాలు నిర్వహించొద్దు

గోపాలపురం, జనవరి 5 : సంక్రాంతి పండుగ పురస్కరించుకుని కోడి పందాలు నిర్వహిస్తే చట్టపరంగా శిక్షార్హులవుతారని ఎస్‌ఐ యు.లక్ష్మీనారాయణ హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జీవహింస నిరోధక చట్టం అమలులో భాగంగా కేంద్ర, రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు కోడిపందాలు నిర్వహించవద్దని సూచించారు.

దేవరపల్లిలో 'ఇంటింటికీ టీడీపీ'

దేవరపల్లి, జనవరి 5 : దేవరపల్లిలో శుక్రవారం సాయంత్రం ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికీ వెళ్ళి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నవీ లేనిదీ వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు సుంకర దుర్గారావు, పట్టణ అధ్యక్షుడు గద్దే సుబ్రహ్మణ్యం, జె. వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ చింతపల్లి నాగమణి, ఒరుగంటి లక్ష్మీపతిరాజు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి బాధ్యతగా పనిచేయాలి

గోపాలపురం, జనవరి 5 : దివ్యాంగుల సంక్షేమానికి, వారి మనోవికాసానికి సిబ్బంది బాధ్యతగా పని చేయాలని సర్వశిక్ష అభియాన్ సహిత విద్యా కో-ఆర్డినేటర్ ఆలీ కోరారు. శుక్రవారం స్థానిక ఉప్పరగూడెంలో గల భవిత సెంటర్‌ను, దివ్యాంగుల కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలీ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి మనోవికాసానికి సర్వశిక్ష అభియాన్ కృషి చేస్తోందన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. సర్వశిక్ష అభియాన్ ద్వారా వీరికి అందిస్తున్న అలవెన్స్‌లు, ట్రాన్సుపోర్టు అలవెన్స్‌లను వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ ఉమావీరభద్రరావు, ఎంఈవో జి.శ్రీనివాసరావు, ఐఈఆర్‌టీ వి.పద్మావతి, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	9.00	10.00
50 కేజీల బస్తా..		
	450	500

సినిమా గైడ్

దేవరపల్లి :
త్రినాథ్ — ఎంసీఏ
రామనాథ్ — హలో
యర్నగూడెం :
శ్రీరామ జేజేశ్వరి — ఆక్సిజన్
నల్లజర్ల :
శ్రీనివాస — ఒక్క క్షణం
అనంతపల్లి :
అన్నపూర్ణ — ఎంసీఏ

ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జన్మభూమి'

» **ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు**

ద్వారకాతిరుమల, జనవరి 5 : ప్రజా సమస్యలను పరిష్కరించే వేదికగా జన్మభూమి కార్యక్రమంను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం పంగిడిగూడెం, గుండుగొలనుకుంట, రాళ్ళకుంట గ్రామాల్లో 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు, వృద్ధాప్య పింఛన్లు ఇస్తున్నామన్నారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా జన్మభూమి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకుంటే త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. అనంతరం గర్భిణులకు ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్ ఆర్థిక సాయంతో చీర, సారెలను అందించారు. పంగిడిగూడెం గ్రామంలో చంద్రన్న బీమా పథకం ద్వారా రూ. 15.50 లక్షలు, ఎన్‌ఎఫ్‌డీఎస్ ద్వారా రూ. 60 వేలు, 250 మందికి రూ. 1200 చొప్పున స్కాలర్‌షిప్‌లు అందించామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వెంకటేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షుడు సుంకవల్లి బ్రహ్మయ్య, పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ పాకలపాటి గాంధీ, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మొగతడకల శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యురాలు ఎం.లక్ష్మీరమణి, ఏలూరు ఆర్డీవో చక్రధరరావు, సర్పంచ్ జంగా కనకమహాలక్ష్మి, టీడీపీ సీనియర్ నాయకులు ఘంటా బాబ్జీ, మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య, కిలారపు రుక్మిణీనాథ్, ఎంపీడీవో కె.వాణి, తహసీల్దారు సుజాత, వ్యవసాయ అధికారి కె.కమల్‌రాజ్, పాల్గొన్నారు.



ద్వారకాతిరుమల సీమంతం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి



ప్రకాశరావుపాలెంలో సీమంతాలు నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నల్లజర్ల మండలంలో...

నల్లజర్ల, జనవరి 5 : జన్మభూమి మా ఊరు కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ జమ్ముల సతీష్ అన్నారు. శుక్రవారం ప్రకాశరావుపాలెం, మరెళ్ళమూడి, అచ్చన్నపాలెం గ్రామాల్లో సర్పంచ్‌లు నీలపాల నరసింహం, పెనుమాక మరియమ్మ, పాతూరి విజయరాధ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలం వ్యాప్తంగా 320 రేషన్ కార్డులు జన్మభూమి మా ఊరు కార్యక్రమాల్లో లబ్ధిదారులకు అందించనున్నట్టు పేర్కొన్నారు. తహసీల్దార్ పి.పద్మావతి, ఎంపీడీవో సూర్యనారాయణ మూర్తి, ఏవో సోమశేఖర్, ప్రకాశరావుపాలెం స్మార్ట్ విలేజ్ భాగస్వామి వై. బ్రహ్మరాజు, టీడీపీ అధ్యక్షులు రామకృష్ణ, సీహెచ్ శ్రీను పాల్గొన్నారు.



వైసీపీ, టీడీపీ నాయకుల మధ్య వాగ్వాదం

చిన్నాయిగూడెంలో రసాభాసగా గ్రామ సభ

» **వైసీపీ, టీడీపీ నాయకుల మధ్య వాగ్వాదం**

దేవరపల్లి, జనవరి 5 : చిన్నాయిగూడెంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా సాగింది. వైసీపీ టీడీపీ నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సంక్షేమ కార్యక్రమాల అమలులో వివక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని టీడీపీ కార్యకర్తలకే అనుకూలంగా నాయకులు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ వైసీపీ నాయకులు గలాటా సృష్టించారు. దీంతో గ్రామసభ రసాభాసగా ముగిసింది. అధికారులు పోలీసులు వారిస్తున్నా వినకుండా టీడీపీ, వైసీపీ నాయకులు తోపులాటకు దిగారు. వైసీపీ నాయకుడు గెడా జగదీష్ మాట్లాడుతూ పించన్ల విషయంలో కూడా అవకతవకలకు పాల్పడ్డారని, ప్రతీ సంక్షేమ కార్యక్రమానికి జన్మభూమి కమిటీ అంటున్నారని ఆరోపించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ గెడా మురళీ అజిత్‌కుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులందరికీ వర్తిస్తాయన్నారు. గతంలో ఎవరూ చేయని విధంగా పంతరోడ్లు, సిమెంటు రహదారులు పూర్తి చేశామన్నారు. ఆయన మాట్లాడుతున్నంత సేపు వైసీపీ కార్యకర్తలు అరుపులు, కేకలతో ఘర్షణ వాతావరణం సృష్టించారు. 2016లో జరిగిన జన్మభూమిలో ఇచ్చిన ఫిర్యాదుల పరిష్కారం ఇప్పటి వరకు జరగలేదని వైసీపీ నాయకులు ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.కోటేశ్వరరావు, శ్రీనివాస చౌదరి, పిన్నమనేని మధుబాబు తదితరులు పాల్గొన్నారు. త్యాజంపూడి గ్రామంలో కూడా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

» **తహసీల్దార్ రవికుమార్**

దేవరపల్లి, జనవరి 5 : మండలంలో సంక్రాంతికి కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు చేపడతామని తహసీల్దార్ రవికుమార్ హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడిపందాలు గతంలో నిర్వహించిన ప్రాంతాలను పరిశీలించి ముందుగా ఇవేదిక అందజేయాలన్నారు. పేకాట, గుండాట తదితర కార్యకలాపాలు జరుకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పత్రికలలో కానీ సోషల్ మీడియాలో కానీ వచ్చిన దృశ్యాల ఆధారంగా కూడా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ పి.వాసు, ఎంపీడీవో కె.కోటేశ్వరరావు, మండలంలోని కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

గోపాలపురం ఏఎంసీ చైర్మన్‌గా

వీర వెంకట సత్యనారాయణ

గోపాలపురం/దేవరపల్లి జనవరి 5 : గోపాలపురం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా దేవరపల్లి మండలం చిన్నాయిగూడెం గ్రామానికి చెందిన ముమ్మడి వీరవెంకటసత్యనారాయణ నియమితులయ్యారు. ఇందుకు సంబంధించి గుంటూరు ఆ శాఖ కార్యాలయంలో కమిషనర్ సామ్యూల్ ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని శుక్రవారం అందుకున్నారు. గత కొంత కాలంగా ఈ పదవిపై ఎక్కువ మంది ఆసక్తి చూపడంతో ఉత్కంఠ పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా ఆయనను పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు అభినందించారు.



వీవీ సత్యనారాయణ



పాదయాత్ర పోస్టర్‌ను విడుదల చేస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రావు(నాని)

కాంగ్రెస్ పార్టీ పాదయాత్రకు తరలిరండి

నల్లజర్ల, జనవరి 5 : పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మహా పాదయాత్రకు పార్టీ కార్యకర్తలు నాయకులు తరలి రావాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బళ్ళ ప్రభాకర్ రావు(నాని) పిలుపు నిచ్చారు. శుక్రవారం అనంతపల్లిలో ఆయన నివాసం వద్ద మహా పాదయాత్రకు సంబంధించి పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. 10వ తేదీన పోలవరంలో సామూహిక సత్యాగ్రహం చేస్తారన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌ను జాతీయ ప్రాజెక్ట్‌గా గుర్తించి 2019 నాటికి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్ట్ పూర్తి చేస్తే రాష్ట్రంలో రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు రుద్ర శ్రీను, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మోదుగ సుబ్బారావు, చవ్వాకుల ధర్మరాజు, ముత్యాల నాని పాల్గొన్నారు.

చిన వెంకన్న అన్నదాన ట్రస్టుకు రూ. 51 వేలు విరాళం

ద్వారకాతిరుమల, జనవరి 5 : దాతల విరాళాలతో మరింత మంది భక్తులకు ఉచిత అన్నదాన ప్రసాదం అందజేయవచ్చని ఆలయ ఈవో వేండ్ర త్రినాథరావు తెలిపారు. ఆకివీడుకు చెందిన దాట్ల లవకిషోర్ దాట్ల వెంకట సత్యనారాయణరాజు పేరున 51 వేల 116 రూపాయలను స్వామి వారి అన్నదాన ట్రస్టుకు శుక్రవారం అందజేశారన్నారు. దాతలకు స్వామివారి అంతరాలయ దర్శనం, ఉచిత అన్నదాన ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో అన్నదాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా



అశ్వారావుపేటరోడ్డులోని సెంట్రల్ లైటింగ్

ఎట్టకేలకు వెలిగిన సెంట్రల్ లైటింగ్

జంగారెడ్డిగూడెం, జనవరి 5 : స్థానిక అశ్వారావుపేట రోడ్డులోని సెంట్రల్ లైటింగ్ ఎట్టకేలకు వెలిగింది. చింతలబజార్ నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు సెంట్రల్ డివైడర్‌లను ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభించారు. ఏడాది క్రితమే ఈ పనులు ప్రారంభించినప్పటికీ పనుల్లో మాత్రం పురోగతి లేదు. ఇదే విషయంపై కూడా చాలాసార్లు ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ఎట్టకేలక శుక్రవారం సెంట్రల్ లైటింగ్ ట్రైల్ రన్ వేసి వెలిగించారు.



గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులతో నారాయణ స్కూల్ ఉపాధ్యాయులు

12 గోల్డ్‌మెడల్స్

జంగారెడ్డిగూడెం, జనవరి 5 : ఇంటర్నేషనల్ సైబర్ ఒలంపియాడ్ (యూసీవో) పోటీ పరీక్ష ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించినట్టు నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.రాంబాబు తెలిపారు. పాఠశాల నుంచి హాజరైన విద్యార్థుల్లో 12 మంది విద్యార్థులు గోల్డ్‌మెడల్స్ సాధించడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఏవో సురేష్, కంప్యూటర్ టీచర్ ఎ.రాజ్‌కుమార్, డీజీఎం బ్రహ్మాజీ, డివిజనల్ డీన్ రాంమోహనరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోడిపందాలపై ప్రత్యేక నిఘా

జంగారెడ్డిగూడెం, జనవరి 5 : కోడి పందాలను ఆపడానికి ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్టు తహసీల్దార్ జీవీవీ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయంలో పోలీసులు, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీఐ బాలరాజు, ఎస్సై విష్ణువర్ధన్, ఆర్ఐ సునీత తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎంపీపీ కొడవటి మాణిక్యాంబ

సంక్షేమ పథకాలపై అవగాహన ఉండాలి

ఎంపీపీ కొడవటి మాణిక్యాంబ

జంగారెడ్డిగూడెంటౌన్, జనవరి 5 : ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని ఎంపీపీ కొడవటి మాణిక్యాంబ అన్నారు. మండలంలోని తాడువాయి, ఎ.పోలవరం, వేగవరం, నాగులగూడెం గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాడువాయి గ్రామసభలో ఆమె మాట్లాడుతూ పేద వారికి అండగా ప్రభుత్వం ఉందని ప్రతీ పేదవాడు ప్రభుత్వం అందించే పథకాలను పొందాలన్నారు. ఒకప్పుడు పథకాల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగేవారని ప్రస్తుతం అలా కాకుండా ప్రజలు అడిగిన వెంటనే అన్ని సమకూర్చుతున్నామన్నారు. ఆయా గ్రామాల పరిధిలోని పలు సమస్యలను సభల దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. అనంతరం రేషన్‌కార్డులు, పింఛన్‌లు, ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జీవీవీ సత్యనారాయణ, ఎంపీడీవో శ్రీదేవి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

● పట్టణంలోని వార్డుల్లో...

సమస్యల పరిష్కార వేదికలే జన్మభూమి గ్రామసభలని జంగారెడ్డిగూడెం మునిసిపల్ చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక 13, 14. 15. 16 వార్డుల్లో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇచ్చిన హామీలతో పాటు ప్రజల ప్రయోజనార్థం కొత్తకొత్త పథకాలను అమలు చేసి ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ఎన్నడూ లేని విధంగా జంగారెడ్డిగూడెం పట్టణంలో నాలుగేళ్లుగా ఎంతో అభివృద్ధిని సాధించిందన్నారు. అనంతరం కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న బీమా, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. సభల వద్దే వైద్య ఆరోగ్య శిబిరాలు, మెప్మా బజారు, ఆయుష్ వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు వివిధ ఆట, పాటల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు చింతల వెంకటేశ్వరరావు, తూటికుంట దుర్గారావు, పసుమర్తి రమాదేవి, సంగడాల సుధారాణి, జన్మభూమి ప్రత్యేక అధికారి అమ్మాజీ, కమిషనర్ కేపే కొండలరావు, టీపీవో లక్ష్మీనారాయణ, పట్టణ టీడీపీ అధ్యక్షుడు షేక్ ముస్తఫా, రాజన పండు, అబ్బిన దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.



ఎండీ ఉమర్‌ఆలీని సత్కరిస్తున్న దృశ్యం

పేదలకు పింఛన్‌లు పంపిణీ

జంగారెడ్డిగూడెం, జనవరి 5 : ఆల్ మైనార్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలకు పింఛన్‌లు పంపిణీ చేసినట్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ ఉమర్‌ఆలీ అన్నారు. పేద, అనాధలు, వితంతువులు, వికలాంగులు ఒక్కొక్కరికి రూ.200లు చొప్పున 70 మందికి పింఛన్లు అందించామన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న ఐదుగురికి రూ.300లు చొప్పున, ఇతర గ్రామాల నుంచి వచ్చిన 10 మందికి రవాణా ఖర్చులతో కలిపి ఒక్కొక్కరికి రూ.500లు అందజేశామన్నారు. రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు చల్లారి మాణిక్యాలరావు, జవ్వాది ఉమా వెంకటేష్, దాదాసాహెబ్, మున్షీనైవుద్దీన్, అయ్యాన్ ఆలీ తదితరులు పాల్గొన్నారు. ప్రతీ నెల పేదలకు చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఎండీ ఉమర్ ఆలీని రోటరీ ఆధ్వర్యంలో సత్కరించారు.



అమెరికా సదస్సుకు ఎంపికైన భారతీయ జీవిత బీమా సంస్థ ఏజెంట్లను సత్కరించిన దృశ్యం

అమెరికా సదస్సుకు ఎంపికైన జీవిత బీమా సంస్థ ఏజెంట్లకు సత్కారం

జంగారెడ్డిగూడెం, జనవరి 5 : అమెరికాలో జరిగే భారతీయ జీవిత భీమా సంస్థ సదస్సుకు జంగారెడ్డిగూడెం పరిధిలో పలువురు ఎంపికైనట్టు సంస్థ రాజమండ్రి డివిజనల్ మేనేజర్ తపన్‌కుమార్ పట్నాయక్ తెలిపారు. జంగారెడ్డిగూడెం భారతీయ జీవిత బీమా సంస్థలో ఈ ఆర్థిక సంవత్సరంలో అత్యంత ప్రతిభ కనపర్చిన ఏజెంట్లు వేమూరి శ్రీనివాస్, కె.ప్రసాద్, పి.మోహన్‌రావు, బి.గాంధీ, పద్మావతిలను సదస్సుకు ఎంపికైన సందర్భంగా శుక్రవారం సత్కరించారు. ఈ సందర్భంగా తపన్‌కుమార్ పట్నాయక్ మాట్లాడుతూ అమెరికాలో జరిగే సదస్సుకు ఎంపిక కావడం వారి ప్రతిభకు పనితీరుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ పి.రమణ, జంగారెడ్డిగూడెం బ్రాంచ్ మేనేజర్ మోహన్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ కె.గోవిందరావు పాల్గొన్నారు.

వేలేరుపాడు సమాచారం..

పోలీశాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

వేలేరుపాడు, జనవరి 5 : యువత పెడదోవ పట్టకుండా క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకునే విధంగా పోలీసు శాఖ ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఇందులో భాగంగానే క్రీడలు ప్రోత్సహిస్తున్నట్టు కుక్కునూరు సీఐ చిరంజీవులు పేర్కొన్నారు. వేలేరుపాడు పోలీశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వారిని ఈ వ్యసనాల నుంచి తప్పించేందుకే క్రీడల వైపు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. 64 టీంలు ఈ టోర్నమెంట్‌లో నమోదు అయ్యాయి. 3 రోజుల పాటు ఈ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామని సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ మధువెంకటరాజ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కోడిపందాలు నేరం

కుక్కునూరు సీఐ చిరంజీవులు

వేలేరుపాడు, జనవరి 5 : హైకోర్టు ఆదేశాల మేరకు కోడిపందాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా జైలుకు పంపుతామని కుక్కునూరు సీఐ చిరంజీవులు హెచ్చరించారు. వేలేరుపాడు తహసీల్దార్ కార్యాలయంలో అవగాహన సదస్సును శుక్రవారం సాయంత్రం తహసీల్దార్ రవికుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సుకు గతంలో కోడిపందాల నిర్వాహకులను, బైండోవర్ అయిన వారిని అలాగే వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులను ఆహ్వానించి కోడిపందాలు నిర్వహిస్తే ఎలాంటి చర్యలు తీసుకోవలసి వస్తుందో సీఐ వివరించారు. తహసీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ మండల పరిధిలో ఎక్కడ కోడిపందాలు నిర్వహించినా ఆయా పరిధిలోని వీఆర్‌వోలు తక్షణమే తమకు సమాచారం ఇచ్చేలా ఏర్పాటు చేశామని ఈ క్రమంలో మండలంలో ఎక్కడ కోడిపందాలు నిర్వహించినా తమకు వెంటనే తెలుస్తుందని వెంటనే అక్కడకు పోలీసులను పంపించి అరెస్టులు చేయిస్తామని తెలిపారు. మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు తమ కార్యకర్తలకు ఈ విషయాన్ని తెలియపర్చి కోడిపందాలు, జూదాలకు దూరంగా ఉంచేలా సహకరించాలని కోరారు.

సినిమాలు

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	హలో
సౌభాగ్య	2 కంట్రీస్
,, స్క్రీన్-2	జ్యూమాంజీ
శ్రీ పద్మ	ఒక్క క్షణం
శ్రీ రాజరాజేశ్వరి	ఎంసీఏ

18న గోష్పాద క్షేత్రంలో శాంతి కల్యాణం

కొవ్వూరు టౌన్, జనవరి 5 : గోష్పాద క్షేత్రం సుందర గోవిందుడి గోశాలలో ఈ నెల 18వ తేదీన శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని వెంకటేశ్వరస్వామి వారి శాంతి కల్యాణం నిర్వహిస్తున్నట్టు గోష్పాద క్షేత్ర గోసేవా మిషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 18న సాయంత్రం 6.30గంటలకు సుందర గోవిందుడి గోశాలలో నిర్వహించే శాంతి కల్యాణంలో భక్తులు సంప్రదాయ వస్త్రధారణ, పూజా సామగ్రితో హాజరు కావచ్చునన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలిస్తాం

జన్మభూమి-మాఊరులో మునిసిపల్ చైర్‌పర్సన్ రాధారాణి

కొవ్వూరు టౌన్, జనవరి 5 : పట్టణంలో అర్హులందరికీ ఇళ్ల స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మునిసిపల్ చైర్ పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 10,11,12 వార్డుల్లో జన్మ భూమి-మావూరు కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్లు పెదపాటి పద్మావతి, మీసాల సత్య దేవి, నాయుడు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ ముఖ్య అతి థిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాటా ్లడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో నర్సరీ నుంచి యూకేజీ వరకు కార్పొరేట్ పాఠశాలలకు దీ టుగా ఉత్తమ విద్యాబోధన అందజేస్తున్నామని తల్లిదండ్రులు సద్వినియోగించుకోవాలన్నారు. వీటితోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లు, మౌలిక సదుపాయాలు, డ్యూ యల్ డెస్క్‌లను ఏర్పాటు చేసి అనుభవం



గర్భిణులకు పసుపు, కుంకుమలను అందిజేస్తున్న రాధారాణి.

కలిగిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య బోధన అందిస్తున్నామన్నారు. ఉత్తమ విద్యా బోధన అందకపోయినా మధ్యాహ్నం భోజనంలో నాణ్యత లేకపోయినా 1100కు ఫిర్యాదు చేయవ చ్చునని ఆమె సూచించారు. పేద ప్రజలు వైద్య ఖర్చులకు సహకారం అందించేందుకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా చేయూతనిస్తున్నా మన్నారు. పట్టణంలో పేద ప్రజలకు ఇళ్ల స్థ లాలు పంపిణీ చేయడానికి ఏడున్నర ఎకరాలు భూసేకరణ చేశామన్నారు. మార్చి నెలలో సు మారు వెయ్యి మందికి ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. మరో పది ఎకరాల భూమి సేకరణ చేపట్టేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశార న్నారు. అనంతరం కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, స్కాలర్‌షిప్‌లు, పింఛన్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఎస్‌వీవీ. సత్యనారాయణబాబు, మునిసిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్, సూరపనేని చిన్ని, కౌన్సిలర్లు మారిశెట్టి రాజు, మద్దుల మేరీ రత్నకుమారి పాల్గొన్నారు.

సంక్షిప్తంగా



కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

పాతూరులో మహాలక్ష్మీ పూజ

కొవ్వూరు టౌన్, జనవరి 5 : పట్టణంలోని పాతూరు గోదాదేవీ సమేత వరదగోపాలస్వామి ఆలయంలో మహాలక్ష్మి పూజ నిర్వహించారు. ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ మద్దుకూరి సురేష్ పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు గోవర్ధనం అనంతగోపాల్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం గోదాదేవిని తెల్లని వస్త్రాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ధనుర్మాస వ్రతాల్లో భాగంగా ఆలయంలో మహాలక్ష్మి పూజ నిర్వహించారు. అమ్మవారికి విశ్వక్షేణపూజ, మహాలక్ష్మిదేవికి అష్టోత్తర శతనామ సహస్ర నామ పూజలు నిర్వహి ంచారు. అనంతరం దేవతామూర్తులను విశేష అలంకరణ చేసి నీరాజన మంత్ర పుష్పా లందించారు. గురువారం వేకువ జామున మహాలక్ష్మి పూజలో పాల్గొన్న మహిళలందరికి గోదాదేవి ఫొటోలను పంపిణీ చేశారు.

నేటి నుంచి త్యాగరాజ ఆరాధనోత్సవాలు

కొవ్వూరు, జనవరి 5 : గోష్పాద క్షేత్రంలోని గాయత్రి ధ్యాన మందిరంలో శనివారం నుంచి 10వ తేదీ వరకు త్యాగరాయ ఆరాధన, సంగీత ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు శ్రీకళా హర్ష విజ్ఞాన ట్రస్టు, శ్రీ త్యాగరాజ సంగీత పరిషత్ నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం స్థానిక గాయత్రి ద్యాన మందిరంలో నిర్వహించిన సమావేశంలో నిర్వాహకులు మాట్లాడుతూ శనివారం ఉదయం 7.30గంటలకు గోష్పాద క్షేత్రంలో త్యాగరాయస్వామి ఊరేగింపు, 8.30గంటలకు శ్రీ సునీల్ గార్‌గన్స్ చెన్నై బృందంచే గాత్ర కచేరి, 11 గంటలకు త్యాగరాజ పంచరత్న కృతుల గానంతో పంచామృతాభిషేకం, తీర్థ ప్రసాదాలు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 6గంటలకు గాయనీమణులతో సంగీత కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. 8వ తేదీ సాయంత్రం 6గంటలకు సప్తవాద్య తరంగణి ఏడు వాయిద్యాలతో సంగీత కార్యక్రమం, 9న యనమండ్ర లలితా సరస్వతి బృందంచే వీణా కార్యక్రమం, 10న తిరుపతి ముక్కోరపు సింహాచలం వారిచే హరికథ ఏర్పాటు చేశామన్నారు. మహా మహోపాధ్యాయ డాక్టర్ దోర్భల ప్రభాకరశర్మ ప్రతీ రోజూ సాయంత్రం 5.30గంటలకు ప్రవచనం అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు.

సూపర్ ఫాస్ట్ రైళ్లు నిలుపుదల చేయాలి

▸▸ రైల్వే డీఆర్‌ఎంకు బీజేపీ నేతల వినతి

కొవ్వూరు, జనవరి 5 : రెవెన్యూ డివిజన్ కేంద్రమైన కొవ్వూరు రైల్వే స్టేషన్‌లో సూపర్ ఫాస్ట్ రైళ్లను నిలుపుదల చేయాలని డీఆర్‌ఎం ధనుంజయకు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. రైల్వే స్టేషన్‌ల తనిఖీల్లో భాగంగా రాజమండ్రి నుంచి పశ్చిమ గోదావరి జిల్లాలోకి ప్రవేశించిన బృందం శుక్రవారం కొవ్వూరు రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా డీఆర్‌ఎంను కలిసిన బీజేపీ నేతలు పలు అంశాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. 12 సంవత్సరాలకు ఒకసారి 12 రోజులపాటు పట్టణంలో గోదావరి పుష్కరాలు అత్యంత వైభంగా కొనసాగుతాయన్నారు. దీంతోపాటు మునిసిపల్, రెవెన్యూ డివిజన్ కేంద్రం కావ డంతో పట్టణంలో వివిధ ప్రభుత్వ శాఖల డివి జనల్ కార్యాలయాలు అదనపు జిల్లా కోర్టుతో పాటు వ్యాపార అవసరాల నిమిత్తం ప్రతీ రోజూ వేల సంఖ్యలో ప్రజలు పట్టణానికి వచ్చి వెళ్తుంటారన్నారు. గోపాలపురం, కొయ్యల గూడెం, పోలవరం, తాళ్లపూడి, కొవ్వూరు, దేవరపల్లి, చాగల్లు మండలాలకు చెందిన ప్రజ లకు ఈ స్టేషన్ ఎంతగానో ఉపయోగ



డీఆర్‌ఎం ధనుంజయకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

పడుతుందన్నారు. రైల్వేస్టేషన్‌లో సూపర్ ఫాస్ట్ రైళ్లు నిలుపుదల లేకపోవడంతో విజయవాడ, వైజాగ్ వెళ్లడానికి ఎంతో వ్యయ ప్రయాశలకు గురై రాజమండ్రి మరో పక్క తాడేపల్లిగూడెం వెళ్లవలసి వస్తుందని తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం కొవ్వూరు రైల్వే స్టేషన్‌లో ఈస్ట్‌కోస్ట్, శిరిడీ ఎక్స్‌ప్రెస్ ఎక్స్‌ప్రెస్‌లను నిలుపుదల చేయాలన్నారు. దీంతోపాటు రాజమండ్రి రైల్వే స్టేషన్‌కు వెళ్లే ఎక్స్‌ప్రెస్‌లు ప్లాట్‌ఫాం ఖాలీ లేక స్టేషన్‌కు ముందుభాగంలో నిలిపి వేస్తున్నారని అటువంటి రైలును కొవ్వూరు రైల్వేస్టేషన్‌లో నిలుపుదల చేసినట్టయితే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. డీఆర్‌ఎం ధనుం జయను కలిసిన వారిలో బీజేపీ నాయకులు పరిమి రాధ, పిల్లలమర్రి మురళీకృష్ణ, తాడిమళ్ల విజయవాణి, కొడమంచిలి రత్నసాయి, మడిచర్ల రామచంద్రరావు, మాసా ఆనంద్, బి.లక్ష్మి, యాళ్ల నాగేశ్వరరావు, బి. బాబ్జి పాల్గొన్నారు.

దంత సంరక్షణపై శ్రద్ధ వహించాలి

కొవ్వూరు, జనవరి 5 : విద్యార్థులకు చిన్నతనం నుంచి దంత సంరక్షణపై అవగాహన కల్పించాలని శ్రీ సాయి దంత వైద్యశాల డాక్టర్ బాలదారి కుసుమ అన్నారు. శుక్రవారం స్థానిక భాష్యం పాఠశాలలో శ్రీ సాయి దంత వైద్యశాల ఆధ్వర్యంలో విద్యా ర్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ కె.మల్లేశ్వరి ఆధ్వర్యంలో దంత సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం కుసుమ విద్యా ర్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో భాష్యం జోనల్ ఇన్‌చార్జి కెఎం.సత్యనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

కోడి పందాలు నిర్వహిస్తే చర్యలు తప్పవ్

▸▸ తహసీల్దార్ విజయకుమార్ హెచ్చరిక

కొవ్వూరు, జనవరి 5 : సంక్రాంతి పండు గను పురస్కరించుకుని కోడి పందాలు, పేకాట నిర్వహించినట్టయితే కఠిన చర్యలు తీసుకుంటా మని తహసీల్దార్ కె.విజయ కుమార్ అన్నారు. శుక్రవారం నందమూరు జంక్షన్ నుంచి పెట్రోల్ బంక్ ఈజీకే రోడ్డుకు వెళ్లే రహదారి పక్కన రైల్వేస్టేషన్‌కు వెళ్లే మినీ బైపాస్ రోడ్డులో కోడి పందాలకు బరులు సిద్ధం చేస్తున్నారని సమా చారం రావడంతో తహసీల్దార్‌తో పాటు అర్బన్ సీఐ ఎస్‌బీవీ సుభాకర్ సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. తహసీల్దార్ మాట్లాడుతూ కొవ్వూరు పట్టణ, మండల పరిధిలో కోడి పందాలు, గుండాట, పేకాట వంటి జూద క్రీడలు నిషేధిం చామన్నారు. సంక్రాంతి పండును పురస్క రించుకుని కోడి పందాలు నిర్వహించినట్టయితే పందాలు ఏర్పాటు చేసిన స్థల యజమాని, నిర్వాహకులపైన క్రీడల్లో పాల్గొన్న వారిపై



పొలాలను పరిశీలిస్తున్న తహసీల్దార్, సీఐ

చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్బ న్ సీఐ ఎస్‌బీవీ సుభాకర్ మాట్లాడుతూ కోడి పందాలు నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. కోడిపందాలు పేకాట వంటి జూదాలు నిర్వహించే వారి సమాచా రాన్ని పట్టణ పోలీసులకు అందజే యాలన్నారు. తనిఖీల్లో పట్టణ పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు ఎ.వెంకటరెడ్డి, ఆర్ఐ ఎస్. చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

కొవ్వూరు టౌన్, జనవరి 5 : సంక్రా ంతి పండుగను పురస్కరించుకుని కొవ్వూరు ప్రభు త్వ జూనియర్ కళాశాలలో విద్యా ర్థులకు రంగవల్లుల పోటీలు నిర్వ హించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కొవ్వూరమ్మ గుడి వీధిలో జూనియర్ కళా శాల విద్యార్థు లకు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో 50 మంది విద్యార్థులు పాల్గొ న్నారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి ఎస్.సత్యకళ, కె.మల్లేశ్వరి, రెండవ బహుమతి ఎం.చందన, మూడవ బహుమతిని ఎస్‌కె. గౌష్యా, వాసవి కైవశం చేసుకున్నారు. ఈ ము గ్గుల పోటీల్లో విజేత లకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వ హిస్తున్న జన్మ భూమి ముగింపు వేడుకల్లో బహుమ తులు అందజేస్తామని తెలిపారు. కార్యక్ర మంలో వై.సత్యనారాయణ, పీవీవీ సాంబ శివరావు, కె.మాధవరావు, టి.భాగ్యరేఖ పాల్గొన్నారు.



ఊంజల సేవ నిర్వహిస్తున్నదృశ్యం

వరద గోపాలస్వామికి ఊంజల్ సేవ

కొవ్వూరు టౌన్, జనవరి 5 : పాతూరు గోదా సమేత వరదగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం ఊంజల్ సేవ నిర్వహించారు. శుక్రవారం రాత్రి ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధనం అనంతగోపాల్, శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులను అలంకరించిన ఊయలలో ఉంచారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

ముగిసిన సోషల్ ఆడిట్ టీమ్ శిక్షణ

చాగల్లు, జనవరి 5: రెండు రోజుల పాటు జరిగిన సోషల్ ఆడిట్ బృందం శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈసందర్భంగా మాట్లాడుతూ జాతీయ ఉపాధిహామీ పనులు జరిగిన తీరు, పింఛన్లు, ఉపకార వేతనాలు పంపిణీపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి గ్రామసభలోను సోషల్ ఆడిట్ సామాజిక వేదికలోను చర్చించి తగిన చర్యలు తీసుకుంటారని బృందం రిసోర్స్ పర్సన్ యోసేపు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

పేదలకు అండగా టీడీపీ ప్రభుత్వం..

బ్రాహ్మణగూడెంలో ఎన్టీఆర్ గృహాలకు శంకుస్థాపన చేసిన మంత్రి జవహర్

చాగల్లు, జనవరి 5: రాష్ట్రంలోని తెలుగు దేశం ప్రభుత్వం ప్రతి పేదవాడికి అండగా ఉంటుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కేఎస్ జవహర్ అన్నారు. శుక్రవారం బ్రాహ్మణగూడెంలో జన్మభూమి మాఊరు కార్యక్రమం జరిగింది. గ్రామంలో 100 మందికి ఇళ్ళ స్థలాలు పట్టాలు పంపిణీ చేసి ఎన్టీఆర్ కాలనీ నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. స్టేట్ రిజర్వు కోటలో ప్రతి లబ్ధిదారునికి రూ. 1.50 లక్షల వ్యయంతో 100 మందికి రూ. కోటి 50 లక్షల వ్యయంతో కాలనీ నిర్మాణం చేయనున్నారు. ఈసందర్భంగా మంత్రి జవహర్ మాట్లాడుతూ విద్యుత్ సహా సకల వసతులు కల్పించి త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తిచేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. భూసేకరణకు సహకరించిన కొవ్వూరు మున్సిపల్ వైస్‌చైర్మన్ దుద్దిపూడి రాజారమేష్, మంత్రి జవహన్‌ను, తహసీల్దార్ ఎం మెరికమ్మ, ఏఎంసీ చైర్మన్ వేగిచిన్నాలను ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధి కోసం కృషిచేస్తున్న టీడీపీ సీనియర్ నాయకులు గారపాటి కాశివిశ్వనాథంను అభినందించారు. గౌడ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి మంత్రి భూమిపూజ నిర్వహించారు. దాత గారపాటి బాబురావు రూ. లక్ష విరాళం, ప్రభుత్వ నిధులతో ఈ భవన నిర్మాణం చేయనున్నారు. సర్పంచ్ తమ్మినేని లక్ష్మి, టీడీపీ జిల్లాఉపాధ్యక్షుడు సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు రాజు, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు రవిప్రసాద్, గృహనిర్మాణశాఖ ఈఈ పేరయ్య పాల్గొన్నారు.



ఎన్టీఆర్ గృహ సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి జవహర్

సంక్షిప్తంగా



దరఖాస్తు అందిస్తున్న హిజ్రాలు

పింఛన్ కోసం ఎంపీడీవోకు హిజ్రాల దరఖాస్తు

తాళ్ళపూడి, జనవరి 5 : సమాజానికి దూరంగా జీవిస్తున్న హిజ్రాలకు ప్రభుత్వం పించను ప్రకటించడం గర్వకారణమని ఎంపీపీ కాసాని అనంతలక్ష్మి, ఎంపీడీవో జీ జ్యోతిర్మయి అన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో ఎంతమంది హిజ్రాలు జీవిస్తున్నారో గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ మేరకు రెవెన్యూశాఖ వీఆర్వోలకు, మండల పరిషత్ అభివృద్ధి శాఖ అధ్వర్యంలో కార్యదర్శులకు బాధ్యతలను అప్పగించారు. శుక్రవారం మలకపల్లి నుంచి ఇద్దరు హిజ్రాలు మండలపరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. ఆధార్ జిరాక్సులను, రేషన్ జిరాక్సులతో పాటు దరఖాస్తులను ఎంపీడీవోకు అందజేసి తమకు పించను సౌకర్యం కల్పించాలని కోరారు.

నేడు జన్మభూమి మాఊరు జరిగే గ్రామాలు ఇవే..

చాగల్లు, జనవరి 5: మండలంలోని మల్లవరం, మార్కొండపాడు గ్రామాల్లో శనివారం జన్మభూమి మాఊరు జరుగుతుందని ఎంపీడీవో కే పురుషోత్తమరావు తెలిపారు. ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే గ్రామసభల్లో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

రేపు చాగల్లులో 5కే రన్

చాగల్లు, జనవరి 5: మండల కేంద్రమైన చాగల్లులో ఆదివారం ఉదయం 6.30 నుంచి 7.30 గంటల సమయంలో 5కే రన్ జరుగుతుందని స్థానిక జడ్పీ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్ నాగరాజు తెలిపారు. మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, యువకులు ఈరన్‌లో పాల్గొంటారని అన్నారు. ఆశక్తి ఉన్నవారు 9963753246 ఫొన్‌నెంబర్‌కు తెలియజేయాలన్నారు. గ్రామప్రముఖులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని అన్నారు.

విద్యతోనే అభివృద్ధి

చాగల్లు, జనవరి 5: సంపూర్ణ అక్షరాస్యతతోనే కుటుంబం, గ్రామం, దేశం అభివృద్ధి చెందుతాయని ఎంఈవో వీ ఖాదర్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక మెయిన్‌రోడ్డుపై విద్య, వికాసం అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. విద్యాభివృద్ధికి సహకరిస్తున్న దాతల వివరాలతో కూడిన ఫ్లెక్సీతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, ప్రధానోపాధ్యాయుడు పి. అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు రషీదా, వీ కృష్ణమోహన్, పొన్నపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



తాళ్ళపూడిలో వాహనాల రూటుమ్యాప్‌ను పరిశీలించి ఆదేశాలిస్తున్న జేసీ

సీఎం పర్యటనకు పక్కా ఏర్పాట్లు

తాళ్ళపూడి, జనవరి 5 : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొనే జన్మ భూమి మా ఊరు గ్రామ సభకు ఏర్పాట్లను ముమ్మరం చేయాలని జేసీ పులిపాటి కోటీశ్వరరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఆయన తాళ్ళపూడి విచ్చేశారు. సీఎం గ్రామసభకు ఏర్పాటుచేసిన స్థలాన్ని, వాహనాల పార్కింగ్‌కు ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని మాజీ సర్పంచ్ నామన పరమేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయన పరిశీలించారు. రూటు మ్యాప్‌లను పరిశీలించిన అనంతరం పోలీసులకు సూచనలు చేశారు. చాగల్లు, కొవ్వూరు మీదుగా సభకు వచ్చే వాహనాలను, గోపాలపురం, పోలవరం నుంచి వచ్చే వాహనాలను గ్రామ పంచాయతీ కార్యాయలయం ఎదురుగా సిద్ధం చేస్తున్న స్థలంలో నిలిపివేసి సభకు ఏర్పాటుచేసిన గ్రామ రహదారిలో నుంచి తరలించాలన్నారు.

విఐపీ వాహనాలకు ఏటిగట్టుపై నుంచి అవకాశం కల్పించాలని సీఐ శరత్‌రాజ్‌కుమార్‌కు సూచించారు. ఇప్పటికే పలుశాఖల అధికారులు సభాప్రాంగణం వద్దకు చేరకుని స్టాల్స్ ఏర్పాటు చేస్తున్న స్థలాలను పరిశీలించుకున్నారు. తొలిసారిగా మండలానికి ముఖ్యమంత్రి వస్తున్న నేపథ్యంలో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మంత్రి జవహార్, రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటసుబ్బరాయ చౌదరి నామన పరమేశ్వరరావు పర్యవేక్షణలో ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన చేస్తున్నారు.

చెట్ల నరికివేతను అడ్డుకున్న గ్రామస్థులు

గజ్జరం(తాళ్ళపూడి), జనవరి 5 : చింతకాయలు పాడుకున్న పాటదారులు పచ్చని వృక్షాలను అడ్డంగా నరికివేస్తుండటంతో గజ్జరం గ్రామ సర్పంచ్ మల్లిపూడి చినరాములు, గ్రామస్థులు అడ్డుకున్నారు. చింతకాయలు కోసుకోవడానికి తప్ప కొమ్మలు, చెట్టు నరికివేయడానికి వేలం కాదని మండిపడ్డారు. భారీ వృక్షాలను పాటదారులు నాశనం చేస్తే సహించేదిలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం పదిమంది కూలీలతో పాటదారుడు కూలీలు చెట్లు ఎక్కి కొమ్మలు నరికించి చింతకాయలు సేకరిస్తున్నారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ టీడీపీ నాయకులు, వంశీ గ్రామ ప్రజలు వారిని నిలదీశారు. చెట్టు నరకడానికి వీలులేదని వారిని నిలువరించారు. పైడిమెట్ట నుంచి గజ్జరం మీదుగా అన్నదేవరపేట వరకు ఉన్న భారీ వృక్షాలను పాడుకున్న పాటదారులు చింతకాయుల కోసుకోవడం మానేసి నరికివేయడంతో వివాదం చెలరేగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇదే రహదిరిలో నిర్వహిస్తున్న ఇటుకబట్టీల కాల్పులకు భారీ వృక్షాలు మాడిపోయి హరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు చింతకాయల నెపంతో కొమ్మలు చెట్లు నరికివేస్తున్నారని వాపోయారు. విషయాన్ని రెవెన్యూశాఖకు, ఆర్‌అండ్‌బీ ఏఈకి తెలియజేయడంతో అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. చింతకాయలు సేకరించుకోవాలి తప్ప చెట్లు తెగనరకకూడదని బాధ్యులను హెచ్చరించారు. లేదా క్రిమినల్ కేసులు నమోదుచేయిస్తామని పాటదారుడు దారం మురళీకి సంబందించిన వ్యక్తులను ఏఈ హరికృష్ణ హెచ్చరించారు.

రేషన్ కార్డులు పంపిణీ

ఐ పంగిడి, కాపవరం (కొవ్వూరు), జనవరి 5: జన్మభూమి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సమస్యలు పరిష్కార వేదికగా నిలుస్తోందని జడ్పీటీసీ గారపాటి శ్రీదేవి అన్నారు. మండలంలోని ఐ పంగిడి గ్రామంలో గ్రామ సర్పంచ్ పొట్రు సుజాత అధ్యక్షతన శుక్రవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీటీసీ గారపాటి శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు పై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారన్నారు. ఆయన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన హామీలను ఒక్కక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. 5వ విడత జన్మభూమి పథకం ద్వారా అర్హత గల వారందరికి రేషన్ కార్డులు, పింఛన్‌లు, స్కాలర్ షిప్‌లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె. విజయకుమార్, స్మార్ట్ విలేజ్ పార్ట్నర్ పీకే రంగారావు పాల్గొన్నారు.



ఐ పంగిడిలో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న నేతలు

కాపవరంలో....

కాపవరం గ్రామంలో సర్పంచ్ అమర్ జహాబేగ్‌మహ్మద్ ఆధ్వర్యంలో కొత్తగా మంజూరైన 27 రేషన్‌కార్డులు 20 పింఛన్‌లు, 20 స్కాలర్ షిప్‌లను పంపిణీ చేశారు.



తాళ్ళపూడిలో నిర్వహించిన పార్టీ సర్వసభ్యసమావేశంలో మాట్లాడుతున్న చౌదరి

సీఎం సభను విజయవంతం చేయాలి

తాళ్ళపూడి, జనవరి 5 : ఈ నెల 8న తాళ్ళపూడిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొననున్న బహిరంగ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్రరైతు కార్యనిర్వాహక కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటసుబ్బరాయ చౌదరి పిలుపునిచ్చారు. తాళ్ళపూడిలో శుక్రవారం సాయంత్రం పార్టీసర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌదరి పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కలిసిమెలిసి ఐకమత్యంగా పనిచేయాలన్నారు. తొలిసారిగా ముఖ్యమంత్రి తాళ్ళపూడి జన్మభూమి మాఊరు కార్యక్రమంలో పాల్గొనడం మన అదృష్టంగా భావించాలన్నారు.

నాయకుల మధ్య విభేదాల్లేవు

పార్టీలో కార్యకర్తలందరినీ కలుపుకెళ్లినవారికే నిజమైన నాయకుడుగా గుర్తింపు లభిస్తుందని జొన్నలగడ్డ వెంకటసుబ్బరాయచౌదరి అన్నారు. ఇటీవల మంత్రిపై కొంతమంది కార్యకర్తలు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసినందుకు వారిపై మంత్రి కేఎస్ జవహార్ పీఏ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం అందరికీ తెలిసిందేనని సమావేశంలో గుర్తుచేశారు. అయితే మంత్రి జవహార్ పార్టీ కేడర్ నిలుపుకోవడం కోసం విజ్ఞతతో ఆలోచన చేసారని ఆయన అన్నారు. పీఏ కార్యకర్తలపై పెట్టిన కేసును ఉపసంహరించుకున్నారని చౌదరి తెలిపారు.

నిడదవోలు

నియోజకవర్గం

నిడదవోలు - రూరల్ - పెరవలి - ఉండ్రాజవరం

మాదిగలను నమ్మించి మోసం చేసిన ప్రభుత్వం

నిడదవోలు, జనవరి 5 : కేంద్ర ప్రభుత్వం మాదిగలను నమ్మించి మోసం చేసిందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చెట్టే రామకృష్ణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం బీజేపీ నాయకుడు కౌన్సిలర్ రంగా మధుసూధనరావుకు పట్టణ, మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చెట్టే రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వంద రోజులలోపే ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పారని, ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

» చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి

నిడదవోలు, జనవరి 5 : పట్టణా భివృద్ధికి టీడీపీ పెద్ద పీట వేసిందని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులందరికీ అందించేందుకే ప్రభుత్వం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని వాడవాడల నిర్వహిస్తోందని మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 12వ వార్డు పెద్దమసీదు వద్ద, 14వ వార్డు లూథరన్ చర్చి, మున్సిపల్ పాఠశాల వద్ద, 24వ వార్డు సుబ్బరాజుపేట మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల వద్ద, జన్మభూమి మా ఊరు సభలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి మాట్లాడుతూ జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ వారికి సంక్షేమ ఫలాలను అందజేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికీ విద్య ఆరోగ్య, కుటుంబ వికాసానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ మోహన్‌రావు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గూడపాటి వెంకట్రావు, కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ, వైస్ చైర్మన్ పి.సాయిబాబా, కౌన్సిలర్స్ షేక్ వజీరుద్దీన్, గుర్రం రజని, చదలవాడ శ్రీనివాసరావు,



గర్భిణులకు పండ్లు, దుస్తులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి

మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం కార్యక్రమం నిర్వహించి పండ్లు, బట్టలు అందజేశారు.

మల్లేశ్వరంలో...

పెరవలి, జనవరి 5: జన్మభూమి -మావూరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మల్లేశ్వరం, వెంకట్రాయపురం గ్రామాల్లో సభలు నిర్వహించారు. మల్లేశ్వరం గ్రామంలో జడ్పీటీసీ ఎ. రమ్యశ్రీ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. వెంకట్రాయపురం గ్రామంలో జన్మభూమి సందర్భంగా చంద్రన్న భీమా బాండ్‌లను అందజేశారు. కార్యక్రమాలకు తహసీల్దార్ వజ్రపు జితేంద్ర, ఎంపీడీవో ఎస్టీవీ రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు.

కోమట్లపల్లిలో...

ఉండ్రాజవరం, జనవరి 5: ప్రభుత్వం సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ కోమట్లపల్లి వెంకటసుబ్బారావు అన్నారు. శుక్రవారం మండలంలోని సూర్యారావుపాలెం, పసలపూడి గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర విడిపోయి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఎంపీపీ తొర్లపాటి సర్వేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే శేషారావు, ఎంపీ మురళీమోహన్ కృషితో మండలంలో అనేక అభివృద్ధి పనులు ఇప్పటికే పూర్తి చేశామని తెలిపారు. జన్మభూమి మండలకమిటీ అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో సిమెంట్‌రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీల నిర్మాణం చేస్తున్నామన్నారు. అనంతరం చంద్రన్న బీమా పథకంలో భాగంగా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేసారు. కొత్త రేషన్‌కార్డు లబ్దిదారులకు పంపిణీ చేశారు. పింఛన్లు, ఇళ్లస్థలాల కోసం ప్రజలు అందించిన దరఖాస్తులను స్వీకరించారు. తొలుత జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. మండల ప్రత్యేక అధికారి ఎమ్. రామారావు, నీటి సంఘం అధ్యక్షుడు బలుసు వెంకటరత్నం, సర్పంచ్‌లు నందిన సత్యనిర్మల, మొగలపు సువర్ణ, ఎం పీడీవో బి. వీరాస్వామి, తహసిల్దార్ జాన్‌రాజ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించలేని గ్రామసభలెందుకు..?

కంసాలిపాలెం (నిడదవోలు రూరల్) జనవరి 5 : ప్రజా సమస్యలు పరిష్కరించలేని గ్రామసభలు దేనికని, గత రెండు జన్మభూమి సభల్లో ఇచ్చిన ఫిర్యాదులు ఎందుకు పరిష్కరించలేదని జన్మభూమి మాఊరు సభను గ్రామస్థులు బహిష్కరించిన సంఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. శుక్రవారం కంసాలిపాలెం గ్రామంలో గ్రామ సభలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సభకు హాజరైన తహసీల్దార్ శ్రీనివాసరావు వేదిక మీదకు ప్రజాప్రతినిధులను, జన్మభూమి కమిటీ సభ్యులను ఆహ్వానిస్తుండగా వారంతా ఒక్కొక్కరిగా లేచి సభ నుంచి వెళ్లిపోయారు. వారి వెంటే సభకు హాజరైన గ్రామస్థులు వెళ్లిపోయారు. గత జన్మభూమి ఫిర్యాదులను పరిష్కరించనిదే గ్రామసభను నిర్వహించనివ్వమని జన్మభూమి కమిటీ సభ్యులే అధికారులను నిలదీయడంతో వారంతా అవాకయ్యారు. కమిటీ సభ్యులకు గ్రామస్థులు తోడవడంతో సభ రసాభాసగా మారింది. దీనికి ప్రధాన కారణం గ్రామంలో రేషన్‌కార్డులను మంజూరుచేయకపోవడేనని గ్రామస్థులు తెలిపారు. 'బహిర్భూమికి వెళ్లనివ్వరు, మరుగుదొడ్డి నిర్మాణానికి రుణం ఇవ్వరు, ఎందుకని అధి



తహసీల్దార్‌తో వాగ్వాదానికి దిగిన గ్రామస్థులు

కారులను అడిగితే రేషన్‌కార్డు లేనిదే పథకాలను అందజేసేది లేదంటారు' అని గ్రామస్థులు వాపోయారు. వివాహామై 7 ఏళ్లయినా నేటికీ రేషన్‌కార్డు ఇవ్వలేదని స్థానిక మహిళ రాపోలు గంగాభవాని వాపోయింది. నాలుగేళ్ల క్రితం తాను భర్తను కోల్పయినా నేటికీ వితంతు పింఛను అందజేయలేదని కొక్కిరిపాటి ఝాన్సీ అధికారులను నిలదీసారు. సభను సజావుగా సాగనిస్తే రేషన్‌కార్డులు రాకపోవడానికి కారణాలు తెలపడంతోపాటు గ్రామస్థుల సమస్యల పరిష్కారానికి తనదే హామీ అని తహసీల్దార్ శ్రీనివాసరావు విన్నవించుకున్నా వారు వినలేదు. సమాచారం అందుకున్న సమిశ్రగూడెం ఎస్సై డి రవికుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్థులు, జన్మభూమి కమిటీ సభ్యులతో పలుమార్లు చర్చించినప్పటికీ శాంతించకపోవడంతో పాటు సభకు హాజరుకామని భీష్మించారు. చేసేదేమీలేక సభకు హాజరైన అధికారులతోనే జన్మభూమి మాఊరు సభను నిర్వహించారు. గ్రామస్థులు లేకుండా సభను నిర్వహించడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు రోడ్డుపై ఆందోళన చేశారు.

స్వచ్ఛ భారత్‌పై ర్యాలీ

నిడదవోలు, జనవరి 5 : జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మోడరన్ రూఫింగ్ ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ పి.సరళ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మోడరన్ రూఫింగ్ ప్రభుత్వ బాలికల కళాశాల ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా శిబిరంలో భాగంగా విద్యా వికాసంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం లూథరన్ చర్చి వద్ద నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో విద్యార్థులు విద్యా వికాసం అనే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా మోడరన్ రూఫింగ్ ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ పి.సరళ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగపరుచుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. కో-ఆర్డినేటర్ పిఎల్ఎన్‌వి.ప్రసాద్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

సంక్షిప్తంగా



ఆందోళన చేస్తున్న మహిళలు

డ్వాక్రా మహిళల ఆందోళన

పెరవలి, జనవరి 5: మంజూరయిన ఎస్‌హెచ్‌జే రుణాలు అందించాలని డ్వాక్రా మహిళలు కానూరు ఆంధ్రాబ్యాంక్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళితే కానూరు బ్యాంక్ పరిసర ప్రాంతం, కానూరు అగ్రహారం, కానూరు, ఉసులుమర్రు, నడి పల్లి గ్రామాలలో 300లకు పైగా డ్వాక్రా గ్రూపులున్నాయి. వీటిలో 63 డ్వాక్రా గ్రూపులకు రూ.కోటి 20 లక్షలు డిసెంబర్ నెలలో రుణాలు మంజూరయ్యాయి. సొమ్మును డ్వాక్రా మహిళలకు ఇచ్చేం దుకు బ్యాంకులో డబ్బులు లేవని వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేస్తామని సిబ్బంది అన్నారు. అలా అయితే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటామని మహిళలు శుక్రవారం సిబ్బంది వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిగత ఖాతాలకు కాకుండా డబ్బులనే అందించాలని కోరారు. రుణాలు చెల్లించేందుకు బ్యాంకుల్లో డబ్బులు లేకపోతే వ్యక్తిగత ఖాతాల్లో జమ చేసిన వాటిని బ్యాంక్ నుంచి తీసుకోవడానికి కూడా డబ్బులు ఉండే అవకాశం ఉండదని మహిళలు ప్రశ్నించారు. ఈ విషయంపై బ్యాంక్ మేనేజర్ సుబ్రహ్మణ్యంను విలేకరులు వివరణ కోరగా గత మూడు నెలల నుంచి బ్యాంక్‌కు నుంచి సరిగా డబ్బులు రావడం లేదని, ఆ కారణంగానే గత నెలలో మంజూరయినా రుణాలను డ్వాక్రా గ్రూపులకు చెల్లించలేకపోయామని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయడంతో ఒక వారం రోజుల్లో ప్రతీ గ్రూపు వారికి డబ్బులు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారని బ్యాంక్ మేనేజర్ తెలిపారు.



ఎన్నికైన నూతన సభ్యులు

నూతన కార్యవర్గం ఎన్నిక

ఉండ్రాజవరం, జనవరి 5: పాలంగి గ్రామంలో ఆటో ఓనర్స్, వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవమైంది. ఆటో యూనియన్ గౌరవాధ్యక్షుడిగా పుల్లే వెంకటసూర్యనారాయణ, అధ్యక్షుడిగా దిద్దే మధుబాబు, వైస్ ప్రెసిడెంట్‌గా చెల్లింకి తమ్మారావు, సెక్రటరీగా జలదాని సత్యనారాయణ, వైస్ సెక్రటరీగా మామిడిశెట్టి శ్రీనివాస్, కోశాధికారిగా తొర్లపాటి కృష్ణారావు, మరికొంతమంది సభ్యులు ఎన్నికయ్యారు.



సన్మానం చేస్తున్న దృశ్యం

ఉపాధ్యాయినికి సన్మానం

పెరవలి,జనవరి 5 : ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పిల్లలంతా పేద కుటుంబాలకు చెందినవారని సావిత్రిభాయి పూలేను స్ఫూర్తిగా తీసుకుని ఉపాధ్యాయులందరూ విద్యనందించాలని ఎంపీడీవో ఎస్టీవీ రాజేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల వనరుల కేంద్రంలో జ్యోతిరావుపూలే జిల్లా స్థాయి అవార్డు గ్రహీత, ఖండవల్లిలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న పీఎల్‌పీ కామేశ్వరిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ఎంఈవో వి. హైమావతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ శిరిగినీడి శేషగిరిరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ జ్యోతిరావుపూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

తిమ్మరాజుపాలెం(నిడదవోలు రూరల్) జనవరి 5 : 'నిశబ్దాన్ని ఛేదించండి ఎయిడ్స్‌ను నిర్మూలించండి' అని విద్యార్థులు చేసిన నినాదాలు తిమ్మరాజుపాలెం మారుమోగాయి. తిమ్మరాజుపాలెంలో నిడదవోలు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించిన విద్యార్థులు ర్యాలీ చేశారు

నరసాపురం
నియోజకవర్గం

నరసాపురం - రూరల్ - మొగల్తూరు

జన్నూరు కాల్వలో తూడు తొలగింపు

నరసాపురం రూరల్, జనవరి 5 : మండలంలోని జిన్నూరు కాల్వలో పేరుకుపోయిన తూడు తొలగింపు పనులు శుక్రవారం ప్రారంభించారు. ఈ పనులను వెలివెల నీటి సంఘం అధ్యక్షుడు చీడే సూరిబాబు పర్యవేక్షించారు. పంట కాల్వ వెంబడి ఉన్న డెక్క, తూడును తొలగిస్తున్నారు. దీని వల్ల మల్లవరంలంక, మల్లవరం, శేరేపాలెం గ్రామాల్లోని వ్యవసాయ భూములకు పుష్కలంగా నీరందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మరో రెండు రోజుల్లో పనులను పూర్తి చేయిస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

నీటి ఎద్దడిని నివారిస్తాం

పంచాయతీ శాఖ మంత్రి నారా లోకేష్ ▸▸ మొగల్తూరులో మంచినీటి ప్రాజెక్టు ప్రారంభం

మొగల్తూరు, జనవరి 5 : జూన్ నెలాఖరుకల్లా జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి నీటి ఎద్దడిని నివారిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. శుక్రవారం రాత్రి మొగల్తూరులో రూ.13కోట్లతో నిర్మించిన మంచినీటి ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక గాంధీబొమ్మల సెంటర్‌లో ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అధ్యక్షత జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఇంటికీ అందించే ట్యాప్ కనెక్షన్‌కు నీటి నాణ్యతా యంత్రాలను అమర్చేందుకు రాష్ట్రంలో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలను ప్రయోగాత్మకంగా ఎంపిక చేశామన్నారు. జూన్ నెలాఖరు నాటికి ప్రతీ ట్యాప్ కనెక్షన్‌కు నీటి నాణ్యత తెలిపే యంత్రాలు అమర్చే దిశగా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో గడచిన మూడున్నరేళ్లలో 14వేల కిలో మీటర్లు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని ఒక్క నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోనే రూ.85 కోట్లతో 150 కిలోమీటర్లు సీసీ రోడ్లు నిర్మించామని ఆయన తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని విధంగా 1100 కాల్ సెంటర్ ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. నవంబర్ 2 నాటికి రాష్ట్రంలో ప్రతీ ఇంటి ముందు వీధి దీపాలు ఉండే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నామని ఇందుకు అనుగుణంగా 30 లక్షల వీధి దీపాలు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 157 అసెంబ్లీ నియోజవర్గాల పరిధిలోని ఒక్కొక్క పంచాయతీ పరిధిలో ఈ ఏడాది మే నెలాఖరు నాటికి నూరు శాతం అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, అంతర్గత రహదారులు నిర్మాణం పూర్తి చేసే దిశగా నిధులు కేటాయిస్తున్నామన్నారు. జిల్లాలో మంచినీటి ఎద్దడి నివారణకు రూ.880 కోట్లు కేటాయిస్తున్నామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మొగల్తూరు పంచాయతీ పరిధిలో నూరు శాతం అంతర్గత డ్రెయినేజీ నిర్మాణానికి, సీసీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని అయితే ఈ ఏడాది మే నెలాఖరు నాటికి వాటిని పూర్తి చేయాలని ఉప సర్పంచ్ కలిదిండి కుమార్ బాబుకు మంత్రి లోకేష్ సూచించారు.

నరసాపురం నియోజకవర్గంలోని ఇంకనూ 14 గ్రామాలకు మంచినీటి ఎద్దడి ఉందని ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టుల ద్వారా ఆ గ్రామాలకు తాగునీరందడం లేదని ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు కోరగా మంత్రి లోకేష్ స్పందించి నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ సభలో మంత్రి పితాని సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ భాస్కర్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడులు మాట్లాడగా మంత్రులు పత్తిపాటి పుల్లారావు, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు రామానాయుడు, ఆరిమిల్లి రాధాకృష్ణ, కలవపూడి శివ, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, జడ్పీ చైర్మన్ బాపిరాజు, డీసీసీబీ చైర్మన్ ముత్యాల రత్నం, కాపు కార్పొరేషన్ చైర్మన్ చెలమలశెట్టి రామానుజయ, తదితరులు పాల్గొన్నారు.


మొగల్తూరు సభలో మాట్లాడుతున్న మంత్రి లోకేష్



నరసాపురం నుంచి రైళ్ల వివరాలు

నెంబర్	రైలు పేరు	సమయం
77265	నిడదవోలు	ఉ. 4.20
57382	గుంటూరు (ఫాస్ట్ ప్యాసింజర్)	ఉ. 6.05
77203	గుడివాడ	ఉ. 7.45
17241	విశాఖ (సింహాద్రి ఎక్స్‌ప్రెస్)	ఉ. 10.00
17213	నాగర్‌సోల్ (ఎక్స్‌ప్రెస్)	ఉ. 10.25
57316	గుంటూరు ప్యాసింజర్	మ. 12.40
77025	భీమవరం	మ. 3.55
17404	తిరుపతి ఎక్స్‌ప్రెస్	సా. 5.15
17255	హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్	రా. 6.55
77241	రాజమండ్రి	రా. 7.45
57264	విశాఖ పాస్ట్‌ప్యాసింజర్	రా. 11.05

ఆర్టీసీ సమాచారం

నరసాపురం నుంచి ఇతర ప్రాంతాలకు

సర్వీసు పేరు	సమయం
హైద్రాబాద్	రాత్రి 7.15. 7.45, 8.00
విశాఖ	మధ్యాహ్నం 12.00, రాత్రి 8.00, 10.00
తిరుపతి	ఉదయం 10.30
భద్రాచలం	ఉదయం 6.15
పామర్రు	సాయంత్రం 2.45
కాకినాడ	ఉదయం 5.00, మధ్యాహ్నం 1.00
ద్వారకాతిరుమల	ఉదయం 5.30
అశ్వారావుపేట	ఉదయం 7.30
మచిలీపట్నం	ఉదయం 6.30, మధ్యాహ్నం 1.30
జంగారెడ్డిగూడెం	ఉదయం 5.00
కమలాపురం	ఉదయం 4.00, మధ్యాహ్నం 2.15
సత్తుపల్లి	ఉదయం 4.00, 5.15
నాగాయలంక	మధ్యాహ్నం 1.45

రాజమండ్రి (**ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రతి అరగంటకు ఒక సర్వీస్**)

ఏలూరు (**ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8 గంటలకు ప్రతి అరగంటకు ఒక సర్వీస్**)

'సంక్షేమం'పై అవగాహన పెంచాలి

▸▸ రుస్తుంబాద జన్మభూమి సభలో

నరసాపురం ఎంపీపీ కనకరాజు

నరసాపురం రూరల్, జనవరి 5 : ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం సుమారు 52 సంక్షేమ పథకాలపై సాధికార మిత్రలు ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీపీ వాతాడి కనకరాజు సూచించారు. మండలంలోని రుస్తుంబాద గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం 52 పథకాలను అమలు చేస్తున్నదని, వీటిపై చాలా మంది ప్రజలకు అవగాహన లేకపోవడం వల్ల పథకాలు వారికి చేరువకావడం లేదన్నారు. దీనిపై సాధికార మిత్ర బృందాలు ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత టీడీపీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. గ్రామాల్లోని జన్మభూమి సభల ద్వారా ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఆర్జీని పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. సర్పంచ్ యడ్లపల్లి లక్ష్మి మాట్లాడుతూ సమస్యలు పరిష్కారానికి జన్మభూమి చక్కటి వేదికన్నారు. దీన్ని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సూర్యనారాయణరెడ్డి, ఎంఈవో పుష్పరాజ్యం, ఎంపీటీసీ మంగతయారు, ఉప సర్పంచ్ సత్యనారాయణ, టీడీపీ నాయకులు యడ్లపల్లి అబ్బులు, వి. సతీష్ పాల్గొన్నారు.


చిన్నారులకు అన్న ప్రాసన చేస్తున్న ఎంపీపీ వాతాడి కనకరాజు, సర్పంచ్ యడ్లపల్లి లక్ష్మి

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

జన్మభూమి కార్యక్రమం ఉల్లాసంగా.. ఉత్సాహంగా సాగింది. సభ ఆరంభం నుంచి ప్రభుత్వ శాఖల వారీగా చేపట్టే పనులు, సంక్షేమ, అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ స్కూళ్లకు చెందిన విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు, నాటికలు, కోలాటం, ఆటలు, పాటలు, ముగ్గుల పోటీలతో సంక్రాంతి పండుగను తలపించే విధంగా కార్యక్రమాలు నిర్వహించారు.

మొగల్తూరు మండలంలో

మొగల్తూరు, జనవరి 5 : గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని ఎంపీటీసీలు కూనరెడ్డి గోవిందరాజులు, బొక్కా ఏడుకొండలు, సొసైటీ అధ్యక్షుడు కందులపాటి ముత్యాలరావు వివరించారు. శుక్రవారం కేపీపాలెం నార్త్, సౌత్ పంచాయతీల్లో నిర్వహించిన ఐదో విడత జన్మభూమి గ్రామ సభల్లో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా రెండు పంచాయతీల్లోనూ 108 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు, 14 డ్వాక్రా గ్రూపులకు వడ్డీ లేని రుణాలను అందించారు. ఈ సభలకు సర్పంచ్‌లు కందులపాటి వెంకటలక్ష్మీ, లక్కవరపు మార్తరాజ్యం అధ్యక్షత వహించగా సభలో మండల ప్రత్యేకాధికారి సంకు మురళీ కృష్ణ, తహసీల్దార్ శ్రీపాద హరినాథ్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంఈవో ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరులో భారీ బందోబస్తు

▸▸ లోకేష్ పర్యటన కారణంగా పాఠశాలలకు మధ్యాహ్నం సెలవు ▸▸ కెనాల్ రోడ్డు మీదుగా ట్రాఫిక్ మళ్లింపు

మొగల్తూరు, జనవరి 5 : ముఖ్యమంత్రి చంద్రబాబు తనయుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ మొగల్తూరు పర్యటనతో శుక్రవారం ఉదయం నుంచి మొగల్తూరులో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. లోకేష్‌కు స్వాగతం పలుకుతూ తెలుగు తమ్ముళ్ళు పోటా పోటీగా భారీ ఫ్లెక్సీలు కట్టి అభిమానాన్ని చాటుకున్నారు. మొగల్తూరు పంచాయతీ కడలి వారిపాలెం నుంచి మంచినీటి ప్రాజెక్టు మీదుగా బహిరంగ సభ జరిగే సభా వేదిక వరకూ స్వాగత ద్వారాలు, పోలీస్ బందోబస్తుతో పాటు అన్ని శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేశారు.

విద్యా సంస్థలకు సెలవు..

మంత్రి లోకేష్ పర్యటనను పురస్కరించుకుని మొగల్తూరులోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మధ్యాహ్నం మూసివేశారు. ఆయా విద్యా సంస్థలకు చెందిన బస్సులు, ఆటోలు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉండడంతో మధ్యాహ్నం 12 గంటల నుంచి సెలవు ప్రకటించారు.



మొగల్తూరు రామాలయం సెంటర్ నుంచి ట్రాఫిక్ మళ్లిస్తున్న పోలీసులు

కెనాల్ రోడ్డు మీదుగా ట్రాఫిక్ మళ్ళింపు

నరసాపురం సీఐ ఎం.సుబ్బారావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నుంచి ప్రధాన రహదారిపై వాహనాలు తిరగకుండా రామాలయం సెంటర్ నుంచి కెనాల్ రోడ్డు గుండా తిరిగే విధంగా ట్రాఫిక్‌ను మళ్ళించారు. మార్కెట్ మీదుగా ఇతర ప్రాంతాలకు మార్కెట్‌కు వెళ్ళాల్సిన అవసరం ఉన్న వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అసలే ఇరుకు ప్రాంతంగా ఉండే గాంధీ బొమ్మల సెంటర్‌లో గ్రామ సభను ఏర్పాటు చేయడంతో వ్యాపారులు సభ ఆరంభానికి ముందుగానే దుకాణాలు మూసివేశారు.

మొగల్తూరుకు చేరుకున్న ఆక్వా పార్క్ ఉద్యమకారిణులు..

మంత్రి నారా లోకేష్ మొగల్తూరు పర్యటనలో నిరసన తెలిపేందుకు తుందుర్రు ఆక్వా పార్క్ వ్యతిరేక ఉద్యమకారిణులు శుక్రవారం సాయంత్రానికి మొగల్తూరుకు చేరుకున్నారు. అయితే వీరిని పోలీస్, ఇంటిలిజెన్స్ సిబ్బంది గుర్తించి వారి కదలికలపై నిఘా పెట్టారు.

ఆక్వా చెరువులను క్రమబద్ధీకరించుకోవాలి

నరసాపురం టౌన్‌, జనవరి 5 : పట్టణ, మండలంలో ఆక్వా సాగు చేసుకునే రైతులు తమ చెరువులను క్రమబద్ధీకరించుకోవాలని మత్స్యశాఖ ఏడీ డాక్టర్‌ ఏడుకొండలు తెలిపారు. ఎకరాకు రూ.700లను మీసేవలో చెల్లించాలన్నారు. లేని పక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో సుమారు 2,568 ఎకరాల వరకు ఆక్వా సాగు జరుగుతోందన్నారు. చెల్లింపు గడువు మార్చి 31 వరకు ఉందన్నారు.

సంక్షిప్తంగా

అటవీశాఖ అధికారిగా
శ్రీనివాసరావు బాధ్యతలు

నరసాపురం టౌన్‌, జనవరి 5 : సబ్‌ డివిజన్‌ అటవీశాఖ అధికారిగా శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన రాజమండ్రి ఫారెస్టు కార్యాలయం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఏలూరు రేంజ్‌లో పని చేసిన ప్రసాద్‌ ఇన్‌చార్జిగా వ్యవహరించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఆయనను సిబ్బంది అభినందించారు.

9వ తేదీ వరకు
నరసాపురం కాల్వకు నీరు

నరసాపురం, జనవరి 5 : నరసాపురం తీర ప్రాంతానికి ఈనెల 9వ తేదీ వరకు మొదటి విడత నీటి విడుదల కొనసాగుతుందని ఇరిగేషన్‌ డీఈ వెంకటనారాయణ చెప్పారు. ప్రస్తుతం పాలకొల్లు నుంచి నరసాపురం వరకు ఆరు అడుగుల మేర నీటిని విడుదల చేస్తున్నామన్నారు. 9వ తేదీ రాత్రి 12 గంటలకు నీటి విడుదలను నిలుపుదల చేస్తామన్నారు. రైతులు సమన్వయంతో అడ్డుకట్టలు వేసుకుని పంట చేలల్లో నీటిని నింపుకోవాలన్నారు.

మరుగుదొడ్లపై
విస్తృత ప్రచారం

నరసాపురం టౌన్‌, జనవరి 5 : పట్టణంలో వ్యక్తిగత మరుగుదొడ్లపై విస్తృత ప్రచారం చేపట్టారు. స్వచ్ఛ భారత్‌ కార్యాలయంలో భాగంగా పురపాలకం, ప్రభుత్వ కార్యాలయ గోడలపై మరుగుదొడ్ల ఆవశ్యకతను వివరిస్తూ బొమ్మలు, పెయింటింగ్‌లు వేస్తున్నారు. మూడు రోజులుగా గోదావరి బండ్‌ ఉన్న గోడలను ప్రచార పెయింటింగ్‌లు వేశారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌ ఆధ్వర్యంలో ఈ ప్రచారం జరుగుతోంది.

రైతు బజారులో ధరలు

కిలోల్లో	రూ.
టమోట	14-00
వంకాయలు	26-00
బెండ	40-00
పచ్చిమిర్చి	32-00
కాకరకాయ	30-00
బీరకాయలు	45-00
క్యారెట్‌	65-00
బంగాళదుంప	15 నుంచి 18
ఉల్లి	28 నుంచి 40
చిక్కుడు	30-00
బీట్‌రూట్‌	30-00

సినిమా గైడ్‌ :

నరసాపురం :

అన్నపూర్ణ	--
రాజరాజేశ్వరి	హలో
కనకదుర్గ	ఎంసీఏ

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	ఎంసీఏ
శ్రీదేవి జానకి మినీ	ఒక్క క్షణం

గోదావరి గట్టు అద్భుతం

» రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌

నరసాపురం, జనవరి 5 : రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా నరసాపురానికి విచ్చేసిన మంత్రి లోకేష్‌కు శుక్రవారం పట్టణంలోని లాకుల వద్ద మన స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ర్యాలీ అనంతరం స్మృతివనం వద్ద మలశుద్ధి ప్లాంట్‌ ప్రారంభించారు. అనంతరం మంత్రి లోకేష్‌ మొగల్తూరు బయలుదేరి వెళ్లారు. గోదావరి బండ్‌ మీదుగా కాన్వాయ్‌ వెళ్లింది. గోదావరి గట్టు ఎక్కగానే.. అద్భుతం.. బాగా అభివృద్ధి చేశారంటూ ప్రశంసించారు. మంత్రితో ఉన్న ఎమ్మెల్యే మాధవనాయుడు గోదావరి పుష్కరాలకు గట్టుకు మార్బుల్స్‌తో ఫెన్సింగ్‌ వాల్‌ నిర్మించామని మంత్రికి వివరించారు. బండ్‌ను చూస్తూ వలందరరేవు వరకు వచ్చారు. మంత్రి వస్తున్నారన్న విషయం తెలుసుకుని నందమూరికాలనీ, కొండలమ్మ కాలనీ వాసులు కాన్వాయ్‌ని ఆపారు. మంత్రికి హారతులిచ్చారు. పూలవర్షం కురిపించారు. కార్యక్రమంలో డెల్టా ప్రాజెక్టు చైర్మన్‌ పొత్తూరి రామరాజు, చైర్‌పర్సన్‌ రత్నమాల, వీసీ పొన్నాల నాగబాబు, కౌన్సిలర్లు అధికారి అనంత రామారావు, కొత్తపల్లి నాని, పెమ్మాడి శ్రీదేవి, పెదసింగ్‌ మణి, అరేటి వేణు, అబిదా సుల్తానా, కోటిపల్లి ఆనందరావు, ఎంపీపీ వాతాడి కనకరాజు, జడ్పీటీసీ బాలం ప్రతాప్‌, టీడీపీ నాయకులు చినమిల్లి సత్యనారాయణ, బండారు పటేల్‌నాయుడు, అత్తూరి వెంకట నరసయ్య, కొప్పాడ రవి, గుగ్గిలపు ధర్మా, కొల్లు పెద్దిరాజు, జక్కం శ్రీమన్నారాయణ,



ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి లోకేష్‌, పక్కన ఎమ్మెల్యే బండారు



మున్సిపల్‌ ఉద్యోగులు, కౌన్సిలర్లతో మాట్లాడుతున్న మంత్రి లోకేష్‌

అకన సుబ్రహ్మణ్యం, పతివాడ మార్కెండేయులు, నాట్రా నరేష్‌, జొన్నల సతీష్‌, పెమ్మాడి మోహన్‌లాల్‌, సర్పంచ్‌లు గంగిశెట్టి, ఏలూరి ప్రసాద్‌, కవురు రాంబాబు, అడబాల అయ్యప్పనాయుడు, యర్రంశెట్టి నాగేశ్వరరావు, పోలిశెట్టి సత్తిబాబు, పొతుమూడి మునలయ్య తదితరులు పాల్గొన్నారు.

సీనియర్‌ నాయకుని ఆహ్వానానికి స్పందించిన మంత్రి లోకేష్‌..

పార్టీ సీనియర్‌ నాయకులు అంబటి ప్రకాష్‌ ఇటీవల పట్టణంలో అన్ని హంగులతో బేకరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అమరావతి వెళ్లి మంత్రిని ఆహ్వానించారు. దీన్ని గుర్తు పెట్టుకున్న మంత్రి పట్టణానికి రాగానే బేకరీపై ఆరా తీశారు. స్వయంగా షాపునకు వెళ్లి కొద్ది సేపు ముచ్చటించారు. వ్యాపారంపై ఆరా తీశారు.

జేబులకు చిల్లు..

మరోవైపు ర్యాలీలో జేబు దొంగలు చేతివాటం ప్రదర్శించారు. వీసీ పొన్నాల నాగబాబు పర్సును కొట్టేశారు. అందులో రూ. 14 వేలు ఉన్నాయి. ఎమ్మెల్యే పీఏ బాలకృష్ణ సెల్‌ఫోన్‌ను తస్కరించారు. మరో ఇద్దరి జేబులు కట్‌ చేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు దొంగలున్నారంటూ మైక్‌ ప్రచారం చేశారు. నిఘాలో భాగంగా ఓ దొంగను పట్టుకున్నారు.

డిజిటల్‌ మిషన్లతో
ఆరోగ్య పరీక్షలు

నరసాపురం టౌన్‌, జనవరి 5 : అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతున్న చిన్నారులకు డిజిటల్‌ మిషన్‌ ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్‌ ప్రాజెక్టు అధికారిణి ఇందిర తెలిపారు. డివిజన్‌ పరిధిలో 3 నుంచి 6 ఏళ్ల వయస్సు గల పిల్లలు 6726 మంది ఉన్నారన్నారు. అయితే కేంద్రాలకు మాత్రం 3124 మంది వస్తున్నారన్నారు. వీరికి ప్రతి రోజు వయస్సు తగ్గ బరువు, పౌష్టికాహారం, ఆహారపు అలవాట్లు, శరీర ఎదుగుదల తదితర విషయాలను వైద్య సిబ్బంది ద్వారా పరీక్షిస్తారన్నారు.

రేపు భీమవరంలో
జిల్లా స్థాయి ప్రత్యేక తరగతులు

నరసాపురం, జనవరి 5 : అస్పా ఏపీ ప్రైవేట్‌ స్కూళ్ళ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో ఆదివారం భీమవరం డీఎన్‌ఆర్‌ ఆడిటోరియంలో టెన్త్‌ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి ఉండవల్లి రాంబాబు తెలిపారు. ఈ తరగతులకు నరసాపురం, మొగల్తూరు, వీరవాసరం, భీమవరం, ఆకివీడు, ఉండి మండలాలకు చెందిన విద్యార్థులు హాజరుకావచ్చన్నారు. విద్యార్థులకు లెక్కలు, సైన్స్‌ సబ్జెక్టులపై మెలకువలు, శ్రద్ధ వహించాల్సిన చాప్టర్స్‌, మానసిక దృఢత్వం, వ్యక్తిత్వ వికాస తదితర అంశాలపై నిపుణుల చేత అవగాహన కల్పిస్తామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆయన కోరారు.

150 మందికి జింకు పంపిణీ

నరసాపురం టౌన్‌, జనవరి 5 : ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న జింక్‌ సబ్సిడీని 150 మంది రైతులకు అందించినట్లు ఏవో గంగాధర్‌ తెలిపారు. వీరికి మూడు టన్నుల జింక్‌ను పంపిణీ చేశామన్నారు. ఇంకా 8 టన్నుల మేర జింక్‌ అందుబాటులో ఉందన్నారు. రైతులు జింక్‌ను తీసుకెళ్లాలని ఏవో కోరారు.

‘టీడీపీ నేతలకే సంక్షేమ పథకాలు’

నరసాపురం టౌన్‌, జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమంలో అర్హులకు కాకుండా టీడీపీ నేతలకే సంక్షేమ పథకాలు అందిస్తున్నారంటూ కాంగ్రెస్‌ పార్టీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని 13వ వార్డులో గాదిరెడ్డి వనమయ్య నివాసంలో పార్టీ సమావేశం నిర్వహించారు. అధికార పార్టీకి మద్దతు లేకపోతే అర్హత కలిగినప్పటికీ పింఛన్లు, రేషన్‌కార్డులు అందించడం లేదన్నారు. కాపు రుణాలు కూడా కొంత మందికే ఇస్తున్నారంటూ విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బీర్ల రామచంద్రరావు, నర్సింహరావు, కానూరి బుజ్జి, బన్ని, దుర్గారావు, నాగేశ్వరరావు, పాండురంగారావు, పెదకాపు, డాక్టర్‌ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న వైసీపీ జిల్లా పార్లమెంట్‌ అధ్యక్షుడు ముదునూరి

దోపిడీగా జన్మభూమి సభలు

» మాజీ ఎమ్మెల్యే ప్రసాదరాజు

నరసాపురం టౌన్‌, జనవరి 5 : రాష్ట్రంలో జరుగుతున్న జన్మభూమి సభలు దోపిడీ సభలని వైసీపీ పార్లమెంట్‌ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని 25వ వార్డులో వైసీపీ ఆధ్వర్యంలో గడప గడపకు వైసీపీ, రచ్చబండ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ప్రజ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ అధినేత జగన్‌ అధికారంలోకి వస్తే చేపట్టే అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందిస్తారన్న ఆశతో జన్మభూమి సభలకు వచ్చే ప్రజలకు మాత్రం అభివృద్ధి ఫలాలు అందడం లేదన్నారు. పచ్చ నాయకులు, మద్దతుదారులు మాత్రమే దోచుకుంటున్నారన్నారు. దీనివల్ల నిజమైన అర్హులకు నిరాశే మిగులుతుందన్నారు. ఈ దోపిడీ పాలనకు ప్రజలు త్వరలో బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పీడీ రాజు, బర్రె శంకర్‌, సాయినాథ్‌ ప్రసాద్‌, దొంగ మురళీకృష్ణ, నల్లిమిల్లి జోసెఫ్‌, కావలి నాని, కామన బుజ్జి, జి.వెంకటేశ్వరరావు, మణి, ఆనంద్‌, జి. సత్యనారాయణ, సకినేటిపల్లి సురేష్‌ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను
పరిష్కరించాలి

మాజీ కౌన్సిలర్‌ వెంకటేశ్వరావు

నరసాపురం టౌన్‌, జనవరి 5 : పట్టణంలోని 5వ వార్డులో మున్సిపాలిటీ సరఫరా చేస్తున్న మంచినీరు దుర్వాసన వస్తోందని, దీని వల్ల ప్రజలు నీరు తాగేందుకు ఇబ్బందులు పడుతున్నారని మాజీ కౌన్సిలర్‌ కాగిత వెంకటేశ్వరావు తెలిపారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో వార్డులోకి నీరు పుష్కలంగా సరఫరా అవుతున్నప్పటికీ దుర్వాసన, కంపు మాత్రం పోవడం లేదన్నారు. డ్రెయినేజీ నీరు మంచినీటి పైపులో కలవడం వల్ల ఈ సమస్య తలెత్తుందన్నారు. అధికారులు సమస్యను గుర్తించి పరిష్కరించాలని కోరారు.

కూరగాయ విత్తనాలకు
సబ్సిడీపై బిల్లులు

నరసాపురం టౌన్‌, జనవరి 5 : సబ్‌ డివిజన్‌ పరిధిలో బయట మార్కెట్‌లో కొనుగోలు చేసిన విత్తనాలకు కార్యాలయంలో సబ్సిడీపై బిల్లును ఇస్తామని ఆ శాఖ అధికారి విజయలక్ష్మి తెలిపారు. ఎకరానికి రూ.1200 చొప్పున సబ్సిడీ సొమ్మును అందిస్తామన్నారు. దీనికి సంబంధించిన పత్రాలను కార్యాలయంలో సమర్పించాలని ఆమె కోరారు.

42 వేల మందికి
సంక్రాంతి కానుకలు

నరసాపురం టౌన్‌, జనవరి 5 : పట్టణ, మండలంలోని 90 రేషన్‌ షాపుల దుకాణాల నుంచి 42 వేల మందికి త్వరలో సంక్రాంతి చంద్రన్న కానుకలను అందిస్తామని తహసీల్దార్‌ సూర్యనారాయణరెడ్డి తెలిపారు. పండుగ ముందు రోజు నుంచి లబ్ధిదారులకు ఏడు సరుకులను అందిస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికే సరుకులు గోడౌన్లకు అందాయన్నారు.

పాలకొల్లు
నియోజకవర్గం


మంత్రి లోకేష్‌కు స్వాగతం పలికేందుకు ఇలా..

సంక్షిప్తంగా



వ్యాధుల నిర్మూలనకు కృషి చేయాలి

పాలకొల్లు అర్బన్, జనవరి 5: వ్యాధుల నిర్మూలనకు వైద్య, ఆరోగ్య సిబ్బంది, పంచాయితీ రాజ్ శాఖాధికారులు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం పాలకొల్లు వచ్చిన సందర్భంగా మండలంలోని పీహెచ్‌సీ ఏర్పాటుచేసిన హెల్త్ ప్రొఫైల్‌ను మంత్రి లోకేష్, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పద్మజారాణి, పిహెచ్‌సి డాక్టర్ ఎం సువిద్య, ఎంపిహెచ్‌ఓలు ఈ కృష్ణమూర్తి, గుడాల హరిబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు జన్మభూమి ఇలా..

యలమంచిలి, జనవరి 5: మండలంలోని ఇలపకుర్రు, కొంతేరు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధి తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే డాక్టర్ రామానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు.

నేటి నుంచి ఎన్‌ఎస్‌ఎస్ సేవా కార్యక్రమాలు

పాలకొల్లు టౌన్, జనవరి5: స్థానిక ఛాంబర్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో శనివారం నుంచి 12వ తేదీ వరకు పూలపల్లి, చింతపర్రులో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కెవి కృష్ణవర్మ తెలిపారు. దీనిలో భాగంగా ఉదయం శిక్షణా తరగతులు, సాయంత్రం పర్యావరణ, స్వచ్ఛభారత్, మంచినీళ్ళ ట్యాంక్‌లు శుభ్రపరచడం, మొక్కల పెంపకం వంటి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సినిమాలు

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	హలో
శ్రీనివాస	ఆక్సిజన్
శ్రీనివాస మినీ	టూ కంట్రీస్
శ్రీనివాసా డిజిటల్	10 (టెన్)
రంజని	సప్తగిరి ఎల్ఎల్‌బీ
అడబాల 1	ఎంసీఏ
అడబాల 2	మళ్లీ రావా..
మారుతి	ఒక్క క్షణం


మంత్రి లోకేష్‌ను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం


సభలో పాటపాడుతున్న చిన్నారి.. ఆసక్తిగా వింటున్న మంత్రి లోకేష్ తదితరులు

డ్వాక్రా మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం..

- పంచాయతీరాజ్ శాఖ మంత్రి లోకేష్
- డ్వాక్రా ఉత్పత్తులు పరిశీలన
- నిధుల మంజూరుకు హామీ

పాలకొల్లు రూరల్, జనవరి 5: రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలందరూ ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పంచాయతీ రాజ్, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ అన్నారు. జన్మభూమి-మాఊరు సందర్భంగా పాలకొల్లు రూరల్ పంచాయతీ పరిధిలోని యాళ్ళవాని గరువులో ఏర్పాటుచేసిన సభకు శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణం వద్ద డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను, వైద్య శిబిరాలను, విద్యార్థులు తయారుచేసిన వివిధ పరికరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు మంచి ధరలు వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఉత్పత్తులు నాణ్యత కలిగి ఉండాలని, అవసరమైతే విదేశాలకు సైతం ఎగుమతి చేసే విధంగా డ్వాక్రా మహిళలు ఉత్పత్తులు తయారు చేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత, వంటగది, మరుగుదొడ్ల నిర్మాణంపై తయారుచేసిన నమూనాలను మంత్రి లోకేష్ తిలకించి విద్యార్థులను అభినందించారు. అలాగే పాలకొల్లు నియోజకవర్గ వైద్య సిబ్బంది ఏర్పాటుచేసిన శిబిరాన్ని ఆయన పరిశీలించారు.

28 గ్రామ పంచాయతీ భవనాలకు శంకుస్థాపన

గ్రామ పంచాయతీల పరిపాలన పటిష్టంగా ఉంటేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయని పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. నియోజకవర్గంలోని యలమంచిలి, పోడూరు, పాలకొల్లు మండలాల్లో నిర్మించనున్న 28 పంచాయతీ భవనాలకు లోకేష్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిపాలన పటిష్టంగా ఉండాలనే ఉద్ధేశ్యంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. అలాగే పంచాయతీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు పూర్తి స్థాయిలో రానున్న కాలంలో అధికారులను, సిబ్బందిని కూడా నియమిస్తామన్నారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు కీలక పాత్ర వహించాలని లోకేష్ కోరారు. కార్యక్రమంలో ఎంపీపీలు పెన్మెత్స శ్రీదేవి, బొప్పన సుజాత, జడ్పీటీసీలు బొక్కా నాగేశ్వరరావు, బోణం నాని, కోడి విజయలక్ష్మి, సర్పంచ్‌లు దొడ్డా శేషారత్నం, వడ్డే సోమచంద్రశేఖర్, రాచమళ్ళ మీరయ్య, నున్నబోయిన కళాజ్యోతి, తాళ్ళూరి ధనలక్ష్మి, తోటే మార్టిన్ లూథర్ పాల్గొన్నారు.

లోకేష్ జాతీయ నాయకుడు : ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు, జనవరి 5: రాష్ట్ర మంత్రి నారా లోకేష్ రాష్ట్ర నాయకుడు కాదని జాతీయ నాయకుడని భవిష్యత్‌లో దేశానికి లోకేష్ సేవలు అనివార్యమని ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు జోస్యం చెప్పారు. శుక్రవారం పాలకొల్లు రూరల్ పంచాయితీ యాళ్ళవాని గరువులో జరిగిన జన్మభూమి-మాఊరు బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి లోకేష్‌ను ఉద్ధేశించి ఎమ్మెల్యే నిమ్మల మాట్లాడుతూ దివంగత ఎన్టీఆర్ కాంగ్రెస్ నాయకురాలు ఇందిరాగాంధీకి దీటుగా నిలిస్తే చంద్రబాబు సోనియా గాంధీకి దీటుగా నిలిచారని రానున్న రోజుల్లో రాహుల్‌కు దీటుగా లోకేష్ జాతీయ రాజకీయాల్లో ఉంటారని నిమ్మల అన్నారు. చంద్రబాబు నాయుడుకు కుమారుడిగాను, బాలకృష్ణకు అల్లుడుగాను రాజకీయాల్లోకి రాలేదని, సామాన్య కార్యకర్తగా టీడీపీలో ప్రవేశించారని ఉన్నత చదువులు చదివినా లోకేష్ సేవలు దేశానికి ఎంతో ముఖ్యమన్నారు. లోకేష్ తనకు ఒక స్ఫూర్తి అని నిమ్మల పేర్కొన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో అభివృద్ధికి మంత్రి లోకేష్ పూర్తి సహకారం అందిస్తున్నారని అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వనం-మనం కార్యక్రమానికి పిలుపునిస్తే నియోజకవర్గంలో లక్ష మొక్కలు నాటి ప్రథమ స్థానంలో నిలిచామని, ఇంకుడు గుంతల ఏర్పాట్లలో నియోజకవర్గంలో 30 వేలు గుంతలు తవ్వి జిల్లాలో 3వ స్థానంలోనూ, రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచామన్నారు. 100 శాతం మరుగుదొడ్లు నియోజకవర్గంలో నిర్మించామన్నారు. సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే నియోజవకర్గం ప్రథమస్థానం పొందిందన్నారు. నియోజకవర్గంలో తాగునీటి ఇబ్బందులు లోకేష్ దృష్టికి తెచ్చారు. నిధులు మంజూరు చేయాలని లోకేష్‌ను ఎమ్మెల్యే నిమ్మల కోరారు.

సర్పంచ్‌కు లోకేష్ అభినందన..

సభకు అధ్యక్షత వహించిన పాలకొల్లు రూరల్ సర్పంచ్ దొడ్డా శేషారత్నంను మంత్రి లోకేష్ అభినందించారు. ఆమె ప్రసంగంలో తమ పంచాయితీకి ఏమీ కావాలని కోరనప్పటికీ తన పక్కనే కూర్చుని కోర్కెల చిట్టా విప్పారని, ఆ మేరకు నిధులు ఇస్తానని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

సభకు తరలివచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలు

పాలకొల్లు రూరల్, జనవరి 5: పాలకొల్లు మండలం రూరల్ పంచాయతీ పరిధిలో శుక్రవారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు పెద్దఎత్తున తరలి వచ్చారు. విద్యార్థులు చేసిన కూచిపూడి నృత్యం, ఆలపించిన గీతాలు సభికులను ఆకట్టుకున్నాయి. రాష్ట్ర మంత్రులు పితాని సత్యనారాయణ, కేఎస్ జవహర్, కొల్లు రవీంద్ర, ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లా కలెక్టరు భాస్కర్, సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ, ఎమ్మెల్సీ అంగర, జడ్పీ చైర్మన్ బాపిరాజు, డీసీసీబీ చైర్మన్ ముత్యాల వెంకటరత్నం, ఎమ్మెల్యేలు రామానాయుడు, మాధవ నాయుడు, ఆరుమిల్లి రాధాకృష్ణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సుబ్బారాయుడు, ఏఎంసీ చైర్మన్ గాంధీ భగవాన్‌రాజు, మున్సిపల్ చైర్మన్ నారాయణమూర్తి, వైస్ చైర్మన్ రోజారమణి తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి మండలంలో...

యలమంచిలి, జనవరి 5: యలమంచిలి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో శుక్రవారం మంత్రి లోకేష్ పాల్గొన్నారు. పాలకొల్లు రూరల్ పంచాయితీ పరిధిలోని యాళ్ళవానిగరువులో ఏర్పాటుచేసిన జన్మభూమి-మాఊరు సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభ అనంతరం మండలంలోని అడవిపాలెంలో ఆర్‌డీఎఫ్ నిధులతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. శిరగాలపల్లిలో రూ. 1.66 కోట్లు నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును, కట్టుపాలెం ఆర్ అండ్ బి రహదారి నుంచి యలమంచిలి లంకకు రూ. 1.20 కోట్లు నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును లోకేష్ ప్రారంభించారు. అడవిపాలెంలో రైతులు మంత్రి లోకేష్‌కు పూలనాగలిని బహూకరించారు.


పోస్టరను ఆవిష్కరిస్తున్న సీఐ రజనీకుమార్

కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు : సీఐ

పాలకొల్లు రూరల్, జనవరి 5: సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు నిర్వహించినా, సహకరించినా, ప్రోత్సహించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కె రజనీకుమార్ హెచ్చరించారు. శుక్రవారం రూరల్ సిఐ కార్యాలయంలో కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామంటూ ముద్రించిన పోస్టర్లను సీఐ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంప్రదాయ ముసుగులో కోడి పందాలు గుండాట, పేకాట, వంటి జూదాలను నిర్వ హిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. స్థలాలు ఇచ్చిన వారు కూడా శిక్షార్హులని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై బి ఆదిప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



క్యారీ బ్యాగ్‌ల నిషేధంపై ర్యాలీ

పాలకొల్లు టౌన్, జనవరి 5: పర్యావరణ-పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలు శుక్రవారం పట్టణంలో క్యారీ బ్యాగ్‌ల నిషేదంపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ నాగమణి, అద్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా



విలేకర్లతో మాట్లాడుతున్న ఎల్ఐసి ఎస్‌బిఎం కళ్యాణ్

పాలకొల్లు ఎల్ఐసీకి మూడు ఎండీఆర్‌టీలు

పాలకొల్లు టౌన్, జనవరి 5: పాలకొల్లు ఎల్ఐసీకి ముగ్గురు ఏజెంట్లు ఎండీఆర్‌టీలు సాధించారని ఎల్ఐసి ఎస్‌బీఎం పి కళ్యాణ్ శుక్రవారం విలేకర్లకు తెలిపారు. ఇటీవల జీవిత బీమా పాలసీలతో ఎంతో ప్రతిష్టాత్మకమైన మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ (ఎండీఆర్‌టీ) అర్హత పోటీలు జరిగాయి. ప్రతి ఏటా జరిగే ఈ వ్యాపార పోటీల్లో తొలిసారిగా జీవిత బీమా సంస్థ పాలకొల్లు శాఖకు చెందిన పీఆర్‌కె రాజు, ముత్యాల శ్రీనివాస్, డి హాన్లేలు ఎండీఆర్‌టీకి అర్హత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా అర్హత సాధించిన ఏజెంట్లను పాలకొల్లు శాఖ సిబ్బంది ఏజెంట్లు సత్కరించారు.

నేడు జన్మభూమి ఇలా..

పాలకొల్లు టౌన్, జనవరి 5: పట్టణంలోని 25, 26 వార్డుల్లో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరగనున్నాయి. మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రామానాయుడు పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



పాలకొల్లులో బైక్ ర్యాలీ



కలెక్టరుతో హెల్త్ ప్రొఫైల్‌ను ప్రారంభిస్తున్న లోకేష్

మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం..

- 200 బైక్‌లతో భారీ ర్యాలీ
- బారులు తీరిన విద్యారులు

పాలకొల్లు టౌన్, జనవరి 5: పాలకొల్లు మండలంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం లభించింది. పోడూరు మండలం జిన్నూరు వంతెన వద్ద నుంచి పాలకొల్లు గాంధీభొమ్మల సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వరకు ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పలువురు టీడీపీ నాయకులు సుమారు 200 బైక్‌లతో ర్యాలీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని ఉల్లంపర్రు గ్రామంలోని మాంటిస్సోరీస్ స్కూల్ విద్యార్థులు మంత్రి లోకేష్‌కు స్వాగతం పలికేందుకు బారులు తీరారు. అదేవిధంగా పట్టణ సరిహద్దులో టీడీపీ నాయకులు ఏర్పాటుచేసిన తీన్‌మార్ డప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. పట్టణానికి చేరుకున్న లోకేష్‌కు గాంధీబొమ్మల సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ కర్నేన రోజారమణి, యలమంచిలి ఎంపీపీ బొప్పన సుజాత హారతిచ్చి, గుమ్మడి కాయతో దిష్టి తీశారు. తరువాత లోకేష్ ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



చిన్నారిని ముద్దాడుతూ...

అనంతరం మంత్రి లోకేష్, ఎమ్మెల్యే రామానాయుడు సైకిల్ తొక్కుతూ సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. గాంధీ బొమ్మల సెంటర్ నుంచి ర్యాలీగా యాళ్ళవానిగరువులో ఏర్పాటుచేసిన సభా ప్రాంగణం వరకు సుమారు 2 కిలోమీటర్లు మేర అభిమానులు నారా లోకేష్‌ను పూలవర్షంలో ముంచెత్తారు.

మంత్రి లోకేష్‌ను చూసేందుకు మహిళలు, విద్యార్థులు భవనాలపై, వంతెనలు, చెట్లు ఎక్కి వేచి ఉన్నారు. ర్యాలీగా వెళ్తున్న మంత్రి లోకేష్‌కు బేడా, బుడ్గ జంగం, రజక సంఘం, జూనియర్ కాంట్రాక్టు లెక్చరర్లు, 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ టీచర్ల సంఘం సభ్యులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలను అందజేశారు.

కరచాలనానికి మహిళల ఉత్సాహం

మంత్రి లోకేష్ ర్యాలీగా వస్తున్న సమయంలో దారి పొడవునా వేచి ఉన్న మహిళలు లోకేష్‌తో కరచాలనం చేసేందుకు ఎగబడ్డారు. చెట్లపైనా, భవనాలుపైనా, వంతెనలపైనా నిలిచిఉన్న అభిమానులు చంద్రబాబు జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ చేతులు ఊపడంతో ఆనందంతో మంత్రి లోకేష్ పదేపదే అభివాదాలు చేశారు. మంత్రి లోకేష్‌కు బొకేలు ఇచ్చి అభినందనలు తెలిపేందుకు ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్థానిక నాయకులు పలువురు ప్రయత్నించారు.



ధర్మారావు ఫౌండేషన్ ద్వారా క్రీడా కిటలను అందజేస్తున్న మంత్రి లోకేష్



చిన్నారిని ముద్దాడుతూ..



ఇస్త్రీ బండ్లను పంపిణీ చేస్తూ



అభివాదం చేస్తూ తరలుతున్న మంత్రి లోకేష్



ట్రాక్టర్ నడుపుతూ..



సభకు హాజరైనవారు...

పోలవరం నియోజకవర్గం

పోలవరం - కొయ్యలగూడెం - బుట్టాయిగూడెం - జీలుగుమిల్లి - టి.నరసాపురం

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

కొయ్యలగూడెం, జనవరి 5 : విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని కన్నాపురం, అమృతాపురం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేశారు. చైర్మన్ రామారావు మాట్లాడుతూ పదో తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులంతా కృషి చేయాలని కోరారు. జన్మభూమి కార్యక్రమాల్లో వచ్చిన సమస్యలన్నీ పరిష్కారం అవుతున్నాయని అన్నారు.

సంక్షిప్తంగా



అవగాహన కల్పిస్తున్న క్రాంతి

'అన్ని పాములు విషపూరితం కావు'

బుట్టాయగూడెం, జనవరి 5 : మన చుట్టూ ఉండే అన్నిరకాల పాములు విషపూరితాలు కావని కొన్ని మాత్రమేనని స్నేక్ క్యాచర్ చదలవాడ క్రాంతి అన్నారు. శుక్రవారం బుట్టాయగూడెం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో స్నేక్ సేవియర్స్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాముల పట్ల ఉన్న భయాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఏ పాము కూడా తనంతట తానుగా మనుషులను కరవదని, దానిని భయపెట్టడం వలన ప్రాణాలను కాపాడు కోడానికి కాటు వేస్తుందని తెలిపారు. అన్ని పాములు విషపూరితాలు కావని వాటిలో (హిమోటాక్సిన్) రక్తపింజరు, పొడపాము, (న్యూరోటాక్సిన్) కట్లపాము, నాగుపాములు విషపూరితమైనవని తెలిపారు. ఏరకమైన పాము కరిచిందో తెలుసుకోవాలంటే కరిచిన చోట ఏర్పడిన రెండు చుక్కల మచ్చల ద్వారా తెలుసు కోవచ్చన్నారు. విషపూరితమైన పాములకు రెండు కోరలు ఉంటాయని, అవి కాటు వేస్తే రెండుచోట్ల రంధ్రాలు పడతా యన్నారు. మిగిలిన పాములకు కోరలకు బదులు పళ్ళు ఉంటాయని, అవి కాటు వేస్తే చిరినట్లు, గీసుకున్నట్లుగా గాయాలు పడతాయని, రంధ్రాలు ఉండవన్నారు. దీంతో ఏ పాము కాటు వేసిందో తెలుసుకుని వెంటనే ప్రాథమిక వైద్యం చేయిస్తే ప్రాణాపాయం ఉండదన్నారు. చాలామంది ఇవన్నీ తెలియక భయంతో కనిపించిన ప్రతి పామును చంపేస్తుంటారని తెలిపారు. అందుకే పిల్లలకు, పెద్దలకు తమ సొసైటీ ద్వారా సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ పి.సుబ్రహ్మణ్యం, వైస్ ప్రిన్సిపాల్ బి.రామారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతా నిత్యం మీరు చూస్తున్న సమస్యలను సామాజిక బాధ్యతతో మా దృష్టికి తీసుకురండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం.

ఫోన్ నెంబర్లు
పోలవరం : 94917 14898
కొయ్యలగూడెం : 9948997745
బుట్టాయగూడెం : 99481 77877
జీలుగుమిల్లి : 89856 03329
టి.నర్సాపురం : 94946 06446

పేదల సంక్షేమమే సీఎం చంద్రబాబు ధ్యేయం

» ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్

పోలవరం, జనవరి 5 : నిరుపేదలంద రికీ న్యాయం చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు సాగుతున్నారని పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పోలవరం మండలంలోని గూటాల, పోలవరం గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ పింఛన్‌లు, గృహాలు, రేషన్‌కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో పక్కా రోడ్లు, నూరు శాతం మరుగుదొడ్లు, నిర్మించిన ఘనత చంద్రబాబునాయుడిదే అన్నారు. అనంతరం ఆయా కార్యక్రమాల్లో అర్హులైన వారికి రేషన్‌కార్డులు, పింఛన్‌లు, గృహ నిర్మాణ మంజూరు పత్రాలను అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ రవికుమార్, ఎంపీడీవో నిర్మళజ్యోతి, ఎంపీపీ పైలా అరుణకుమారి, జడ్పీటీసీ కుంజం సుభాషిణి, గూటాల, పోలవరం సర్పంచ్‌లు గంధం ఆశ, సంకురు వెం కాయమ్మ, నాయకులు బొరగం శ్రీను, టీడీపీ మండల అధ్యక్షుడు రత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



గూటాలలో జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

కామయ్యపాలెంలో...

జీలుగుమిల్లి, జనవరి 5 : కామయ్యపాలెం పంచాయతీ పరిధిలో రేషన్ కార్డుల కోసం దరకాస్తు చేసుకున్న వారికి మంజూరు చేస్తామని, ఆన్‌లైన్ సమస్య వలన గతంలో కార్డులో సభ్యుడుగా ఉండి ప్రస్తుతం రేషన్ కార్డు మంజూరు కోరిన 88 కార్డులు పెండింగ్‌లో ఉన్నాయని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఉండవల్లి సోమసుందరం అన్నారు. కామయ్యపాలెంలో శుక్రవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి కె.షాజానాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రేషన్ కార్డులు పింఛన్లు రావటం లేదని అధికారుల దృష్టికి తెచ్చారు. సమావేశానికి హజరైన ప్రతీ ఒక్కరి దరకాస్తు పరిశీలించి ఆన్‌లైన్ చేస్తున్నామని, 250 మందికి మండలంలో మీసేవా యాప్ ద్వారా దరకాస్తులను స్వీకరించి పరిష్కరిస్తామన్నారు.

తెల్లంలో...

టి.నరసాపురం, జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ, ఎస్సీ, బీసీ మైనార్టీ కార్పొరేషన్, డ్వాక్రా రుణాల సమాచారం కోసం వెళ్లిన రైతులు, మహిళలపై ప్రగడవరం ఆంధ్రా బ్యాంక్ మేనేజర్ సమస్యలు తీర్చకపోగా దుర్భాషలాడుతున్నారని తెల్లం గ్రామానికి చెందిన కె.చినబాబు ఆవేదన వ్యక్తం చేశారు. రాజుపోతేపల్లి, తెల్లం గ్రామాల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. తెల్లం గ్రామ సభలో చిన్నబాబు మాట్లాడుతూ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టాలని, శ్మశాన వాటిక స్థల సేకరణ చేయాలని, గ్రామంలో ఇళ్ళ స్థలాల కోసం కేటాయించిన స్థలాన్ని చదునుచేసి పట్టాలు ఇస్తే రూ.లక్షలు విరాళం ఇస్తానని ప్రకటించారు. స్పందించిన ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దాతలు స్థలం ఇస్తే సబ్‌స్టేషన్‌ను నిర్మిస్తామని, ఇళ్ళ స్థలాల కోసం కేటాయించిన స్థలంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చదును చేస్తామన్నారు.

పీఆర్‌గూడెంలో.....

బుట్టాయగూడెం, జనవరి 5 : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో అధికారులు ప్రజలకు తెలియజేశారు. శుక్రవారం మండలంలోని ముంజులూరు, పీఆర్‌గూడెం, మంగయ్యపాలెం పంచాయతీ కార్యాలయాలు వద్ద సర్పంచ్‌లు కచ్చెల ముక్కారెడ్డి, కుంజా కన్నమ్మ, మల్లమ్మ అధ్యక్షతన జన్మభూమి నిర్వహించారు.

పది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించాలి

జీలుగుమిల్లి, జనవరి 5 : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు ఆధ్వర్యంలో అందించిన స్టడీ మెటీరియల్ ద్వారా ఉత్తమ ర్యాంకులు సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తేవాలని జడ్పీటీసీ బి.రాజబాబు అన్నారు. శుక్రవారం జీలుగుమిల్లి, ములగలంపల్లి ఉన్నత పాఠశాలల్లో పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో కె.శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ఎస్.రామారావు, ఎస్ఎంసీ చైర్మన్ ఎన్.మోహన్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అటూ...ఇటూ..



కేన్సర్ బాధితులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఫార్మా-డి విద్యార్థినులు

కేన్సర్ బాధితులకు పండ్లు పంపిణీ

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 5 : పార్మశీ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం సీఆర్‌రెడ్డి ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల ఫార్మా-డి విద్యార్థులు వంగాయగూడెంలోని గుడ్‌సమరిటన్ కేన్సర్ ఆసుపత్రికి వెళ్ళి అక్కడి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కేన్సర్ బాధితులు పాటించాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలు గురించి వివరించారు. వైద్యుల సూచనల మేరకు క్రమపద్ధతిలో ఔషధాలను వినియోగించాలని కోరారు. వైద్యుల సూచనలకు భిన్నంగా ఔషధాల వినియోగం జరిగితే వాటిల్లే దుష్పలితాలు గురించి అవగాహన కలిగించారు. కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.కుమారస్వామి మాట్లాడుతూ ప్రతీనెల మొదటి శుక్రవారం ఇక్కడి ఆసుపత్రిలోని కేన్సర్ రోగులకు సాయం అందిస్తామని ప్రకటించారు. ప్రిన్సిపాల్ ఐ.సుధీర్‌బాబు జనరిక్ మందుల గురించి సాధారణ ప్రజలందరికీ తెలిసేలా చైతన్య సదస్సులను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నామన్నారు.



శిబిరంలో మాట్లాడుతున్న బీజేపీ మహిళ మోర్చా అధ్యక్షురాలు సుభద్రాదేవి

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కొయ్యలగూడెం, జనవరి 5 : పేద ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఎస్ఆర్ఆర్ సుభద్రాదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని మంగావతిదేవీపేట సన్‌సైన్ పాఠశాల వద్ద అరుంధతి ధర్మ ప్రచార సమితి ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో వైద్య సేవలు లేక ఎంతో మంది మరణిస్తున్నారని, అటువంటి వారికి వైద్య శిబిరాలు దోహదపడుతున్నాయన్నారు. స్వచ్ఛంద సంస్థలు, ధర్మప్రచార సమితులు మరిన్ని వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరారు. శిబిరంలో ఏలూరు ఆశ్రమ హస్పటల్ వైద్యులు వైద్య సేవలు అందజేశారు. 525 మంది రోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ నరసింహరాజు, నారా కేశవ, అర్జుల మురళీ, వాడపల్లి రాధాకృష్ణ, ఎస్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

జీలుగుమిల్లి, జనవరి 5 : కోర్టు ఉత్తర్వులు మేరకు ఈ ఏడాది కోడి పందాలు, ఇతర జూదాలు నిర్వహించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, అందుకు రెవెన్యూ పోలీస్ శాఖల ఆధ్వర్యంలో అధికారులు నిఘా ఉంచినట్టు తహసీల్దార్ ఎం.రాజశేఖరావు అన్నారు. కామయ్యపాలెంలో సర్పంచ్ బి.వీర లక్ష్మి అధ్యక్షతన కోడి పందాల నివారణపై సమావేశం నిర్వహించారు. కోడి పందాల బదులుగా ఇతర క్రీడలైన కబడ్డీ, కోకో, వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడల్ని యువత ప్రోత్సహించాలన్నారు. పందాల నిర్వహణపై ఎటువంటి సమాచారం తెలిసినా ప్రజలు పోలీస్ స్టేషన్‌కు, లేదా 100 నంబర్‌కు కాల్ చేయాలన్నారు. పంచాయితీ కార్యదర్శి బి.నాగిరెడ్డి పాల్గొన్నారు.

బుట్టాయగూడెంలో..

బుట్టాయగూడెం, జనవరి 5 : పోలీసు వారి హెచ్చరికలను దిక్కరించి కోడిపందాలు, పేకాట, గుండాటలు నిర్వహిస్తే కటకటాలు లెక్కించక తప్పదని ఎస్సై ఐ.దుర్గారావు హెచ్చరించారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో పోలీస్‌శాఖ నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. హైకోర్టు ఉత్తర్వులు మేరకు కోడిపందాలు, పేకాట, గుండాటలు ఆడకూడదన్నారు.

నేడు కోడి పందాల నిర్వాహకులతో సమావేశం

తణుకు, జనవరి 5: మండల స్థాయి పందాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసినట్టు తహసీల్దార్ పీవీవీ సత్యవతి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం ఆదేశాలు మేరకు సమావేశం ఏర్పాటు చేశామన్నారు.ప్రతీ ఒక్కరూ హాజరుకావాలని కోరారు.



గ్యాస్ సమాచారం

- సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 5 తేదీన గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 6న డెలివరీ ఇస్తారు. ఫోన్: 222144, 222534
- దుర్గా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో గతనెల 4,5 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 6న డెలివరీ ఇస్తారు. ఫోన్: 224330
- సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో గత నెల 3,4 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 6న డెలివరీ ఇస్తారు. ఫోన్: 229776.
- శ్రీ లలితాదేవీ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈనెల 4న గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 6న డెలివరీ ఇస్తారు. ఫోన్ నెంబర్: 223469,8333019066

- తణుకు

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	2 కంట్రీస్
మినీ లక్ష్మి	ఒక్క క్షణం
నరేంద్ర	గరుడ వేగ
మినీ నరేంద్ర	మాతంగిణి
శ్రీచిత్ర	ఇతః
వెంకటేశ్వర	హలో
ప్రత్యూష	ఎంసీఏ
ప్రత్యూష మినీ	జవాన్

అత్తిలి :

వెంకట్రామ	రాజా ది గ్రేట్
కనకదుర్గ	మళ్లీ రావా



తణుకు పైడిపర్రు జంక్షన్‌లో కార్యకర్తలతో మాట్లాడుతున్న మంత్రి నారా లోకేష్



తూర్పువిప్పర్రులో కాన్వాయ్ దిగి అభిమానులను పలకరిస్తున్న మంత్రి లోకేష్

మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం

తణుకు, జనవరి 5 : పాలకొల్లులో జరిగే జన్మభూమి- మా ఊరు కార్యక్రమానికి వెళ తున్న పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు తణుకులో ఘన స్వాగతం లభించింది.పైడిపర్రు జంక్షన్ వద్ద పార్టీ నా యకులు,కార్యకర్తలు లోకేష్‌కు పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు, వైస్ చైర్మన్ మంత్రిరావు బాబు, టీడీపీ అధ్యక్షుడు కలగర వెంకట కృష్ణ, ఏఎంసీ చైర్మన్ తోట సూర్యనారాయణ, నీటి సంఘం చైర్మన్ నల్ల భాస్కరరావు, మునిసిపల్ మాజీ చైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ బసవా రామకృష్ణ, వంటెద్దు రాజా , సన్యాసిరావు, షేక్ నూరా సాహెబ్ మంత్రిని కలిశారు.

ఇరగవరంలో..

ఇరగవరం, జనవరి 5 : జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర పంచాయతీ రాజ్ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు తూర్పువిప్పర్రులో ఘన స్వాగతం పలి కారు.ఈ సందర్భంగా అందరికి అభివాదం చేశారు. పూల బొకేలు, శాలువాలు, కండువాలతో సన్మానించడానికి ప్రయత్నించారు.లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.స్వాగతం పలికిన వారిలో జెడ్‌పీటీసీ చుక్కా సాయిబాబు, ఎంపీపీ గొర్రిలక్ష్మి, సర్పంచ్ ఆకేటి నర్సింహ రావు,గొర్తి కొండలరావు నాయుడు, సోమసుం దరరావు, రెడ్డి కృష్ణారావు ఉన్నారు.

365 రోజులు గోదావరి జలాలు అందిస్తాం : చైర్మన్

తణుకు, జనవరి 5 : పట్టణాభివృద్ధికి శక్తివంచనలేకుండా పాటుపడుతున్నామని మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు అన్నారు. తణుకు 29,30 వార్డుల్లో శుక్రవారం జన్మభూమి మా ఊరు సభల్లో ఆయన మా ట్లాడారు.రూ. 3.14 కోట్లతో రెండు వార్డుల్లోనూ అభివృద్ధి పురోగతిలో ఉందన్నారు.365 రోజులు శుద్ధి చేసిన గోదావరి జలాలు అందిస్తామన్నారు. 2950 మందికి ఇళ్ల జీ+3 లో నిర్మించి ఇస్తామన్నారు. రోడ్ల విస్తరణ, పార్కులు, ఆధునీకరణతో అన్ని రంగాల్లో పురోగతి తీసుకొస్తున్నామన్నారు. అనంతరం సీమంతాలు చేశారు. స్కాలర్‌షిప్‌లు, చం ద్రన్న బాండ్లు అందించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట సూర్యనారాయణ, మునిసిపల్ మాజీ చైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్, టీడీపీ అధ్యక్షుడు కలగర వెంకట కృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ బసవా రామకృష్ణ,వైస్ చైర్మన్ మంత్రిరావు వెంకట రత్నం, ఎం.పార్థసారధి, తాతపూడి మారుతీ రావు, కౌన్సిలర్‌లు తణుకు రేవతి, దూలం చిట్టిపాప,కుప్పాల ఇందిరాదేవి, తేతలి సాయి, చిలుకూరి కాశీ విశ్వేశ్వరరావు, సప్పా రాజు, పెరవలి రామకృష్ణ, కె. రాజ్‌బాబు, మేడికొండ నాగయ్య, కొమ్మిరెడ్డి వెంకటేశ్వరరావు, దూలం విక్రమ్ పాల్గొన్నారు.



రేషన్‌కార్డు అందజేస్తున్న చైర్మన్ వెంకన్నబాబు, విశ్వేశ్వరరావు

శ్రీచైతన్యలో ఆరోగ్య పరీక్షలు

తణుకు, జనవరి 5 : విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడానికి పరీక్షా శిబిరాలు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ వి. నాగరాజు అన్నారు. శ్రీ చైతన్య స్కూలులో శుక్రవారం ఆరోగ్యమే మహాభాగ్యం అనే అం శంలో భాగంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. 2,3,4,5 తరగతుల విద్యార్థుల కు స్మైల్ దంత వైద్యశాలకు చెందిన దంత వైద్య నిపుణులు డాక్టర్ శ్రీహరి , డాక్టర్ మాధురి దేవి దంత పరీక్షలు నిర్వహించగా, 8,9 తరగతుల విద్యార్థినులను నిశా హస్పిటల్‌కు చెందిన గైనకాలజిస్ట్ డాక్టర్ ఆయేషా పరీక్షించారు. వైస్ ప్రిన్సిపాల్ కనక దుర్గ, ప్రైమరీ ఇన్‌చార్జి రజని పాల్గొన్నారు.

హెల్మెట్లు ధరించి అవగాహన ర్యాలీ

తణుకు, జనవరి 5: హెల్మెట్లు ధరించి వాహనాలు నడపడం వల్ల సురక్షితమైన ప్రయాణం అవుతుందని సీఐ కేఏ స్వామి అన్నారు. తణుకులోని సర్కిల్ కార్యాలయం నుంచి నరేంద్ర సెంటర్, ఎన్‌టీఆర్ పార్కు మీదుగా రాష్ట్రపతి రోడ్డు, జాతీయ రహదారిపై సర్కిల్‌లోని పోలీసులందరూ హెల్మెట్‌లు ధరించి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా శుక్రవారం ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ హెల్మెట్‌లు ధరించడం వల్ల ప్రాణహాని తప్పుతుందన్నారు. వాహనాలు నడిపేటప్పు డు ఖచ్చితంగా హెల్మెట్‌లు ధరించాలన్నారు. పోలీసులు కోసమో, ప్రభుత్వం కోసమో కాకుండా మీ ప్రాణాలు కాపాడుకోవడానికి హెల్మెట్‌లు ధరించాలని ఆయన వాహనదా రులను కోరారు. ర్యాలీలో ఎస్‌ఐలు ఆది నారాయణ, సీహెచ్‌వీ రమేష్, ఎ.రమేష్, గంగాధరరావు, నాగరాజు, వీవీఎస్‌భద్రరావు లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.



హెల్మెట్లతో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

ఎన్‌సీసీతో దేశభక్తి పెంపు

తణుకు, జనవరి 5: బాల్యంలో దేశభక్తిని, క్రమశిక్షణను పురిగొల్పి సత్ పౌరుడిగా తీర్చిదిద్దడంలో ఎన్‌సీసీ నిరుపమానమైన పాత్ర పోషిస్తుందని ఎన్‌సీసీ 7 ఆంధ్రా నేవల్ యూనిట్ నరసాపురం కమాండింగ్ ఆఫీసర్ కెప్టెన్ కేసీఎస్ రావు తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ ట్రూప్ వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం పాఠశాలను సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తమ నావల్ యూనిట్ పరిధిలో బాలుర ఉన్నత పాఠశాల కేడెట్లు క్రమశిక్షణతో ఎన్‌సీసీ శిక్షణ పొందుతున్నా రన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం పాఠశాల మెయిన్ గేట్ వద్ద ఎన్‌సీసీ నేవీ బోర్డును ఆవిష్కరించారు. హెచ్‌ఎం శ్రీకాళ హస్తీశ్వరుడిని ప్రత్యేకంగా అభినందించారు. ఎన్‌సీసీ అధికారులు ఎం. విజయకుమార్, టి. సంజయ్‌గాంధీ, సీఐ ఆర్‌సీ యాదవ్, పీఐ స్టాఫ్ పాల్గొన్నారు.



బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించిన నేవెల్ యూనిట్

దళితులపై దాడులు పెరిగాయి

తణుకు, జనవరి 5: నరేంద్రమోడి అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో దళితులు, మైనార్టీల మీద దాడులు పెరిగాయని సీపీఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు డిమాండ్ చేశారు. దళితులపై దాడులు ఆపాలని శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు పీవీవీ సత్యవతికి వినతిపత్రం అందజేశారు. మతో న్మాదం నశించాలని, దళితులు, మైనార్టీలపై దాడులు ఆపాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పి. దక్షిణామూర్తి మాట్లాడుతూ మహారాష్ట్రలోని పుణేలో చారిత్రాత్మక భీమా- కోరేగావ్ పోరాట ద్విశత వార్షికోత్సవం సందర్భంగా మతోన్మాద శక్తులు దళితులపై దాడి చేసి ఒక యువకుడిని హత్య చేయడాన్ని ఖండించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ దేశంలోనూ, రాష్ట్రంలోనూ దళితులపై, మైనార్టీలపై ఇటీవల కాలంలో ఎక్కువగా దాడులకు పాల్పడుతు న్నారన్నారు. దళితులపై జరుగుతున్న హింసాకాండను ఖండిస్తూ దళితులందరూ చైతన్యవంతులుగా ఉండాలన్నారు. ధర్నాలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు ఎస్ఎస్ రెడ్డి, నాయకులు కౌరు వెంకటేశ్వరరావు, బొక్కా భాస్కరరావు, డి.రామకృష్ణ, కోరాడ సుధీర్ బాబు, పొట్ల సురేష్, కామన మునిస్వామి, గుబ్బల వెంకటేశ్వరరావు, అమ్మిరాజు, గార రంగారావు, కె. నాగరత్నం, పి. లక్ష్మి పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అఖిల పక్ష నాయకులు

లోకేష్‌ను కలిసిన ఆరిమిల్లి

తణుకు, జనవరి 5 : పంచాయతీ రాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పాలకొల్లులో జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి హాజరైన లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు.



సంక్షిప్తంగా



బోధనోపకరణాల ప్రదర్శన

అత్తిలి,జనవరి 5 : విద్యతోనే సమాజంపై అవగాహన పెరుగుతుందని ఎంఈవో సబ్బితి నర్సింహమూర్తి అన్నారు.అత్తిలి, స్కిన్నెరపురం పంచాయతీ వద్ద విద్యావికాసం కార్యక్రమంలో భాగంగా టీచర్లు బోధనోపకరణాలు ప్రదర్శించారు. ఎంపీపీ కేతా సత్యనారాయణ,ఎంపీడీవో విజయరాజు సందర్శించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనెం రామకనకదుర్గ పాల్గొన్నారు.



మలవిసర్జనపై ర్యాలీ

ఇరగవరం, జనవరి 5 : మరుగుదొడ్లు నిర్మించుకుని స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌కు సహకరించాలని జడ్పీటీసీ సభ్యుడు చుక్కా సాయిబాబు అన్నారు. ఇరగవరం మండలం రేలంగిలో శుక్రవారం విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు బహిరంగ మలవిసర్జన నిర్మూలనపై ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మైనం పాము, విద్యా కమిటీ చైర్మన్ పాతూరి మోషే,హెచ్‌ఎం ఐ. రాంబాబు, ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎంవీ కామేశ్వరరావు, వీరన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రెడ్ కలర్ డే

తణుకు, జనవరి 5 : పట్టణ పరిధిలోని మార్కిడ్స్ కేర్ నర్సరీ స్కూలులో శుక్రవారం రెడ్ కలర్స్‌డే నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు రెడ్ కలర్ దుస్తులు ధరించి సామూహికంగా పాఠశాలకు వచ్చారు. ప్రతీ ఏటా ఒక రోజు ఏదో ఒక కలర్‌పై అవగాహన కల్పిస్తారు. దీనిలో భాగంగా శుక్రవారం రెడ్ కలర్ డే నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులకు అవగాహన కల్పించడానికి పాఠశాల అంతా రెడ్ కలర్ వస్తువులతో అలంకరిస్తామన్నారు.

అడ్డూ లేదు.. అదుపూ లేదు!

- యథేచ్ఛగా చెరువుల తవ్వకం
- కనీస నిబంధనలు హుష్‌కాకి
- 250 ఎకరాల్లో తవ్వకం
- కన్నెత్తి చూడని అధికారగణం

ఇరగవరం, జనవరి 4 : చేలు చెరువులుగా మారిపోతున్నాయి.. పచ్చని పొలాలు నీటిగుంటలుగా మారిపోతున్నాయి.. అనుమతులున్నాయో లేదో కానీ ఏ పల్లెలో చూసినా యథేచ్ఛగా చెరువుల తవ్వకాలు సాగిపోతున్నాయి. ఇటీవల కాలంలో ఇరగవరం మండలంలో ఎన్నడూ లేని విధంగా చెరువులు తవ్వకాలు జరగడమే ఇందుకు ఉదాహరణ. సుమారు 250 ఎకరాలకు అనుమతులు రావడంతో చెరువు తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. కొత్తపాడు, అయినపర్రు, కాకిలేరు, పేకేరు గ్రామాల్లో చెరువులు విచ్చలవిడిగా తవ్వుతున్నారు. అయినా అధికారులు కన్నెత్తి చూడడంలేదు.



ఇరగవరంలో తవ్వుతున్న చెరువులు, చిత్రంలో ఏర్పాటు చేసిన బోర్

నిబంధనలు హుష్‌కాకి...

చెరువులకు అనుమతులు పొందాలంటే వ్యవసాయాధికారి మొదటిగా భూమిని పరిశీలించి అది వ్యవసాయానికి పనికిరాదని తెలియజేయాలి.అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో భూమికి సంబంధించి సరిహద్దులతో పాటు పక్క రైతులకు ఏమైనా ఇబ్బందులున్నాయా అనే విషయాలు తెలుసుకుని అనుమతులివ్వాలి. అంతే కాకుండా ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ నుంచి కూడా అనుమతులు పొందాలి. అనంతరం విద్యుత్ శాఖకు కూడా అక్కడ కరెంట్ సదుపాయం కల్పించాల్సి ఉంటుంది. అదే విధంగా బోర్లు వేసేటపుడు వాల్టా అనుమతి కూడా తీసుకోవాలి. ఇది కూడా రెవెన్యూ కార్యాలయం ద్వారానే గ్రౌండ్ వాటర్ అధికారుల ద్వారా తీసుకోవాల్సి ఉంటుంది. అయితే నిబంధనలు చాలా చోట్ల పాటించడం లేదు. నిజానికి చెరువు తవ్వేవారు పక్క రైతులకు ఇబ్బందులు లేకుండా మూడు అడగులు మేర వదిలేసి సీఫేజ్ బోదు తవ్వాల్సి ఉంటుంది. కాని కొన్ని చోట్ల ఈ సీఫేజ్ బోదు కూడా తవ్వడం లేదు. దీని వల్ల చెరువులో నుంచి వచ్చే ఊట పక్క రైతుల చేలోకి దిగుతుంది.వాల్టా చట్టం ప్రకారం ఒక బోరు వేసిన తరువాత దానికి అరకిలో మీటరు మేరకు మరొక బోరు వేయడానికి అనుమతులు ఇవ్వకూడదు. అయితే ఒక బోరు వేసిన ప్రదేశంలో కొంత మేర దూరంలో మరొక బోరు వేసేస్తున్నారు.

అయినా అధికారులు పట్టించుకోవడంలేదు. దీంతో కనీస నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారం చెరువులు తవ్వేస్తున్నారు.

ఎక్కడెక్కడి నుంచో వచ్చి...

రైతుల వద్ద నుంచి ఎకరానికి 30 రూ. నుంచి రూ. 50 వేల మధ్యలో చెల్లించి రైతులు వద్ద నుంచి భూములు లీజుకు తీసుకుంటున్నారు.తూర్పుగోదావరి జిల్లాలోని ఊబలంక, పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం, నరసాపురం, ఇరగవరం మండలంలో కొంత మంది సిండికేట్‌గా మారి చెరువులు తవ్వకాలు సాగిస్తున్నారు. చేపల చెరువు పేరు చెప్పి రొయ్యల చెరువులు తవ్వేస్తున్నారు.సాల్ట్ వాటర్‌కు సుమారు 500 అడుగులు లోతు వరకు బోర్లు వేస్తున్నారు. అయినా అధికారులు మామూళ్ళ మత్తులో జోగుతూ కనీసం కన్నెత్తి చూడడంలేదు.

అర్హులందరికీ గృహాలు నిర్మించి ఇస్తాం

మంత్రి మాణిక్యాలరావు



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న మంత్రి మాణిక్యాలరావు, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

ఇరగవరం, జనవరి 5 : జిల్లాలో రూ. 3, 500 కోట్లతో వాటర్ గ్రిడ్ నిర్మిస్తామని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. ఇరగవరం మండలంలోని తూర్పువిప్పర్రు, ఇరగవరం, కంతేరు, కత్తవపాడు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఐదవ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం , బీజేపీ కలయికలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. అర్హులందరికీ గృహాలు నిర్మించి ఇస్తామన్నారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ గత పదేళ్లగా జరగని అభివృద్ధి టీడీపీ ప్రభుత్వంలో జరుగుతుందన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు.అనంతరం మహిళలకు సామూహిక సీమంతాలు చేశారు. కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చుక్కా సాయిబాబు, ఎంపీపీ గొర్తి లక్ష్మి, సర్పంచ్ ఆకేటి నర్సింహరావు, మండల టీడీపీ అధ్యక్షుడు వేండ్ర నాగ రాజేశ్వరరావు, ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి, తహసీల్దార్ జి.మమ్మి, నాయకులు గొర్తి కొండలరావునాయుడు, వంక సోమ సుందరరావు, రెడ్డి కృష్ణారావు, సర్పంచ్‌లు తానేటి దాసు, గుడిమెట్ల ఆదిలక్ష్మి, జవ్వాది శ్రీదేవి,సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

కొమరవరంలో..

తణుకు, జనవరి 5 : రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో పాటుపడుతుందని జడ్పీటీసీ ఆత్మకూరి బుల్లి దొరరాజు, ప్రత్యేకాధికారి ఎ.సీతారామారావు అన్నారు. తణుకు మండలం కొమరవరంలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో గర్భిణులకు సీమంతాలు చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. రమణ,తహసీల్దార్ సత్యవతి, డీఎల్ పీవో ఎంవీవీ రామకృష్ణ, ఎంపీపీ కట్టా అనంతలక్ష్మి, వైస్ ఎంపీపీ వల్లూరి రామ్మోహనరావు, సొసైటీ అధ్యక్షుడు దుడే ప్రసాద్, సర్పంచ్ రత్నంరాజు,ఈవో చక్రవర్తి పాల్గొన్నారు.

అర్హులకే పథకాలు : ఎంపీపీ

అత్తిలి,జనవరి 5 : సంక్షేమ పథకాలు అర్హులకు అందించి వారి జీవన ప్రమాణాలు పెంపొందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ కేతా సత్యనారాయణ అన్నారు. అత్తిలి మండలం స్కిన్నెరపురం, గుమ్మంపాడు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు.గర్భిణులకు సీమంతాలు చేశారు. చిన్నారులకు అన్న ప్రాసన చేశారు. చంద్రన్న కానుకలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వనెం రామకనకదుర్గ, పెన్మెత్స రామరాజు, ఎంపీటీసీ చదలవాడ ఆదిలక్ష్మి,ప్రత్యేకాధికారి ఎస్.వెంకటేశ్వరరావు,ఎంపీడీవో ఆర్.విజయరాజు, ఎంఈవో సబ్బితి నర్సింహమూర్తి,ఈవోపీఆర్‌డీ వీరాస్వామి నాయుడు, టీడీపీ నాయకులు దాసం బాబ్జి, అనాల ఆదినారాయణ,నల్లూరి చిన్ని, శ్రీనివాస్,చంటి, రాముడు పాల్గొన్నారు.



చంద్రన్న సంక్రాంతి కానుక అందజేస్తున్న ఎంపీపీ



మాట్లాడుతున్న తహసీల్దార్ కనకరాజు

కోడిపందాలు జరగనివ్వం

తణుకు, జనవరి 5: సంక్రాంతిని పురస్కరించుకుని గ్రామాల్లో కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని రూరల్ ఎస్‌ఐ సీహెచ్‌వీ రమేష్ అన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పందాల నిర్వాహకులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కోడి పందాలు, పేకాట, గుండాట నిర్వహించడానికి ఎలాంటి అనుమతులు ఉండవన్నారు. దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు.

జూదక్రీడలు నిర్వహిస్తే చర్యలే..

అత్తిలి : సంక్రాంతి పండును పురస్కరించుకుని గ్రామాల్లో కోడిపందాలు, జూదక్రీడలు నిర్వహిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ కనకరాజు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యా శాఖ అధికారులతో సమీక్షించారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఎట్టి పరిస్థితిలోనూ కోడి పందాలు నిర్వహించరాదన్నారు. కోడిపందాలు నిర్వహిస్తే కార్యదర్శులు, వీఆర్‌వోలు పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఎస్‌ఐ వీఎస్ వీరభద్రరావు మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఉపేక్షించమన్నారు.కోడిపందాలు వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తామన్నారు.

జన్మభూమిలో సొమ్మసిల్లింది..

కొండ్రుప్రోలు (తాడేపల్లిగూడెం రూరల్), జనవరి 5: మండలంలోని కొండ్రుప్రోలుకు చెందిన నీలపాల సత్తెమ్మ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన జన్మభూమికి వచ్చి కుర్చీలో కూర్చొని సొమ్మసిల్లి కిందపడిపోయింది. వైద్యాధికారులు ఓఆర్ఎస్ఎల్ ద్రావణం తాగించడంతో కోలుకుంది.



సంక్షిప్తంగా

చదువులో రాణించాలి

పెంటపాడు, జనవరి 5 : ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదువులో మరింతగా రాణించాలని జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు అన్నారు. విద్యావికాసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెంటపాడు పోస్టుబేసిక్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను జడ్పీటీసీ అందజేశారు. మండల తెలుగు రైతు అధ్యక్షుడు నల్లమిల్లి చినగోపీరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు మట్టా సత్యనారాయణ, మాజీ డీవైఈవో జి.విలియం, హెచ్ఎం.ఎన్,రాజేష్, ఎస్ఎంసీ ఛైర్మన్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పల్లెనిద్ర

తాడేపల్లిగూడెంరూరల్,జనవరి 5 : త్వరలో వైఎస్ స్వర్ణయుగం రాబోతుందని తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైసీసీ కన్వీనర్ కొట్టుసత్యనారాయణ పేర్కొన్నారు. బంగారుగూడెంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి సమస్యలను అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బుర్ల దుర్గ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జన్మభూమిలో స్వల్ప వాగ్వివాదం

పెంటపాడు, డిసెంబరు 5 : జట్లపాలెంలో శుక్రవారం జరిగిన జన్మభూమి-మావూరు కార్యక్రమంలో స్వల్ప వాగ్వివాదం చోటు చేసుకుంది. గ్రామంలో ఎస్సీ కాలనీలో డ్రెయినేజీ, అంతర్గత రహదారులు సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్నామంటూ కాలనీ వాసులు ప్రజాప్రతినిధులను, అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా వారి మధ్య స్వల వాగ్వివాదం చోటుచేసుకుంది. చివరకు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో కాలనీ వాసులు శాంతించారు.

జన్మభూమిలో ప్రత్యేక ఆకర్షణగా సీమంతాలు

పెంటపాడు, జనవరి 5 : మండలంలో నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, పౌష్టికాహారం స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఇప్పటివరకు జరిగిన జన్మభూమిలో 54మంది గర్భిణులకు సీమంతాలు చేసినట్టు ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు విశాలాక్ష్మి,రూత్‌కుమారి తెలిపారు.

సంస్కృతిని పరిక్షించుకోవాలి

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి5: సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని ఆరుగొలను ప్రాథమిక పాఠశాల-1 ప్రధానోపాధ్యాయుడు ఏఎస్‌వీవీ సత్యనారాయణ, కొత్తూరు ఇందిరా నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి.వెంకటలక్ష్మి కోరారు. పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు, టీఎల్ఎం మేళా నిర్వహించారు.

ప్రజాసేవే మా సిద్ధాంతం..

» ఎంపీపీ దొరబాబు

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 5 : ప్రజలకు సేవ చేయడమే మా అంతిమ లక్ష్యమని ఎంపీపీ గన్నమని దొరబాబు పేర్కొన్నారు. కొండ్రుప్రోలు, కడియద్ద, జగ్గన్నపేట గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వర్గాలకు న్యాయం చేసేలా పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో సామూహిక సీమంతాలు, చంద్రన్న కానుకలు, సామూహిక అన్నప్రాసన, రేషన్ కార్డుల పంపిణీ చేశారురు. కడియద్దలో జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మాజీ ఎంపీపీ పరిమి రవికుమార్, జన్మభూమి ప్రత్యేకాధికారులు తహసీల్దార్ పాశం నాగమణి, ఎంపీడీవో వీవీ రామాంజనేయశర్మ, ఎంఈవో వి.హనుమ, ఈవోపీఆర్డీ కె.వెంకట్రావు, సర్పంచ్‌లు పాకనాటి నాగదీప్తి తాతాజీ, మందాల శ్రీనివాస్, మరుకుర్త వెంకటలక్ష్మి, ఎంపీటీసీలు పసల గణేష్, పాకనాటి సుబ్బలక్ష్మి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామ సేవతోనే జన్మభూమి రుణం....

మనం పుట్టిన గ్రామాభివృద్ధికి సేవ చేస్తేనే జన్మభూమి రుణం తీర్చుకున్నట్టవుతుందని మాజీ ఎంపీపీ పరిమి రవికుమార్ అన్నారు. చినతాడేపల్లిలో శుక్రవారం జన్మభూమి కార్యక్రమాన్ని సర్పంచ్ చిటకన శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. డీపీవో ఎంవీ రమణ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలోనూ వారి ప్రాంత అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి పనిచేస్తే ఆ ప్రాంతం సుందరంగా మారుతుందన్నారు. గ్రామాభివృద్ధికి కృషి చేసిన దాతలను సత్కరించారు. ఈవోపీఆర్డీ కె.వెంకట్రావు, ఉప సర్పంచ్ అత్తంటి తాతయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాగా శనివారం జన్మభూమి పడాల, బంగారుగూడెం, పట్టింపాలెం, వెంకట్రావుపాలెం గ్రామాల్లో నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో తెలిపారు.



చంద్రన్న కానుకలు అందిస్తున్న ఎంపీపీ దొరబాబు

పూర్తి స్థాయిలో సాగునీరు అందించాం..

» జడ్పీ చైర్మన్ బాపిరాజు

పెంటపాడు, 5 జనవరి : గోదావరిలో నీరు తక్కువగా ఉన్నా గడిచిన మూడేళ్ళుగా రైతులకు వ్యవసాయానికి పూర్థిస్థాయిలో నీరందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదని జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు కొనియాడారు. మండలంలోని దర్శిపర్రు, వల్లూరుపల్లి, జట్లపాలెంలో శుక్రవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని సర్పంచ్‌లు నారిపాటి భువనేశ్వరీదేవి, అచ్యుత వెంకటలక్ష్మి, కట్టుబోయిన భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. ప్రత్యేకాధికారి టీ.వీ.సుబ్బారావు పర్యవేక్షణలో ఎంపీడీవో మల్లికార్జునరావు, తహసీల్దార్ అల్లాడి వెంకటరమణ, ఎంఈవో శ్రీనివాస్ టీం లీడర్లుగా వ్యవహరించారు. దర్శిపర్రులో ముఖ్యఅతిథిగా హాజరైన బాపిరాజు మాట్లాడుతూ దర్శిపర్రులో సుమారు 180 కాపు కుటుంబాలకు కాపు కార్పొరేషన్ రుణాలు అందాయన్నారు. చేనేత హస్తకళ రాష్ట్ర చైర్మన్ పాలి ప్రసాద్ మాట్లాడుతూ ఎన్‌టీఆర్ బాటలోనే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పాలన సాగిస్తున్నారన్నారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఈలినాని, జడ్పీ మాజీ చైర్మన్ జయరాజు, ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు, డీసీసీబీ డైరెక్టర్లు అప్పన్న, రుద్రకాశి, వైస్ఎంపీపీ పాశం బులివెంకటరమణరావు, జిల్లా టీడీపీ కార్యదర్శులు భాస్కరరావు, పసల అచ్యుతం, ఏఎంసీ మాజీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి, మండల టీడీపీ అధ్యక్షుడు సత్యనారాయణ, మండల సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షుడు బుద్దన ధనరాజు, ఎంపీటీసీలు విద్యాసాగర్, పుష్పవతి, మండల తెలుగురైతు, యువత, ఎస్సీ సెల్ అధ్యక్షులు నల్లమిల్లి చినగోపీరెడ్డి, హరినాథ్, సంతోషరావు పాల్గొన్నారు.



దర్శిపర్రు జన్మభూమి-మాఊరులో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ బాపిరాజు



కృష్ణాయపాలెంలో వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

గ్రామాల్లో క్రీడా ఉత్సవాలు

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 5: మండలంలో సంక్రాంతి సందర్భంగా ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ తదితర క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. పెద తాడేపల్లి, కృష్ణాయపాలెం, మాధవరం, మారంపల్లి, ఆరుగొలను, కొమ్ముగూడెం, వీరంపాలెం ఉన్నత పాఠశాలల్లో ఆటల్లో పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి.



పార్టీ శ్రేణులతో కరచాలనం చేస్తున్న పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్

అలంపురంలో లోకేష్‌కు ఘనస్వాగతం

పెంటపాడు, జనవరి 5 : నర్సాపురం, పాలకొల్లులో శుక్రవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్‌కు అలంపురం సెంటర్ వద్ద జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామ సొసైటీ అధ్యక్షుడు అప్పసాని రవికుమార్ ఆధ్వర్యంలో బాణసంచా, తీన్‌మార్ డప్పులు, పుష్పవర్షాలు కురిపించారు. తొలుత దర్శిపర్రు నుంచి అలంపురం వరకు బాపిరాజు తదితర నాయకులు భారీ ర్యాలీగా అలంపురం చేరుకున్నారు. గ్రామానికి వచ్చిన లోకేష్‌కు తెలుగు మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి కృష్ణవేణి, సర్పంచ్ నాతిజ్యోతి హారతి ఇచ్చారు. పార్టీ శ్రేణులందరూ లోకేష్‌బాబుకు పూలదండలు, పుష్పగుచ్ఛాలు ఇచ్చేందుకు పోటీ పడ్డారు. పా ర్టీశ్రేణులకు అభివాదం చేసుకుంటూ లోకేష్‌బాబు పాలకొల్లు గ్రామానికి తరలివెళ్ళారు. జాతీయరహదారి కావడంతో ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా పోలీసులు క్రమబద్ధీకరించారు. కార్యక్రమంలో చేనేత హస్త కళారాష్ట్ర చైర్మన్ పాలి ప్రసాద్, కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యర్రా నవీన్, ఎంపీపీలు పెదపోలు వెంకటేశ్వర్లు, గన్నమనేని దొరబాబు, పార్టీశ్రేణులు భారీగా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ నాగమణి

బరుల ఏర్పాటును నిలువరిద్దాం...

» తహసీల్దార్ పాశం నాగమణి

తాడేపల్లిగూడెం క్రైం, జనవరి 5: గ్రామాల్లో కోడి పందాలు నిర్వహించేందుకు బరులు ఏర్పాటు చేయకుండా ముందుగానే వాటిని నిలుపుదల చేస్తే కోడి పందాలు అడ్డుకోవచ్చని తహసీల్దార్ పాశం నాగమణి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయం లో వీఆర్‌వోలు, కార్యదర్శులతో కోడిపందాల నిర్వహణ నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐలు ఎం.మూర్తి, ఎన్.రాజశేఖర్‌లు మాట్లాడుతూ ముందుగా బరులు ఏర్పాటుచేసే గ్రామాలను గుర్తించి నిర్వాహకులకు నోటీసులు జారీ చేశామని, కోడి పందాలు కాసేవారిపై బైండోవర్ కేసులు పెట్టామని వివరించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ చట్ట వ్యతిరేక కార్యక్రమాలైన కోడిపందాలు, పేకాట, గుండాట, జూదం తదితర క్రీడలను నిర్వహించుకోవడానికి వీలు లేదని తేల్చిచెప్పారు. ఎవరైనా ఈ ఆటలను నిర్వహిస్తే ప్రభుత్వం వారు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ఎంపీడీవో రామాంజనేయశర్మ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కార్యదర్శులు, వీఆర్వోలు కోడి పందాల నిరోధానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు సీహెచ్ ఆంజనేయులు, బి.శ్రీనివాస్, ఎంఈవో హనుమ, ఈవోపీఆర్డీ వెంకట్రావు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం -టౌన్ -ఎడ్యుకేషన్ - అర్బన్ - క్రైం - మార్కెట్ - స్పోర్ట్స్

నేడు ఏబీవీపీ ఆటల పోటీలు

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి5 : ఏబీవీపీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో శనివారం కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ నాయకులు శుక్రవారం తెలిపారు. ఉదయం 9.30గంటలకు మంత్రి మాణిక్యాలరావు టోర్నమెంట్‌ను ప్రారంభిస్తారు.

నేడు జన్మభూమి ఇలా..

పట్టణంలో శనివారం 21, 22, 23, 24, 25 వార్డుల్లో నిర్వహించనున్నట్లు మునిసిపల్ ఇన్‌చార్జి కమిషనర్ బ్రహ్మాజీ శుక్రవారం తెలిపారు. అధికారులు, సిబ్బంది విధిగా హాజరు కావాలని కోరారు.

సంక్షిప్తంగా



గరగలకు పూజలు చేస్తున్న దృశ్యం

ముగిసిన పుంతలో ముసలమ్మ ఉత్సవాలు

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి5 : పుంతలో ముసలమ్మ ఆశీస్సులు ఎప్పుడూ పట్టణ ప్రజలకు ఉండాలని దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాల రావు ఆకాంక్షించారు. పుంతలో ముసల మ్మ ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు రాజా త్రినాథ్, అధ్యక్షుడు పోతల చంద్రశేఖర్ పర్యవేక్షణలో కార్యక్రమాలు సాగాయి. అమ్మవారిని దర్శించుకున్నవారిలో బీజేపీ నాయకులు ఎగ్గిన నాగబాబు, నరిసే సోమేశ్వరరావు,ఈతకోట తాతా జీ, కోట రాంబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. తొలుత ఆలయ ప్రాంగణంలో గరగ నృత్యప్రదర్శన నిర్వ హించి ఘనంగా పట్టణంలో ఊరేగిం పు జరిపారు.

విద్యాహబ్‌గా గూడెం

మంత్రి మాణిక్యాలరావు

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి5 : విద్యాహబ్‌గా తాడేపల్లిగూడెంను తీర్చి దిద్దుతామని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు స్పష్టం చేశారు. పట్టణంలోని 20వ వార్డులో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం వార్డు కౌన్సిలర్ కర్రి మంగ తాయారు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ తాడేపల్లిగూడెం పట్టణం లో విద్యాసంస్థలు ఎన్నో ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే నిట్ ఏర్పాటు చేశామని, దీనితో పాటు ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ క్యాంపస్, జూనియర్ కళాశాల, డిగ్రీకళాశాల, పాలిటెక్నిక్ కళాశాలను ఒకే ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇదే ప్రాంతంతో త్వరలో గోదావరి యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ సంద ర్భంగా రూ.5 లక్షలు బీమా సొమ్మును ఒక కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో ఎగ్గిన నాగబాబు, నరిసే సోమేశ్వరరావు, ఈతకోట తాతాజీ, సీఐ మూర్తి, స్పెషల్ ఆఫీసర్ .జగ్గారావు, ఇన్‌చార్జి కమిషనర్ బ్రహ్మాజీ, సీపీఎం నాయకుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

45 సంవత్సరాలకే
పింఛన్ ఇస్తారా...!

- 60 ఏళ్ల వారికే ఇవ్వలేకపోయారు..
- మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి ఎద్దేవా

తాడేపల్లిగూడెం అర్బన్,జనవరి 5 : రోడ్ల పై తిరిగే నాయకులు ఇప్పుడు ప్రజలకు 45 సంవత్సరాల వయస్సుకే పెన్షన్ ఇస్తామని చెబుతున్నారని మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. 60 సంవత్సరాలు వచ్చినవారికే ఆయన తండ్రి హయాంలో పూర్తిస్థాయిలో పింఛన్లు ఇవ్వలేదని, రూ.200 లతోనే కాలం నెట్టుకొచ్చారని ఇప్పుడు తాము అధికారంలోకి వస్తే 45 సంవత్సరాలకే పింఛ న్ ఇస్తామని పిట్టలదొరల మాటలు చెబుతు న్నారంటూ పరోక్షంగా వైసీపీ అధినేత జగన్ పై బొలిశెట్టి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పట్టణంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా 16,17,18,19,20 వార్డుల్లో ఆయా వార్డు కౌన్సిలర్లు పెండ్యాల చంద్రశేఖర్, గొర్రెల సునీత, పడాల సత్యవాణి, గొర్రెల శ్రీధర్, కర్రి మంగతాయారుల ఆధ్వర్యంలో సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొ న్న చైర్మన్ మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తూ.చా తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. కొంత మంది నాయకులకు రోడ్లపైకి వచ్చి అమలు కానీ వాగ్దానాలు చేస్తున్నారన్నారు. ఎవరైతే ప్రజలకు మేలుచేస్తున్నారో వారిని ప్రజలు నమ్మి పట్టం కట్టాలంటూ చైర్మన్ కోరారు. జువ్వలపాలెంలో జరిగిన జన్మభూమిలో తమ శ్మశానవాటికకు తమ సహకారంతో పాటు మునిసిపాలిటీ నుంచి రూ.5లక్షల వ రకు నిధులు విడుదల చేయాలని చైర్మన్‌ను కోరారు.



17వ వార్డు జన్మభూమి సభలో మాట్లాడుతున్న మునిసిపల్ చైర్మన్ శ్రీనివాస్

దీనికి చైర్మన్ సానుకూలంగా స్పందించా రు. అనంతరం యూపీ స్కూల్‌లో అదనపు తరగతి గదిని చైర్మన్ ప్రారంభించారు. 17వ వార్డులో సామూహిక సీమంతాలు నిర్వహిం చారు. సుమారు 90 మంది గర్భిణీలకు సీమంతాలు చేశారు. చిన్నారులకు అన్నప్ర సన్న నిర్వహించారు. మునిసిపల్ వైస్ చై ర్మన్ కిల్లాడి ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, కౌన్సిలర్లు బడుగు వెంకటేశ్వర రావు, కొల్లి రమావతి, షేక్ బాజీ, తెలుగు దేశం నాయకులు తోట సునీత, తాటికాయల వీరన్న, సబ్బినీడు కృష్ణమోహన్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ సెల్ సభ్యులు చీకటి మిల్లి మంగరాజు, తెలుగు యువత అధ్య క్షుడు ముళ్ళపూడి శ్రీనివాస్, దాట్ల జగన్నాథ రాజు, కొప్పాక జవహర్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం ఆకాంక్షలను పరిశీలిస్తాం : రైల్వే జీఎం

తాడేపల్లిగూడెం,జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లిగూడెం రైల్వేస్టేషన్‌లో చిరకాలంగా కోరుతున్న మౌలిక వసతులపై పరిశీలిస్తా మని దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. రై ల్వేస్టేషన్ పరిశీలనలో భాగంగా గురువారం తాడేపల్లిగూడెం స్టేషన్‌కు విచ్చేసిన ఆయ నను రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి పైడికొం డల మాణిక్యాలరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కలిసి సమస్యలను విన్నవిం చారు. గూడ్స్‌షెడ్డును నవాబ్‌పాలెంకు తర లించాలని మంత్రి కోరారు. జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ స్పందిస్తూ రెండో బుకింగ్ కౌంటర్ ఏర్పాటు, మొదటి రైల్వేప్లాట్ ఫారం విస్తరణ, గూడ్స్‌షెడ్డు తరలింపు సమ స్యలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పలు రైళ్ళు నిలుపుదల చేసే విషయా న్ని కూడా పరిశీలించి నెరవేరుస్తామని తెలి



తాడేపల్లిగూడెం రైల్వేస్టేషన్ మౌలిక వసతులపై జీఎంకు తెలుపుతున్న మంత్రి మాణిక్యాలరావు

పారు. తాడేపల్లిగూడెం రైల్వేస్టేషన్‌కు రెండో లిఫ్ట్‌తో పాటు రెండు ఎస్కలేటర్‌లు మంజూ రు చేసినట్లు తెలిపారు. మంత్రితో పాటు మునిసిపల్ మాజీ చైర్మన్ ఈతకోట తాతాజీ, యెగ్గినవాగబాబు, బీజేపీ నియోజకవర్గ కన్వీ నర్ నరిసే సోమేశ్వరరావు, ఐనం బాలకృష్ణ, టిబిఆర్ భోగేశ్వరరావు ఉన్నారు.

ఛాంబర్‌ఆఫ్‌కామర్స్ వినతి..

తాడేపల్లిగూడెం ఛాంబర్ ఆఫ్ కామర్స్ పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ వైస్ చైర్మన్ ఈతకోట తాతాజీ ప్రతినిధులు తంగె ళ్ళ పేర్రాజు, పెరుమాళ్ళ హనుమంతరావు, పురుషోత్తమ కుమార్ ఆగర్వాల్ తదితరులు వినతిపత్రం సమర్పించి సమస్యలను విన్న వించారు. కమ్యూనిటీ హాలు, కాలినడక వం తెన విస్తరణ, ఒకటో ప్లాట్‌ఫారం విస్తరణ వంటి సమస్యలను జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. గోవా నుంచి బావ్‌నగర్, విశాఖ పట్టణం నుంచి కొల్లామ్, విశాఖ - షిర్డీ, పూరి-వాఖా, పుర్లియా - విల్లుపురం, హౌరా -తిరు నపల్లి, హౌరా-కన్యకాకుమారి, భువనేశ్వర్-రా మేశ్వరం రైళ్లను తాడేపల్లిగూడెంలో ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

లోకేష్‌ను కలిసిన టీడీపీ శ్రేణులు

తాడేపల్లిగూడెంఅర్బన్,జనవరి 5 : నర సాపురం పర్యటనలో భాగంగా శుక్రవారం జాతీయ రహదారిపై అలంపురం వద్ద రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి నారా లోకేష్ కొద్దిసేపు ఆగి కార్యకర్తలతో మాట్లాడారు. ఈసందర్భంగా తాడేపల్లిగూడెంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొ ని లోకేష్‌కు కరచాలనం చేసేందుకు పోటీప డ్డారు. తాడేపల్లిగూడెం మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్, వైస్‌చైర్మన్ కిల్లాడిప్రసాద్, మాజీ వైస్‌చైర్మన్ గొర్రెల శ్రీధర్, కౌన్సిలర్లు, పలువురు పార్టీ నాయకులు పాలూరి వెంక టేశ్వరరావు, తాడేపల్లిగూడెం ఎంపీపీ గన్న మని దొరబాబు, మాజీ ఎంపీపీ రవికుమార్, నాయకులు కుసులూరి రఘు ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో వచ్చి లోకేష్‌ను కలిశారు.

ఉచిత రక్తపరీక్షల శిబిరం

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 5 : మధుమేహాన్ని అదుపు చేసుకోవడం మన చే తుల్లోనే దాగి ఉందని పట్టణ ఎస్ఐ సీహెచ్ ఆంజనేయులు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తాడేపల్లిగూడెం ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ కార్యాలయంలో శుక్రవారం ఉచిత రక్తపరీక్షల శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంజనేయులు పాల్గొని శిబిరాన్ని ప్రారం భించారు. లయన్స్ అధ్యక్ష, కార్యదర్శులు ప త్సా వెంకటేశ్వరరావు, సుంకర శ్రీనివాస్, కోశాధికారి ఆగర్వాల్, జోన్‌చైర్మన్ విశ్వేశ్వర రావు, సభ్యులు పాల్గొన్నారు. యర్రా ఆంజనే యస్వామి సహకారంతో ఈ ఉచిత వైద్య శిబిరం సాగింది.

సమస్యలు పరిష్కారం కాని జన్మభూమి

- సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉమామహేశ్వరరావు

తాడేపల్లిగూడెంఅర్బన్,జనవరి 5 : జన్మ భూమి-మాఊరు కార్యక్రమంలో ప్రజా సమ స్యలు పరిష్కారం కావడం లేదని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వి.ఉమామహేశ్వర రావు ఆరోపించారు. సీపీఎం డెల్టా, ఆప్ ల్యాండ్ జిల్లా కమిటీ సంయుక్త సమావేశం సీతారామ్‌పేటలోని సుందరయ్య భవన్‌లో పార్టీ నాయకుడు మంతెన సీతారామ్ అధ్యక్ష తన శుక్రవారం జరిగింది. సమావేశంలో జిల్లాలోని పలు సమస్యలపై తీర్మానం చేశా రు. ముఖ్యఅతిథిగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జన్మభూమి-మాఊరు కార్య క్రమం అధికార పార్టీ కార్యక్రమంగా మార్చే శారని ఆరోపించారు. పింఛన్లు, ఇళ్ళ స్థలా లు, రేషన్‌కార్డులు, రుణాలు, రుణమాఫీ, ఇతర స్థానిక సమస్యలు పరిష్కారం అవుతా యని ఎదురుచూసిన ప్రజల ఆశలు అడి యాశలయ్యాయన్నారు. జన్మభూమిలో ఇచ్చి న అర్జీల సమస్యలు పరిష్కారం కాలేదని సమస్యలపై ప్రజలు జన్మభూమిలో ప్రభుత్వా



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్రకార్యవర్గ సభ్యుడు వి. ఉమామహేశ్వరరావు

న్ని నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. గోదావరి డెల్టాలో వరినాట్లు పూర్తికాకుండా సాగునీరు వంతులవారీగా ఇవ్వడం వల్ల రై తాంగం ఇబ్బందులు పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే శివారు ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని దీనివల్ల వేసిన నాట్లు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం, అధికారులు దాళ్వాకు పూర్తిస్థా యిలో నీరు ఇస్తామని హామీ ఇచ్చి ఆదిలోనే రైతులకు సాగునీటి కష్టాలకు గురి చేస్తున్నా రన్నారు. నాట్లు పూర్తయ్యేవరకు పూర్తిస్థా యిలో నీరు అందించాలని డిమాండ్ చేశారు. శివారుప్రాంత ఆయకట్టుకు సాగునీరు అం దేలా మోటార్లు పెట్టి ప్రభుత్వం నీటిని తోడి రైతులకు అందించాలని సూచించారు. లేనిప క్షంలో రైతులను సమీకరించి ఆందోళన చేప డతామన్నారు. సీపీఎం డెల్టా జిల్లా కార్యదర్శి బి.బలరామ్, ఆప్‌ల్యాండ్ జిల్లా కార్యదర్శి చింతకాయలబాబూరావు మాట్లాడుతూ ఫిబ్ర వరి 10,11,12 తేదీల్లో భీమవరంలో జరిగే సీపీఎం 25వ రాష్ట్ర మహాసభలను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. రాజారా మ్మోహన్‌రాయ్, జెఎన్‌వి గోపాలన్, రవి,కేతా గోపాలన్, డీఎన్‌వీడీ ప్రసాద్, పి.కిషోర్, రామ కృష్ణ, కె.పెద్దిరాజు, కళ్యాణి, వర్మ, ఆర్.లింగరా జు పాల్గొన్నారు.

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	2కంట్రీస్
లక్ష్మీనారాయణ-1	హలో
లక్ష్మీనారాయణ-2	జుమాన్‌జీ
శేషమహల్	ఒక్కక్షణం
చలపతి	మాతంగి
వెంకట్రామా	ఎంసీఏ
శ్రీపద్మజ	హలో

ఉండి
నియోజకవర్గం
ఉండి - కాళ్ల - పాలకోడేరు

నీరిచ్చాం.. రోడ్లేశాం.. ఇంకో పార్టీ అవసరమా..!

కాళ్ళ, జనవరి 5 : మారుమూల గ్రామమైన మేకలదిబ్బ గ్రామానికి తాగునీరు అందించేందుకు పైపులైన్‌లు, ఓహెచ్ఆర్ నిర్మించాం. అభివృద్ధి చేశాం గ్రామస్తులకు ఇంకో పార్టీ అవసరమా అని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. శుక్రవారం నిర్వహించిన జన్మ భూమిలో భాగంగా శిథిలావస్థకు చేరిన ఓహెచ్ఆర్‌ను పరిశీలించారు. ప్రజలకు పూర్తిస్థాయిలో నీరందించాలని సూచించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశాం.. ఇంకో పార్టీ అవసరమా అని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు.

సంక్షిప్తంగా

వేంకటేశ్వరస్వామికి రూ.51,116 విరాళం

ద్వారకాతిరుమల, జనవరి 5 : దాతల విరాళాలతో స్వామివారిని దర్శించుకునే మరింత మంది భక్తులకు ఉచిత అన్నదాన ప్రసాదం అందచేయవచ్చునని దేవస్థానం కార్య నిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు అన్నారు. ఆకివీడుకు చెందిన దాట్ల లవకిషోర్ దాట్ల వెంకట సత్య నారాయణరాజు పేరున 51 వేల 116 రూపాయలను శ్రీస్వామివారి అన్నదాన ట్రస్టుకు శుక్రవారం విరాళంగా అందజేశారు. దాతలకు స్వామివారి అంతరాలయ దర్శనం, ఉచిత అన్నదాన ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో అన్నదాన సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై సమాచారం ఇవ్వాలి

ఆకివీడు, జనవరి 5 : అగ్ని ప్రమాదాలు జరిగినపుడు ఆందోళన చెందకుండా నివారణ మార్గాలు చేపట్టి అగ్నిమాపకశాఖకు సమాచారం అందజేయాలని అగ్నిమాపక శాఖాధికారి ఆలీబేగ్ అన్నారు. శుక్రవారం స్థానిక లక్ష్మీ హాస్పటల్‌లోని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన ప్రజానీకానికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. మంటలు అంటుకుంటే ఏ విధంగా ఆర్పాలో చేసి చూపించారు. కార్యక్రమంలో ఆస్పత్రి నిర్వాహకులు వైద్యులు నవీన్, కవిత, అగ్నిమాపక సిబ్బంది ఉన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నాం

కాళ్ళ, జనవరి 5 : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎక్కువ నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. మేకలదిబ్బలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో 160మీటర్ల పొడవునా నిర్మించిన సిమెంట్ రోడ్డును శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. రూ.7.50లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.


అంగన్‌వాడీ భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సినిమాలు

ఆకివీడు :	
విజయ ఏసీ	ఎంసీఏ
విజయ మిని ఏసీ	హలో
వెంకటలక్ష్మి	ఒక్క క్షణం
సంగీత	జూలియట్ ఇడియట్
శ్రీవెంకట గంగారత్నం	---

నూరు శాతం సాధనే లక్ష్యంగా..



కాళ్ళ, జనవరి 3 : పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయి. విద్యార్థి అందమైన భవితకు తొలిమెట్టు పదో తరగతే. ఈ నేపథ్యంలో అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులు పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించారు. మార్చి 15 నుంచి పరీక్షలు ప్రారంభం కానుండడంతో విద్యార్థులంతా చదువులో నిమగ్నమయ్యారు. ఇందుకు ఉపాధ్యాయులు పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వివిధ బృందాలుగా విభజించి విద్యార్థులను చదివిస్తున్నారు. నిరంతర సమగ్ర మూల్యాంకన విధానంలో ఇప్పటి వరకు ఉపాధ్యాయులు చేసిన బోధనలతో సత్ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. ఉత్తమ ఫలితాల సాధనకు తమ వంతు కృషి చేస్తున్నట్టు ఉపాధ్యాయులు చెబుతున్నారు. కాళ్ళ మండలంలో 9 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, రెండు ప్రైవేట్ పాఠశాలల నుంచి సుమారు 1000మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. విద్యార్థులు నేర్చుకున్న పాఠాలను గ్రూపుల వారీగా సబ్జెక్టులను బోధించడం వల్ల ఎంతో ప్రయోజనం కలగనుంది. పది మంది విద్యార్థులు ఒక బృందంగా ఏర్పడి ఒక సబ్జెక్టుపై ప్రశ్నలు, సమాధానాలు రూపొందించేలా తర్ఫీదు ఇస్తున్నారు. నూరు శాతం ఉత్తీర్ణత కోసం ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.

సబ్జెక్టుల వారీగా చదివిస్తున్నాం



- ఎంవి త్రినాథ్, హెచ్‌ఎం, జువ్వలపాలెం హైస్కూల్

నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేస్తున్నాం. ప్రతీ రోజూ ఉదయం ఒక పరీక్ష సబ్జెక్టుపై పరీక్ష నిర్వహిస్తున్నాం. మధ్యాహ్నం మరో సబ్జెక్టు పై విద్యార్థులతో ప్రిపరేషన్ చేయిస్తున్నాం. విద్యార్థులను ఏ, బి, సి గ్రూపులుగా విభజించాం. 10/10గ్రేడ్‌పాయింట్లు సాధించేలా తర్ఫీదు ఇస్తున్నాం. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాం.

సమష్టిగా నూరు శాతం లక్ష్యం సాధిస్తాం..



- దండు సీతారామరాజు, ఎంఈవో, కాళ్ళ

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణతతో పాటు 10 జీపీఏ సాధించేలా అవసరమైన ప్రణాళికతో పని చేస్తున్నాం. గతేడాది ఫలితాల్లో బాగా వెనుకబడిన పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సాధించాం. కీలక సమయాన్ని సద్వినియోగం చేసుకుని సమష్టిగా పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించేలా ప్రధానోపాధ్యాయులకు సూచనలు చేశాం.

ఆదర్శ నియోజకవర్గంగా 'ఉండి'

» ముఖ్యమంత్రి చంద్రబాబే స్ఫూర్తి
» 'జన్మభూమి'లో ఎమ్మెల్యే శివ

ఉండి, కాళ్ళ, పాలకోడేరు, జనవరి 4 : ముఖ్యమంత్రి చంద్రబాబును స్ఫూర్తిగా తీసుకుని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. గురువారం కోలమూరు, పాములపర్రు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరిగాయి. సర్పంచ్‌లు నేతల మార్టిన్, నక్కా కేశవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలను ప్రముఖులు, దాతలు దత్తత తీసుకుని అభివృద్ధి పరుస్తున్నారన్నారు. గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దడమేతన ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించి వారి సంక్షేమానికి బాటలు వేస్తున్నట్టు తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వున్నా తన వద్దకు తీసుకుని వస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు కూనపరాజు రాంబాబురాజు, కేశన యాదగిరి, ఎంపీటీసీలు అలమూరి భాస్కరరావు, వర్రే పైడియ్య, ఉండి నీటి సంఘం అధ్యక్షుడు కమటి నరేంద్రబాబు, ఏఎంసీ చైర్మన్ సాంబశివరాజు, బీజేపీ మండలాధ్యక్షుడు సుబాష్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

కాళ్ళ మండలంలో.. పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు జన్మభూమి కార్యక్రమం ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. మేకలదిబ్బ, ఎల్ఎన్ పురం గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు అందిస్తున్నామన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. కొత్తరేషన్ కార్డులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. సర్పంచ్‌లు కొలుకులూరి ధర్మరాజు, తంపాకుల వెంకటేశ్వరరావు, ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు గేదెల జాన్, మండల ప్రత్యేకాధికారి కె.రమేష్, డీసీ చైర్మన్ తోట పణి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పాలకోడేరు మండలంలో.. గరగపర్రు గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. శుక్రవారం గరగపర్రులో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కష్టాలనెరిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అందుకే జనాల సమస్యలను తెలుసుకునేందుకు మీ ముందుకు వచ్చామన్నారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు తెలిపినా, ఆ ఇబ్బందులను పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా గర్భిణులను ఎమ్మెల్యే సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉన్నమట్ల ఎలిజిబెత్, యిందుకూరి బలరామకృష్ణంరాజు, ఎంపీపీ కునాధరాజు కృష్ణకుమారి, జడ్పీటీసీ నేతల బేబి, టీడీపీ మండలాధ్యక్షుడు కొత్తపల్లి గోపాలకృష్ణంరాజు పాల్గొన్నారు.


కోలమూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట : శివ



విద్యా వికాసం బ్రోచర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శివ

రాజులపేట (ఆకివీడు రూరల్), జనవరి 5 : విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే శివ అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆకివీడు మండలం రాజులపేట, చినిమిల్లిపాడు గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. విద్యావికాసం కార్యక్రమంపై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మౌలిక వసతులు కల్పిస్తూ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. బాలికల్లో ఆత్మ విశ్వాసం నింపడానికి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇప్పిస్తున్నదన్నారు. మధ్యలో బడి మానివేసిన ఆడపిల్లల కోసం కస్తూర్బా గాంధీ విద్యాలయాలను ఏర్పాటు చేసిందని ఆయన వివరించారు. పంత రోడ్ల నిర్మాణానికి ఆకివీడు మార్కెట్ యార్డు, నీటి పారుదల శాఖ, మత్స్య శాఖల నుంచి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి రామవర ప్రసాద్, మండల ప్రత్యేకాధికారి ఆదిశేషు, సర్పంచ్ పెన్మెత్స లలిత, తదితరులు పాల్గొన్నారు.

కోడి పందాలు నిర్వహిస్తే చర్యలు తప్పవ్ : తహసీల్దార్

పాలకోడేరు, జనవరి 5 : హైకోర్టు ఆదేశాలను ధిక్కరించి కోడి పందేలను నిర్వహిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ గంజి రత్నమణి, పాలకోడేరు ఎస్ఐ వెంకటేశ్వరరావు అన్నారు. పాలకోడేరు మండలంలో గతంలో కోడిపందేలు నిర్వహించే స్థావరాలను తహసీల్దార్, ఎస్ఐలు శుక్రవారం పరిశీలించారు. కోర్టు ఆదేశాల ప్రకారం ఎటువంటి జూదాలు, కోడిపందేలు నిర్వహించకూడదన్న నిబంధన ఉన్న నేపథ్యంలో దాన్ని ఎవరు ఉల్లంఘించినా చర్యలు తప్పవన్నారు. అలాగే గతంలో కోడి పందేలు నిర్వహించిన వారికి, కోళ్ళకు కత్తులు కట్టిన వారికి నోటీసులు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాల్లో కత్తులు కట్టేవారు, కోడి పందేలు నిర్వహించే వారిపై ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఈ సంక్రాంతి నేపథ్యంలో ఎవరూ జూదాలు, కోడిపందేల వైపు వెళ్ళకుండా క్రీడల వైపు వెళ్ళే విధంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్ఐ కుమార్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.


మోగల్లులో కోడి పందాల స్థావరాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ రత్నమణి, ఎస్ఐ వెంకటేశ్వరరావు

ఉంగుటూరు నియోజకవర్గం

సృజనాత్మకత పెంచే బోధనోపకరణాలు

నిడమర్రు, జనవరి 5: బోధనోపకరణాల తయారీ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని సర్పంచ్ ఉదయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం నిడమర్రు ఉన్నత పాఠశాలలో బోధనోపకరణాల ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన రైల్వే బ్రిడ్జి, ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ ఆకట్టుకున్నాయి.



సంక్షిప్తంగా

నేడు ఉచిత వైద్య శిబిరం

ఉంగుటూరు, జనవరి 5: ఉంగుటూరు మండలం కైకరంలో శనివారం విజయవాడ కామినేని ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత గుండెనిర్ధారణ మరియు మోకాళ్ళ నొప్పుల శిబిరాలు నిర్వహించనున్నట్లు పిఎంపీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కె. శ్రీనివాస్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉత్సాహంగా ఆటల పోటీలు

నిడమర్రు, జనవరి 5: మండలంలో ఏడు ఉన్నత పాఠశాలలు, 36 ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం ఆటల పోటీలు నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ ఆదేశానుసారం సంక్రాంతి, జన్మభూమి కార్యక్రమాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో సాంస్కృతిక, ఆటల పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్. గోవర్ధనరావు, మద్దా వెంకటరత్నం, అడబాల అప్పారావు, వై రమేష్, ఎన్.జయప్రకాష్, కృష్ణమోహన్, పి.బసవరాజు, యం.పాండురంగా రావు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని సందర్శించిన జేడీ

భీమడోలు, జనవరి 5: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆగడాలలంకలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ జేడీ ఉమాదేవి సందర్శించారు. ఆగడాలలంక గ్రామంలో గర్భవతుల వివరాలు, సంబంధిత రికార్డులను ఉమాదేవి పరిశీలించారు. అలాగే గర్భిణులు ఆరోగ్యపరంగా తీసుకో వాల్సిన జాగ్రత్తలను వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను ఉమాదేవి పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యులు అనూష, రాంబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. శిబిరంలో 115 మందికి వైద్యసేవలు అందించి 19 మందికి కళ్ళజోళ్ళ కు సిఫార్సు చేశారు.

కోడి పందాలు నిర్వహిస్తే చర్యలు

ఉంగుటూరు, జనవరి 5: రెవెన్యూ, పోలీసు అధికారులు బరుల వద్ద పహరా నిర్వహిస్తున్నారు. శుక్రవారం వెల్లమిల్లిలో కోడిపందాల బరులను పరిశీలించి సంబంధిత స్థల యజమానులకు కబురు పంపించారు. పందాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు ఎప్పకటిప్పుడు తమకు సమాచారం ఇవ్వాలన్నారు.

సినిమాలు

గణపవరం :

మహాలక్ష్మి	సప్తగిరి ఎల్ఎల్‌బీ
కుమారి	ఒక్క క్షణం

భీమడోలు :

శ్రీనివాస	ఎంసీఏ







పింఛన్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే గన్ని... ఆంధ్రజ్యోతి దినపత్రికను చదువుతున్న ఎమ్మెల్యే, కలెక్టర్... విద్యార్థిని లలితారాణి నృత్య ప్రదర్శన

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

- కలెక్టర్ కాటంనేని భాస్కర్
- 'ఆంధ్రజ్యోతి' కథనం పరిశీలన
- గణపవరం జన్మభూమికి హాజరు

గణపవరం, జనవరి 5: ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమం అధికారులు 'ఊరించి ఉసూరుమనిపించారు' శీర్షికన ఆంధ్రజ్యోతిలో శుక్రవారం ప్రచురితమైన కథనాన్ని ఉంగుటూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు కలెక్టర్ కాటంనేని భాస్కర్‌కు చూపించారు. శుక్రవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ప్రారంభంలో కలెక్టర్ వేదిక పైకి రావడంతో ఎమ్మెల్యే గన్ని రేషన్‌కార్డుల్లో కోతపై 'ఆంధ్రజ్యోతి' కథనాన్ని కలెక్టర్ భాస్కర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్‌కార్డులు మంజూరు చేస్తామన్నారు. అర్హులెవరైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే కార్డులు అందిస్తామన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

కొలువైతివా రంగసాయి అంటూ.... బీటెక్ విద్యార్థిని లలితారాణి చేసిన నృత్యం కలెక్టర్ సహా అందరినీ ఆకట్టుకుంది. శుక్రవారం గణపవరంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాల, లలితరాణి చేసిన కూచిపూడి నృత్యం సభను రంజింపజేశాయి. ఫైర్‌తో చేసిన నృత్యాలు అలరించాయి. అరగంటపైన జరిగిన ఈ నాట్యానికి కలెక్టర్ కాటంనేని భాస్కర్, ఎమ్మెల్యే గన్నివీరాంజనేయులు లలితారాణిని పూలమొక్కతో సత్కరించారు. తహసీల్దార్ మధుసూదనరావు లలితారాణికి జ్ఞాపిక అందించారు.

పలు గ్రామాల్లో...

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. శుక్రవారం గణపవరం మండలంలోని వెంకట్రాజుపురం, డి. కుముదవల్లి, గణపవరంలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికి రేషన్‌కార్డులు, పింఛన్లు, రుణాలు అందిస్తున్నామన్నారు. ఆయా గ్రామాల్లో పలు సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ, జడ్పీటీసీ పెద్దిరాజు, టీడీపీ రాష్ట్ర సీనియర్ నాయకులు నాయుడు రామచంద్రరావు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నంద్యాల మదన్ మోహన్ లచ్చిరాజు, జిల్లా నీటి సంఘం సభ్యుడు దండు రాము, మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు ఇంటూరి చంద్రమోహన్ రావు, పట్టణాధ్యక్షుడు ఎల్‌కె శ్రీనివాసరాజు, తహసీల్దార్ మధుసూధనరావు, ఎంపీడీవో జి.పద్మ, వ్యవసాయఅధికారి పార్థసారథి పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరందిస్తాం

నిడమర్రు, జనవరి 5: రబీలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. శుక్రవారం సిద్ధాపురం, ఎనికేపల్లి గ్రామాల్లో జన్మభూమి సమావేశాలు సర్పంచ్ నౌడు జానకి లక్ష్మి, వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. సిద్ధాపురంలో జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు అందించిన ఏకైక గ్రామం సిద్ధాపురం అన్నారు. కార్యక్రమంలో రైతులు కొల్లేరు ఆయకట్టు పొలానికి సిద్ధాపురం ఆయకట్టుకు సాగునీరు విషయమై ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యేకి తెలపగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానన్నారు. సిద్ధాపురం జన్మభూమిలో రేషన్ కార్డులు, పింఛన్లు, స్కాలర్‌షిప్, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు అందించారు. విద్యావికాసంపై ఎంఈవో వంగపండు నరసింహమూర్తి వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల మాణిక్యాలరావు, జడ్పీటీసీ దివాకరరావు, వైస్ ఎంపీపీ తమ్మినీడినక్షత్రం, ఎంపీడీవో దామోదరరావు, తహసీల్దార్ సుందరరాజు, ఈవోఆర్డీ విజయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

భూగర్భ డ్రెయినేజీ నిర్మాణానికి శంకుస్థాపన

ఉంగుటూరు, జనవరి 5: ఉంగుటూరు మండలం పెద్దవెల్లమిల్లి గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే గన్ని శంకుస్థాపన చేశారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.



దుద్దేపూడి గ్రామంలో సీమంతాలు చేస్తున్న ఎమ్మెల్యే గన్ని

కొల్లేటి ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం

భీమడోలు, జనవరి 5: కొల్లేరు ప్రాంత ప్రజల కష్టాలను ప్రభుత్వం త్వరలో తీర్చనున్నదని ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. మండలంలోని ఆగడాలలంక, దుద్దేపూడి గ్రామాల్లో జరిగిన జన్మ భూమి- మా ఊరు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి జన్మభూమి సభలు వేదికలుగా నిలుస్తున్నాయన్నారు. సమస్యలపై జన్మభూమిలో దరఖాస్తులు చేసుకోవాలని ఆగడాలలంక ఛానల్, ప్రధాన రహదారి సమస్యను త్వరలో పరిష్కారం చూపుతామని ఇందుకు నిధులు కూడా మంజూరు అయ్యాయన్నారు. కొత్తగా మంజూరైన రేషన్, పింఛను, ఎన్ఎఫ్‌బిఎస్ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులతోపాటు సర్పంచ్‌లు యోహోషా, ఎంపీపీ రామతులసమ్మ, ప్రత్యే కాధికారి శ్రీనివాస్, తహసీల్దార్ గంగరాజు, ఎంపీడీవో విజయలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం ఆత్మగౌరవ దీక్ష ర్యాలీ నిర్వహించిన అధికారులు గ్రామంలో మొక్కలను నాటారు.

నూరు శాతం ఫలితాలు సాధించాలి

నిడమర్రు, జనవరి 5: పదో తరగతి విద్యార్థులు చక్కగా చదివి నూరుశాతం ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే వీరాంజనేయులు ఆకాంక్షించారు. శుక్రవారం ఎనికేపల్లిలో విద్యాశాఖ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను ఆయన ఆవిష్కరించి విద్యార్థులకు పంపిణీ చేశారు. మండలంలోని 300 మంది పదో తరగతి విద్యార్థులకు సర్వశిక్షా అభియాన్ రూపొందించిన స్టడీమెటీరియల్‌ను ప్రతి విద్యార్థికి అందిస్తామని ఎంఈవో నరసింహమూర్తి అన్నారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యర్రంశెట్టిశేషగిరిరావు పాల్గొన్నారు.

దాతల సహకారంతో చేబ్రోలు అభివృద్ధి

ఉంగుటూరు, జనవరి 5: దాతల సహకారంతో చేబ్రోలు సాయిరాంపేట ఎంతో అభివృద్ధి చెందుతోందని సర్పంచ్ కరణం బుజ్జి అన్నారు. శుక్రవారం ఆ పాఠశాలకు చిట్టూరి సత్యనారాయణ రూ. 10 వేలు, జట్టు వెంకట్రావు(రాజమండ్రి) రూ. 10 వేల విరాళంతో పాఠశాలకు బెంచీలు అందించారు. అలాగే యెలిశెట్టి సూర్యచంద్ర రావు ఆర్థిక సహాయంతో పాఠశాల గోడలపై పాఠ్యాంశాల చిత్రీకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి, ఉప సర్పంచ్ యెలిశెట్టి పాపారావు, వార్డు సభ్యులు కోటేశ్వరరావు, అప్పిరెడ్డి అప్పలరాజు, కో ఆప్షన్‌సభ్యులు మహ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల స్థల దాత యెలిశెట్టి రవికిషోర్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, సహోపాధ్యాయులు శ్రీనివాసరావులు పాల్గొన్నారు.



బెంచీలు అందిస్తున్న దృశ్యం

ఆచంట
నియోజకవర్గం

ఆచంట - పెనుగొండ - పెనుమంత్ర - పోడూరు

వరసిద్ధి వినాయకుడికి అభిషేకాలు

పెనుగొండ, జనవరి 5: స్వయంభూ సిద్ధాంతం వరసిద్ధి వినాయకుడికి సంకష్టహర చతుర్థి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు.ఆలయంలో నక్కా గణపతి, గంగాభవాని దంపతులు పాలాభిషేకం, మహన్యాసపూర్వక ఏకవార రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాపిశెట్టి లక్ష్మీనారాయణ దంపతులు, సాధనాల రమేష్ దంపతులు, గంద్రోతు సత్తిబాబు దంపతులు, ఆలయ ఈవో చిట్టూడి నాగమునేశ్వరరావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

పెనుగొండ, జనవరి 5: జనవరి 28 నుంచి 30 వరకూ నిర్వహించే పల్స్ పోలియోను విజయవంతం చేయడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని సిద్ధాంతం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కేతా సత్యనారాయణ కోరారు. సిద్ధాంతం పీహెచ్‌సీ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అపుడే పుట్టిన శిశువుల నుంచి అయిదేళ్లలోపు చిన్నారుల వరకూ ప్రతి ఒక్కరినీ గుర్తించి నూరుశాతం వాక్సిన్ వేయించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి జి. మాలకొండయ్య, ఎస్‌వీ రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

వడలిలో ముగ్గుల పోటీలు

పెనుగొండ, జనవరి 5:జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా వడలిలో జిల్లా పరిషత్‌హైస్కూలు ఆవరణలో ముగ్గులపోటీలు, కబడ్డీ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీతల మంజుల, విద్యాకమిటీ చైర్మన్, పంచాయితీ ఉపసర్పంచ్ సాయిబాబా, రెవెన్యూ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శి సత్తి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేలు వద్దు

పెనుగొండ, జనవరి 5:సంక్రాంతి వేడకలు ఆటపాటలతో, ఆటల పోటీలతో ఆరోగ్యకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని, కోడి పందేలు జూదాల జోలికి వెళ్లకూడదని పెనుగొండ సర్పంచ్ యాదాల ఆశాజ్యోతి కోరారు. పెనుగొండ పంచాయితీ కార్యాలయం వద్ద కోడి పందేలు వద్దని అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ బొడ్డు శ్రీనివాసరావు మాట్లాడుతూ చట్ట ప్రకారం కోడి పందేలు వేయకూడదని వివరించారు. ఎస్సై బీవై కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కోడిపందేలు వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంఈవో మిరియాల కృష్ణారావు, గ్రామకార్యదర్శి సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు యూత్ ఫెస్టివల్

పెనుగొండ, జనవరి 5:ఎన్ఎస్ఎస్ జోనల్ యూత్‌ఫెస్టివల్‌ను పెనుగొండ ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్‌రాజు డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహిస్తున్నట్లు ఎన్ఎస్ఎస్ అధికారి కేవీ సురేష్‌బాబు తెలిపారు. తణుకు, పాలకొల్లు, నర్సాపురం, పెనుగొండ పరిధిలోని కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ యూత్ ఫెస్టివల్‌లో పాల్గొంటారన్నారు.

వాయిదా పడిన జన్మభూమి

పెనుగొండ, జనవరి 5:

పెనుగొండ మండలంలో దేవ, తదితర గ్రామాల్లో శుక్రవారం జరగాల్సిన జన్మభూమి- మాఊరులో మంత్రి పితాని సత్యనారాయణ కార్యక్రమం వాయిదా పడింది. మంత్రి మరలా ఎపుడు పాల్గొనేది తెలియజేస్తామని ఎంపీడీవో డీవీఎస్ పద్మిని తెలిపారు.

జిన్నూరులో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం

- హాజరైన పలువురు ప్రముఖులు
- భారీ మోటార్ సైకిల్ ర్యాలీ

పోడూరు, జనవరి 5: జిల్లాలోని పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ తొలుత పోడూరు మండలం జిన్నూరు గ్రామం చేరుకున్నారు. స్థానిక సీనియర్ టీడీపీ నాయకుడు భూపతిరాజు సత్యనారాయణరాజు పెట్రోల్‌బంకు వద్ద లోకేష్‌కు ఎమ్మెల్యేలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. జిన్నూరు సర్పంచ్ దాసరి మిస్సమ్మ, డీసీసీబీ డైరెక్టర్ దేవళ్ల ప్రసాదు, భూపతిరాజు సత్యనారాయణరాజు తదితరులు లోకేష్‌కు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జిన్నూరు గ్రామంలో భారీ కటౌట్లు, పార్టీ జెండాలు,



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

తోరణాలతో అలంకరించారు. జిన్నూరు లో డీసీసీబీ డైరెక్టర్ దేవళ్ల ప్రసాద్ ఇంటిదగ్గర అల్పాహారం తీసుకుని బయలుదేరారు. భూపతిరాజు సత్యనారాయణరాజు పుష్పగుచ్చం అందజేసి లోకేష్‌కు స్వాగతం పలికారు.ఆయన వెంట ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, ఎమ్మెల్యేలు నిమ్మల రామానాయుడు, ఆరిమిల్లి రాధాకృష్ణ, బండారు మాధవనాయుడు, డీసీసీబీ చైర్మన్ ముత్యాల రత్నం, జడ్పీటీసీ నాగేశ్వరరావు,సూర్యనారాయ ణరాజు, రామభద్రరాజు, దొంగ సూర్యప్రసాద్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

ఆచంట, జనవరి 5: విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీటవేసి విద్యార్థుల అభివృద్ధికి కృషిచేస్తోందని ఎంపీపీ మేకా పద్మకుమారి, సర్పంచ్ బీరా తిరుపతమ్మ అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా 4వ రోజు శుక్రవారం విద్య, వికాసం కార్యక్రమాలు జరిగాయి. స్థానిక ఎంవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటీలు, వ్యాసరచన, వక్తృత్వం పోటీలు జరిగాయి. ఈ పోటీలను ఎంపీపీ, సర్పంచ్‌లు తిలకించారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎంపీపీ, సర్పంచ్ బహుమతులు అందజేశారు. అలాగే విద్యపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి శ్రీనివాసరావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొ



ఆచంటలో ముగ్గుల పోటీలు తిలకిస్తున్న ఎంపీపీ పద్మకుమారి, సర్పంచ్ తిరుపతమ్మ

న్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్న పాఠశాలలో పలు పోటీలు జరిగాయి. మండలంలోని అన్ని పాఠశాలలో విద్యా, వికాశం కార్యక్రమాలుపై ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోడిపందాల నిర్వహణకు ఈసారి అడ్డుకట్ట పడేనా..?

ఆచంట, జనవరి 5: మరో వారం రోజుల్లో సంక్రాంతి పం డుగ వచ్చేస్తోంది. సంక్రాంతి అంటేనే కోడి పందాలు, జూదం వంటివి జోరుగా సాగిపోవడం ప్రతి ఏటా చూసేదే..!గతంలో కోడి పందాలపై ఎన్ని హెచ్చరికలు జారీచేసినా చివరకు పండుగ రోజు వచ్చే సరికి షరామాములే అన్న చందాన నిర్వాహకులు యథేచ్ఛగా కోడి పందేలు, గుండాటలు నిర్వహిం చేవారు. అయితే ఈ సంవత్సరం సంక్రాంతికి కోడి పందాలు నిర్వ హిస్తే కఠిన చర్యలు తప్పవని హైకోర్టు ఉత్తర్వ్యులు జారీ చే యడంతో నిర్వాహకుల్లో పూర్తి నిరాశ మొదలైంది. కొంత మంది కోడి పందాలు, గుండాటలు లేకపోతే ఏ పండుగైనా ఒక్కటే నని పెదవి విరుస్తున్నారు.ఈ ఏడాది పందాల నిర్వహణ కష్టమేనని నిర్వాహకులు చెబుతున్నారు.

పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు : తహసీల్దార్

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలో ఏ గ్రామంలోనైనా సరే కోడి పందాలు, బెట్టింగ్‌లు నిర్వహిస్తే హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసీల్దార్ కె రాజేంద్రప్రసాద్ తెలిపారు. మండలంలో కోడి పందాలు జరగకుండా ఉండేందుకుగాను గ్రామ స్థాయి మోనటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కమిటీల్లో వీఆర్ఓ, పంచాయితీ సెక్రటరీ, వీఆర్ఏలు ఉండి ఆయా గ్రామాల్లో నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా ఏర్పాట్లు చేస్తే స్థానిక పోలీసు స్టేషన్‌కు తెలియజేయాల్సి ఉంటుందని తహసీల్దార్ సూచించారు. ఏ గ్రామంలోనైనా కోడి పందా లు, బెట్టింగ్‌లు నిర్వహిస్తే గ్రామస్థాయి అధి కారులుతోపాటు సర్పంచ్‌లు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. వీటిపై గ్రా మాల్లో 144సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు విధించిన విషయం అందరికీ తెలియపరచాలన్నారు. కోడి పందాలు జరగకుండా ఉండేందుకుగాను గ్రామాల్లో టాంటాంల ద్వారా ప్రచారం చేస్తున్నామన్నారు.

పండితవిల్లూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పోడూరు, జనవరి 5: మండలంలోని పండితవిల్లూరులో శుక్రవారం సాయంత్రం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్ విశ్వనాథపల్లి శాస్త్రి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీస్తు సందేశం ఇచ్చారు. చిన్నారులు నృత్యప్రదర్శనలు నిర్వహించారు. ముందుగా పాస్టర్లు కేక్‌కట్ చేసి క్యారల్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ముప్పిడి జాషువా పాల్, గుత్తుల సాల్మన్ దొర, థామస్, శామ్యూల్‌రాజ్, సూర్యప్రకాష్, సైమన్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



కొమ్ముచిక్కాలలో గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న ఎంపీపీ గుంటూరి వాణి

సమస్యలు పరిష్కారమైతేనే జన్మభూమికి విలువ

- ఎంపీపీ గుంటూరి వాణి

పోడూరు, జనవరి 5: జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజలు నుంచి వచ్చిన అర్జీలు ఫిర్యాదులు, సమస్యలు పరిష్కారమైతేనే ఈ సభలకు విలువ ఉంటుందని పోడూరు ఎంపీపీ గుంటూరి వాణి అన్నారు. మండలంలోని కొమ్ముచిక్కాల గ్రామంలో శుక్రవారం జరిగిన మాఊరు జన్మభూమి కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజలు అనేక సమస్యలుపై అర్జీలు, దరఖాస్తులు చేసుకున్నారని వాటిలో కొన్ని మాత్రమే పరిష్కారం అయ్యాయన్నారు. పింఛన్లు కోసం, కార్పోరేషన్ రుణాలు కోసం, ఇళ్ల స్థలాల కోసం అర్జీలు పెట్టుకున్నా కొద్దిమందికి మాత్రమే సంక్షేమఫలాలు అందాయన్నారు. పూర్తిస్తాయిలో పరిష్కారం చేసేందుకు అధికారులు కృషిచేయాలన్నారు. సభకు సర్పంచ్ గూడూరి దుర్గాభవాని అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు. జన్మభూమి అధికారి ఆలీ అక్బర్, ఈవోపీఆర్డీ డి.వెంకటేశ్వరరావు, దేవాడ నాగరాజు, నడింపల్లి మురళీరాజు, కొసన అబ్బులు గ్రామప్రజలు పాల్గొన్నారు



మహిళలకు చీరలు అందజేస్తున్న చెల్లెం, ఏడీఈ శ్రీనివాసరావు

వల్లూరులో క్రిస్మస్ ఆరాధన.. మహిళలకు చీరల పంపిణీ

ఆచంట, జనవరి 5: లోక రక్షకుడు ఏసుక్రీస్తు అని.. ఈ భూమిమీద మానవాళిని రక్షించేందుకు మానవుడిగా వచ్చాడని ఆచంట ఏఎంసీ మాజీ చైర్మన్ చెల్లెం ఆనంద ప్రకాష్, పెనుగొండ ఎలక్ట్రికల్ ఏడీఈ శ్రీనివాసరావు అన్నారు. గురువారం రాత్రి వల్లూరు మాజీ సర్పంచ్ ఈనతిపూడి భాగ్యలక్ష్మి, వెంకట్రావు దంపతుల ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద క్రిస్మస్ ఆరాధన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చెల్లెం ఆనందప్రకాష్‌లు కేక్ కట్‌చేసి క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ రత్నరాజు, విజయబాబు క్రిస్మస్ సందేశాన్ని, ప్రత్యేక కీర్తనలు పాడి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

పెదకాపవరం (ఆకివీడు రూరల్), జనవరి 5 : పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉదిసే శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. శుక్రవారం పెదకాపవరం పీహెచ్‌సీలో అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈనెల 28న జరిగే పల్స్ పోలియోను విజయవంతం చేయాలని, కార్యక్రమంలో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. పలు అంశాలపై చర్చించారు. బొబ్బిలి బంగారయ్య, పాపోలు లీలాకుమారి, కూన నాగేశ్వరరావు, డాక్టరు కీర్తి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

హలో..హలో..

ఆకివీడు మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్ వి.నాగార్జునరెడ్డి -9491041467
ఎంపీడీవో శ్రీనాథ్ -9493742406
ఎస్ఐ ఎ.సుధాకర్‌రెడ్డి -9440796647
వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాసు -8886612981
ఆర్‌డబ్ల్యూఎస్ రమేష్‌రాజు -9100121250
పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరావు -9848474222
గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్.ఠాగూర్ -9391640887
ఎక్సైజ్ సీఐ జయరామ సతీష్-9440902440
విద్యుత్ ఏఈ పి.శ్రీనివాసరావు -9440812782
డ్రెయినేజీ ఏఈ పాపా -8143383252
ఇరిగేషన్ ఏఈ అవధానులు-9700055336
గృహ నిర్మాణ శాఖ ఏఈ గోపాలరాజు -7093930652
పశు సంవర్థక శాఖ ఏడీ కేవీ.సత్యనారాయణ -9989798754
ఎంఈవో ఎ.రవీంద్ర -9515159401
వైద్యాధికారిణి మాధవీకళ్యాణి -9989877475
ఆర్అండ్‌బీ ఏఈ వర్మ -9440818718
మత్స్య శాఖాధికారి మంగారావు -8328485480
ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి డి.లక్ష్మీసరస్వతి -9440814588
వెలుగు ఏపీఎం శ్రీనివాస్-9959442247
బీసీ బాలుర హాస్టల్ వార్డెన్ సురేష్ -9581611049
సబ్ రిజిస్ట్రార్ మోహనప్రసాద్ -9642088920
అగ్నిమాపక శాఖ -08816 252099
108 వాహనం -7420074836
పోస్టాఫీసు -08816 252822
రైల్వే ఎస్ఎస్ నందన్ -9701373622

ఆర్టీసీ సమాచారం..

ఆకివీడు నుంచి..

భీమవరానికు ఉదయం 6గంటల నుంచి రాత్రి 9గంటల వరకూ ప్రతీ 20 నిమిషాలకు ఎక్స్‌ప్రెస్-పల్లె వెలుగు బస్సులు కలవు.

ఏలూరుకు ఉదయం 5.45నుంచి రాత్రి 10 గంటల వరకూ ప్రతీ 30 నిమిషాలకు పల్లె వెలుగు-ఎక్స్‌ప్రెస్ బస్సులు కలవు.

బీహెచ్ఈఎల్ (హైదరాబాద్) సూపర్ లగ్జరీ ప్రతీ రోజూ రాత్రి 9.00, 10.00 గంటలకు..

భద్రాచలం ఎక్స్‌ప్రెస్ - ప్రతీ రోజూ ఉదయం 7.45, మధ్యాహ్నం 1.45కు..

విశాఖపట్నం సూపర్‌లగ్జరీ ప్రతీ రోజూ రాత్రి 8.40, 9.40నిలకు..

గుడివాడ - రామవరం పల్లెవెలుగు ఉదయం 11.15, సాయంత్రం 5.15కు

మచిలీపట్నం పల్లెవెలుగు ఉదయం 5.40, మధ్యాహ్నం 1.10ని.లకు

నాగాయలంక ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.40కు

తిరుపతి (ఇంద్ర) ఎక్స్‌ప్రెస్ రాత్రి 8.00కు

రాజమహేంద్రవరం (వయా పెదకాపవరం-గణపవరం-తాడేపల్లిగూడెం) 5.30, 7.30, మధ్యాహ్నం 4.00కు

భీమవరం బస్టాండ్ నెం.08816-239100

రిజర్వేషన్ ఎంక్వయిరీ నెం.9666089036

అల్లూరిని ఆదర్శంగా తీసుకోవాలి

» మొగల్లు 'జన్మభూమి' సభలో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



మొగల్లులో జన్మభూమి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

పాలకోడేరు, జనవరి 5 : అల్లూరి సీతారామరాజు స్వగ్రామమైన మొగల్లు గ్రామం రావడం ఎంతో ఆనందంగా వుందని, అటువంటి మహానుభావుడిని ఆదర్శంగా తీసుకుని ప్రతీఒక్కరూ ముందుకు వెళ్ళాలని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం మొగల్లులో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెళ్ళికానుకలు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇంట్లో ఉండే ప్రపంచాన్నంతా చూసే విధంగా రూ.149లకే ఫైబర్ గ్రిడ్ నెట్ కనెక్షన్ ఇస్తున్నామన్నారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్ఆర్ఈజీఎస్ నిధులను ఉపయోగించుకోవడంలో ముందంజలో ఉందన్నారు. ఈ ఏడాది రూ.7వేల కోట్లను వినియోగించుకోగా, వచ్చే ఏడాది మరో రూ.8 వేల కోట్లను ఉపయోగించుకునే విధంగా ప్రణాళికలు కూడా చేపట్టామన్నారు. విద్యతోనే మంచి ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రతీఒక్కరూ చదువుకోవాలన్నారు. ప్రభుత్వం కూడా అందుకు అనుగుణంగా విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు చేశామన్నారు. రాష్ట్రంలోనే ఉండి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే శివరామరాజు ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. దీనిలో భాగంగా మొగల్లులో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే శివరామరాజు మాట్లాడుతూ మొగల్లు గ్రామాన్ని ఆదర్శంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. ఇప్పటికే నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి పరిచానని, రానున్న రోజుల్లో ఎటువంటి సమస్య లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలకు రూ.కోటి 40లక్షల చెక్కును అందించారు. మొగల్లు పాఠశాల అభివృద్ధికి సహకరించిన సుబ్రహ్మణ్యంరాజునుు, రామకృష్ణంరాజులను ఎమ్మెల్యే శివరామరాజు, మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కునాధరాజు కృష్ణకుమారి, జడ్పీటీసీ నేతల బేబి, సర్పంచ్ చేబోలు సుస్మిత, మాజీ ఎంపీపీ పాలా వెంకటచలపతి, టీడీపీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి గోపాలకృష్ణంరాజు, నీటి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



బ్యాడ్మింటన్ పోటీల కరపత్రం విడుదల చేస్తున్న సభ్యులు

9 నుంచి ఆకివీడులో బ్యాడ్మింటన్ పోటీలు

ఆకివీడు, జనవరి 5 : యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా నైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయస్థాయిలో గుర్తింపు పొందాలని మాదివాడ బ్యాడ్మింటన్ లీగ్ సభ్యులు అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల 9,10,11,12 తేదీల్లో స్థానిక గాలిబ్ చెరువు సమీపంలో ఉన్న నందబాల గోడౌన్స్‌లో ఓపెన్ కేటగిరీ బ్యాడ్మింటన్ (డబుల్స్) పోటీలు నిర్వహిస్తున్నట్టు శుక్రవారం విలేకర్లకు తెలిపారు. కమిటీ సభ్యులు గంధం ఉమా, మోటుపల్లి సాయి అరవింద్ మాట్లాడుతూ పండుగ దినాల్లో యువత చెడు వ్యసనాలకు పోకుండా ప్రోత్సహించేందుకే ఎమ్మెల్యే శివ ప్రోత్సాహంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీల్లో విజేతలకు సహృదయ దాతల సహకారంతో ప్రథమ బహుమతి రూ.20వేలు, ద్వితీయం రూ.12వేలు, తృతీయం రూ.8వేలుఅందజేస్తామన్నారు. పోటీలకు ఎమ్మెల్యే శివ, ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి రామవర ప్రసాద్, సర్పంచ్ గొంట్లా గణపతి, డీసీసీబీ ముత్యాల రత్నం, రైస్‌మిల్లర్స్ జిల్లా ఉపాధ్యక్షుడు చుండూరి వెంకట్రావు, పారిశ్రామికవేత్త వానపల్లి బాబూరావు, తదితరులు హాజరవుతారన్నారు.

రూ.30లక్షలతో రహదారి మరమ్మతులు

సిద్ధాపురం (ఆకివీడు రూరల్), జనవరి 5 : సిద్ధాపురం ఆకివీడు రహదారికి రూ.30లక్షలతో మరమ్మతులు ప్రారంభించామని ఆర్అండ్‌బీ జేఈ వర్మ తెలిపారు. శుక్రవారం మరమ్మతులు ప్రారంభించామని, 4 కిలో మీటర్ల మేర పనులు చేస్తామని ఆయన తెలిపారు. సీసీ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామన్నారు.



సిద్ధాపురం రహదారికి మరమ్మతులు

ఆక్రమణలపై నోటీసులు

ఆకివీడు, జనవరి 5 : ఐదో కాంటూరు జిరాయితీ భూమిలో అక్రమ కట్టడాలు చేపట్టే వారికి ఫారెస్టు రేంజ్ అధికారిణి పి.విజయ్ నోటీసులు జారీ చేశారు. సిద్ధాపురం రోడ్డులోని ఐదో కాంటూరులోని జిరాయితీ భూమిలోని జేఎస్ఆర్ అనే వ్యక్తి 72 సెంట్లలో చేస్తున్న నిర్మాణాన్ని గురువారం ఫారెస్టు రేంజ్ మొబైల్ అధికారులు అడ్డుకుని డీఎఫ్‌వోకు నివేదిక అందశారు. డీఎఫ్‌వో ఆదేశాల మేరకు శుక్రవారం ఆయనకు నోటీసులు జారీ చేసి కేసు నమోదు చేశారు. భీమవరం కోర్టు సమన్లు కూడా పంపించినట్టు తెలిపారు. ఆమె వెంట ఎఫ్ఎస్‌వో టి.వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

విద్యా పథకాలపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సిద్ధాపురం (ఆకివీడు రూరల్), జనవరి 5 : విద్యాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సిద్ధాపురం జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెద్దిరాజు అన్నారు. జన్మభూమి కార్యక్రమంలోశుక్రవారం విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలను తెలియజేస్తూ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పలు పథకాలతో పాటు ఉచిత పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం అందజేస్తున్నదన్నారు. సైకిళ్లు, పౌష్టికాహారం అందజేస్తున్నదని తెలిపారు. ఎంపీపీ పాఠశాల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయురాలు బి.ప్రసన్నదుర్గ, జడ్పీ పాఠశాల ఉపాధ్యాయులు పిల్లా లక్ష్మణ్, భమిడిపాటి శ్రీనివాస్, బి.రత్నకుమార్, నాయుడు వెంకట సత్యనారాయణ ర్యాలీలో పాల్గొన్నారు.

ఆడ పిల్లలపై వివక్ష చూపొద్దు



రంగవల్లులు వేస్తున్న విద్యార్థులు

ఆకివీడు, జనవరి 5 : విద్యతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని జడ్పీటీసీ మన్నే లలితాదేవి అన్నారు. జన్మభూమి-మాఊరులో భాగంగా శుక్రవారం పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో విద్యవికాసం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నృత్యాలు, వేషధారణలు, రంగవల్లులు నిర్వహించారు. లలితాదేవి, టీడీపీ పట్టణాధ్యక్షుడు బొల్లా వెంకట్రావు మాట్లాడుతూ ఆడపిల్లలు అనే వ్యత్యాసం లేకుండా ఉన్నత చదువులు చదివించినట్లయితే వారు అన్ని రంగాల్లో ముందుంటారన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమే కాకుండా తల్లీ బిడ్డలకు ప్రమాదమన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని మౌళిక వసతులు కల్పిస్తుందని దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఠాగూర్, నిర్వాహక ఉపాధ్యాయుడు కొండల్, బోర్డు సభ్యులు అడపా అబ్బులు, సాయమ్మ, అల్లు సాంబ, ప్రధానోపాధ్యాయురాళ్ళు ఉపాధ్యాయులు ఉన్నారు.

పీఎం ఆవాస్ యోజనకు దరఖాస్తు చేసుకోండి

» బీజేపీ నేత నేరెళ్ల పెదబాబు

ఆకివీడు, జనవరి 5 : ఇళ్ళు నిర్మాణం చేసుకునే వారు ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని బీజేపీ అధికార ప్రతినిధి, రైల్వే బోర్డు సభ్యుడు నేరెళ్ళ పెదబాబు సూచించారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం జన్మభూమిలో దరఖాస్తులు చేసుకునే వారికి నరేంద్ర మోదీ గోకరాజు గంగరాజు సేవా సమితి ద్వారా ఉచితంగా ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ సంబంధిత దరఖాస్తులను ఉచితంగా పూర్తి చేస్తారన్నారు. అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిద్ధాపురం వెళ్ళే రైల్వేగేటు అవతల సిద్ధాపురం రోడ్డులోని నేరెళ్ళ రాంబ్రహ్మం కాంప్లెక్స్‌లో దరఖాస్తులు ఉచితంగా పూర్తి చేస్తారన్నారు.

CITY
భీమవరం
సిటీ స్పెషల్
భీమవరం - టౌన్ - రూరల్ - ఎడ్యుకేషన్ - క్రైం - అర్బన్

ఆ క్లిప్‌లు చూసి ముక్కున వేలేసుకుంటున్నారు..!

భీమవరంక్రైం, జనవరి5 : ఎవరి మొబైల్‌లోని వాట్సప్, ఫేస్‌బుక్‌ల్లో చూసినా గజల్ శ్రీనివాస్ అశ్లీల వీడియోలు దర్శనమిస్తున్నాయి. ఇటీవల ఒక బాధితురాలు గజల్ శ్రీనివాస్ వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అరెస్ట్ చేసిన సంఘటన తెలిసిందే. బాధితురాలు పోలీసులకు అందించిన వీడియోలు హల్‌చల్ చేస్తున్నాయి.ఆ వీడియోలు చూసిన వారంతా ముక్కున వేలేసుకుంటున్నారు. సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో, స్వచ్ఛభారత్ కార్యక్రమాల్లోను ఎంతో పేరు సంపాదించిన గజల్ శ్రీనివాస్ ఇలాంటి వ్యక్తా అని ఆశ్చరం వ్యక్తం చేస్తున్నారు.



పరిణయ ఎగ్జిబిషన్‌ను సందర్శిస్తున్న మహిళలు

ఇటీవల దోమలు బాగా పెరిగిపోయాయి. ఎక్కడ చూసినా దోమలు రెచ్చిపోతూ ఉండటంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. సాయంత్రం 6 గంటలు దాటితే చాలు దోమలు రక్తం తోడేస్తున్నాయ్. ఇళ్ళల్లోకి చొరబడి చిన్నా పెద్దా తేడా లేకుండా సూదుల్లా పోడుస్తున్నాయి. పడుకునే సమయాల్లో దోమతెరలను పెట్టి దోమలు కాటు వేయకుండా కాపాడుకుంటున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో రోగులు, వారి కోసం వచ్చిన బంధువులు నానా అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు సైకిల్‌పై ఒక చిన్నమిషన్‌తో ఫాగింగ్ చేస్తూ సరిపెడుతున్నారు. ఆ కాసేపు మాత్రం దోమలు కాటు వెయ్యకపోయినా వారు వెళ్ళిన కొంతసేపటికి మళ్ళీ దోమలు రెచ్చిపోతున్నాయి. **- భీమవరం క్రైం**





రక్తం తోడేస్తున్నాయ్

దోమలతో బెంబేలెత్తిపోతున్న ప్రజలు

మస్కిటో కాయిల్స్, ఆలౌట్, గుడ్‌నైట్‌లకు గిరాకీ

దోమల బారిన పడకుండా మస్కిటో కాయిల్స్, ఆలౌట్, గుడ్‌నైట్ వంటివి వాడుతూ దోమల నుంచి రక్షణ కల్పించుకుంటున్నారు. అయితే ఇటీవల వాటికి డిమాండ్ పెరగడంతో భారీగా రేట్లు పెంచేశారు. సాధారణ సామాన్య ప్రజలు అవి కొనుక్కో లేక దోమల నుంచి ఇబ్బందులు పడలేక అనేక అవస్థలు పడవలసిన పరిస్థితి ఏర్పడింది. అయితే కొన్ని దోమలు కాటు వేయడం వల్ల అనేక రకాల వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని వైద్యులు పేర్కొంటున్నారు. డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా, తదితర వ్యాధులు దోమ కాటు వల్ల వ్యాప్తి చెందుతాయని దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.



దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

డాక్టర్ వీరాస్వామి, భీమవరం ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్



ఇటీవల దోమలు అన్ని ప్రాంతాల్లో ఎక్కువగా వ్యాప్తి చెందాయి. దోమ కుడితే అనేక రకాల వ్యాధులు వ్యాపించి ప్రజలకు అనేక రకాల ఇబ్బందులు వస్తున్నాయి. కొన్ని దోమలు కాటు వేయడం వల్ల రక్తంలో ఉన్న కణాల సంఖ్య తగ్గి పరిస్థితి విషమించే స్థాయికి చేరుతుంటుంది. మళ్ళీ కణాలు ఎక్కువగా ఉన్న రక్తాన్ని సేకరించి ఆ రోగులకు ఎక్కిస్తేనే రోగుల పరిస్థితి కుదుట పడుతుంది. అందుకోసం ప్రతీఒక్కరూ దోమల నుంచి రక్షణ కల్పించుకుని దోమలు కాటు వేయకుండా చూసుకోవాలి. ఎటువంటి జ్వరం వచ్చినా తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలి. వైద్యులు పరీక్షలు అనంతరం అవసరమైతే రక్తపరీక్షలు నిర్వహించి తగిన వైద్యం అందించడానికి ఉపయోగపడుతుంది.

పరిణయ ఎగ్జిబిషన్ ప్రారంభం

భీమవరం టౌన్, జనవరి 5 : జువ్వలపాలెం రోడ్డులోని ఆనంద ఫంక్షన్ హాలులో పరిణయ ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. మూడు రోజుల పాటు ఎగ్జిబిషన్ కొనసాగుతుంది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఎగ్జిబిషన్ ఉంటుంది. ఇందులో మహిళలు మెచ్చే వెడ్డింగ్ కలెక్షన్ శారీస్, కుర్తీస్, డిజైనర్ బ్లౌజస్, పంజాబీ సూట్స్, జ్యూయలరీ, హైపై జ్యూయలరీ, ఇమిటేషన్ జ్యూయలరీ వంటివి లభిస్తాయని నిర్వాహకులు జీవీ రావు తెలిపారు.

త్యాగరాజ ఆరాధానోత్సవాల్లో

అలరించిన గాత్రకచేరి

భీమవరం కల్చరల్, జనవరి 5 : త్యాగరాజ మ్యూజిక్ అకాడమీ వారు యువతీ, యువకులకు ప్రాచీన కళలకు, సంప్రదాయాలకు అద్దం పట్టేలా భీమవరం పట్టణంలో నిర్వహిస్తున్న త్యాగరాజ ఆరాధనోత్సవాలు కళాప్రియులను అలరిస్తున్నాయని భీమవరం ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రామాచార్యులు అన్నారు. త్యాగరాజ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న త్యాగరాజ 99వ ఆరాధానోత్సవాల్లో రెండవరోజు శుక్రవారం చెన్నైకి చెందిన ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురాలు స్వాతిశ్రీకృష్ణ గాత్రకచేరి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసిన రామాచార్యులు మాట్లాడుతూ భరతనాట్యం, సంగీతం, గాత్రకచేరీలు వంటి కార్యక్రమాల ద్వారా మరుగున పడుతున్న సంప్రదాయాలు వెలికితీసినట్టు ఉంటుందని, ప్రతీ సంవత్సరం ఇంతే ఉత్సాహంతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్వాతిశ్రీకృష్ణ గాత్రం ఆహుతులను అలరించింది. వయోలిన్ బీవీ దుర్గాభవానీ, మృదంగం ఎన్ఎస్ కళ్యాణ్‌రామన్, రామకృష్ణ ఘటంతో సహకారం అందించారు. కార్యక్రమాన్ని ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్, ధర్మప్రచార పరిషత్ తిరుమల తిరుపతి దేవస్థానం, వబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు, కారుమూరి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం సూర్యప్రకాషరావు, తాడిమళ్ళ జగన్నాథరావు జ్ఞాపకారథం నరసింహం(గిరి) దంపతులు, యర్రా శ్రీనివాస్, యర్రా సూర్యచంద్రరావుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు ఉద్దరాజు విశ్వనాధరాజు, గమిని రాజులు తెలిపారు. చెరుకువాడ రంగసాయి సోదరులు, వబిలిశెట్టి కనకరాజు, రామచంద్రరాజు, పేరిచర్ల శ్రీనివాసవర్మ పాల్గొన్నారు.





సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగిమంటల వద్ద నృత్యం చేస్తున్న చిన్నారులు.. క్విజ్ పోటీల్లో చిన్నారులు



కచేరీ నిర్వహిస్తున్న స్వాతిశ్రీకృష్ణ బృందం

కిడ్జ్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

భీమవరం ఎడ్యుకేషన్, జనవరి 5 : విద్యార్థులు ఎంత ఎదిగినా మన సంస్కృతీ, సంప్రదాయాలను మరిచిపోకుండా పాటించాలని కిడ్జ్ స్కూల్ డైరెక్టర్ శ్రీలతాదేవి అన్నారు. శుక్రవారం స్కూల్ ఆవరణలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలతాదేవి మాట్లాడుతూ సంక్రాంతి సంప్రదాయాలకు పుట్టినిల్లు భారతదేశమని, మనం జరుపుకునే పండుగలు సంస్కృతిని తెలియజేస్తాయన్నారు. సంక్రాంతి సంబరాలు సంస్కృతికి అద్దం పట్టినట్టు ఉంటాయని సూచించారు. భోగిమంటలు, గొబ్బిళ్ళు వేసి పాటలు పాడారు.అనంతరం చిన్నారులకు ముగ్గుల పోటీలు,క్విజ్ తదితర పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు స్పందన, జ్యోతి, అనూష తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

అన్నపూర్ణ :	2 కంట్రీస్
విజయలక్ష్మి సినీ కాంప్లెక్స్ :	ఆక్సిజన్, మాంజీ
పద్మాలయా కాంప్లెక్స్ :	ఏఎంసీ, హలో
కిషోర్ సినీ హబ్ :	ఒక్క క్షణం, టైగర్ జిందా హై (హిందీ)

భీమవరం

నియోజకవర్గం

భీమవరం - రూరల్ - వీరవాసరం

ఇంటర్ యూనివర్శిటీ హాకీ టీమ్‌కు బీవీ రాజు విద్యార్థి

భీమవరం ఎడ్యుకేషన్, జనవరి 5 : శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వారి బీవీరాజు కళాశాల విద్యార్థి కాశీ విశ్వనాధరావు నరసాపురంలోని వైఎన్ కళాశాలలో జరిగిన హాకీ సెలక్షన్స్‌లో ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ హాకీ టీమ్‌కు ఎంపికయ్యాడని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్‌వి శ్రీనివాస్ తెలిపారు. బెంగుళూరులో జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ హాకీ టోర్నమెంట్‌ల్లో విశ్వనాధరావు పాల్గొంటున్నట్లు తెలిపారు.


విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ఆకుమడులకు నీరు కరువు

డెల్టాలో కాలువలకు మందగించిన నీటి సరఫరా

పర్మినెంట్ జోన్‌లో అందని నీరు

భీమవరం, జనవరి 5 : గోదావరి నుంచి నీటి విడుదల తగినస్థాయిలో ఉన్నప్పటికీ వినియోగం అధికంగా ఉండటంతో డెల్టాలో పలు కాలువలకు శివారున ఉన్న ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరు అందడం లేదని రైతులు వాపోతున్నారు. డెల్టాకు నీరు అందించే చిలకంపాడు కాలువ, వెంకయ్యవయ్యేరు, ఉండి కెనాల్, గోస్తనీ వేల్పూరు కాలువ, నరసాపురం కాలువలు ప్రధానంగా సరఫరా చేస్తున్నాయి. ఈ కాలువలకు విడుదల చేస్తున్న నీరు కొంత తగ్గుముఖం పట్టిందని చెబుతున్నారు. ఎగువ ప్రాంతంలో బ్రాంచ్ కెనాల్స్ నుంచి ఎక్కువగా నీరు వినియోగిస్తున్నందున కిందికి చేరడం లేదని అంటున్నారు. దీనితో డెల్టా ప్రాంతంలో ముఖ్యంగా నరసాపురం రెవెన్యూ డివిజన్ లోని 10 మండలాల పైగా ఆయకట్టులో ఉన్న ఆకుమడులకు నీరు పూర్తిగా అందడం లేదని చెబుతున్నారు. ప్రస్తుతం వాతావరణం చల్లగా ఉన్నప్పటికీ తగినస్థాయిలో నీటిలభ్యత లేకపోవడం వల్ల ఆకుమడులకు పూర్తిగా నీరు చేరడం లేదంటున్నారు. ఎప్పటికప్పుడు వచ్చేనీటిని ఇతర ప్రాంతాలకు మళ్ళించకుండా నేరుగా శివారు ప్రాంతాలకు అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు. అక్కడక్కడ ఇప్పటికే చేపల చెరువులకు కూడా నీటిని వినియోగించుకుంటున్నారు. ముందు ఆకుమడులు ఇబ్బందులు లేకుండా చూసిన తరువాతే చెరువులకు మళ్ళేలా చూడాలని కోరుతున్నారు. పైగా సంక్రాంతి నాటికి నాట్లు ముమ్మరం కావలసి వుంది. పలుచోట్ల నారుమడులు ఎదుగుతున్నాయి.


గోస్తనీ వేల్పూరు కాలువ

ఇటువంటి తరుణంలో నీటిలభ్యత మరింత పెంచడం ద్వారా పనులు వేగంగా సాగేందుకు వీలుంటుందని అంటున్నారు.

సంక్షిప్తంగా

కోడిపందేలపై పోలీసుల దాడి

భీమవరంక్రైం, జనవరి5 : భీమవరం మండలం తోకతిప్ప గ్రామంలో కోడిపందేల శిబిరంపై భీమవరం రూరల్ పోలీసులు శుక్రవారం దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి ఒక కోడి, ఒక కత్తి, రూ.2,300 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సీహెచ్ఎస్ రామచంద్రరావు తెలిపారు. అరెస్ట్ అయిన వారిని శనివారం కోర్టులో హాజరు పరుస్తామన్నారు.


రాజాకృష్ణను సత్కరిస్తున్న కళాశాల డైరెక్టర్ సాగి విఠల్ రంగరాజు

కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలి

భీమవరం ఎడ్యుకేషన్, జనవరి 5 : కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకొంటేనే విద్యార్థులకు అవకాశాలు లభిస్తాయని బెంగుళూరుకు చెందిన జూనిఫర్ నెట్‌వర్క్ స్టాఫ్ ఇంజనీర్ రాజాకృష్ణ విద్యార్థులకు సూచించారు. ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న ట్రాన్స్‌2కె-18 శుక్రవారం ముగిసింది. ఈసీఈ హెడ్ డాక్టర్ రామరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాజాకృష్ణ మాట్లాడుతూ ఒక లక్ష్యంతో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. కళాశాల తరుపున రాజాకృష్ణను సత్కరించారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పార్థసారధివర్మ, డైరెక్టర్ రంగరాజు, సీనియర్ ప్రొఫెసర్ డీవీఆర్ మోహన్, ప్రొఫెసర్ పద్మారావు, సత్యనారాయణ, రాజేష్‌కుమార్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

వృద్ధులను ఆదుకునేందుకే పింఛన్లు

దెయ్యాలతిప్ప, నాగిడిపాలెం, జన్మభూమిల్లో ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం రూరల్, జనవరి5 : వృద్ధులను ఆదుకునేందుకే తెలుగుదేశం ప్రభుత్వం పింఛన్లను అందిస్తుందని, అర్హులైన అందరికీ ఫించన్లు అందుతాయని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. శుక్రవారం నాగిడిపాలెం, దెయ్యాలతిప్ప, కోమటి తిప్పనార్త్ గ్రామాల్లో జన్మభూమి-మాఊరు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ వృద్ధులకు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లు ఎంతో భరోసాగా నిలిచాయన్నారు. ఆరోగ్యరీత్యా పేదవారికి సహకారం అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు చంద్రన్న బీమా పథకాన్ని తీసుకువచ్చారని, అలాగే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కూడా అనారోగ్య బారిన పడిన వారికి సహకారం అందుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన అందరికీ అందాలన్న ఉద్దేశంతో ఉన్నామన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు ఇంకా సమస్యలు ఉన్నాయా అన్నది తెలుసుకోవడానికే జన్మభూమి- మాఊరు అని అన్నారు. ఏ సమస్య ఉన్నా వినతిరూపేనా జన్మభూమిలో



నాగిడిపాలెం జన్మభూమిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజిబాబు

అందించాలని, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు సమస్యలు పరిష్కరిస్తారన్నారు. ఎంపీపీ బండి సుజాత, జడ్పీటీసీ బర్రె విజయ,ఏఎంసీ ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు,ఎంపీడీవో బాలాజీ, తహసీల్దార్ ప్రసాద్, మండల ఇంజనీరింగ్ అధికారి రమేష్, సర్పంచ్‌లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేదలకు వరం చంద్రన్న బీమా

బాలేపల్లి (వీరవాసరం) జనవరి 5: చంద్రన్న బీమా అందరికీ ముఖ్యమని పేదల పాలిట వరం అని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. రూ.15తో సభ్యత్వం తీసుకుంటే అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రమాద బీమా కింద రూ.5 లక్షల వరకూ బీమా ఇస్తుందని, సహజమరణం సంభవిస్తే రూ.35 వేలు ఆకుటుంబానికి అందుతుందన్నారు. వీరవాసరం మండలంలోని మత్స్యపురిపాలెం, దూసనపూడి, బాలేపల్లి గ్రామాలలో జన్మభూమి కార్యక్రమాలను నిర్వహించారు. దూసనపూడిలో 197 పింఛన్లు ఇస్తుండగా ఈజన్మభూమిలో మరో నలుగురు పేదలకు కొత్తగా మంజూరయ్యాయని గృహనిర్మాణ పథకంలో 33 గృహాలు మంజూరయ్యాయని తెలియచేశారు. బాలేపల్లి గ్రామంలో నాలుగు పింఛన్లు ,కొత్తగా 3 రేషన్‌కార్డులు, 20 గృహాలను మంజూరు చేశారన్నారు. సర్పంచ్‌లు షీలామంజుల, దాడి కాశీనర్సింహం, వెంకటేశ్వరావు,ఎంపీడీవో జగదాంబ, తహసీల్దార్ ముక్కంటి, ఏఈ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కట్నం వేధింపులపై మహిళ ఫిర్యాదు

భీమవరంక్రైం, జనవరి 5 : తన భర్త, అత్తమామలు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారంటూ భీమవరం చినరంగనిపాలెం రామాలయం సమీపానికి చెందిన యల్లమిల్లి జయభారతి ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. జయభారతికి యల్లమిల్లి విక్రమ్‌సేన్ జ్వాలాతో 2016 సంవత్సరంలో హైదరాబాద్‌లో వివాహమైంది. వివాహ సమయంలో జయభారతి తల్లిదండ్రులు రూ.10 లక్షలు నగదు, 10 కాసుల బంగారం, వెండి వస్తువులు ఇచ్చి ఘనంగా వివాహం చేశారు. అనంతరం జయభారతి హైదరాబాద్ కాపురానికి వెళ్ళింది. అయితే భర్త అర్ధరాత్రి దాటిన తరువాత రోజూ ఇంటికి రావడంతో ఆమె నిలదీసేది. తాను ఈ సమయంలోనే వస్తానని, తనకు వేరే మహిళతో సంబంధం ఉందని చెప్పువాడని, అంతేకాకుండా భర్త, అత్తమామలు మరో రూ.5 లక్షలు అదనంగా కట్నం తీసుకురమ్మని వేధిస్తూ ఉండేవారని పేర్కొంది. జయభారతి పేరున ఉన్న పొలం డాక్యుమెంట్లను తీసుకురమ్మని, వాటిని తనఖా పెట్టి డబ్బు తీసుకుంటామంటూ వేధించి ఇటీవల ఆమెను పుట్టింటికి పంపేశారు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ పురుషోత్తం తెలిపారు.



దూసనపూడిలో స్వచ్ఛభారత్,ఆత్మగౌరవంపై బుర్రకథ చెపుతున్న విద్యార్థులు

ఆకట్టుకున్న విద్యార్థినుల బుర్రకథ

వీరవాసరం జనవరి 5: జన్మభూమి-మావూరు కార్యక్రమంలో శుక్రవారం గ్రామాలలో విద్యావికాసం అంశంపై అవగాహన, ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. దూసనపూడి గ్రామంలో జడ్పీ హైస్కూల్ విద్యార్థినులు ప్రదర్శించిన బుర్రకథ అందరినీ ఆకర్షించింది. ఆత్మగౌరవ దీక్ష 'చెంబు చచ్చింది' అంశం ప్రధానంగా విద్యార్థినులు మరుగుదొడ్డి నిర్మాణం, ఉపయోగం, బహిరంగ వలవిసర్జన నష్టాలు, స్వచ్ఛభారత్‌పై బుర్రకథ ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థినులు సానా బేబి ప్రత్యూష, పాటం శెట్టి హేమేశ్వరి, చొప్ఎల శైలజ బుర్రకథ ప్రదర్శించారు. ఉపాధ్యాయలు ఉమామహేశ్వరరావు, రాజశేఖర్, కుమార్‌లు శిక్షణ ఇచ్చారు. వీరవాసరం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఫ్రోగ్రాం ఆఫీసర్ రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యా వికాసానికి సంబంధించి అవగాహన కల్పించారు.

వాహనాల స్పీడ్ జోరు...పెరుగుతున్న ప్రమాదాలు

స్పీడ్‌బ్రేకర్లు వేయాలంటున్న స్థానికులు

భీమవరం రూరల్, జనవరి 5 : రహదారి విస్తరణ , అభివృద్ధి పనులు జరగడం వాహనదారులకు, ప్రయాణికులు బాగానే ఉన్నా వాహనాల స్పీడ్ జోరు కాస్త ప్రమాదాలకు దారిగా మారింది. భీమవరం నుంచి వెంప, నరసాపురం, దిరుసుమర్రు, లోసరి ప్రాంతాలకు వెళ్ళే రహదారులు ఈ మధ్యకాలంలో కోట్ల రూపాయలతో విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టారు. దీంతో రహదారులన్నీ విశాలంగా తయారయ్యాయి. దంతో 50 నుంచి 60 కిలోమీటర్లు స్పీడ్ వెళ్ళవలసిన వాహనాలు 100 కిలోమీటర్ల వేగం కూడా వెళ్ళడంతో ఈ మధ్యకాలంలో మోటార్‌వెహికల్స్ ఢీకొనడం, ప్రమాదాలు జరగడం, ప్రయాణికులు, వాహనదారులు గాయాల బారిన పడటం వంటివి చోటు చేసుకున్నాయి. వీటిని అరికట్టాలంటే గ్రామ పరిధిలో రహదారుల వద్ద ఎక్కువ స్పీడ్ బ్రేకర్లను వేయాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. భీమవరం నుంచి తుందుర్రు వెళ్ళే రహదారి వైపు అయితే రోజుకో ప్రమాదమైనా జరుగుతోంది. దీనితో ఆ రహదారి పొడవునా ఉన్న గ్రామస్తులు కూడా భయాందోళన చెందుతున్నారు. వాహనాల స్పీడ్ తగ్గించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవడంతో పాటు స్పీడ్ బ్రేకర్లను జనాలు నివసించే చోట వేస్తే బాగుంటుందని కోరుతున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.


ఇటీవల అభివృద్ధి చేసిన వెంప రహదారి

అటూ..ఇటూ..

వ్యాధుల నిర్మూలనకు కృషి చేయాలి

పాలకొల్లు అర్బన్, జనవరి 5: వ్యాధుల నిర్మూలనకు వైద్య, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ రాజ్ శాఖాధికారులు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం పాలకొల్లు వచ్చిన సందర్భంగా మండలంలోని పీహెచ్‌సీ ఏర్పాటుచేసిన హెల్త్ ప్రొఫైల్‌ను మంత్రి లోకేష్, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పద్మజారాణి, పీహెచ్‌సీ డాక్టర్ ఎం సువిద్య, ఎంపీహెచ్‌ఓలు కృష్ణమూర్తి, హరిబాబు, పాల్గొన్నారు.

మహిషాసురమర్ధిని అమ్మవారికి
16 గ్రాముల బంగారం విరాళం

భీమవరంటౌన్, జనవరి5 : భీమేశ్వరస్వామి దేవస్థానంలోని మహిషాసుర మర్ధిని అమ్మవారికి పట్టణానికి చెందిన పుల్లా సత్యప్రసాద్, ఉమా నాగవెంకటపద్మావతి దంపతులు 16 గ్రాముల బంగారం బహుకరించారు. స్వామివారికి, అమ్మవారికి అర్చకుడు కొత్తలంక రామశాస్త్రి పూజలు చేయగా దేవస్థానం ఛైర్మన్ యిర్రింకి వెంకటేశ్వరనాయుడుకు దాతలు విరాళం అందచేశారు.



వృద్ధుల గౌరవాన్ని పెంచిన చంద్రబాబు

- పింఛన్ రూ.200 నుంచి వెయ్యికి పెంచారు
- జన్మభూమి సభలో కాపు కార్పొరేషన్ ఛైర్మన్ రామానుజయ

భీమవరం టౌన్, జనవరి 5 : రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత వృద్ధులను గుర్తించి వారి గౌరవాన్ని పెంచుతూ రూ.200 పింఛన్‌ను రూ.1000 చేసిన ఘనత ఆయనకే దక్కిందని కాపు కార్పొరేషన్ ఛైర్మన్ చెలమలశెట్టి రామానుజయ అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు 16వ వార్డులోని రైతుబజారులో జరిగిన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కాపు కార్పొరేషన్ ద్వారా యువతకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ విదేశీ విద్య పేరిట రూ.30 లక్షలను అందిస్తున్నామని, బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయిస్తున్నామన్నారు. దీనితో పాటు ఇతర కులాల్లోని యువతను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసి ఆర్థిక సహాయాన్ని అందచేసేలా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకున్నారన్నారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) మాట్లాడుతూ చంద్రన్న బీమా పథకాన్ని పేదలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టణంలోని ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలన్న ఉద్దేశంతో రూ.60 కోట్లతో విజ్జేశ్వరం నుంచి నేరుగా పంపుల చెరువుకు పైపులైన్ వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మునిసిపల్ ఛైర్మన్ కొటికలపూడి గోవిందరావు (చినబాబు) మాట్లాడుతూ చెత్తను రోడ్ల మీద పడవేయడం వల్ల అనేక రోగాలు మనమే కొని తెచ్చుకుంటున్నామని, అందువల్ల ప్రతీఒక్కరూ స్వచ్ఛసర్వేక్షణ్‌ను నిర్వహించవలసిన అవసరం ఉంద న్నారు. మునిసిపాలిటీకి సంబంధించిన వాహనం వచ్చినప్పుడు చెత్త ఇవ్వాలని కోరారు. చెత్త తీసుకువెళ్ళేందుకు వాహనం రాకపోతే ఫోన్ నెంబర్ ద్వారా సమాచారాన్ని తెలుసుకోవాలన్నారు. ఇంకా వార్డు కౌన్సిలర్‌లు 13వ వార్డు కౌన్సిలర్ సీసాల రాజేశ్వరి, 14వ వార్డు కౌన్సిలర్ భూసారపు సాయి సత్యనారాయణ, 15వ వార్డు కౌన్సిలర్ పైలా ఉమామహేశ్వరి, 16వ వార్డు కౌన్సిలర్ నందమూరి ఆంజనేయులు వారి వార్డుల్లో జరిగిన సభల్లో సమస్యలను ప్రస్తావించారు. అనంతరం రేషన్‌కార్డులు, ఫించన్లు అందచేసి ముగ్గుల పోటీలను నిర్వహించారు. గర్భిణీలకు సీమంతాలు చేశారు. జన్మభూమి స్పెషల్ ఆఫీసర్ టి సుధారాణి, మునిసిపల్ కమిషనర్ సీహెచ్ నాగనరసింహరావు, ఏఎంసీ ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు, మెంటే పార్థసారధి, తోట భోగయ్య, ఉప్పులూరి చంద్రశేఖర్, వబిలిశెట్టి కనకరాజు, మద్దుల రాము, అల్లూరి నాగవల్లి, దెందుకూరి ప్రభావతి, గొంతెన రమణ, సతివాడ హరిబాబు, చెల్లబోయిన వెంకటసుబ్బారావు, చెల్లబోయిన గోవిందు, రూపావాణి, మాదాసు కనకదుర్గ పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న కాపు కార్పొరేషన్ ఛైర్మన్ చెలమలశెట్టి రామానుజయ

సంక్షిప్తంగా

డీఎన్ఆర్‌లో ఓరియెంటేషన్ తరగతులు

భీమవరంఎడ్యుకేషన్, జనవరి5 : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన డీఎన్ఆర్ ఆడిటోరియంలో పదవ తరగతి విద్యార్థులకు ఓరియెంటేషన్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సుంకర మాణిక్యాలరావు తెలిపారు. భీమవరం, ఉండి, కాళ్ళ, ఆకివీడు, పాలకోడేరు, వీరవాసరం, మొగల్తూరు, నరసాపురం మండలాలకు సంబంధించిన ప్రైవేట్ విద్యాసంస్థలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. మార్చి నెలలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు దృష్టిలో పెట్టుకుని ఈ తరగతులను నిర్వహిస్తున్నామని, ఈ తరగతుల్లో సబ్జెక్టులపై ముఖ్య విషయాలు, మంచి మార్కులు సాధించేందుకు సూచనలు, మెళుకువలు సూచిస్తారన్నారు. పరీక్షల సమయంలో ఏ విధంగా చదువుకోవాలి, ఆహార నియమాలు, ఒత్తిడి తగ్గించుకోవడం వంటి వాటి పై కూడా నిపుణులచే అవగాహన కల్పిస్తారన్నారు.



పౌష్టికాహారం అందిస్తున్న సుందరకుమార్

పౌష్టికాహారం పంపిణీ

భీమవరం అర్బన్ జనవరి 5 : నిరుపేదలైన యానాదులు ఇంకా విద్యలో వెనుకబడి ఉన్నారని వెనుకబాటు తనమే వారికి శాపంగా మారిందని యానాదుల బాలబాలికలకు ప్రత్యేక వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు గంటా సుందర్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం 29వ వార్డు ప్రకాష్‌నగర్‌లో యానాది కాలనీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గంటా కిరణ్‌బాబు సౌజన్యంతో బాలబాలికలకు పౌష్టికాహారం అందించారు.కార్యాక్రమంలో రోక్కాల సామ్యుల్, నితిపూడి రమేష్, పట్టెం శుభాకర్, కె సుందరబాబు, పాల్, గంటా రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక యంత్రాలతో శివారు ప్రాంతాలకు నీరు

- జలవనరుల శాఖ హైడ్రాలజీ విభాగం చీఫ్ ఇంజనీర్ రత్నకుమార్

భీమవరం ఎడ్యుకేషన్, జనవరి 5 : సివిల్ ఇంజనీరింగ్‌లో ఆధునిక యంత్రాలు రావడం వలన ప్రాజెక్టులు నిర్మాణం వేగంగా జరగటంతో పాటు నీరు వృథా కాకుండా శివారు ప్రాంతాలకు నీరు అందుతుందని జలవనరుల శాఖ హైడ్రాలజీ విభాగం చీఫ్ ఇంజనీర్ రత్నకుమార్ అన్నారు. ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రెండురోజుల పాటు జరిగే సూపర్‌నోవా 2కె-18 జాతీయ స్థాయి సింపోజియం శుక్రవారం ఆయన ప్రారంభించారు. సివిల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ జగపతిరాజు అధ్యక్షత వహించారు. రత్నకుమార్ మాట్లాడుతూ పట్టిసీమ ఎత్తిపోతల పథ కం వల్ల రైతాంగానికి ఎంతో మేలు జరిగిందన్నారు. నీటి వనరులను సద్వినియోగం చేసి రైతులకు అందించటంలో రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా పని చేయటం వలన ఉన్న వనరులతో రాయలసీమ వంటి నీటికొరత ఉన్న ప్రాంతాలకు నీరు అందించారన్నారు.

యువ ఇంజనీర్లు ప్రధానంగా సివిల్ ఇంజనీర్లు అపారంగా ఉన్న వనరులు సద్వినియోగం చేసి సమాజానికి మేలు జరిగేలా పాటు పడాలని సూచించారు.ఇంకా ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ ఏడీపీ సీనియర్ మేనేజర్ రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పార్థసారధి వర్మ, కళాశాల డైరెక్టర్ సాగి విఠల్ రంగరాజులు పలు విషయాలపై విద్యార్థులకు సూచనలు అందించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ పద్మనాభరాజు, ప్రొఫెసర్ రాజు ఉన్నారు.అనంతరం కళాశాల పూర్వ విద్యార్థులు చీఫ్ ఇంజనీర్ రత్నకుమార్, సాఫ్ట్‌వేర్ నిపుణుడు రాజశేఖర్‌లను సత్కరించారు.



సింపోజియంలో మాట్లాడుతున్న జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ రత్నకుమార్



పేద వృద్ధులకు బియ్యం,పంచదార అందిస్తున్న దృశ్యం

పేద వృద్ధులకు బియ్యం, పంచదార పంపిణీ

భీమవరంఅర్బన్ జనవరి 5 : మాసా సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతినెలా మొదటి శుక్రవారం పేద ముస్లిం వృద్ధులకు బియ్యం, పంచదార అందించే కార్యక్రమం రైల్వే జడ్ఆర్‌యూసీ సభ్యుడు అరసవల్లి సుబ్రమణ్యం చేతుల మీదుగా నిర్వహించారు. సుబ్రమణ్యం మాట్లడుతూ మాసా సేవ సంస్థ అధ్యక్షుడు షేక్ కాశిమ్ పేద వృద్దులకు ఐదు కేజీల బియ్యం, కేజీ పంచార అందించారన్నారు. హాట్‌లైన్ బాబు, షేక్‌మీరా సాహెబ్, సంఘ సేవకులు అల్లు శ్రీనివాస్, ఆకుల రమేష్, తదితరులు పాల్గోన్నారు.

బ్రాహ్మణ సమాఖ్య నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

భీమవరంటౌన్, జనవరి 5 : శ్రీఉమాసోమేశ్వర బ్రాహ్మణ సమాఖ్య నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించారు. ఇందుకూరి శ్రీరామమూర్తిరాజు కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా వేలూరి సుబ్రహ్మణ్యం (బుజ్జి), ఉపాధ్యక్షులుగా తాడేపల్లి రంగనరసింహమూర్తి, యామిజాల శేషు, కార్యదర్శిగా బ్రహ్మజోశ్యుల కిరణ్‌కుమార్ (బాబీష్), సహాయ కార్యదర్శిగా బొల్లాప్రగడ ప్రభాకరశేషు, పసరకొండ శ్రీనివాస్, కోశాధికారిగా మైలవరపు బాలమణికంఠ, సహాయ కోశాధికారిగా చిలుకూరి సోమేశ్వరరావుతో పాటు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులు మాట్లాడుతూ సంఘాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. కమిటీ సభ్యులను సమాఖ్య సభ్యులు సత్కరించారు.

నూతన అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అందరి సహకారంతో బ్రాహ్మణ సంఘానికి మరింత సేవ చేస్తానని, సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. వార్డుకౌన్సిలర్ వేలూరి సుబ్రహ్మణ్యశర్మ, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యామిజాల నరసింహమూర్తి, జిల్లా గాయత్రి బ్రాహ్మణ సేవాసమితి అధ్యక్షుడు బుద్ధవరపు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చల్లా సాయి, ప్రయాగ సోమేశ్వరశర్మ, ప్రయాగ చిరంజీవి, ఈమని రామచంద్ర సోమయాజి, మిర్తిపాటి గున్నేశ్వరరావు, యామిజాల సూర్యనారాయణమూర్తి, బ్రహ్మజోశ్యుల సత్యప్రసాద్ పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేసిన కమిటీ సభ్యులు

భీమవరం మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో న్యూఇయిర్ వేడుకలు

భీమవరంఅర్బన్ జనవరి 5 : సమాజంలో మానవతా విలువలు పెంచేదిశగా మిషనరీ సంస్థలు పనిచేయాలని రాష్ట్ర బైబిల్ సొసైటీ అధ్యక్షుడు మేడిది జాన్సన్ భీమవరం మినిస్ట్రీస్ అనే పేరుతో నిర్వహిస్తున్న బైబిల్ సొసైటీ అధ్యక్షుడు జొన్నగడ్డ శామ్యూల్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీలోని బెరాకా విల్లా వద్ద న్యూ ఇయర్ సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మేడిది జాన్సన్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి పేదలకు సహాయ పడటం ద్వారా దైవకార్యాలను నెరవేర్చగలమన్నారు. ఈ సందర్భంగా భీమవరం ప్రజలకు సేవలందిస్తున్న పలువురు ఉద్యోగులను సత్కరించారు. స్నేహితుల ప్రార్థనా దళం మిషనరీ ఇశ్రాయేలు, సంఘకాపరి అబ్రహాం, విక్టర్‌బాబు, ఏఈఎల్ కౌన్సిల్ సభ్యుడు పట్టాదేవరాజు, పాల్ ప్రభాకర్, ప్రేమకుమార్, సుదర్శనకుమార్, సుందరకుమార్, జాన్‌బాబు, జయరాజు,అబ్రహాం ఆనందకుమార్, జాన్ ఎలీషా, తదితరులు పాల్గొన్నారు.



న్యూఇయిర్ వేడుకలో పలువురు ఉద్యోగులను సత్కరిస్తున్న మేడిది జాన్సన్